2-2Pg4 :Layout 1 2/2/23 12:34 AM Page 1



వార్త

గ్రంథాలను పఠించడం కంటే మనుషులను చదవడం ఎంతో అవశ్యకం.

-రోష్ షోకాల్డ్

# 'అమృత్‌కాల్' బడ్జెట్..

అన్నివర్గాలకు సమతూకం పాటించే కేంద్ర బడ్జెట్‌లో ఈసారి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వేతన జీవులతోపాటు సామాన్య మధ్యతరగతి వర్గాలకుసైతం ప్రాధాన్యం పెంచారు. వేతన జీవులకు ఆదాయపు పన్నుపరిమితిని 7 లక్షలకు పెంచడంతో ఉద్యోగవర్గాల్లో ఉత్సాహం ఉరకలేస్తోంది. ఆజాదికా అమృత్ మహోత్సవ్‌వేళ అమృత్‌కాల్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్నివర్గాలకు న్యాయం చేసేందుకే కట్టుబడి ఉన్నట్లు ఆర్థికమంత్రి వివరించారు. సమ్మిళిత ఆర్థికవృద్ధి లక్ష్యంగా ఈ బడ్జెట్‌ను పొందుపరిచిన కేంద్రం పనిలోపనిగా ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగనుండటంతో ఓటుబ్యాంకుపరంగా కూడా కొంత ఎక్కువ వాటా సాధించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. పన్నుశ్లాబులు కూడా కుదించారు. గతంలో ఐదు లక్షలవరకూ ఆదాయంపై ఇచ్చిన రిబేట్‌ను ఈసారి ఏడు లక్షలకు పెంచారు. అంటే ఏడు లక్షలవరకూ పన్నులు చెల్లించాల్సిన అవసరంలేదు. పాతపన్నువిధానంలో కూడా ఎలాంటి మార్పులుచేయలేదు. కొత్త ఆదాయపన్ను విధానంలో శ్లాబుల సంఖ్యతగ్గింది. గతంలో ఆరుశ్లాబులు ఉంటే వాటిని ఈ కొత్తబడ్జెట్‌లో ఐదు శ్లాబులుగా మార్చారు. ఈసారి మూడులక్షలవరకూ పన్నురహితం, ఆరు లక్షల వరకూ ఐదుశాతం, తొమ్మిదిలక్షలవరకూ పదిశాతం పన్నులు చెల్లించాలి. ఇక 12 లక్షలవరకూ 15శాతం, 15 లక్షలు ఆపై ఉంటే 20శాతం పన్నులు చెల్లించాలి. కొత్త విధానంలో అత్యధికంగా పన్నుశ్లాబు 30శాతంగాఉంది. గతంలో ఉన్నవిధానాన్నే అమలుచేసిన కేంద్రం తాజాగా పన్నుశ్లాబుల్లో మాత్రం కుదింపు నిచ్చింది. అలాగే కొత్త శ్లాబుల్లో కార్పొరేట్ సంపన్నులకు ఆదాయపు పన్నుపై సర్‌ఛార్జిరేటును 37శాతం నుంచి 25శాతానికి తగ్గించారు. ఇక పాతపన్నుల విధానంలో ప్రామాణిక తగ్గింపులు 50వేలనుంచి ఇపుడు 52,500కు పెంచడం గమనార్హం. కేంద్ర ఆర్థిక మంత్రిప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో అటు మూలధన వ్యయం పెంచి ప్రభుత్వ ప్రాజెక్టుల్లో వ్యయాన్ని పెంచడం ద్వారామౌలికవనరులను వృద్ధిచేసే లక్ష్యంతోకేటాయింపులు జరిపారు. ఆర్థికలోటు 2025:26 నాటికి 4.5శాతానికి పరిమితంచేసే లక్ష్యంతో బడ్జెట్‌ను రూపొందించారు. దీనివల్ల భారత్ ఆదాయ వ్యయాల్లో సమతూకం కనిపించడంతోపాటు విదేశీ పెట్టుబడులు కూడా వెల్లువలా వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం ఆర్థికలోటు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 6.4 శాతంగా ఉంది. రానున్న సంవత్సరానికి 5.9శాతంగా నిర్ణయించినట్లు ఆమె ప్రకటించారు. మొత్తం బడ్జెట్ సైజులో వ్యయానికి 45 లక్షలకోట్లుగా కేటాయింపులు చేసారు. సవరించిన అంచనాల్లో 41 లక్షలకోట్లను మరి కాస్తపెంచి మౌలికవనరుల రంగంపై ఎక్కువ ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. ఇక రాబడులపరంగాచూస్తే రుణాలు కాకుండా మొత్తం 45లక్షలకోట్లుగా ఉంటాయని అంచనా. రుణాలు, మొత్తం వ్యయం కలుపుకుంటే సమతూకం పాటించినట్లుంది. ఇక నికర పన్ను రాబడులు ఈ సంవత్సరంలో 23.3 లక్షలకోట్లుగా ఉంటాయని అంచనావేసారు. అయితే బడ్జెట్ అంచనాల్లో 24.3 లక్షలకోట్లుగా ఉంటాయని కూడా ధీమా వ్యక్తంచేయడాన్ని చూస్తే ఆర్థిక సమతుల్యతను పాటించడంతోపాటు పన్ను ఎగవేతలను అరికట్టడం వంటివాటివల్ల మధ్యతరగతి నుంచి కార్పొరేట్ వర్గాలకు సైతం ఎంతో ఊరటనిచ్చినట్లు తెలుస్తోంది. ఇక మూలధన వ్యయం ఈసారి పదిలక్షల కోట్లకు పెంచారు. ప్రస్తుత బడ్జెట్‌లో 7.3 లక్షల కోట్లు చూపించిన కేంద్రం అంచనా వ్యయం 7.5 లక్షలకోట్లుగా ఉంటుందని వెల్లడించింది. వీటితోపాటే మూలధన అవసరాలకోసం 50 ఏళ్ల పాటు వడ్డీరహిత రుణాలు రాష్ట్రాలకు మంజూరు చేయడం వంటివి ఉన్నాయి. ఇపుడు ఈమొత్తం 30వేల కోట్లు పెంచారు. 2024ఆర్థిక సంవత్సరానికి రాష్ట్రాలకు మూలధన అవసరాలకోసం 1.3 లక్షలకోట్లు కేటాయించారు. అలాగే రాష్ట్రాలు తమతమ బడ్జెట్‌లపరంగా ఆర్థికలోటును జిడిపిలో 3.5శాతానికి మాత్రమే అనుమతిస్తున్నట్లు నిర్మలమ్మ ప్రకటించారు. ఈ మొత్తం 0.5శాతం విద్యుత్‌రంగ సంస్కరణలకు సడలింపులు ఇచ్చారు. సుదీర్ఘ రైతు ఉద్యమంతో పాఠాలు నేర్చిన ఎన్‌డిఎ ప్రభుత్వం రైతులకోసం 20 లక్షలకోట్ల రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించింది. యేటా ఇస్తున్న కిసాన్ సమ్మాన్ నిధిని మరో రెండువేలు పెంచుతారని కూడా అంచనాలు వేసినా ఇదమిత్థమైన ప్రకటన రాలేదు. ఇక మహిళలకోసం కొత్త పథకాలు చూపించింది. వృద్ధులు అంటే సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక వడ్డీతో కూడిన డిపాజిట్ పథకాలు అమలులోకి వస్తాయి. సీనియర్ సిటిజన్లకు గరిష్ట డిపాజిట్ పరిమితి 30 లక్షలుగా నిర్ణయించిన ఆర్థికమంత్రి మహిళా సమ్మాన్ కొత్త పథకానికి రెండులక్షల వరకూ డిపాజిట్ చేస్తే రెండేళ్ల కాలానికి 7.5శాతం స్థిరమైన వడ్డీ కల్పిస్తామని ఆశలు రేకెత్తించారు. ఇక నెలవారీ ఆదాయ పరిమితిని కేంద్రం సవరించింది. 4.5లోల నుంచి 9లక్షలకు పెంచారు. జాయింట్ ఖాతాలున్నవారికి ప్రస్తుతం ఉన్న తొమ్మిది లక్షలనుంచి 15 లక్షలకు పెంచారు. ఈ పథకంపై ఇపుడు 7.10 శాతం వడ్డీ ఇస్తున్నట్లు ప్రకటించిన కేంద్రం రాబడులవైపు మరింతగా కన్నేసినట్లు తెలుస్తోంది. అటు వ్యవసాయ రంగంతోపాటు సామాజికా భివృద్ధిని కూడా సమతూకం చూపించిన నిర్మలా సీతా రామన్ సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే ఈ బడ్జెట్‌కు రూపకల్పన చేసినట్లు స్పష్టం అవుతోంది. అయితే ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలు, మూలధన లబ్ధిపై సుంకాలు వంటివాటిని సడలింపులు తీసుకురావడం వల్ల విదేశీ పెట్టుబడులు పెరుగుతాయనడంలో ఎలాంటి సందేహంలేదు.

> మానవుడు తాను ఆర్జించుకున్న సంపద, విజ్ఞానం, సదుపాయాలకన్నా ఎక్కువ విలువైనవాడు. ఈ అంశాన్ని విస్మరించినప్పుడు చెడ్డరోజులు వస్తాయి.
>
> 
>
> ఎక్కిరాల కృష్ణమాచార్య

> ఒక జాతిని అది ఉన్న స్థితి నుంచి, అది ఉండవలసిన స్థితికి మార్చేందుకు పోరాడేవారే నిజమైన రాజనీతిజ్ఞులు.
>
> 
>
> డబ్ల్యు.ఆర్.ఆల్గర్

## ప్రజావాక్కు

### ఆర్థికమాంద్య ప్రభావం

ఆర్థికమాంద్యం ముప్పు కారణంగా ఇంతకాలం ఐటి ఉద్యోగార్థులకుఎంతోఆకర్షణీయ గమ్యాలుగా ఉండినఅమెరికన్ కంపెనీలు పెద్దఎత్తున సిబ్బందిని తొలగిస్తూ వీధులపాలు చేస్తున్న దృశ్యం తీవ్ర ఆందోళనకరమైంది. ఇలా తొలగిస్తున్న వారిలో భారతీయ నిపుణులే ఎక్కువగాఉన్నారన్న సమాచారం. అందులో తెలుగువారు కూడా గణనీయమైన సంఖ్యలో ఉన్నట్లు వస్తున్న వార్తలు మరింత బాధాకరమైనవి. నిబంధనల దృష్ట్యా అమెరికన్ కంపెనీలు ఉద్యోగం నుంచి తొలగించిన వెంటనే వారు అమెరికాలో నివాసార్హత కూడా కోల్పోతారు. ఉద్యోగం కోల్పోయిన తర్వాత కేవలం రెండు నెలలు మాత్రమే అక్కడ ఉండే అవకాశం లభిస్తుంది. ఈలోగా అక్కడ మరొక ఉద్యోగం దొరకకపోతే అన్ని ఆస్తిపాస్తులు వదులుకొని స్వదేశానికి రావల్సిందే. ఇప్పటికే అమెరికాలో ఉద్యోగాలు కోల్పోయిన భారతీయులు ఇరవైవేల దాకా ఉన్నారని భవిష్యత్తులో ఈ సంఖ్య మరింత పెరగవచ్చని తెలుస్తోంది. ప్రపంచంలో పలు దేశాల్లో ఉద్యోగాలు పోగొట్టుకున్న టెకీలను దేశం కూడా వదిలిపొమ్మని కంపెనీలుఉత్తర్వులు ఇస్తున్నాయనితెలుస్తోంది. ఇప్పటికే వేలాది మంది తమకు నివాస భద్రత కల్పించాలని భారతీయ రాయబారకార్యాలయానికి వినతి పత్రాలు సమర్పించుకుంటున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పేదల బడ్జెట్ ప్రవేశపెట్టాలి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న బడ్జెట్ పేదల బడ్జెట్‌గా ఉండాలి. ముఖ్యంగా రైతు వ్యవసాయానికి అధిక ప్రాధాన్యతఇవ్వాలి. అలాగే విద్య, ఆరోగ్య సంక్షేమానికి పెద్దపీట వేయాలి. బడ్జెట్ లక్షల కోట్ల రూపాయలతో రూపొందించినా కేటాయించిన నిధులను ప్రజలకు చేరవయ్యే విధంగా ప్రభుత్వం చర్యలుతీసుకోవాలి. అలాగే ప్రజలకు ఉపయోగపడే బిల్లులు ఆమోదించాలి. పేదలకు నిరాశ్రయులకు వసతి కల్పించాలి. బడ్జెట్‌తో దేశం అభివృద్ధికి దోహదపడాలి.

-డి.చాంద్‌బాషా, కర్నూలు

### పదోన్నతులలో పండితులకు అన్యాయం

ఇటీవల విడుదల చేసినబదలీలు, పదోన్నతుల షెడ్యూల్లో భాషా పండితులకు తీవ్ర అన్యాయంజరుగుతోంది. ముఖ్యమంత్రి ప్రపంచ తెలుగు మహాసభల్లో పండితులకు న్యాయం చేస్తామని హామీఇచ్చారు. కానీ ఇప్పటికీ పదోన్నతుల్లో అవకాశం లేదు. ఇది తీవ్ర నిరాశను కలిగించింది. ఇకనైనా విద్యాశాఖ అధికారులు సత్వరమే భాషా పండితులకు న్యాయం చేయాలి. సమస్యను పరిష్కరించాలి.

-యాడవరం చంద్రకాంత్ గౌడ్, సిద్దిపేట

### టెట్,టిఆర్టీ నిర్వహించాలి

గురుకులాలు, డిఎస్సీలకు టిజిటి, పిజిటి రాయాలంటే టెట్ (ఉపాధ్యాయ అర్హత పరీక్ష) తప్పనిసరి. దానికి సంబంధించి తెలంగాణ ప్రభుత్వం గత జూన్‌లో టెట్ నిర్వహించింది. రాష్ట్ర ఆవిర్భావం అనంతరం 2016లో మొదటిసారి నిర్వహించిన మళ్లీ ఆరేళ్లకు 2022లో ఈపరీక్ష జరిపింది. అయితే అందులో చాలామంది అర్హతసాధించలేకపోయారు. డిఎడ్, బిఎడ్ అభ్యర్థులు, విద్యార్థులు లక్షలమంది మళ్లీపరీక్ష కోసం ఎదురుచూస్తున్నారు. వీరిని దృష్టిలో ఉంచుకొని సర్కార్, విద్యాశాఖ సానుకూల నిర్ణయంతో టెట్ మరోసారి నిర్వహించాలి. రాష్ట్రంలో ఎస్జీటీలకు పేపర్-1, స్కూల్‌అసిస్టెంట్లకు పేపర్-2 నిర్వహించడంలో తెలుగు, హిందీ, ఉర్దూభాషా పండితులు నష్టపోతున్నారు. భాషా పండితులకు ఎపిలో నిర్వహిస్తున్న పేపర్-3 మాదిరిగానే తెలంగాణలోనూ జరపాలి. పేపర్-2లో పండితులకు సంబంధం లేని సబ్జెక్టుల నుంచి ఇచ్చే 60 మార్కులు తొలగించాలి. ఎక్కువ మంది అభ్యర్థులు అర్హత సాధించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

-తలారి గణేష్, హైదరాబాద్

### ఇళ్ల పథకంలో లోపాలు

పేదలందరికీ ఇళ్ల పథకం కింద వివిధ ప్రభుత్వ కాలనీలలో చేపడుతున్న ఇళ్లనిర్మాణాలలో నాణ్యతా ప్రమాణాలను కాంట్రాక్టర్లు గాలికొదిలేస్తున్నారు. కనీసం నేలను ఎత్తు చేయకుండా నిర్మాణాలు చేపట్టడం వలన వరద ప్రవాహాలకు గురయ్యే ప్రమాదం ఉంది. ఇటీవలి కురిసిన వర్షాలకు కొన్నికాలనీలలో ఇళ్లగోడలు కూలిపోవడం చూస్తుంటే నాణ్యత ఎంత దారుణంగా ఉందో ఇట్టే అర్థమవుతోంది. కొన్ని కట్టడాలలో పునాది గోడ కింద ఇనుప చువ్వలు కనిపించడం, శ్లాబులలో పగుళ్ల వంటి లోపాలు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

### పాలకపక్షాలను విమర్శించడమే పని

పాలకపక్షాలు ఏం చేస్తున్నా ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. ప్రతినిత్యం అవితు.చ తప్పకుండాపనిచేస్తున్నాయి. అయితే అధికారపార్టీనితిడుతూ కూర్చోవడంవల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం కలగడుపైగా వారికి రాజకీయ నాయకులపై చుల కనభావం కలుగుతుంది. వారిని అస్యహించుకుంటారు. అయితే వారు ఏవీపట్టించుకోరు. అధికార పక్షాన్ని విమర్శించటమే తమ పని అన్నట్టుగా ప్రవర్తిస్తారు. తమలో మార్పు తెచ్చుకునే ప్రయత్నంచేయరు. రాష్ట్రంలోను, దేశంలోను ఉన్న ప్రతిపక్షాల లక్ష్యం ఒక్కటే.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఇంధనాల పొదుపు దేశ ప్రగతికి మలుపు

*ఇంధన ధరలు పెరుగుతున్న నేపథ్యంలో చాలా రాష్ట్రాల్లో ఈ వాహనాల కొనుగోలు అధిక మైంది. ఫలితంగా పర్యావరణహిత కాలుష్యరహిత రవాణా వ్యవస్థ పురోగమిస్తుండడం శుభపరిణామం. ఈ వాహనాల తయారీ కంపెనీలు కూడా 2032 నాటికి దేశంలో 60 శాతం ఎలక్ట్రిక్ వాహనాలు ఉండేలా 2042 నాటికి 100 శాతం భారత రోడ్లపై ఎలక్ట్రిక్ వాహనాలు ఉండేలా పరిశోధనలు చేస్తుండడం అభినందనీయం. అప్పుడే ప్రస్తుతం మనదేశం మొత్తం దిగుమ తుల్లో 20 శాతం ఉన్న ఆయిల్, గ్యాస్ దిగుమతులు గణనీయం గా పడిపోయి పెద్ద మొత్తంలో విదేశీ మారకద్రవ్యం ఆదా అవు తుంది. అలాగే కాలుష్యరహిత వాతావరణాన్ని మన భావి తరాలకి అందించి జీవన ప్రమాణాలను మెరుగుపర్చగలం.*



కనుకుల యాదగిరి రెడ్డి

మనదేశంలో ప్రతియేటా జనవరిలో రెండు వారాలపాటు 'ఆయిల్, గ్యాస్ పొదుపు పక్షోత్సవాలు' కేంద్ర చమురు, సహజవాయువు, మంత్రిత్వశాఖ ఆధీనంలోని 'పిసిఆర్ఎ' సంస్థ నిర్వహిస్తుంది. ఈ 15 రోజులు విస్తృతంగా దేశవ్యాప్తంగా అనేక అవగాహన సదస్సులు, ప్రచారం చేస్తూ పాఠశాలలు, కాలేజీ విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్, క్విజ్‌పోటీలను నిర్వహించి బహుమతులు అందించింది. అలాగే ఇంధన పొదుపు చర్యలు చేపట్టిన ఫ్యాక్టరీలకి, కంపెనీలకు ఆర్.టి.సి లాంటి సంస్థలకు అవార్డులు రివార్డులు అందించి ప్రోత్సహిస్తుంది. అలాగే ఆయిల్, గ్యాస్ వినియోగంలో వచ్చిన నూతన సాంకేతిక విధానాలను తెలియపరిచి వాటి పొదుపు, సమర్థవంత వినియోగానికై సలహాలు, సూచనలు చేసింది. మనదేశంలో ఆయిల్, గ్యాస్ నిక్షేపాలు బహుతక్కువగా లభిస్తున్నాయి. అందుకే మనం విదేశాల నుండి దిగుమతి చేసుకోవడం ప్రతియేటా పెరుగుతూ వస్తుంది. 1984లో ప్రతిరోజు 278.073 మిలియన్ బ్యారెల్స్ ఆయిల్‌దిగుమతి చేసుకుంటే అదే2018లో 4543.634 మిలియన్ బ్యారెల్స్‌కి దిగుమతి పెరిగింది. దేశ జనాభా పెరగడం, వాహనాలు, పరిశ్రమలు, మౌలిక సదుపాయాల కల్పన వేగవంతం అవడంతో దేశంలో ఈ ఆయిల్, గ్యాస్ వినియోగం అధికమైంది. మరి ఇవి మన అవసరాలకు తగినట్లు మనదేశంలో లభించని కారణంగా విదేశాలపై ఆధారపడక తప్పడం లేదు. ప్రస్తుతం ఆయిల్ (ముడిచమురు) దిగుమతి 84.5శాతం, గ్యాస్ దిగుమతి 43శాతం మేర పెరగడం మన ఇంధన సంక్షోభాన్ని అర్థం చేసుకొని మెసులుకోవాల్సిన అవశ్యకత ఏర్పడింది. కేంద్రప్రభుత్వ ఆధీనంలోని పెట్రోలియం ప్లానింగ్ అండ్ ఎనాలసిస్ సెల్)' (పిపిఎసి) గణాంకాల ప్రకారం చూస్తే 2021-22 ఆర్థిక సంవత్సరంలో 212.2 మిలియన్ టన్నుల ముడిచమురు (క్రూడ్ ఆయిల్)ని విదేశాల నుండి దిగుమతి చేసుకునందున 119 బిలియన్ అమెరికన్ డాలర్లను ఆయా దేశాలకు చెల్లించాల్సి వచ్చింది. అంటే తొమ్మిది లక్షల రూపాయల అమూల్యమైన విదేశీ మారక (ద్రవ్యాన్ని ఫోరెక్స్)ని మనదేశం కోల్పోయింది. 2006-07 ఆర్థిక సంవత్సరంలో 27 దేశాల నుండి దిగుమతి చేసుకుంటే నేడు 42 దేశాల నుండి వ్యూహాత్మకంగా తక్కువ ధరకి సరఫరాచేసే దేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నా కూడా అమెరికన్ డాలర్ మారకపు రేటు పెరుగుతుండటం మూలంగా పెను ఆర్థికభారం మనపై పడుతుంది. 2020-21లో 33 బిలియన్ క్యూబిక్ మీటర్ల లిక్విఫైడ్ నాచురల్ గ్యాస్‌ని దిగుమతి చేసుకున్నందుకు 7.9 బిలియన్ అమెరికన్ డాలర్లు చెల్లిస్తే అదే 2021-22లో కొద్దితక్కువగానే అంటే 32 బిలియన్ క్యూబిక్ మీటర్ల గ్యాస్‌ని దిగుమతి చేసుకున్నా 11.9 బిలియన్ల అమెరికన్



డాలర్లు మనం వెచ్చించాల్సివచ్చింది. అలాగే 2021 సెప్టెంబర్ మాసం మొత్తం 17.5మిలియన్ టన్నుల ముడి చమురు దిగుమతి చేసుకున్నందున ఆనాడు కేవలం 9.3 అమెరికన్ బిలియన్ డాలర్లు వెచ్చిస్తే అదే 2022 సెప్టెంబర్ మాసంలో అంతే పరిమాణంలో 17.6 మిలియన్ టన్నులకు 12.8 అమెరికన్ బిలియన్ డాలర్లు చెల్లించాల్సి వచ్చింది. అంటే 28 శాతం ధరల భారం మనపై పడింది. తద్వారా ప్రజలపై కూడా పెట్రోల్, డీజిల్ ధరల ప్రభావం అధికమైంది. వీటి ధరలు పెరిగాయంటే ప్రతి వస్తువు, ఆహార పదార్థాల తయారీపై కూడా ప్రభావం పడి ఆయా రంగాలలో అంటే బస్సుఛార్జీలు, ఆటో ధరలు ట్రాక్టర్, రవాణా వాహనాల, కిరాయిలు పెరుగుతున్నాయి. సామాన్యుడి ఆహార పదార్థాలపైన ధరలు పెరిగి బతుకు భారం అవుతుంది. తక్కువ ధరకు కాలుష్యరహిత ఇథనాల్‌ని పెట్రోల్‌లో10 శాతం నుండి 20 శాతానికి కలపడం, అలాగే ఎలక్ట్రికల్ బ్యాటరీ ఆధార వాహనాలకు ప్రోత్సహకాలు అందించడం, దేశంలో ప్రస్తుతం 54 శాతం మాత్రమే ఎలక్ట్రిఫికేషన్ ఉన్న రైలు మార్గాలని 100శాతానికి పెంచడం, నగరాలలో మెట్రోరైల్ మార్గాలని పొడిగించడం, అలాగే రోడ్డు మార్గంలో ట్రాఫిక్ ఇబ్బందులతో సతమతం కావడానికి కారణమైన ప్రార్థనా మందిరాలని మతపెద్దలని ఒప్పించి దేశ ఇంధన భద్రతకి సహకరించాలని, కాలుష్యాన్ని నివారించాలని మెప్పించి సులభతరంగా రోడ్డు మార్గాలు విస్తరించేలా చేయడంతో పెట్రోల్, డీజిల్ పొదుపు అధికమవుతుంది. లేకుంటే ఇంధన సంక్షోభం మరింత పెరుగుతుంది. 2022 నాటికి ప్రపంచంలోనే ఆయిల్ అధిక వినియోగంలో అమెరికా, చైనా తరువాత భారత్ మూడో స్థానంలో కొనసాగుతుంది. 2022-23లో భారత్ ప్రతి రోజు ఐదు మిలియన్ బ్యారెల్స్ ఆయిల్ వినియోగం అవుతుంది. ఒక బ్యారెల్ (159 లీటర్లు) ఇది 2032-33 నాటికి మరో పది సంవత్సరాలలో ఏడు మిలియన్ బ్యారెల్స్‌కి చేరే అవకాశం ఉంది. అంటే మనదేశ ఆయిల్ దిగుమతి 84.5శాతం నుండి 90 శాతానికి పెరుగుతోంది అన్న సూచన ఆందోళన కలిగిస్తున్న అంశం. అందుకే నీతి ఆయోగ్ సూచన మేరకు పెట్రోల్‌లో పది శాతం ఇథనాల్‌ని కల్పడం 2025నుండి దీనిని 20 శాతానికి పెంచారు. తద్వారా మనదేశానికి ప్రతియేటా నాలుగు అమెరికన్ బిలియన్ డాలర్లు (32 వేల కోట్ల రూపాయలు) ఆదా అవుతాయి. అలాగే ప్రస్తుతం ఉత్పత్తి అవుతున్న ఇథనాల్ 750 కోట్ల లీటర్ల నుండి 1500కోట్ల లీటర్లకి పెరుగుతుండడం రైతులకు ధైర్యాన్ని ఇస్తుంది. చెరకు, తీపిజొన్న, మొక్కజొన్న నుండి ఈ ఇథనాల్ ఉత్పత్తి చేస్తారు. ఎలక్ట్రిక్ వాహనాలు పూర్తి ప్రత్యామ్నాయంగా మారే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. ఇంధన ధరలు పెరుగుతున్న నేపథ్యంలో చాలా రాష్ట్రాల్లో ఈ వాహనాల కొనుగోలు అధిక మైంది. ఫలితంగా పర్యావరణహిత కాలుష్యరహిత రవాణా వ్యవస్థ పురోగమిస్తుండడం శుభపరిణామం. ఈ వాహనాల తయారీ కంపెనీలు కూడా 2032 నాటికి దేశంలో 60 శాతం ఎలక్ట్రిక్ వాహనాలు ఉండేలా 2042 నాటికి 100 శాతం భారత రోడ్లపై ఎలక్ట్రిక్ వాహనాలు ఉండేలా పరిశోధనలు చేస్తుండడం అభినందనీయం. అప్పుడే ప్రస్తుతం మనదేశం మొత్తం దిగుమతుల్లో 20 శాతం ఉన్న ఆయిల్, గ్యాస్ దిగుమతులు గణనీయంగా పడిపోయి పెద్ద మొత్తంలో విదేశీ మారకద్రవ్యం ఆదా అవుతుంది. అలాగే కాలుష్యరహిత వాతావరణాన్ని మన భావి తరాలకి అందించి జీవన ప్రమాణాలను మెరుగుపర్చగలం. ●

# కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ బడులు

మిద్దె సురేష్

తెలంగాణ సర్కార్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మన ఊరు- మనబడి, మన బస్తీ- మన బడి కార్యక్రమం విస్తృతంగా పల్లెపల్లెనా అదే విధంగా పట్టణ ప్రాంతాలలో మన బస్తీ-మన బడి కార్యక్రమం గల్లీగల్లీనా ప్రచారం చేస్తూ పాఠశాలల రూపురేఖలు మార్చడానికి మొదటివిడతలో మొత్తం 9,123 పాఠశాలలను రూ. 3,497,62 వేల కోట్లతో ఆధునీకరిస్తామని సంబంధిత మంత్రి తెలిపారు. ఇప్పటికే 1200 పై చిలుకు బడుల పనులు పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని సంబంధిత ప్రభుత్వ అధికారులు సూచించారు. తెలంగాణలో అక్షరాస్యతను పెంపొందించాలనే దృఢసంకల్పంతో ఈ నిర్ణయం తీసుకుంది రాష్ట్రప్రభుత్వం. ప్రభుత్వ పాఠశాలలో 12 రకాల వసతులు కల్పించేందుకు ఈ పథకాన్ని ప్రారంభించామని అధికార పార్టీ బిఆర్ఎస్ నాయకులు చెప్పుతున్నారు. గ్రామీణ గిరిజన వెనుకబడిన ప్రాంతాల్లో నిరక్షరాస్యత అధికంగా ఉందని పిల్లల చదువు ముందుకు సాగడం లేదని వారి చదువుకు కనీస వసతులు లేవని భావించి వారి అక్షరాస్యత పెంపొందించేందుకు తెలంగాణ ప్రభుత్వం గురుకులాలు, నవోదయలు వంటి విద్యాసంస్థల ద్వారా ఉచిత నాణ్యమైన విద్యను అందిస్తుంది. పిల్లలు విద్యకు ప్రధానంగా పేదరికం ద్వారానే దూరం అవుతున్నారని భావించి పిల్లలకు నాణ్యమైన విద్యతోపాటు తల్లిదండ్రులకు రైతుబంధు, కుటీర పరిశ్రమల వారికి, మహిళ సంఘాలకు వంటి మొదలైన అర్హులందరికి సంక్షేమ పథకాలు అందిస్తూ ఉపాధి అవకాశాలు కల్పిస్తుంది. ఈ నివేదికలో ప్రధానంగా పిల్లలపై పేదరికం తీవ్రప్రభావం చూపుతుందని వెల్లడించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్నివర్గాల వారికి అవగాహనకల్పిస్తూ బడుల సంఖ్యను పెంచింది. ఇదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయాలకు అతీతంగా సమన్వయంతో ముందుకు పోవాలని ఆశిస్తూ 6-10వయస్సు పిల్లలు ప్రతి ఒక్కరూపాఠశాలలకు పంపుతూ ఆఖరుకు జనాభా లెక్కలో లేనివారు(వలసదారులు, సంచార తెగలు)బడులలో చేరుస్తున్నారు. అంటే రాష్ట్రప్రభుత్వం విశేషమైన కృషిచేసింది. తల్లిదండ్రులు ఈ మధ్యకాలంలో ప్రైవేట్ విద్యాసంస్థల కన్నా ప్రభుత్వపాఠశాలలవైపే ఎక్కువ మొగ్గ



చూపుతున్నారని పలు నివేదికలు తెలిపాయి. రాష్ట్రంలో జనాభా లెక్కల ప్రకారం 27,78,000మంది 6-10 వయస్సువారుంటే 1-5తరగతుల్లో చేరే విద్యార్థుల సంఖ్య 31,10,153 మంది ఉన్నారు. కానీ 9-10తరగతులకు వచ్చేసరికి 10,92,039 మందే ఉంటున్నారు. టెన్త్‌కు వచ్చేసరికి డ్రాపౌట్స్ 12.29 శాతం ఉంటుంది. జయశంకర్ జిల్లాలో అత్యధిక డ్రాపౌట్స్ ఉంది. చదువు ఎక్కువగా మానేసేవారు మారుమూల గ్రామాల్లోనే ఉన్నారు. గ్రామీణాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిర్విరామంగా కృషిచేస్తుంది. గత ప్రభుత్వాలతోపోలిస్తే విద్యారంగం తెలంగాణ రాష్ట్రప్రభుత్వంలో ఊహించిన దానికంటే అధికంగా ఉందని విద్యానిపుణులు అంటున్నారు. మొత్తం మూడు దశలలో మూడు ఏళ్లలోరాష్ట్రంలోని 26,055 ప్రభుత్వ పాఠశాలల ఊపురేఖలు మార్చాలని రాష్ట్రప్రభుత్వం సంకల్పించింది. సర్కారు పాఠశాలలో మౌలికవసతులు కల్పించాలని నిర్ణయించి వేగవంతంగా అమలు చేస్తుంది. ఈ పథకానికి ఎన్నారైల నుంచి కూడా మంచిస్పందన వస్తుంది. 25లక్షల నుంచి కోటివరకు ఇస్తే బడికి దాతపేరు పెడతామని, పది లక్షలు ఇస్తే తరగతికి దాతల పేర్లు పెడతామని ప్రకటించింది. మొదటి దశలో 35శాతం పాఠశాలలను గుర్తించి వాటిని స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలద్వారా అభివృద్ధి చేస్తున్నట్లు సంబంధిత మంత్రి తెలియ చేశారు. జిల్లా స్థాయిలో మూడుసమావేశాలు నిర్వహించాలని జిల్లాల్లోమంత్రుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, జెడ్పీచైర్మన్ అధ్యక్షతన జెడ్పిటిసి, ఎంపిపిలు, లైబ్రరీ ఛైర్మన్‌లు స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని గతంలోనే మంత్రులు, కలెక్టర్‌లకు ఆదేశించింది. ప్రతి ఒక్క హైస్కూలులో గ్రంథాలయాన్ని ఏర్పాటుచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ప్రభుత్వపాఠశాలలకు పూర్వ విద్యార్థులసహాయం కూడా తీసుకోవాలని భావించి అందరి సహకారంతో ప్రభుత్వ బడులను కార్పొరేట్‌దీటుగా ఆహ్లాదకరమైన వాతావరణంలో నాణ్యమైన విద్యనుఅందించాలనే లక్ష్యంతో ముందుకుపోతుంది. కేజి టు పిజి ఉచిత విద్యలో భాగంగా ఇప్పటికే అనేక కార్య క్రమాలు తీసుకుని దశలవారీగా ఈప్రక్రియ పూర్తి చేస్తూ వేయి గురుకులాలు ఏర్పాటు చేయగా సుమారు ఐదులక్షల మంది విద్యార్థులు చదువుతుండగా ఒక్కోవిద్యార్థిపై ఒకలక్ష 25వేలు ఖర్చు చేస్తున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. పెరుగుతున్న పోటీ ప్రపంచంలో విద్యాప్రమాణాలు మెరుగుపడాలని దానికి అనుగుణంగా మార్పులు తీసుకువస్తుంది ప్రభుత్వం. ●

# ప్రజల ఆరోగ్య బాధ్యత ప్రభుత్వాలదే!

దండంరాజు రాంచందర్ రావు

దేశ అభివృద్ధికి అత్యంత ముఖ్యమైన కొలమానం ఆరోగ్యం. భారత రాజ్యాంగం పౌరులకు ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కు ప్రసాదించింది. జీవించడం అంటే కేవలం బతకడం మాత్రమే కాదు. ఆరోగ్యంగా బతకడమని అర్థం. అయితే వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ప్రధాని నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2002 జాతీయ ఆరోగ్య పథకాన్ని, 2017లో కొంత మార్పులు చేర్పులు చేసి మళ్లీ జాతీయ ఆరోగ్య విధానం 2017గా ప్రకటించారు. ఈ పథకాన్ని 2018లో ఆయుష్మాన్ భారత్ పథకంగా మార్చి ప్రకటించారు. ఈవిధంగా ఆరోగ్యపథకాలు మాత్రం అనేక రూపాంతరాలు చెంది చివరికి ఆరోగ్యబీమా పథకం కిందమారిపోయింది. కేవలం పథకాల పేరు మార్పులు ఇతర విధంగా రూపాంతరం చెందినవి కానీ దేశ ప్రజల ఆరోగ్యం నానాటికీ కృంగికృశించిపోతున్నది. ఆరోగ్య సూచికలు నానాటికీ దిగజారిపోతున్నాయి తప్ప మెరుగుపడలేదు. మెరుగుపడడానికి ఖచ్చితమైన ఎలాంటి చర్యలు తీసుకున్నట్లు కూడా కనపడడం లేదు. భారత్‌లో వైద్యరంగానికి కేటాయిస్తున్న బడ్జెట్ జిడిపిలో కేవలం 1.15 శాతం మాత్రమే. జాతీయ ఆరోగ్య విధానం ప్రకారం ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు బడ్జెట్ కేటాయింపు పెంచుతున్నామన్నారు. కానీ గడిచిన సంవత్సరాల్లో ఆరోగ్యబడ్జెట్ మొత్తం జిడిపిలో 1.1శాతానికి మించి కేటాయించలేదు. అంతర్జాతీయ సగటు కేటాయింపులు చూస్తే 4.9 శాతంగా ఉంది. మళ్లీ ఇప్పుడు జాతీయ విధానం 2017 ప్రకారం ప్రస్తుతం 1.15 శాతంగా ఉన్న ఆరోగ్య బడ్జెట్‌ను 2025 నాటికి 2.25 శాతానికి పెంచుతామని ప్రభుత్వం పేర్కొన్నది. సాధారణంగా బ్రాండెడ్ ఔషధాలను తయారు చేసే కంపెనీలే జనరిక్ మందులను కూడా ఉత్పత్తి చేసి మార్కెట్ చేస్తుంటాయి. కాబట్టి బ్రాండెడ్ మందుకి జనరిక్ మందుకి వాటి నాణ్యతా ప్రమాణాలలో, పనితీరులో ఎటువంటి తేడా ఉండదు. కానీ ధరలలో 300 శాతం నుంచి వెయ్యి శాతం వరకు భారీగా తేడా ఉంటుంది. జనరిక్ మందు ఖరీదు రూ.2 ఉంటే మందులు కంపెనీలు బ్రాండెడ్ మందు ధరలను రూ.40 నుండి రూ.50గా నిర్ణయిస్తారు. అంతేకాకుండా జనరిక్ మందులపై అత్యంత దుర్మార్గంగా దష్ప్రచారం చేస్తున్నారు. మందుల కంపెనీలు జనరిక్‌మందులను తొక్కేస్తూ బ్రాండెడ్ మందుల ద్వారా భారీ స్థాయిలో దోపిడీ చేస్తున్నాయి. ప్రస్తుతం ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనాను తట్టుకునేందుకు వాడుతున్న మందులు, మాస్కులను కూడా నకిలీవి తయారు చేసి ఇబ్బడిముబ్బడిగా అమ్మేస్తూ ప్రజలను అత్యంత దారుణంగా దోపిడీకి గురి చేస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాల ప్రకారం వైద్యుల నిష్పత్తి పెరుగుతున్నా జనాభా అనుగుణంగా ఉండడం లేదు. మనదేశంలో నేటికీ లక్షల మంది డాక్టర్లు, నర్సుల కొరత ఉన్నది. ఇంతేకాక టెక్నీషియన్ల కొరత ఎప్పటికీ తోడుగానే ఉంటున్నది. అంటే ప్రస్తుతం ఉన్నటువంటి వైద్యఆరోగ్య సిబ్బందిని మినహాయిస్తే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రా



ల్లో దాదాపు 50 శాతం తక్కువగా ఉన్నట్టు తెలుస్తున్నది. ఈ విధమైన సిబ్బంది కొరతతో ప్రజలకు వైద్య ఆరోగ్యసేవలు అందించడం చాలాకష్టంతో కూడుకున్న పని. మనదేశంలో ప్రస్తుతం ఆరోగ్య అవసరాలను తీర్చేందుకు దాదాపు 85 శాతం కార్పొరేట్ వైద్యవ్యవస్థలే ఆధారంగా మారిపోయాయి. అనేక కార్పొరేట్ సంస్థలు వైద్యరంగంలో ప్రవేశించి వైద్యాన్ని వ్యాపారంగా మార్చేసినవి. ఎందుకంటే అవసరం ఉన్నా లేకున్నా వైద్యపరీక్షలు అన్నింటినీ రాసి ఖర్చును తడిసి మోపెడు చేయడం, మందుల రేట్లు 300శాతం నుంచి వెయ్యి శాతం వరకు అదనంగా వేసి దోచుకోవడం, డాక్టర్ల ఫీజుల కింద లక్షలాది రూపాయలు వసూలు చేయడం మొదలైన చర్యలతో మానవ విలువలు తుంగలో తొక్కి పేషెంట్లను దోపిడీ చేస్తూ ప్రజారోగ్యాన్ని పెద్దవ్యాపారంగా మార్చుతూనే ఉన్నారు. తత్ఫలితంగా మిగిలి ఉన్న ప్రభుత్వ వ్యవస్థలు ప్రభుత్వ విధానాల పర్యవసానంగా రోజురోజుకు దిగజారిపోతూ ప్రజల విశ్వాసాన్ని కోల్పోతున్నాయి. ప్రపంచీకరణ వలన ప్రజారోగ్య రంగంలోకి కొన్ని విదేశాలలో ఉన్నవిధంగా ఆరోగ్యబీమాలు దేశంలోనికి ప్రవేశించినాయి. ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం తెచ్చి భారతదేశంలోకి విదేశీ ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు తలుపులు తెరిచినారు. దేశంలో కూడా కొత్త కొత్త ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలు పుట్టుకొచ్చాయి. ప్రభుత్వం ఈ విధమైన చట్టాలను తెచ్చి ప్రభుత్వ ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అవకాశం కల్పించింది. వాస్తవానికి రాజ్యాంగం ప్రకారం ప్రజారోగ్యం ప్రభుత్వాల బాధ్యత. ప్రజల హక్కు. కానీ ప్రభుత్వాలు రాజ్యాంగ నిబంధనలు తుంగలో తొక్కి ప్రజారోగ్య బాధ్యత నుంచి తప్పుకోవాలని ఆరోగ్యపథకాలు ప్రకటించడం సిగ్గుచేటు. కేవలం అత్యవసర వైద్య అవసరాలకోసం ఒక్క శాతానికి ఉపయోగపడే ఇటువంటి పథకాలను ప్రవేశపెడుతూ భారత ప్రజలందరి పేరుతో ప్రజాధనాన్ని ప్రైవేట్ కంపెనీలకు, కార్పొరేట్ వైద్యశాలలకు ధారాదత్తం చేయడం అత్యంత శోచనీయమైన విషయం. ప్రభుత్వాలు ఇన్సూరెన్స్ కంపెనీలకు చెల్లించే మొత్తాన్ని ప్రభుత్వ వైద్యఆరోగ్య సంస్థ మీద ఖర్చుపెడితే అంతకు పది రెట్లు నాణ్యమైన వైద్యాన్ని ప్రభుత్వరంగంలోనే అందించేఅవకాశం ఉన్నది. మనదేశ భారత ఆరోగ్యరంగాన్ని పరిశీలిస్తే మానవ మనుగడకే ప్రమాదకరంగా పరిణమించిన ఎన్నో తీవ్రమైన వ్యాధులు, ఆరోగ్య విపత్తుల సమయంలో కేవలం ప్రభుత్వ వైద్య ఆరోగ్య వ్యవస్థలు మాత్రం భారత ప్రజల ప్రాణాలు రక్షించేందుకు కృషి చేశాయి. నేడు మనదేశాన్ని కానీ, యావత్ ప్రపంచాన్నీ కానీ గడగడలాడిస్తున్న కరోనాపై యుద్ధం చేస్తున్నది కూడా 99.9శాతం ప్రభుత్వ వ్యవస్థలే. కావున వైద్య ఆరోగ్యరంగాన్ని జాతీయీకరణ చేయాలి. అందులో భాగంగా భారత ప్రజలందరికీ ఆరోగ్యాన్ని ఒక హక్కుగా చట్టబద్ధత కల్పించాలి. కార్పొరేట్ వైద్యశాలల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలి. ఈ వైద్యశాలలో తక్కువ ఆదాయం కలిగి ఉన్నవారికి దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న నిరుపేదలందరికీ తెల్ల రేషన్‌కార్డు ఉన్నపేదలకు ఉచితవైద్యాన్ని అందించేవిధంగా నియమ నిబంధనలు రూపొందించాలి. డాక్టర్ల ఫీజులు, వైద్యపరీక్షల ధరలు, మందుల ధరలను కూడా ప్రభుత్వమే నిర్ణయించాలి. ఉల్లంఘించిన వైద్యశాలల యాజమాన్యాలపై కఠినచర్యలు తీసుకోవాలి. అందరికీ సమానమైన నాణ్యమైన ఉచితవైద్య సేవలు అందించాలి. ప్రభుత్వ రంగంలోని వైద్యఆరోగ్యవ్యవస్థలను బలోపేతం చేసేందుకుప్రపంచ ఆరోగ్యసంస్థలకమిటీలు సూచించినట్లు ఆరోగ్యబడ్జెట్‌ను దేశ జిడిపిలో కనీసం పదిశాతం కేటాయించాలి. ప్రభుత్వరంగంలోని వైద్య ఆరోగ్యవ్యవస్థలన్నింటిలో డాక్టర్లు, నర్సులు, సాంకేతిక నిపుణులను, పారిశుధ్య సిబ్బందిని పూర్తిస్థాయిలోనియమించాలి. వారికి గౌరవప్రదమైన వేతనాలతోపాటు ఉద్యోగభద్రత కల్పించాలి. ప్రజారోగ్య వ్యవస్థలను బలోపేతంచేసి ఆరోగ్యభారతాన్ని రూపొందించాలి. ●

2-02Pg6exHMNWJQE:Layout 1 2/2/23 12:36 AM Page 1



## 'అవసరం ఉంటే ఉండడం.. అవసరం తీరాక ముఖం చాటేయడం శ్రీధర్‌రెడ్డి నైజం

## వారి అరాచకాలు ఇన్నాళ్లు మౌనంగా భరించాం'

**నెల్లూరు అర్బన్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** ఎవరితో అవసరం ఉంటే వారితో ఉండడం, అవసరం తీరిన తరువాత పట్టించుకోకపోవడం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి నైజం అని జెడ్పీ ఛైర్మన్ ఆనం అరుణమ్మ, వైఎస్సీపీ నేత ఆనం విజయ్‌కుమార్‌రెడ్డి మండిపడ్డారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా పరిషత్ నూతన కార్యాలయంలో బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ నాయకులుగా ఎదిగే అవకాశం ఇచ్చిన పార్టీని కొందరు వీడుతున్నారు. ఇది మంచిది కాదు. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న జగన్‌కు అండగా ఉండాలన్నారు. రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి వైఎస్సీపీ నుండి టీడీపీ తరఫున పోటీ చేస్తానన్నారు. వైఎస్సీపీ ఇచ్చిన గుర్తింపుతో నేతగా ఎదిగారన్నారు. ఎందరో నేతలు ఉన్నా ఎమ్మెల్యేగా అవకాశం కల్పించిందన్నారు. ఎన్నికల్లో వెంట పెద్దన్న పెద్దన్న అని శ్రీధర్‌రెడ్డి తన వెంట తిరిగారన్నారు. శ్రీధర్ గెలుపు కోసం కష్టపడ్డామన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత ఆయన ధోరణి మారిందన్నారు. ఆర్థికంగా ఎదిగేందుకు ఎంపికచేసుకున్న దారులు వారు పతనానికి దారి తీసిందన్నారు. ఏ ఆలోచన లేకుండా ప్రభుత్వం మీద నిందలు వేయడం తగదన్నారు. ఎమ్మెల్యేగా గెలిపించినప్పటి నుంచి ఆయన చేసిన పనులు చూసి అందరూ అవాక్కయ్యారన్నారు. రౌడీషీటర్లకు నెల జీతాలు ఇచ్చి మీడియా ప్రతినిధులు, అధికారులను కొట్టించారని, తనే కొట్టించానని శ్రీధర్‌రెడ్డి చెప్పారన్నారు. గ్రామాల్లో ఆయన చెప్పిన మాట వినకపోతే ఇబ్బంది పెట్టారన్నారు. శ్రీధర్‌రెడ్డి సోదరుడు గిరిధర్‌రెడ్డి అరాచకాలు చేశారన్నారు. అక్రమాలు పార్టీ అధిష్ఠానం దృష్టికి వెళ్లాయన్నారు. జెడ్పీ ఛైర్మన్‌గా ఎన్నికైన తరువాత పనులు చేయవద్దని అధికారులను ఆదేశించారన్నారు. పార్టీ ప్రయోజనాల దృష్ట్యా ఇన్నాళ్లు మౌనం వహించామన్నారు. ఎవరితో అవసరం ఉంటే వారితో ఉండడం, అవసరం తీరిన తరువాత పట్టించుకోకపోవడం శ్రీధర్‌రెడ్డి నైజం అన్నారు. కాంగ్రెస్‌లో కౌన్సిలర్ సీట్ కూడా ఇవ్వకపోయినా జగన్ దయతో రెండు సార్లు ఎమ్మెల్యే అయినా ఓట్లు వేసిన ప్రజలను ఇబ్బంది పెట్టారన్నారు. శ్రీధర్‌రెడ్డి అక్రమాలు అవినీతిపై అధిష్ఠానానికి ఫిర్యాదు చేశామన్నారు. పద్ధతి మార్చుకోమని అధిష్ఠానం హెచ్చరించిందన్నారు. నాలుగేళ్లు ఓపికగా సహించిందన్నారు. శ్రీధర్‌రెడ్డి వైసీపీలో నుంచి వెళుతున్నాడంటే అధికారులు, వ్యాపారులు సంతోషిస్తున్నారన్నారు. లోకేష్, చంద్రబాబు, నారాయణను శ్రీధర్‌రెడ్డి కలిశారన్నారు. ఇది అందరికీ తెలిసిందేనన్నారు. ఆనం రామనారాయణరెడ్డి గొంతులో టీడీపీ మాటలు వస్తున్నాయని, ఇది సరైన పద్ధతి కాదని, వైఎస్‌ఆర్‌కు రామనారాయణరెడ్డి అంటే ఎంతో అభిమానమన్నారు. కష్టంలో ఆయన బిడ్డ వస్తే ముఖం చాటేశారని, టీడీపీలోకి వెళతానంటే వద్దని అప్పుడు చెప్పామని, టీడీపీలో గౌరవం లభించలేదన్నారు. ఎమ్మెల్సీ తెచ్చుకోలేక భంగపడి ప్రజలకు ముఖం చూపించుకోలేకపోయారన్నారు. నేను ఆ పరిస్థితి చూశాని, జగన్ దయ తలచి వెంకటగిరి సీట్ ఇచ్చారన్నారు. మంత్రి పదవి ఇవ్వలేదనే కోపంతో మంత్రి అధికారులను ఇబ్బంది పెట్టాడన్నారు. వివరాల గోవర్ధన్‌రెడ్డికి కూడా అండగా నిలవలేదన్నారు. జగన్ ఏమి పాపం చేశారని, విజయమ్మతో పాటు జగన్‌ను తిట్టిన ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చారని, ఇప్పుడు ఉద్యోగులు అంటున్నారన్నారు. ఈ వయసులో ఏమి కావాలి, మనసులో చెడు ఆలోచన ఉందన్నారు. జగన్ సీట్ ఇవ్వకపోతే ఆ రోజే ఆయన రాజకీయ జీవితం ముగిసేదన్నారు. ఆయనకు కూడా ఫోన్ ట్యాప్ చేశారని మాట్లాడడం సరి కాదన్నారు. అధిష్ఠానం ఆదేశిస్తే ఆనం రామనారాయణరెడ్డికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తామన్నారు. ఇతర రాష్ట్రాల్లో రియల్ ఎస్టేట్‌తో పాటు ఇతర వ్యాపారాలు ఉన్నాయని చెప్పారు. ఇప్పుడు మాత్రం తాను పేదవాడినని, డ్రామా ఆడుతున్నారన్నారు. టీడీపీ నేతలతో ముందుగా మాట్లాడుకుని నెల్లూరు రూరల్ నుంచి పోటీ చేస్తానని చెప్పారన్నారు. ఆనం రామనారాయణరెడ్డి సోదరుడిగా కంటే జగన్‌కు కార్యకర్త అని చెప్పుకుంటానన్నారు. ప్రాణహాని అని ఆనం రామనారాయణరెడ్డి చెప్పడం హాస్యాస్పదం అని ఆనం విధానాలు అనుమానాస్పదంగా ఉండడం వలనే ట్యాపింగ్ చేసి ఉండొచ్చన్నారు. ఆయన తీరును పార్టీ గమనిస్తోందన్నారు. అనిల్‌కుమార్ యాదవ్ దూకుడుగా మాట్లాడవచ్చు కానీ నిజాయితీ ఉంది, అందులో సగం నిజాయితీ కూడా రామనారాయణకు లేదన్నారు. నెల్లూరు రూరల్‌కు ఎవరిని ఇన్‌ఛార్జ్‌గా నియమించినా వారి వెంట నడుస్తామన్నారు.

# సంపూర్ణ మద్యపాన నిషేధం మరచిన ప్రభుత్వం

## - రాష్ట్రంలో కల్తీ మద్యం విక్రయాలతో కోట్లు గడిస్తున్న జగన్ బినామీలు

## -టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

**పలమనేరు,ఫిబ్రవరి 1,ప్రభాతవార్త:** ఎన్నికలలో జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలలో ఏ ఒక్క హామీలను సక్రమంగా అమలు చేయలేదని, ఎన్నికలలో సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తానని హామీ ఇచ్చిన జగన్ నేడు తాడేపల్లెలో దాక్కున్నారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు.యువగళం పాదయాత్ర 6వ రోజులో భాగంగా చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం, బైరెడ్డిపల్లె మండలం కమ్మనపల్లె వద్ద కస్తూరిబా విడిది కేంద్రం నుండి ఆయన పాదయాత్రను ప్రారంభించారు.టిడిపి నాయకులు,కార్యకర్తలు,ప్రజలు అధికసంఖ్యలో ఆయన పాదయాత్రలో పాల్గొన్నారు.దారిపొడవున ప్రజలను ఆయన ఆప్యాయంగా పలకరించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకున్నారు.బేలుపల్లె వద్ద వాల్మీకి సామాజికవర్గం సభ్యులతో ఆయన సమావేశం కావడం జరిగింది.అనంతరం కొలమాసపల్లె వద్ద మహిళలతో సమావేశమైన ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి గత ఎన్నికలలో అధికారం కోసం మహిళలను మాయమాటలతో మోసగించారని విమర్శించారు.45 సంవత్సరాల వయస్సు ఉన్న ఎస్సీ,ఎస్టీ,బిసి మైనారిటీ మహిళలకు పెన్షన్లు అందిస్తామని హామీలు కురిపించిన ముఖ్యమంత్రి వాటిని అమలు చేశారా అని ప్రశ్నించారు.ఇంటిలో ఎంత మంది విద్యార్థులుంటే అందరికీ అమ్మఒడి ఇస్తామని నేడు ఇంటిలో ఒకరికి పరిమితి పెట్టారన్నారు.గత ఎన్నికలలో మహిళల ఓటును సాధించాలనే లక్ష్యంతో సంపూర్ణ మద్యపాన నిషేధం అని నేడు కల్తీ మద్యంను రాష్ట్రంలో విక్రయిస్తు ప్రజల ప్రాణాలను హరిస్తున్నారన్నారు.రాష్ట్రంలో అధిక శాతం జగన్ బినామీల లికర్ మాఫియాల ద్వారానే కల్తీ మద్యం విక్రయాలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో సరఫరా చేస్తున్న మద్యంను ల్యాబులలో పరీక్షిస్తే అత్యంత విషతూల్యమని నివేదిక అందినట్లు పేర్కొన్నారు.రాష్ట్రంలో వ్యవసాయానికి అందించే పురుగుల మందుల కంటే రాష్ట్రంలో విక్రయించే మద్యం అధిక విషతుల్యంగా పనిచేస్తుందని హేళనచేశారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలుచేయని జగన్: గత ఎన్నికలలో జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన ఏ ఒక్క హామీలను అమలుచేయలేదని హామీలలోని సంక్షేమ పథకాలను ప్రజలకు క్రమం తప్పకుండా అందిస్తున్నామని ప్రజలను మోసగిస్తున్నారని విమర్శించారు. పథకాలను అందిస్తున్నామంటు చాప కింద నీరులా పెట్రోల్,డీజల్,వంట గ్యాస్ ధరల పెంపు తద్వారా నిత్యవసర వస్తువుల ధరలు పెంపుతో పాటు అనేక రకాల వస్తువుల ధరలు పెరిగాయాని దీంతో ప్రభుత్వం ప్రజలకు సంక్షేమం ద్వారా అందించిన నగదుకు రెండు రెట్లు అధికంగా వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు.వీటికి తోడు పన్నుల పెంపు,నూతనంగా చెత్త పన్ను,కరెంటు చార్జీల పెంపుతో ప్రజలను దోచుకుంటున్నారన్నారు. పలమనేరు మండంలోని నక్కపల్లె వద్ద ప్రభుత్వం తలపెట్టిన భూ రీసర్వే సరిహద్దు రాళ్ళను నారా లోకేష్ పరిశీలించారు.ఈ మేరకు ఓ రైతు ఆతని భూమి ప్రభుత్వం రీ సర్వే చేసి ఉన్న విస్తీర్ణంలో కొంత తొలగించి నూతన పాసుపుస్తకాలను అందించిందని తెలిపారు.ఆ పాసుపుస్తకాన్ని చూసిన ఆయన ప్రభుత్వం రైతుల సొంత భూములను రీ సర్వే పేరుతో సర్వేలు చేసి వారి భూములకు అందించే పాసుపుస్తకాలలో ముఖ్యమంత్రి బొమ్మలు వేసుకోవడం ఏమిటని ప్రశ్నించారు.గతంలో ఎంతో మంది ముఖ్యమంత్రులు రాష్ట్రన్ని పాలించారని ఎవరు జగన్‌లా రైతుల పాసుపుస్తకాలలో బొమ్మలు వేసుకోలేదన్న విషయాన్ని గుర్తుచేశారు.రీ సర్వే చేపట్టడం సరే అయితే ఆ సర్వేలో రైతుల భూములు ఉన్న విస్తీర్ణంకన్నా తక్కువ భూములను నమోదు చేసి బలవంతంగా రైతులకు అందించడం ఏమిటని ప్రశ్నించారు.పాసుపుస్తకాలలో ముఖ్యమంత్రి బొమ్మలు వేసుకోవడంలో ఉన్న శ్రద్ధ సర్వేలో లేదని విమర్శించారు.ఇప్పటికే రైతులను ప్రభుత్వం అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తుంటే ప్రస్తుతం రీ సర్వేల పేరుతో రైతుల భూముల విస్తీర్ణం తగ్గించి ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు.ప్రజల సంక్షేమాల ఖర్చుకన్నా ప్రభుత్వ ప్రచారాలకు అధికంగా ఖర్చుచేస్తున్నారని విమర్శించారు.



పాదయాత్రగా వెళుతున్న నారా లోకేష్

# గ్రామీణ వికాసమే లక్ష్యం

≫ మ్యాల నుంచి బయటపడేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలన్నది తమ సంకల్పం అన్నారు.బీసీల కోసం శాశ్వత కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ చట్టం చేసామన్నారు,రాష్ట్రంలో ఆయా ప్రాంతాల నీటి ప్రయోజనాల దృష్ట్యా ఉత్తరాంధ్ర సుజల ప్రవంతి,పల్నాడు కరువు నివారణ పథకం, రాయలసీమ కరువు నివారణ ప్రాజెక్టులు పనులు వేగవంతం కావాలన్నారు.వైఎస్సార్ ఆసరా కింద దాదాపు 87లక్షల 74వేల 674మందికి లబ్ది .జగనన్న తోడు పథకం కింద దాదాపు 9 లక్షల 5వేల ముగ్గరికి లబ్ది, టైలర్లు, రజకులు, నాయి బ్రాహ్మణులకు జగనన్న చేదోడు కింద దాదాపు 3 లక్షల మందికి లబ్ధి, వెనుకబడిన మహిళలకు ఈబిసి నేస్తం పథకం, దీనికింద దాదాపు 6 లక్షల మందికి లబ్ది చేకూరుతుందన్నారు. అమ్మఒడి ద్వారా దాదాపు 46లక్షల మందికి లబ్దిపై పథకాలతో మొత్తంగా 5కోట్ల 8 లక్షల 8వేల 220మందికి లబ్ధి, నెలవారీ ఇచ్చే పెన్షన్లతో కలిపి సుమారు 6 కోట్ల మందికి ప్రయోజనాలు లభిస్తాయి..గ్రామాల్లో చేతి వృత్తుల వారిని ప్రోత్సహిస్తున్నామన్నారు.వారి ఉత్పత్తుల విక్రయాని మార్కెటింగ్ నెట్ వర్కును పటిష్టంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఇందుకు అనుగుణంగా ప్రఖ్యాత కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకుంటున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నూతన విద్యావిధానాన్ని అమలులోకి తీసుకుని వచ్చామన్నారు.బడుగు,బలహీన వర్గాల,సామాన్య కుటుంబాల విద్యార్థుల్లో నూతన విద్యాపరిజ్ఞాన వృద్ధికి,.పోటీ పరీక్షలను తట్టుకునేందుకు వీలుగా ఈ పాఠశాలలో బోధన జరుగుతుందన్నారు.ఇంగ్లీషుల్యాబులు ఇతరంశాల ద్వారా విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చెందే విధంగా బోధన సాగుతుందన్నారు.పోలీసులు స్త్రీలకు సంబంధించిన నేరాలపై వచ్చే ప్రతి అర్జీని స్వీకరించాలన్నారు.వారు ఇచ్చిన ఫిర్యాదులను ఎంత మాత్రం నిర్లక్ష్యం చేయకూడదన్నారు.ఆర్థిక నేరాలు,స్త్రీలకు వ్యతిరేకంగా జరిగే నేరాలకు సంబంధించిన ఫిర్యాదులపై వెంటనే స్పందించాలన్నారు.ఆయా కార్యక్రమాలను ప్రణాళికాయుతంగా అమలు చేసే విషయంలో అధికారులు సమన్వయంతో,పూర్తి పర్యవేక్షణతో అమలు చేయాలని అధికారులకు సీఎం జగన్ మౌలిక ఆదేశాలను అమలు చేసారు.వీటి అమలు దిశలో అధికార యంత్రాంగం కార్యచరణ చేపట్టింది,ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చిన ప్రతి సంక్షేమ పథకాన్ని గ్రామాల్లో అవినీతికి ఆస్కారం లేకుండా అమలు చేయాలని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసారు.ప్రభుత్వం అమలు చేస్తున్న గ్రామసచివాలయ వ్యవస్థ,వివిధ సంక్షేమ,ప్రయోజిత కార్యక్రమా కార్యచరణలో పారదర్శకత ఉండాలన్నారు.గ్రామ సచివాలయాల వద్ద ఆయా సంక్షేమ కార్యక్రమాల గురించి సమగ్ర సమాచారాన్ని అందుబాటులో ఉండాలన్నారు.సచివాలయాల ఉద్యోగులు తమ.తమ బాధ్యతలను అత్యంత బాధ్యతగా వ్యవహరించాలన్నారు.పోలీసులు,మహిళా సంక్షేమ శాఖ,గ్రామవాలంటరీలు దిశయాప్ గురించి విస్తృత ప్రచారం చేయాలన్నారు.మనం కోటి స్మార్ట్ ఫోనుల్లో ఈ యాప్‌ను డౌన్‌లోడు చేయించాలన్నారు.ఇందులో భాగంగా దిశయాప్ డౌన్లోడ్,అభయయాప్ ఏర్పాటు తదితర అంశాల అవగాహన కార్యక్రమాల పురోగతి,స్త్రీల రక్షణ,భద్రతా చర్యల అమలు క్రమంలో పెట్రోలింగ్ వాహనాల పనితీరు,ఇతరంశాలపై అధికారులకు పలు సూచనలు చేసారు.సంపూర్ణ గృహాహక్కు పథకం ద్వారా 52లక్షలమందికి ఈ పథకం కింద లబ్ది కలుగుతుందన్నారు.వారికి తమ ఇంటిపైన,స్థలంపైన అన్ని రకాల హక్కులు వర్తిసా_యన్నారు. లబ్దిదారుల డేటాను ట్యాగ్ చేసినట్లు అధికారులు సమావేశంలో సీఎం జగన్‌కు వివరించారు,వీటిపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ఈ రిజిస్ట్రేషన్లు జరగాలన్నారు. రిజిస్ట్రేషన్లు కోసం తగినన్ని స్టాంపు పేపర్లను తెప్పించుకున్నామని అధికారులు ఈ సమావేశంలో వివరించారు.ఇప్పటికే గ్రామ సచివాలయాల కార్యదర్శులు, విలేజీ సెక్రెటరీ ఆ తత్స మాన ఉద్యోగులను గ్రామ సచివాలయాల్లో సబ్‌రిజిస్ట్రార్‌లు నియమించామన్నారు. 10 నిమిషాల్లో రిజిస్ట్రేషన్లు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.. నిర్దేశించుకున్న సమయంలో క్షేత్రస్థాయిలో విచారణలు పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పనులపై కలెక్టర్లు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు. విజయనగరం, విశాఖపట్టణం, శ్రీకాకుళం, అనంతపురం జిల్లాల్లో మెటీరియల్ కాంపోనెంట్ వినియోగంపై తగిన దృష్టిని పెట్టాలన్నారు. తూర్పుగోదావరి, కృష్ణా, కర్నూలు జిల్లాల్లో గ్రామ సచివాలయాల నిర్మాణంలో వెనుకబడి వున్నారన్నారు.రైతు భరోసా కేంద్రాలకు సంబంధించిన భవనాలను వెంటనే పూర్తి చేయాలన్నారు.వైఎస్సాఆర్ హెల్త్ క్లినిక్కులపైన దృష్టి పెట్టాలన్నారు.బల్కమిల్ కూలింగ్ యూనిట్లు(బీఎంసీయూల) నిర్మాణం చురుగ్గా సాగాలన్నారు.ఈ విషయంలో వ్యవసాయ,పశుసంవర్ధకశాఖ అధికారులతో పాటుగా,డెయిరీ డెవలప్‌మెంట్ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు.గ్రామాల్లో తొలివిడుతలో 4314 డిజిటల్ లైబ్రరీలను నిర్మిస్తున్నామన్నారు.దీనివలన వర్క్‌ఫ్రం హోం కాన్సెప్ట్ సాకారం అవుతుందన్నారు. డిజిలిటల్ లైబ్రరీల నిర్మాణానికి సంబంధించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.అనంతపురం,చిత్తూరు, తూర్పుగోదావరి,విజయనగరం,శ్రీకాకుళం,విశాఖపట్టణం జిల్లాలకు చెందిన కలెక్టర్లు ఈ విషయంపై ప్రత్యేక దృష్టిని పెట్టాలన్నారు.అగ్రికల్చర్,ఇ-క్రాపింగ్ విధానంపై శ్రద్ధ పెట్టాలన్నారు.పంట కొనుగోలు జరగాలంటే ఇ- క్రాపింగ్ జరగాలన్నారు.దీనిపై కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు దృష్టి పెట్టాలన్నారు.సీఎం-యాప్‌పైన కుడా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు.జేసీ,మార్కెటింగ్‌శాఖ ఇలాంటి పరిస్థితుల్లో జోక్యం చేసుకోవాలన్నారు.,జెడీఏలు,డీడీఏలు కుడా 20శాతం ఇ- క్రాప్ తనిఖీలు చేయాలన్నారు. వ్యవసాయ.ఉద్యాన శాఖల అధికారులు తప్పనిసరిగా 30శాతం ఇ- క్రాప్ తనిఖీ నిర్వహించాలన్నారు.ఆ- క్రాపింగ్ చేసిన తరువాత డిజిటల్ రశీదులు,ఇవ్వాలా,భౌతిక రశీదులు ఇవ్వాలనే అంశంపైన అవగాహన ఉండాలన్నారు.రెండు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. గ్రామంలోని ప్రతి ఎకరాకు ఇ- క్రాపింగ్ జరగాల్సిందేనన్నారు.

వ్యవసాయ సలహా మండలి సమావేశాలు కచ్చితంగా జరగాల్సివుందన్నారు.నెల్లో మొదటి శుక్రవారం రైతుభరోసా కేంద్రం స్థాయిలో, రెండో శుక్రవారం మండల స్థాయిలో,మూడో శుక్రవారం జిలాల్లల స్థాయి వ్యవసాయ సలహామండళ్ళ సమావేశాలు జరగాలన్నారు.రైతు భరోసా కేంద్రాల్లో ఎం,ప్యానెల్ అయిన కంపెనీలకు సంబంధించిన ఉత్పత్తులనే ఇవ్వాలన్నారు. సీడ్ కార్పోరేషన్‌లో ఎంప్యానెల్ అయిన కంపెనీలు మాత్రమే విత్తనాల నాణ్యతా ప్రమాణాలను పరిశీలించి సరఫరా చేయాలన్నారు.

ఆర్బీకెల ద్వారా బ్యాంకింగ్ సేవలు అందిస్తున్నామన్నారు.బ్యాంకుల ప్రతినిధులు ఈ కేంద్రాల్లో ఉంటారన్నారు,కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డులు ఇచ్చామన్నారు.వారికి పంట రుణాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.వారికి రుణాలు అందే విధంగా బ్యాంకర్లుకు జిల్లా కలెక్టర్లు సూచనలు ఇవ్వాలన్నారు.

# దళితుల మధ్య చిచ్చు పెడుతున్న పోలీసులు

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య



సమావేశంలో మాట్లాడుతున్న జన్ని

**నెల్లూరు ఫిబ్రవరి 1, ప్రభాతవార్త-వైద్యం** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా ఎస్పీ మనోభావాలు దెబ్బతిన్నాయని తక్షణమే అబ్దుల్‌అజీజ్ ఎస్పీకి తక్షణమే క్షమాపణ చెప్పాలని కొంతమంది మాట్లాడుతున్నారని అయితే దళితులపై జరిగిన హత్యలకు, దాడులకు న్యాయం జరగలేదని, న్యాయం జరగకపోయినా వారి మనోభావాలు దెబ్బతినవా అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య మండిపడ్డారు. బుధవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. టీడీపీ నేతలు, కార్యకర్తలపై జరిగిన దాడులు, హత్యలపై, ఎస్సీ, మైనార్టీ కమిషన్‌ల వద్ద నుంచి వచ్చిన నోటీసులకు కూడా జిల్లా ఎస్పీ స్పందించకపోవడంతో అబ్దుల్‌అజీజ్ ఆయన ఆవేదనను వ్యక్తం చేయడంలో ఎలాంటి తప్పు లేదని రమణయ్య వత్తాసు పలికారు. ఎస్పీకి ఒక రకంగా దళితులకు మరోరకంగా మనోభావాలుంటాయా అని ప్రశ్నించారు. ఈ జిల్లాకు ఎస్పీ వచ్చిన నాటి నుంచి జిల్లాలో దళితులపై ఐదు ప్రధాన సంఘటనలు చోటుచేసుకున్నాయని, ఆ సంఘటనలలో ఎస్పీ తీరు, మాతంగి కృష్ణ, అల్లాబక్షుల విషయంలో 100రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడంపై స్పందిస్తూ కార్యాలయాన్ని ముట్టడిస్తామని చెప్పడంలో ఎలాంటి తప్పు లేదని జన్ని పేర్కొన్నారు. పోలీసుల ఎస్పీ మనోభావాలు దెబ్బతిన్నాయని చెప్పి మా దళిత నాయకుల్ని పిలిపించి ఎల్లప్పుడూ దళితుల పక్షాన నిలబడి పోరాడే అబ్దుల్ దిష్టి బొమ్మను దహనం చేయడమే కాకుండా, పోలీసులు దళితుల మధ్య కూడా తగవులు పెట్టేలా ఉన్నారనే అనుమానాన్ని ఆయన వ్యక్తం చేశాడు. జరిగిన సంఘటన వెనుక పరోక్షంగా, ప్రత్యక్షంగా జిల్లా ఎస్పీ హస్తం ఉందని జన్ని ఆరోపించారు. పోలీసు అసోసియేషన్‌లో ఉన్న అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దగ్గర నుంచి నిన్న మీడియా సమావేశం పెట్టిన పోలీసుల వరకు ఈ ఐదు ఘటనలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తాము కూడా దళితులమేనని, దళితులను చంపేశారని, చంపబోయారని చావడానికి సిద్ధంగా ఉన్నామని వీటికి పోలీసులు సమాధానం చెప్పాలన్నారు. ఆ తరువాత దెబ్బతిన్న ఎస్పీ మనోభావాలను గురించి అజీజ్‌తో చర్చిస్తామన్నారు. వందరోజులు లోపు జరిగిన ఘటనలపై చర్యలు తీసుకోవాలని డీఎస్పీ, ఎస్పీలకి తెలియదా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. చర్యలు తీసుకోకపోయినా తప్పు లేదు, అబ్దుల్ ప్రశ్నిస్తే తప్పా అని జన్ని నిలదీశారు. పక్క జిల్లాల నుంచి దళితుల్ని పిలిపించి దళితుల మనోభావాలకు అనుగుణంగా మాట్లాడించి అబ్దుల్‌అజీజ్ దిష్టిబొమ్మను దహనం చేయించారని, మాకు కూడా దిష్టిబొమ్మలు దహనం చేయడం తెలుసునని, మాకు సంఘాలు ఉన్నాయని ఆయన ధ్వజమెత్తారు.



## రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ ఇచ్చిన ఆదేశాల మేరకు

## ఆర్జేడి, డిఇఓ, ఎడి, హెచ్‌ఎంలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు

**నంద్యాల విద్య, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిన సంఘటన కర్నూలు ఉమ్మడి జిల్లాలో చోటుచేసుకుంది. రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ ఆదేశాలు అమలుచేయకపోవడంతో కడప రీజినల్ జాయింట్ డైరెక్టర్ (ఆర్జేడి) వెంకట కృష్ణారెడ్డి, కర్నూలు డిఇఓ వి రంగారెడ్డి, విద్యాశాఖ అసిస్టెంటు డైరెక్టర్లు శివప్రకాష్‌రెడ్డి, సామేల్‌పాల్, సూపరింటెండెంట్ క్లర్క్ రాజశేఖర్, కళాజ్యోతి, రెవనూరు హెచ్‌ఎం రామచంద్రారెడ్డిలపై రెవనూరు పోలీస్‌స్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి పిఓఏ యాక్టు 1989 సెక్షన్3 (జడ్‌సి) కింద కేసు నమోదుచేసినట్లు రెవనూరు పోలీస్‌స్టేషన్ ఇన్వెస్టిగేషన్ అధికారి ఎస్ మహమ్మద్ రిజ్వాన్ ఎఫ్ఐఆర్ నం.4/2023 తేది 31-01-2023 మేరకు జారీచేశారు. వీరంతా విద్యాశాఖకు చెందిన అధికారులుగా గుర్తించామన్నారు.

వివరాల మేరకు నంద్యాల జిల్లా పరిధిలోని రెవనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ పండిట్‌గా పనిచేస్తున్న కొప్పెర సతీష్‌కుమార్‌ను విచారణ లేకుండానే సస్పెన్షన్ చేశారని కొందరు అడ్రస్ లేని వ్యక్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేయకుండా చేసినట్లు చూపించి తప్పుడు రికార్డును సృష్టించి సమాచార హక్కు చట్టం దుర్వినియోగం చేశారని సాకు చూపుతూ సస్పెండ్ చేశారు.

# సామాన్య భక్తుల దర్శనాలకు ప్రాధాన్యత ఇవ్వండి

# బాల్యవివాహాలపై దృష్టి సారించండి

## - జిల్లా కలెక్టర్, ఎస్‌పి, ఆలయ ఛైర్మన్

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**ఈ నెల 13నుంచి ప్రారంభమయ్యే శ్రీకాళహస్తీశ్వరుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలపై బుధవారం ఆలయంలోని త్రినేత్ర అతిధి గృహంలో జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి సారధ్యంలో అన్ని శాఖల అధికారులతో సమీక్షించారు. సమావేశానికి ఆలయ ఇఓ వి కె సాగర్‌బాబు ఏర్పాటు చేయగా ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధ్యక్షత వహించారు.సుమారు 20శాఖల అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.సమావేశంలో ఛైర్మెన్ శ్రీనివాసులు అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని కోరారు. ఇప్పటి వరకు చేపట్టిన పనులను గురించి ఇఓ వికె సాగర్‌బాబు ఉన్నతాధికారుల దృష్కికి తెచ్చారు.ఇంకా చేపట్టాల్సిన పనులను త్వరలోనే పూర్తి చేస్తామని వివరించారు. జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ తిరుపతిజిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే బ్రహ్మోత్సవాలకు లక్షలాది మంది భక్తులు హాజరౌతారని అంచనా ఉంది కాబట్టి ఇక్కడకు వచ్చే సామాన్య భక్తులకు సత్వర,సుదర్శనం కల్పించాలని సూచించారు. కాగా బ్రహ్మోత్సవాలకు వచ్చే లక్షలాది మంది భక్తుల భద్రతకు అత్యధిక ప్రాధాన్య కల్పించుటకు ప్రణాళికలు రూపొందించినట్లు ఎస్పి పరమేశ్వరరెడ్డి వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఆలయానికే కాకుండా పాలకులకు కూడా ప్రతిష్టాత్మకం అని ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. ఈ ఉత్సవాలకు ఈ ఏడాది సుమారు 3లక్షలకు పైగా భక్తులు వస్తారని అంచనా వేస్తూ ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. భారీ ఎత్తున దేశ నలుమూలల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రెండు నెలల నుంచి తాము అధికారులు సమన్వయంతో ప్రణాళికలు రూపొందించామన్నారు.ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.ఇక వివిధ శాఖల నుంచి కావాల్సిన సదుపాయాలను ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చారు.ఈ మేరకు వివిధ శాఖలకు కలెక్టర్ సూచించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ సామాన్యభక్తుల దర్శనాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గతానుభవాలతో వివిధ శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. శివరాత్రి ఏదో దేవుని పండగ కాదన్నారు.ఇది అందరి పండగ అని తమ బాధ్యతలను నిర్వహించాలని సూచించారు.సామాన్య భక్తుల దర్శనాలకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఏ రోజు కా రోజు స్థానిక అధికారులు పనులను సమీక్షించుకోవాలని సూచించారు.మహాశివరాత్రి పర్వదినాన ఆలయంలో దర్శనాలు, ఇక 12రోజుల పాటు పట్టణంలో జరిగే ఉత్సవాల్లోరథోత్సం, కళ్యాణోత్సవం,గిరి ప్రదక్షిణల్లో భక్తుల భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.గతానుభవాలను దృష్టిలో పెట్టుకొని వాటిని అధిగమించుటకు చర్యలు చేపట్టాలని సూచించారు. మున్సిపల్,పంచాయతీరాజ్,ఆర్‌అండ్‌బి,ఇరిగేషన్, విద్యుత్ శాఖలు వచ్చే భక్తులకు పారిశుద్ధ్యం, మంచినీటి సదుపాయం, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇక భద్రత విషయంలో పోలీసులు రాజీ పడకూడదన్నారు.వాహనాల మళ్ళింపు, పార్కింగ్ సదుపాయాలపై దేవస్థానంతో పోలీసులు సమన్వయంతో పని చేయాలన్నారు. రెవెన్యూ యంత్రాంగం ప్రోటోకాల్, పోలీస్ తదితర సంబందిత శాఖల సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలన్నారు.బాల్య వివాహాలుజరగకుండా ఐసిడియస్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ శివరాత్రిలో లింగోద్భవ అభిషేక దర్శనం, మహాశివరాత్రి పర్వదినాన దర్శనాలు అత్యంత ప్రాధాన్యత కల్గి ఉన్నాయన్నారు. ఆర్‌టిసి అధికారులు భక్తులకు సరిపడ్డ ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రామాల నుంచి భక్తులకు అత్యధికంగా తరలించుటకు ప్రణాళికలు రూపొందించి అమలుచేయాలని కలెక్టర్ సూచించారు. శ్రీకాళహస్తీశ్వరుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ముఖ్యంగా ఎపోలీసులు, దేవస్థానం సమన్వయంతో పని చేసి శేహాభాష్ అనిపించుకోవాలని ఎస్పి పరమేశ్వరరెడ్డి సూచించారు. ముఖ్యంగా వాహనాలను నిర్దేశిత ప్రదేశాల్లో మాత్రమే పార్కింగ్ జరిగేటట్లు చూడాలి. అలాగే ఆలయ సిబ్బంది, అధికారులు గుర్తింపు కార్డులను జారి చేయాలన్నారు. పాస్ లేని వారిని ఎలాంటి పరిస్థితిలో అనుమతించేది లేదన్నారు.

## రాష్ట్రంలో పెట్టుబడులకు ఆసక్తిచూపుతున్న పారిశ్రామికవేత్తలు

## -ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు ఆసక్తి కనబరిచారని రాష్ట్ర పరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. మార్చి 3,4 తేదీల్లో విశాఖలో నిర్వహించనున్న గ్లోబల్ ఇన్వెస్టిమెంట్ సదస్సుకు సంబంధించిన సన్నాహక సమావేశం మంగళవారం ఢిల్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిందన్నారు. ఈ సమావేశానికి సంబంధించిన వివరాలను మంత్రి అమర్నాథ్ బుధవారం స్థానిక సర్క్యూట్‌హౌస్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర ్భంగా మంత్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌తో సత్సంబంధాలు కలిగిన వివిధ దేశాల అంబాసిడర్లు, 49 దేశాలకు చెందిన ప్రతినిధులు, అసోచామ్, ఫిక్కీ, సిఐఐ, నాసా ్కమ్ ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారని తెలిపారు. ఎపిలో పారిశ్రామిక రంగం ఏ విధంగా అభివృద్ధి చెందుతోందన్న విషయాన్ని రాష్ట్రానికి చెందిన పలువురు పారిశ్రామికవేత్తలు, ఈ సదస్సుకు హాజరైన ప్రతినిధులకు వివరించారని, ఎపిలో ఉన్న వనరుల గురించి అతిథులకు తెలియజేశారని, దీంతో ఆంధ్రప్రదేశ్‌పై వారికున్ననమ్మకం మరింత బలపడిందని, దేశంలో 8వ అతిపెద్ద రాష్ట్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు సుముఖత వ్యక్తం చేశారని మంత్రి వివరించారు. జిఎస్పీడీలో రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉందని, గత ఏడాది 19 బిలియన్ డాలర్ల ఎగుమతులు సాధించిందని, నీతి అయోగ్ వంటి సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక విధానాన్ని అభినందిస్తోందన్న విషయాన్నిముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి వివిధ దేశా ప్రతినిధులకు తెలియజేశారన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి అంతా ఒకే ప్రాంతంలో కేంద్రీకృతం కాకుండా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల వనరులను వినియోగించుకోవాలన్నది ప్రభుత్వ విధానమని, సన్నాహక సమావేశానికి హాజరైనప్రజలకు ముఖ్యమంత్రి తెలియచేసారని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో 75 శాతం మంది వర్కింగ గ్రూపు ఉందని, బ్రాండిక్స్, అపాచీ వంటి కంపెనీలలో 70శాతం మంది మహిళలు పనిచేస్తున్నారని, ముఖ్యమంత్రి ఈ సమావేశంలో వెల్లడించినట్టు ఆయన తెలిపారు.

రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు తీసుకువచ్చేందుకు పరిశ్రమల శాఖ ప్రయత్నిస్తుందని చెప్పారు. దేశంమొత్తం మీద 11 ఇండస్ట్రియల్ కారిడార్లు ఉండగా, ఇందులో మూడు కారిడార్లు ఆంధ్రప్రదేశ్‌లో ఉండటం, ఎపికి కలిసి వచ్చే అంశమని, ఇందులో 49 వేల ఎకరాల భూమిపరిశ్రమల ఏర్పాటుకు సిద్ధం చేసామని, పరిశ్రమలు ఏర్పాటుకు ఎవరు ముందుకు వచ్చినా, మౌలిక సదుపాయాలతోపాటు, అనుమతుల మంజూరులో ప్రభుత్వం సరళంగా వ్యవహరిస్తుందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో 13 రంగాలలో పెట్టుబడులు పెట్టడానికి ఉన్న అవకాశాలను వివిధ దేశాల ప్రతినిధులకు వివరించామని, పిసిపిఐఆర్, ఫార్మా, టూరిజం రంగాలలో పెట్టుబడులు పెట్టడానికి మంచి అవకాశం ఉన్నట్టు అంబాసిడర్లు తెలియచేసామని చెప్పారు. 97.4 కిలోమీటర్ల పరిధిలో పోర్టులు, ఫిసింగ్ హార్బర్‌ల నిర్మాణానికి తీసుకుంటున్న చర్యల గురించి పారిశ్రామిక వేత్తలకు తెలియచేసామని చెప్పారు.



## ఆర్టీసి డిపోలో రక్తదాన శిబిరం

నర్సీపట్నం ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

నర్సీపట్నం ఆర్టీసి డిపోలో బుధవారం రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా రెడ్ క్రాస్ సంస్థ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ ధీరజ్ మాట్లాడుతూ ఆర్టీసి ప్రత్యేకంగా నిర్వహిస్తున్న రోడ్లు భద్రతా వారోత్సవాల్లో భాగంగా ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించా మన్నారు. రక్తం విలువ తెలిసిన డ్రైవర్లు ప్రమాదాలు జరగకుండా ప్రయాణీకులను సురక్షితంగా గమ్య స్థానాలకు చేరుస్తారన్నారు. కాగా ఆర్టీసి డ్రైవర్లు, కండక్టర్లు అధిక సంఖ్యలో రక్తదానం చేశారు.

## మొక్కుబడి ఉద్యోగాలు మానండి : డివిజినల్ పంచాయితీ అధికారి కుమార్

చింతపల్లి, ఫిబ్రవరి 1ప్రభాతవార్త



పంచాయితీ కార్యదర్శులు మొక్కుబడిగా ఉద్యోగాలు చేయడానికి స్వస్తి పలకాలని డిఎల్ పిఓ పిఎస్ కుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం ఆయన స్థానిక ఎంపిడిఓ, గ్రామీణ నీటి సరఫరా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తో కలసి పంచాయితీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ సహాయకులు, మహిళా పోలీస్ తదితర సిబ్బందితో ఆయన సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రతీరోజూ విధిగా ముఖ ఆధారిత హాజరు తప్పక నమోదు చేయాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ కనీస అవసరాలైన త్రాగునీరు, పారిశుధ్యం మీద ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రుక్మాంగధర రావు మాట్లాడుతూ రాబోయే 45 రోజులు సమ్మర్ క్రాష్ ప్రోగ్రాం అమలు చేస్తున్నందున బోర్ మెకానిక్‌లకు సహకరించాలని కోరారు. ఎంపిడిఓ లాలం సీతయ్య మాట్లా డుతూ కార్యదర్శులు క్లోరినేషన్ మీద శ్రద్ధ వహించాలని, ఐటీడీఏ షాపుల నుండి బకాయి ఉన్న అద్దెలు వసూలు చేయాలని కోరారు. ఈవోఆర్డీ కొరుప్రోలు శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అపారిశుద్ధ్యానికి నిలయం లంబసింగి పర్యాటక ప్రాంతం

చింతపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



లంబసింగి పర్యాటక కేంద్రం అపారిశుద్ధ్యానికి నిలయంగా దర్శనమిస్తుంది. లంబసింగి, తాజంగి, లబ్బంగి తదితర ప్రాంతాల ప్రధాన రహదారులకు ఇరువైపులా, పంట పొలాలలో అపారిశుద్యంతో దర్శనమిస్తున్నాయి. మైదాన ప్రాంతాల నుంచి ఈ ప్రాంతానికి తరలి వస్తున్న పర్యాటకులు మైదాన ప్రాంతం నుంచి తీసుకువచ్చే ప్లాస్టిక్ వ్యర్థాలు, మద్యం సీసాలు, తిని, తాగి విచ్చలవిడిగా పడేయడంతో పర్యటక ప్రాంత చుట్టుపక్కల భూములు, పంట పొలాల యజమానులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పంట పొలాలలో పంట వేసుకునే సమయానికి పగిలిన సీసా పెంకులు గిరి రైతుల కాళ్లకు గుచ్చుకుంటాయని, దీనివల్ల ఆ యజమానులు అనారోగ్యానికి గురయే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తున్నాయి. గూడారాలు, కాటేజీల యజమానుల నిర్లక్ష్యం కారణంగానే ఇటువంటి పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణకు, పంట పొలాలలో మద్యం సీసాలు పగలగొట్టకుండా చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు, గిరి రైతులు కోరుతున్నారు.

## ఘనంగా సస్య భారత్



యలమంచిలి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా సస్య భారత్ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రిన్సిపాల్ రిషికేశ్ దాస్ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు వ్యవసాయ రంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరపైన ఉందని రైతే దేశానికి వెన్నుముకని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమణ ఏసిఓ వెంకటరమణ డీన్ దత్తు అసిస్టెంట్ డీన్ లోవేశ్వరరావు ఏవో ప్రకాష్ ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## సత్యా కళాశాల విద్యార్థికి వెయిట్ లిఫ్టింగ్‌లో జాతీయస్థాయిలో బంగారు పతకం

మాధవధార, ఫిబ్రవరి 1ప్రభాతవార్త



స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న కుమారి ఎస్.పల్లవి ఇటీవల కేరళలో కాలికట్‌లో జరిగిన అంతర యూనివర్సిటీ ఉమెన్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ 2022-23 పోటీలలో జాతీయ స్థాయిలో మొదటి స్థానాన్ని సంపాదించి బంగారు పతకం కైవసం చేసుకుంది. 64 కేజీల విభాగంలో స్నాచ్, క్లియర్ అండ్ జర్క్‌లో 194 కేజీల విభాగంలో పల్లవి ఈ పతాకాన్ని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటుచేసిన అభినందన సభలో కళాశాల సంచాలకులు డా.ఎం.శశిభూషణరావు మాట్లాడుతూ పల్లవి అంతర్జాతీయ స్థాయిలో కూడా చక్కగా రాణించాలని కోరారు. చాలా రోజుల తర్వాత ఆంధ్ర యూనివర్సిటీకి మా కళాశాల విద్యార్థిని ద్వారా బంగారు పతకం రావడం చాలా గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎంవి సాయిదేవ మణి, సీతం కళాశాల ప్రిన్సిపాల్ డా.రామ్మూర్తి, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ మహేష్, కోచ్ చల్లారాము, వైస్ ప్రిన్సిపాల్, విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

## కమనీయంగా లీలా మాధవ స్వామి వారి కళ్యాణం

మాధవధార, ఫిబ్రవరి 1ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రమైన సింహాచలం దేవస్థానంకు ఉప ఆలయమైన మాధవధారలో వెలసిన శ్రీ లీలా మాధవస్వామి వేణుగోపాల స్వామి కళ్యాణం కమనీయంగా జరిగింది. పెద్ద ఎత్తున భక్తులు ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. భీష్మ ఏకాదశిని పురస్కరించుకొని బుధవారం ఉదయం స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేసి, సాయంత్రం 6గం.కి సింహాచలం దేవస్థానం అర్చకుల ఆధ్వర్యంలో మాధవస్వామి ఆలయ అర్చకులు పర్యవేక్షణలో స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. మాధవధార పురవీధులలో స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు.

## నవోదయలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

పీఎం పాలెం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

కొమ్మాది, జవహర్ నవోదయ విద్యాలయంలో వచ్చే విద్యాసంవత్సరంలో ఆరవ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకునే గడువు తేదీని ఫిబ్రవరి 8 వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ కే.సంజయ్ తెలిపారు. ఆన్లైన్ పద్ధతిలో నవోదయ వెబ్‌సైట్లో దరఖాస్తు చేసుకోవాలని అర్హులైన అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని ప్రిన్సిపాల్ కోరారు. తొమ్మిదో తరగతిలో మిగులు సీట్ల కోసం ఫిబ్రవరి 11న నిర్వహించే ప్రవేశ పరీక్ష కోసం ప్రవేశ పత్రాలు నవోదయ విద్యాలయ సమితి వెబ్‌సైట్లో అందుబాటులో ఉన్నాయని అభ్యర్థులు వీటిని డౌన్లోడ్ చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ తెలియజేశారు.

## లోయలోకి దూసుకుపోయిన కారు.. పర్యాటకుడు మృతి

అనంతగిరి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



అనంతగిరి మండలంలోని డముకు సమీపంలో "హెయిర్ పిన్ బెండ్ 6 మలుపువద్ద పర్యటకులు కారు ఉదయం 4గం.ల సమయంలో లోయలోకి దూసుకుపోవడంతో మురళి (27) అనే పర్యాటకుడు మృతిచెందాడు. అరకు అందాలు తిలకించేందుకు కర్ణాటకకు చెందిన మురళి తన స్నేహితులు విశాఖ పట్నం నుంచి సెల్ఫ్ డ్రైవింగ్ చేసుకొంటూ వచ్చారు. పర్యాటక ప్రాంతాలను తిలకించి, బుధవారం తిరిగి ప్రయాణంలో పొగమంచు కారణంగా రోడ్డు అగుపించక అదుపుతప్పి కారు లోయలోకి దూసుకు పోవడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంపై అనంతగిరి పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని ఎస్.కోట ఆసుపత్రికి తరలించారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి.. మరొకరికి గాయాలు.

ఎస్.రాయవరం, ఫిబ్రవరి1 ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి గాయాలయ్యాయని స్థానిక ఎస్ఐ ప్రసాదరావు తెలిపారు. వివరాల్లోకి వెళ్లగా రాంబిల్లి మండలం కాపవల్లి గ్రామానికి చెందిన గుడిఅప్పి దుర్గా ప్రసాద్ బుధవారం తన భార్యను చూడటానికి అత్తగారి గ్రామమైన ఎస్.రాయవరం తన సోదరి భవానీని తీసుకుని ద్విచక్ర వాహనంపై వస్తుండగా సర్వసిద్ధి గ్రామం దగ్గర గల విజయ స్కూల్ వద్ద గల మలుపు వద్దకు వచ్చేసరికి వాహనాన్ని అదుపు చేయలేక చెట్టును ఢీ కొట్టడంతో దుర్గాప్రసాద్ పంట కాలువలో పడిపోయి మృతి చెందాడని, అతని సోదరి భవానికి గాయాలవ్వగా స్థానికులు చూసి 108లో యలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

## ఎలక్ట్రీషియన్, ప్లంబర్ యూనియన్ అధ్యక్షుడుగా పొట్నూరి విక్టరీ ఎన్నిక

పాడేరు, ఫిబ్రవరి1,ప్రభాతవార్త



పాడేరు డివిజన్ శ్రీ మోద ఉమానీలకంటేశ్వర ఎలక్ట్రీషియన్, ప్లంబర్ యూనియన్ సమావేశంలో గౌరవ అధ్యక్షులు కొట్టగుళ్లి రామారావు అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సమావేశంలో గత మూడు నెలలుగా యూనియన్ సమావేశాలకు సరిగా హాజరు కాలేకపోదున్న మాజీ అధ్యక్షులు (శివ) స్థానంలో కొత్తగా పొట్నూరి విక్టరీ (బబ్లు)ను నూతన అధ్యక్షులుగాను, ఉపాధ్యక్షులుగా సరమండ వరప్రసాద్, కార్యదర్శిగా ఎరికెరెడ్డి మధులను సభ్యులందరి ఆమోదంతో ఎన్నుకోవడం జరిగిందని అధ్యక్షుడు రామారావు తెలిపారు. సభ్యత్వాలను సభ్యుల చేత కట్టించటం, నూతన సభ్యులను సభ్యులుగా చేర్చుకోవడం జరిగిందన్నారు. ప్రధాన కార్యదర్శి సండది దామోదరం, కోట సన్యాసిరావు (చిన్న), మఠం స్వామి నాయుడు, పల్లాయి శేఖర్, గోడ కృష్ణారావు, కులందోర సత్యారావు, కొర్ర రాజు, బంగారు ప్రకాష్, సింహాద్రి, శ్రీనివాస్, దుర్గా ప్రసాద్, రాజు, బి.కొండబాబు, డీపీ శివ, బి.నగేష్, మత్స్యరాజు, సరమండ జగదీష్, కిరణ్, పి.శంకర్, కృష్ణారావు, నూతన సభ్యులను సభ్యులుగా చేర్పించడం జరిగిందని రామారావు తెలిపారు.



## పల్లె పల్లెకు జనసేన కార్యక్రమం

చోడవరం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

చోడవరం నియోజవర్గంలో జనసేన పార్టీ విజయమే లక్ష్యంగా, ప్రజల సమస్యలు స్వయంగా తెలుసుకొనుటకు, వాటి పరిష్కారానికి కృషి సల్పుటకు, పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశంతో పల్లె పల్లెకు జనసేన కార్యక్రమం బుధవారం ప్రారంభించారు. తొలుత చోడవరం పట్టణంలో గల స్వయంభూ వినాయక గుడిలో, తదుపరి లక్కవరం గ్రామంలో గల ఈశ్వరుని ఆలయంలో పవన్ కళ్యాణ్ పేరిట ప్రత్యేకపూజలు చేసి, కరపత్రిక ఆవిష్కరణ చేశారు. తదు పరి లక్కవరంలో గల పలు కుటుంబాలను నేరుగా కలవడం జరిగిందని ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గూనూరు మూలు నాయుడు, మైచర్ల నాయుడు, డిఎస్ నాయుడు, పట్టణ అధ్యక్షులు కర్రి రమేష్, నవర సరోజిని, ముఖ్య నాయకులు గూనూరు సూర్యనారాయణ, రావడ గణేష్, పరవాడ దొరబాబు, కేసరపూడి శివాజీ, తుమ్మపాల రమేష్, సుంకర చరణ్, ఎడ్ల రామమూర్తి, దొండ సాయి, మంగ శ్రీనివాసరావు, దేవరాపల్లి శంకర్, బొబ్బిలి నాయుడు, సన్యాసినాయుడు, బాలాజీ, దేవుడు నాయుడు, వి.అప్పలనాయుడు, ముద్దుర్తి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన ఎంపీపీ బోయిన కుమారి

గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండలంలో మొండిగడ్డ పాఠశాల అంగన్వాడీ కేంద్రాలను ఎంపీపీ బోయిన కుమారి సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లలకు అందిస్తున్నటువంటి మెను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గడపగడప కార్యక్రమం ద్వారా వనబలింగం పాఠశాల సమస్యను పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి గుర్తించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంతో పాడేరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ రెండు లక్షల రూపాయలు మంజూరు చేయటం జరిగిందని అన్నారు. అనంతరం అంగన్వాడీ పిల్లలతో కలిసి భోజనం చేశారు.



## ఉపాధి హామీ పథకంలో భాగంగా అభివృద్ధి పనులు : ఎంపీడీవో ఉమామహేశ్వరరావు

గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలంలో దామనపల్లి, దారకొండ, దేవరాపల్లి, దుప్పులవాడ మొండిగడ్డ, రింతాడ, జర్రెల, గాలికొండ, గుమ్మిరేవుల, పెదవలస, సంకాడ, వంచుల గ్రామాలలో ఉపాధి హామీ పథకం ద్వారా రూ.19 లక్షలు అభివృద్ధి పనులలో భాగంగా మంజూరయ్యాయని అన్నారు.

## నర్సీపట్నంలో శివుని ఆకృతిలో లక్ష దీపోత్సవం

నర్సీపట్నం ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో లక్ష దీపోత్సవ కార్యక్రమం బుధవారం సాయంత్రం అంగరంగ వైభవంగా సాగింది. కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ ఆదిలక్ష్మి, డిసిసిబి చైర్ పర్సన్ అనిత, డీఎస్పీ ప్రవీణ్ కుమార్ ప్రారంభించిన అనంతరం వందలాది మంది మహిళలు తమ చేతులతో ప్రమిదలను వెలిగించి స్టేడియం ప్రాంగణం మొత్తం జ్యోతుల కాంతులతో నింపేశారు. పరమశివుని ఆకృతి ఆద్యంతం జ్యోతి వెలుగులతో నిండింది.

## ఎం.కోడూరు పాఠశాలల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు

మాడుగుల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



మాధురి మండలం ఎం.కోడూరు గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఆవరణలో గ్రామస్తుల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్ పి.దామోదర్ నాయుడు, గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు ఈ సీసీ కెమెరాలు ప్రారంభించారు. సుమారు రూ.60వేలతో మొత్తం ఎనిమిది సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఈ సీసీ కెమెరా ఏర్పాటు వలన పాఠశాల ప్రాంగణాల్లో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా నిరోధించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు గొల్లవిల్లి రాజేష్, ఎంపీటీసీ రమణబాబు, స్కూల్ కమిటీ చైర్మన్‌లు అన్నపూర్ణదేవి, భీమ నాయుడు, ఉపసర్పంచ్ గంజి రాజేష్, సహకార సంఘం మాజీ అధ్యక్షుడు పడాల అప్పలనాయుడు, ఎడ్ల నూకరాజు పోతిన జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## నేను సైతం ద్వారా ఏడాది నిత్యావసరాలు పంపిణీ

మాడుగుల ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



మాడుగుల కేంద్రంగా అభిరుచి వారు నిర్వహిస్తున్న నేను సైతం పథకంలో భాగంగా ఇటీవలే ప్రమాదానికి గురైన ఇద్దరు వికలాంగులకు ఏడాదిపాటు నిత్యావసరవస్తువులు అందించేందుకు నిర్ణయించారు. అభిరుచి సంస్థ వ్యవస్థాపకుడు నాగేంద్ర వర్మ ఆధ్వర్యంలో బుధవారం మోదమాంబ కాలనీకి చెందిన ద్రాక్షారపు సన్యాసిరావు కుటుంబానికి నిత్యావసర వస్తువులు అందజేయగా, తాజాగా ఈ నెల నుంచి కొత్తగా రాళ్ళపూడి శ్రీను కుటుంబానికి కూడా ఫిబ్రవరి నెల కిరాణా సామాన్లు ఎంపీపీ, ధర్మజ, సర్పంచ్, కళావతి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు, త్రినాథరావు, వై.హేమంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని సహకరిస్తున్న దాతలకు వర్మ మాస్టారు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రారంభమైన వ్యాధి నిరోధక టీకా కార్యక్రమం

మాడుగుల ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



నెలరోజులపాటు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన పిపిఆర్ వ్యాధి నిరోధక కార్యక్రమం బుధవారం నుంచి ప్రారంభమైంది. మాడుగుల పశుసంవర్ధక శాఖ ప్రాంతీయ వైద్యశాల సహాయ సంచాలకులు డా.వి.చిట్టినాయుడు ఆధ్వర్యంలో మాడుగుల చీడికాడ మండలంలో ఈనెల 28వ తేదీ వరకు గొర్రెలు మేకలకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. దీనిలో భాగంగా బుధవారం కేజీ.పురం పశు వైద్యశాల పరిధిలోగల పోతనపూడి గ్రామంలో పశు వైద్యాధికారి డా.పి.మణిలక్ష్మణ్ ఆధ్వర్యంలో 150 గొర్రెలు, మేకలుకు పిపిఆర్ వ్యాధి నిరోధక టీకాలు వేశారు. అన్ని గ్రామాల్లో కూడా ఈ టీకా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చిట్టి నాయుడు చెప్పారు. టీకా వేయించిన గొర్రెకు మేకకు విధిగా చెవిపోగు వేయాలని గొర్రెలు మేకలు పెంపకం దారులకు సూచించారు. కేజే పురం పసి వైద్యశాల పరిధిలో గల తొమ్మిది రైతు భరోసా కేంద్రాల్లో ఈ టీకా కార్యక్రమం నిర్వహిస్తామని వైద్యాధికారి లక్ష్మణ్ తెలిపారు.

## అగ్ని ప్రమాద బాధితులకు పైలా ఆర్థిక సాయం

మాడుగుల ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల కె.కోటపాడు మండలం సింగన్న దొరపాలెం గ్రామంలో ఇటీవల అగ్నిప్రమాదంలో నష్టపోయిన రొంగలి అక్కు నాయుడు కుటుంబాన్ని మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు బుధవారం పరామ ర్శించారు. ఈ అగ్ని ప్రమాదంలో పాడి పశువు మృత్యువాత పడ్డంతో పాటు రెండు మూగజీవాలు తీవ్రంగా గాయపడ్డాయి. గడ్డిలో నిల్వ ఉంచిన ధాన్యం నిల్వలు కూడా పూర్తిగా కాలిపోయాయి. ఈ మేరకు ప్రమాద స్థలాన్ని పైలా ప్రసాద రావు పరిశీలించి బాధిత కుటుంబంతో మాట్లాడారు. వారికి ప్రసాదరావు రూ.5వేలు, సర్పంచ్ వెలగల పైడం నాయుడు రూ.5 వేలు మొత్తం రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. పైలా వెంట సర్పంచ్ వెలగల పైడం నాయుడు, మాజీ ఎంపిటిసి పిల్లల రమణ, గొర్లె దేముడు, పైలా పైడం నాయుడు, ముత్యాలనాయుడు, జాగారపు అప్పలనాయుడు, రొంగలి రమణేశ్వరరావు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి మొండిచేయి.. కొనసాగుతున్న బిజెపి విద్రోహం

పాడేరు, ఫిబ్రవరి1,ప్రభాతవార్త



కేంద్రం ఎప్పటి మాదిరిగానే 2023-24 బడ్జెట్‌లోనూ ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం చేసిందని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తెలిపారు. రాష్ట్ర ప్రజల హక్కు అయిన ప్రత్యేకహోదాకు మొండిచెయ్యి చూపిందని విభజన హామీలను పూర్తిగా అటకెక్కించిందని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి బాధ్యత తన మొసలి కన్నీరు కార్చిన ప్రధాని గత ఎనిమిది సం.గా ద్రోహం చేస్తూనే వచ్చారని రాష్ట్ర అభివృద్ధిని అదానికి బిజెపి తాకట్టు పెట్టిందని విశాఖ రైల్వే జోన్, కడప ఉక్కు ఫ్యాక్టరీ వంటి వాటి ఊసెత్తలేదని ప్రభుత్వ రంగంలో ఉన్న విశాఖ ఉక్కును బలపర్చుకోడానికి ఎలాంటి ప్రతిపాదన లేదని ఉత్తరాంధ్ర, రాయల సీమ, ప్రకాశం జిల్లా వంటి వెనకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఎలాంటి నిధులు కేటాయించలేదని ప్రతి ష్టాత్మక విద్యా సంస్థల సంగతీ అలాగే ఉందని ఆయన అన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల గిరిజన విశ్వ విద్యాలయాలకు 2022-23సం. బడ్జెట్‌కన్నా 15 శాతం కోత విధించడం అమానుషమని మొత్తం 62 పేజీల బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి ఆంధ్రప్రదేశ్ అన్నమాటనే ఉచ్ఛరించకపోవడం దారుణమని ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కర్ణాటకు కొత్తగా ప్రత్యేక కేటాయింపులు చేసిన కేంద్రం జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన పోలవరాన్ని నిర్లక్ష్యం చేసిందని నిర్వాసితులకు మొండిచేయి చూపిందని ఉపాధి హామీ కేటాయింపుల్లో సగం కోతపెట్టడం, ఆహారం, ఎరువులపై సబ్సిడీలను ఘోరంగా కుదించడం వల్ల సామాన్యులు తీవ్ర ఇక్కట్లపాలవుతారన్నారు. విద్యుత్ సంస్కరణలు, పట్టణాల్లో యూజర్ ఛార్జీల వంటివి జనం నడ్డి విరుస్తాయని ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి నామమాత్రపు కేటాయింపులు చేసిందని దేశంలో 16 శాతం ఉన్న షెడ్యూల్డ్ కులాలకు కేవలం 3.5శాతం మాత్రమే బడ్జెట్‌లో కేటాయించారని అలాగే 8.6శాతంగా ఉన్న షెడ్యూల్ జాతులకు కేవలం 2.7శాతం మాత్రమే కేటాయించారని సబ్‌ప్లాన్ గురించి ప్రస్తావనే లేదని ఆ తరగతులకు ఈ బడ్జెట్ పూర్తిగా అన్యాయం చేసింది. రాష్ట్రానికి తీవ్ర నిరాశకలిగించిన కేంద్ర బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం, ప్రధాన ప్రతిపక్షం వ్యతిరేకించాలని కోరుతున్నామని ద్రోహపూరిత బడ్జెట్‌ను నిరసించవలసిందిగా ప్రజలకు సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేస్తుందన్నారు.



## మినుము పంటపై పొలంబడి

మాడుగుల ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

మాడుగుల మండలం సాగరం పంచాయితీ డి సురవరం గ్రామంలో బుధవారం మినుము పంటలో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మినుము పంటలో సస్యరక్షణకు తీసుకోవాల్సిన చర్యలు గురించి వివరించారు. అలాగే మినుము పంటలో రసాయినక ఎరువులు వాడకం తగ్గించాలని ఇందువల్ల మిత్ర పురుగును కాపాడుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం మినుము పంటను రసం పీల్చే పురుగు ఆశిస్తుందని దీని నివారణకు ఒక లీటర్ నీటిలో ఐదు మిల్లీలీటర్ల వేపనూ నెలను కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారి డి.సత్య నారా యణ, ఆర్బికే ప్రతినిధి లక్ష్మికుమారి, రైతులు మోహన్‌కుమార్, చల్లమనాయుడు, లక్ష్మి పాల్గొన్నారు.

## టీడీపీ అధినేత నారా చంద్రబాబుతో మాజీ మంత్రి కిడారి భేటీ

పాడేరు, ఫిబ్రవరి1,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇంఛార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో విజయవాడలో సమావేశం అయ్యారు. అరకు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ పరిస్థితులను, తాజా రాజకీయ పరిస్థితులపై కిడారిని చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. అరకు నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేయాలని, వైసిపి ప్రభుత్వం అవలంభిస్తున్న అసమర్ధ పాలన విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అరకు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలవాలని నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతం చేయడానికి ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు కలిసి కట్టుగా పనిచేయాలని పార్టీ అధినేత చంద్రబాబు సూచించారని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు.

## వేంపాడులో చురుగ్గా పారిశుధ్య పనులు

నక్కపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



మండలంలోని వేంపాడు పంచాయితీ పరిధిలో వీధి కాలు వలను శుభ్రం చేస్తున్నారు. డిసిఎంఎస్ మాజీ ఉపాధ్యక్షు లు అయి నంపూడి బంగారు రాజు సారధ్యంలో సర్పంచ్ ఏడిద నూకరత్నం ఆధ్వర్యంలో కార్యదర్శి మజ్జి శ్రీను పర్యవేక్షణలో కొద్దిరోజులుగా పేరుకుపోయిన మురికి కాలువలను తొలగించారు. కాలువలను పూర్తిస్థాయిలో శుభ్రం చేశారు. గ్రామంలోని పోస్ట్ ఆఫీస్ వీధితో సహా కొన్ని కాలువలను శుభ్రం చేశారు. పూర్తయిన తర్వాత క్లోరినేషన్ చేయడం జరుగుతుందని కార్యదర్శి శ్రీను తెలిపారు. సర్పంచ్ కుమారుడు సూర్యనారాయణ ఉన్నారు.

## చెత్త సంపద కేంద్రాలను పరిశీలించిన డిపిఓ

నక్కపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



నక్కపల్లి మేజర్ పంచాయితీ పరిధిలో ప్రతిష్టాత్మంగా నిర్మించిన చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రాన్ని జిల్లా పంచాయితీ అధికారి శిరీషరాణి బుధవారం పరిశీలించారు. ప్రధానంగా సంపద కేంద్రంతో పాటు ఇదే శిక్షణా కేంద్రం కావడం కూడా ప్రత్యేక విశేషం అనుకూలమైన ఈ సెంటర్‌ను అన్ని హంగులతో తీర్చిదిద్దారు. అటువంటి ఈ సెంటర్‌ను పరిశీలించిన ఆనందం వ్యక్తం చేశారు. కుమార్ స్వామి పూర్తిస్థాయి వివరాలను డీపీఓకు వివరించారు.

## నేడు గ్రహణం మొర్రికి ఉచిత పరీక్ష శిబిరం

భీమునిపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

సమగ్ర శిక్ష, బసవతారకం స్మైల్ ట్రైన్ సెంటర్ సంయుక్తంగా నిర్వహిస్తున్న గ్రహణం మొర్రి, గ్రహణ శూల ఉచిత పరీక్ష శిబిరం పెందుర్తి భవితా కేంద్రంలో 2న గురువారం మధ్యాహ్నం 1గంట నుండి సాయంత్రం 5 గంటల వరకు గ్రహణం మొర్రి, గ్రహణ శూల గుర్తింపు పరీక్షలు నిర్వహిస్తున్నారు. కావున భీమునిపట్నం మండల పరిధిలో వున్న అవసరమైన దివ్యాంగులు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని, అవసరమైన వారికి బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహిస్తారని దీనితోపాటు ఉచిత రవాణా సదుపాయం కూడా కల్పిస్తారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, భీమునిపట్నం భవితా సెంటర్ ఐఇఆర్ పి కెజియకుమారి కోరారు.

## వంట్లమామిడి వై.ఎస్.ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ను సందర్శించిన డిఎం అండ్ హెచ్ఓ జమాల్ భాషా



పాడేరు, ఫిబ్రవరి1,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు డివిజన్ ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం ఈదులపాలెం పరిధిలోని వంట్ల మామిడి గ్రామం వై.ఎస్.ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ను సం దర్శించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధి కారి డా.సి జమాల్ భాష తెలియజేశారు. గర్భిణీ స్త్రీలకు, శిశువులకు జరుపుతున్న వ్యాక్సినేషన్‌ను పరిశీలించారు. గర్భిణీలకు, శిశువులకు సకాలంలో వ్యాక్సినేషన్ జరుగు నట్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. బాలింతలకు, శిశువులకు అందిస్తున్న పౌష్టికాహారం, వైద్య సేవల గూర్చి అంగన్వాడీ, వైద్య సిబ్బందికి అడిగి తెలుసు కున్నారు. కాన్పుకు సిద్ధంగా ఉన్న గర్భిణిలను బర్త్ వెయిటింగ్ హోమ్‌లలో చేర్పించి ప్రభుత్వ ఆసుపత్రిలో సుఖప్రసవాలు జరుగునట్లు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. పాఠశాలలో చదువుచున్న విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికాహారంను పరిశీలించారు. కిచెన్, సిక్ రూమ్‌ను పరిశీలించారు. విద్యార్థులకు త్రాగేనీటి గూర్చి, అంటువ్యాధుల గూర్చి, పరిసరాల పరిశుభ్రత గూర్చి ఆరోగ్య విద్యను అందించారు. జిల్లా టి.బి.పర్యవేక్షకులు వి.కిరణ్, వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మొకర మహాలక్ష్మి జన్మదినం



భీమునిపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

పండిట్ నెహ్రూ జీవీఎంసీ హైస్కూల్లో క్రీ.శే. మొకర మహాలక్ష్మి జన్మదినాలు పురస్కరించుకొని ఆదర్శ హిందీ ప్రేమీ మండలి గౌరవ అధ్యక్షులు, ఆదర్శ హిందీ ప్రేమ మండలి వ్యవస్థాపక అధ్యక్షులు గంట నూకరాజు, కెఎస్ఆర్ కృష్ణారావు మూడో డివిజన్ కార్పొరేటర్ గంట అప్పలకొండ విద్యార్థులకు రూ.5వేలు విలువ చేసిన పుస్తకాలను పాఠశాల గ్రంథాలయానికి బహుకరించారు. ప్రధానోపాధ్యాయిని తిరుమల శ్రీదేవి బహుకరించిన పుస్తకాలను పాఠశాల గ్రంథాలయంలో ఉంచారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొనారు.

## పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీవోకి వినతి




ఆనందపురం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

పంచాయితీ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. 26 పంచాయితీల పారిశుధ్య కార్మికులు, వీధిలైట్ల కార్మికులు, ప్లంబర్ కార్మికులు ఆనందపురం కూడలి నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. అనంతరం ఎం పీడీవో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఆర్ఎస్ఎన్ మూర్తి, డివిజన్ సెక్రెటరీ రవ్వ నర్సింగరావు ఐద్వా జిల్లా నాయకురాలు నాగరాణి మాట్లాడుతూ పంచాయితీ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. కార్మికులకు, వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ గ్రాడ్యు యేట్ చెల్లించాలన్నారు. కార్మికుల విధినిర్వహణలో సేఫ్టీ పరికరాలు ఇవ్వాలని ప్రమాద బీమా సౌక ర్యం కల్పించి ఆర్థిక భరోసా కల్పించాలన్నారు. పారిశుధ్య కార్మికులు పైల శంకర్, డి.శంకర్, సత్య నారాయణ అప్పలరాజు పాల్గొన్నారు.

## గాడు తాతినాయుడుకు ఆసియా వేదిక్ కల్చరల్ యూనివర్సిటీ డాక్టరేట్

భీమునిపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



భీమునిపట్నం రూరల్ మండలం లక్ష్మీపురం శ్రీ అయ్యప్పస్వామి సేవాపీఠం ధర్మకర్త, ఆధ్యాత్మికవేత్త గాడు తాతినాయుడును డాక్టరేట్‌కు ఎంపిక చేసినట్లు ఆసియా వేదిక్ కల్చరల్ యూనివర్సిటీ ప్రకటించింది. ఈ మేరకు బుధవారం యూనివర్సిటీ నుంచి తాతినాయుడుకు వర్తమానం అందింది సామాజిక సేవారంగంలో కృషిచేస్తున్నందుకు డాక్టరేట్‌కు ఎంపిక చేసినట్లు సంస్థ తెలిపింది. 25న తమిళనాడు రాష్ట్రంలో గల హోసూర్‌లో నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమంలో తాతినాయుడుకు గౌరవ డాక్టరేట్ అవార్డును ప్రధానం చేస్తారు.

## రైతులను సన్మానించిన వైస్ ఎంపిపి



భీమునిపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

వైస్ ఎంపిపి బోని బంగారు నాయుడు చేతులు మీదుగా హెచ్ డిఎఫ్‌సి బ్యాంక్ వారి ఆధ్వర్యంలో భీమిలి మండలం, లక్ష్మీపురంలో 9 మంది రైతులకు సన్మానం చేశారు. అనం తరం బంగారు నాయుడు మాట్లాడు తూ మాతృ దేవోభవ పితృ దేవోభవ ఆచార్య దేవోభవ అనే మన దేశంలో రైతు దోవోభవ అనే రోజు రావాలని బోర్డర్‌లో మనల్ని రక్షించే సైనికులకు అన్నం పెట్టేది రైతే రైతు లేనిదే జీవం లేదని అలాంటికి రైతు పండించే పంటకు గిట్టుబాటు ధర లేక బ్రతుకు భారమై ఆత్మహత్యలు చేసుకుని వ్యవసాయం దండుగ అనే ఈరోజుల్లో వ్యవసాయం పండుగ అనేలా పలు సంస్కరణలు అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని అలాంటి రైతులకు నా చేతులు మీదుగా సన్మానం జరగడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఆయన పంచాయితీలో సమస్యలు వాటి పరిష్కారానికి చేపట్టవలసిన చర్యలపై వివరిస్తూ సచివాలయం కన్వినర్‌లకు గృహ సారథులకు చేయబోయే కార్యాచరణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.



## పండుగలా పింఛన్ల పంపిణీ కార్యక్రమం

**లంకవానిపాలెం సర్పంచ్ వేచలపు దొరబాబు**

విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

తెల్లవారుజాము నుంచే వాలంటీర్లు పింఛన్లు పంపిణీ కార్యక్రమం ప్రారంభించడంతో పండుగ వాతావరణం నెలకొందని, కోడి కూత కంటే ముందే వాలంటీర్లు ఏకంగా ఇంటికి వచ్చి పింఛన్ డబ్బులు ఇస్తుడంతో అవ్వాతాతల ముఖాల్లో చిరునవ్వులు చిగురించాయని లంకవానిపాలెం సర్పంచ్ వేచలపు దొరబాబు తెలిపారు. దేశంలో ఎక్కడ లేనివిధంగా 63,87,275 మంది అవ్వాతాతలకు వితంతువులకు, దివ్యాంగులకు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు వివిధ రకాల వృత్తిదారులకు 1,759,99 కోట్ల రూపాయలను సీఎం జగన్ అందిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం 2750 పెంచి శభాష్ మిగతా 11లో



న్యూఢిల్లీ లీలాప్యాలస్‌లో జరిగిన ఏపీ గ్లోబల్ ఇన్వెస్టర్స్ మీట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డితో పాటు పాల్గొన్న మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి తదితరులు



# ఏపీలో పెట్టుబడులకు ఆసక్తిచూపుతున్న పారిశ్రామికవేత్తలు

**ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్**

విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు ఆసక్తి కనబరిచారని రాష్ట్ర పరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. మార్చి 3,4 తేదీల్లో విశాఖలో నిర్వహించనున్న గ్లోబల్ ఇన్వెస్టిమెంట్ సదస్సుకు సంబంధించిన సన్నాహాక సమావేశం మంగళవారం ఢిల్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిందన్నారు. ఈ సమావేశానికి సంబంధించిన వివరాలను మంత్రి అమర్నాథ్ బుధవారం స్థానిక సర్క్యూట్‌హౌస్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌తో సత్సంబంధాలు కలిగిన వివిధ దేశాల అంబాసిడర్లు, 49 దేశాలకు చెందిన ప్రతినిధులు, అసోచామ్, ఫిక్కీ, సిఐఐ, నాసాస్కామ్ ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారని తెలిపారు. ఎపిలో పారిశ్రామిక రంగం ఏ విధంగా అభివృద్ధి చెందుతోందన్న విషయాన్ని రాష్ట్రానికి చెందిన పలువురు పారిశ్రామికవేత్తలు, ఈ సదస్సుకు హాజరైన ప్రతినిధులకు వివరించారని, ఎపిలో ఉన్న వనరుల గురించి అతిథులకు తెలియజేశారని, దీంతో ఆంధ్రప్రదేశ్‌పై వారికున్ననమ్మకం మరింత బలపడిందని, దేశంలో 8వ అతిపెద్ద రాష్ట్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు సుముఖత వ్యక్తం చేశారని మిగతా11లో

# రసాభాసగా జివిఎంసి కౌన్సిల్ సమావేశం





11లో





# విశాఖ డెయిరీలో రక్తదాన శిబిరం

**ఆడారి ఆనంద్‌కుమార్ చేతుల మీదుగా రక్తదాతలకు సర్టిఫికేట్లు అందజేత**

గాజువాక, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

విశాఖ డెయిరీ మాజీ చైర్మన్ కీ.శే.లు ఆడారి తులసీరావు జయంతిని పురస్కరించుకొని బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. డెయిరీలో పనిచేసే కార్మికులే ప్రతీఏటా తమ యజమాని పుట్టినరోజును పురస్కరించుకొని స్వచ్ఛందంగా రక్తదానం చేయడం ఆనవాయితీగా వస్తుంది. రక్తదాతలకు డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ చేతుల మీదుగా సర్టిఫికేట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన





తండ్రి కోసం ఇంత మంది కొడుకులు ముందుకు వచ్చి రక్తదానం చేయడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందని ఆయన లేకపోయిన ఆయన ఆశయాలు తమతోనే ఉంటాయని నిరంతరం ప్రజా సేవలోనే తానూ కూడా ఉండి తండ్రికి తగ్గ తనయుడుగా పేరు తెచ్చుకుంటానని చెప్పారు. కార్యక్రమంలో డెయిరీ ఎండీ ఎస్‌వీ రమణ, బోర్డు డైరక్టర్లు కాటమయ్య, రెడ్డి రామకృష్ణ, శంకర్‌రావు, రమణబాబు, పీఆర్వో అదపురెడ్డి గోవిందరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆడిన మాట తప్పరు

**-రెండు నెలల్లో విశాఖ రాజధాని కాబోతోంది**

**- రాజధాని ప్రకటనపై వైసీపీ కార్యాలయంలో సంబరాలు**

**- జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం**

విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట తప్పరని, ఆయన చెప్పిన విధంగానే విశాఖ రాజధాని అవుతుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ





మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. విశాఖే రాజధాని అవుతుందని త్వరలోనే తాను విశాఖకు షిఫ్ట్ అవుతున్నానని, ఢిల్లీ వేదికగా మంగళవారం చేసిన ప్రకటనపై విశాఖ నగరంలో వైసీపీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. విశాఖలోని వైసీపీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబు నాయకత్వంలో మంత్రి అమర్నాథ్ తదితరులు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం అమర్నాథ్ మాట్లాడుతూ విశాఖ రాజధాని అవుతుందని జగన్మోహన్‌రెడ్డి చేసిన ప్రకటన దేశవ్యాప్తంగా చర్చనీయాంసమైందని అన్నారు. విశాఖ ఒకటే రాజధానిగా ఉంటుందని మిగిలిన ప్రాంతాలను విస్మరించినట్టు ప్రజలను రెచ్చగొట్టే విధంగా కొంతమంది ప్రయత్నాలు సాగిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలోని మూడు ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తామని విశాఖలో మిగతా11లో

## నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్ 2023-24

**-దీర్ఘకాలిక ప్రయోజనాలతో వృద్ధి ఆధారితంగా ఉంది**

**-వ్యవసాయానికి మరింత ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉందని అభిప్రాయం**

**: ఏపీ ఛాంబర్స్ అధ్యక్షుడు పైడా కృష్ణప్రసాద్**



విశాఖపట్నం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్ 2023-24 దీర్ఘకాలిక ప్రయోజనాలతో వృద్ధి ఆధారితంగా ఉందని అయితే వ్యవసాయానికి మరింత ప్రాధన్యత ఇవ్వాల్సి ఉందని ఏపీ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పైడా కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం ఏపీ ఛాంబర్స్ ఆఫీస్ నుందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవిడ్ కాలంలో ఎమ్ఎస్‌లు ఒప్పందాలను అమలు చేయడంలో విఫలమైన సందర్భాల్లో బిడ్ మిగతా11లో

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



గాజువాక, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

టీఎస్ఆర్ ఫంక్షన్‌హాల్ వద్ద గాజువాక నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి ఆధ్వర్యంలో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని సీఎం జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఢిల్లీలో గ్లోబల్ సమ్మిట్ సమావేశంలో మిగతా 11లో

## కోర్టులో కన్విక్షన్ రేటు పెంచండి

**- విశాఖ నగర పోలీస్ కమిషనర్ శ్రీకాంత్**

**- ఆధునిక వసతులతో కోర్టు మానిటరింగ్ సిస్టమ్ ప్రారంభం**

వార్త 11లో...



## రివైజ్డ్ పెన్షన్ బకాయిలు త్వరితగతిన చెల్లించాలని వినతి



జగదాంబ, ఫిబ్రవరి 1,ప్రభాతవార్త

రివైజ్డ్ పెన్షన్ బకాయిలు త్వరితగతిన చెల్లించాలని ఆంధ్రవిశ్వవిద్యాలయ ఉపాధ్యాయుల సంఘం విజ్ఞప్తి చేసింది. రిటైర్డ్ ఉపాధ్యాయుల సంఘం చర్చ జరిపేందుకు కొన్ని అంశాలను తీసుకురావాలనుకుంటుందని ఆంధ్రా మిగతా11లో

## ఆడారి తులసీరావు జయంతి సందర్భంగా కార్మికులకు వస్త్రదానం



11లో



## అగ్ని ప్రమాదం సంభవిస్తే అంతే సంగతులు

**- రెండు అడుగుల రహదారిలో నాలుగు అంతస్తులు - 90వ వార్డులో యధేచ్ఛగా అక్రమ నిర్మాణం - కొట్టేసినా మళ్ళీ కట్టేస్తున్న వైనం**

**- గత సిబ్బంది అండదండలపై ఆరోపణలు**

టౌన్‌ప్లానింగ్‌లోని అవినీతి ప్రజల ప్రాణాలకు శాపంగా మారుతోంది... ఇష్టారాజ్యంగా నిర్మిస్తున్న నిర్మాణాలు భవిష్యత్ ప్రమాదాలకు కారణమవుతున్నాయి... తూతూ మంత్రపు తొలగింపులు ఆపై బేరసారాలతో ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్నాయి... ఇరుకు సందుల్లో లెక్కకు మించిన అంతస్తులు అధికారుల అవినీతిని తేటతెల్లం చేస్తున్నాయి... బడా రాజకీయవేత్తల పేరిట చోటా నేతలు చేస్తున్న ఆగడాలకు అంతే లేకుండా పోతున్నాయి...




గోపాలపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

మహావిశాఖ 90వ వార్డు పరిధి గవర వీధి రామాలయం వద్ద నిర్మిస్తున్న బహుళ అంతస్తుల భవనం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. బిఎ నంబరు 1086/6546/బి/జెడ్8/జిఓఎన్/2021 తో నిబంధనలకు పూర్తి విరుద్ధంగా నిర్మిస్తున్న నిర్మాణంపై స్థానికంగా భయాంధోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల హైదరాబాద్‌లోని రాంగోపాల్‌పేట అలాగే మంగళవారం ఝార్ఖండ్‌లోని ధన్‌బాద్‌లో బహుళ అంతస్తుల భవనాలలో చోటుచేసుకున్న అగ్నిప్రమాదాలను దృష్టిలో వుంచుకుని ఈ నిర్మాణం విషయంలో వణికిపోతున్నారు. కేవలం రెండు అడుగుల సందులో నాలుగు అంతస్తులను నిర్మించడంతో పాటు 8 యూనిట్లను వేసి అమ్మేస్తుండడమే దీనికి ప్రధాన కారణం.

**దర్జాగా అదనపు అంతస్తు:** లేని రహదారిని చూపుతూ నిబంధనలకు పూర్తి విరుద్ధంగా భవనాన్ని నిర్మించడమే కాకుండా మరో అదనపు అంతస్తును కూడా నిర్మించేయడం సదరు బిల్డరు నిర్వాకానికి పరాకాష్ట. ఇటీవల పలు ఆరోపణలు రావడంతో అదనపు అంతస్తును జివిఎంసి మిగతా11లో

## స్వర్గీయ ద్రోణంరాజు శ్రీనివాసరావు జయంతి కార్యక్రమాలు

**ఘనంగా నిర్వహించిన తనయుడు ద్రోణంరాజు శ్రీవత్సవ**

విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్యే వీఎంఆర్‌డిఏ మాజీ చైర్మన్ స్వర్గీయ ద్రోణంరాజు శ్రీనివాసరావు 62వ జయంతి సందర్భంగా ద్రోణంరాజు శ్రీవత్సవ



ఆధ్వర్యంలో విశాఖపట్నం పాతపట్నం స్వామి వివేకానంద సంస్థలో లయిన్స్ క్లబ్ వారి సహకారంతో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా దాదాపు 80మందికి పైగా ద్రోణంరాజు అభిమానులు, స్వచ్ఛందంగా రక్తదానం చేసి శ్రీనివాసరావు పట్ల వారికి ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసి అన్నదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా వైస్సార్సీపీ విశాఖ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు, శాసన సభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్, కార్పొరేషన్ చైర్మన్లు కోలా గురువులు, జాన్‌వెస్లీ, వడ్డాది మధుసూధన్, కొండా రాజీవ్, కార్పొరేటర్లు విళ్లూరి భాస్కర్, ఉరికిటి నారాయణరావు, బిపిన్ జైన్, కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కర్, ఫాతిమారాణి,



సీనియర్ మహిళ నాయకులు, పేడాడ రమణికుమారి, డా.జహీర్ అహ్మద్, మాజీ వుడా చైర్మన్ రాజు, లీడర్ రమణమూర్తి, మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, కనకమహాలక్ష్మీ దేవస్థానం చైర్మన్ కొల్లి సింహాచలం, మాజీ కార్పొరేటర్లు కొప్పుల వెంకటరావు, కదరి అప్పారావు జగ్గుపిల్ల అప్పలరాజు, పొలిపిల్లి జ్యోతి, బోధలపాటి ఉమమహేశ్వరరావు, చింతపల్లి పోతురాజు వైఎస్సార్సీపీ దక్షిణ నియోజకవర్గం సీనియర్ మిగతా 11లో

## మత్తు ఇంజక్షన్ల రాకెట్‌పై ఎస్ఈబి దాడులు

**మత్తు ఇంజక్షన్లు రాకెట్‌పై ఎస్ఈబి దాడులు - ఖరగ్‌పూర్ నుంచి కొనుగోలు... విశాఖలో అమ్మకాలు - ఒక్కో ఇంజక్షన్ రూ. 70 కొని రూ. 200కు విక్రయం - విక్రయదారుడు అరెస్ట్... 380 మత్తు ఇంజెక్షన్లు స్వాధీనం**





11లో

## జీవీఎంసీ స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాదిగా మళ్ళ తులసీరాం

విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



విశాఖ నగరపాలకసంస్థ (జీవీఎంసీ) స్థాయూ సంఘం (స్టాండింగ్ కౌన్సిల్) న్యాయవాదిగా మళ్ళ తులసీరాం నియామకమయ్యారు. ఈమేరకు బుధవారం నిర్వహించిన జీవీఎంసీ కౌన్సిల్‌లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు వైసీపీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, ప్రతిపాదించగా (డేబుల్ ఎజెండాలో భాగంగా) మేయర్ గొలగాని హరివెంకటకుమారి సహా పాలకవర్గ సభ్యులు ఆమోదం తెలిపారు. జీవీఎంసీ ఆస్తుల పరిరక్షణలో భాగంగా 8 మిగతా11లో

# ఫుట్‌పాత్ మీద అమ్మకాలు తక్షణం నిషేదించండి

**పంచాయితీ ఈవో, ఈవోపిఆర్‌డిలకు జిల్లాపంచాయితీ అధికారి ఆదేశాలు.. అర్జెంట్ మెమో జారీ**



పాయకరావుపేట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

పాయకరావుపేట తాండావబ్రిడ్జి ఫుట్‌పాత్‌మీద జరుగుతున్న వేపల అమ్మకాలు నిషేదించాలనివేపల అమ్మకందారులపై తక్షణం చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయితీ అధికారి శిరీషారాణిపంచాయితీ ఈవో చంద్రశేఖర్, ఈవోపిఆర్‌డి చంద్రశేఖర్‌లకు ఆదేశాలు జారీచేసారు.జనవరి 23వతేదీన ప్రభాతవార్తలో వేపలు గిరగిరా ట్రాఫిక్‌లో ప్రయాణికులు విలవిలనేశీర్షికన వార్త ప్రచురితమైన విషయం తెలిసిందే. ప్రభాతవార్త కథనంపై స్పందించిజిల్లా సమాచారపౌరసంబంధాల అధికారి స్పందించి వార్తాపత్రికలో వచ్చిన కథనంనకు సంబంధించిన క్లిప్పింగ్‌లు జతచేసి ప్రజల ఇబ్బందుల దృష్ట్యా తాండవానది ఫుట్‌పాత్‌మీదఅమ్ముతున్నవేపలవ్యాపారం అరికట్టాలని అనకాపల్లి జిల్లా పంచాయితీ అధికారిశిరీషారాణికి అనకాపల్లి జిల్లాసమాచార అధికారి పౌరసంబంధాల అధికారి ద్వారాలేఖ వ్రాసారు. ఈలేఖ ఆధారంగా డీపీఓ శిరీషారాణి పంచాయితీ ఈవో, పంచాయితీవిస్తరణాధికారికి ఫుట్‌పాత్‌పై జరుగుతున్న మినీవేపల మార్కెట్ అరికట్టాలని అర్జెంటుమెమో జారీచేసారు. తక్షణం తాండవాబ్రిడ్జిపై జరుగుతున్న వేపలమార్కెట్‌ను అరికట్టిమామూలుగాభర్జర్లోగా నివేదిక అందచేయాలని పంచాయితీ ఈవో, ఈవోపిఆర్‌డిలకుడిపిఓ శిరీషారాణి ఆదేశాలు జారీచేసారు. కాగా పాయకరావుపేటలో పోలీసులున్నప్పటికీ తాండవాబ్రిడ్జిపై వేపలఅమ్మకాల విషయంలో స్పందించే వేపల అమ్ముకుందుకొంతమేరకు చర్యలు తీసుకుంటున్నారు. పూర్తిస్థాయిలో జబుపడిన యితే అటు పోలీసుఅధికారులు స్పందించి ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఈరెండుశాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పూర్తిస్థాయిలో ఫుట్‌పాత్‌పైజరుగుతున్న మినివేపలమార్కెట్ వ్యాపారాన్ని అడ్డుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# అపరాలలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



నక్కపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

నక్కపల్లి మండలం కాగిత, వేంపాడు గ్రామాలలో క్షేత్రపర్యటనలో మినుము పెసరలలో తెగుళ్ళురుగులపోకడం వ్యవసాయశాఖాధికారి ఉమాప్రసాద్ గమనించారు. నివారణకు 2.5మిల్లీక్లోరిపైరిపాస్ లేక 1.6మిల్లీ మోనోక్రోటోఫాస్ లీటర్‌నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. పసుపు ఆకుతెగులు నివారణకరకం పీల్చేపురుగైన తెల్లదోమ వలన సంక్రమిస్తుందన్నారు. దీని నివారణకు 1.6మిల్లీ మోనోక్రోటోఫాసేదా ఎసిటామిప్రిడ్ 0.2గ్రా లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. ధాన్యం అమ్మేరైతులవరిని ఫిబ్రవరి 15వతేదీలోగా ఆర్‌బికేల ద్వారా విక్రయించాలని కోరారు. ఈకార్యక్రమంలోఏఈవో సత్యనారాయణ, గ్రామవ్యవసాయ సహాయకులు రాజేష్, మోహన్, నాయుడురైతులు పాల్గొన్నారు.

# చెత్తతో సంపద తయారీ కేంద్రాలను అభివృద్ధి చేయండి

**అనకాపల్లి జిల్లా డిపిఆర్‌సి ప్రిన్సిపాల్ నాగలక్ష్మి**



పరవాడ, ఫిబ్రవరి 1,ప్రభాతవార్త

చెత్తతో సంపద తయారీ కేంద్రాలను అభివృద్ధి చేయండి. తద్వారా గ్రామాభివృద్ధికోసం పనిచేయడంతో అంటు వ్యాధులకు పంచాయితీ కార్యదర్శులకు సూచించారు. అనకాపల్లి జిల్లా డిపిఆర్‌సి ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, బుధవారం మండలంలోగల చెత్తతో సంపద తయారీ కేంద్రాలను డిపిఆర్‌సి ప్రిన్సిపాల్ నాగలక్ష్మి తనిఖీలు చేసారు.ఈసందర్భంగా అనేక కేంద్రాలకు ప్రహరీ లేకపోవడం, చెత్తతో సంపద తయారీ కేంద్రాలను సూచించే బోర్డులు లేకపోవడం వంటి వాటితో పాటు వాటి నిర్వాహణ కూడా సరిగా లేకపోవడంపై కార్యదర్శులను ప్రశ్నించారు. వెంటనే సంబంధిత పనులు పూర్తి చేసి పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని అన్నారు. డిపిఆర్‌సి ప్రిన్సిపాల్ నాగలక్ష్మి వెంట ఇఓఆర్‌డి పద్మజ, పరవాడ పంచాయితీ కార్యదర్శి అచ్యుతరావు తదితరులు ఉన్నారు.

# ముగిసిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు

**బాలుర ఓవరాల్ చాంపియన్ విశాఖపట్నం -బాలికల ఓవరాల్ ఛాంపియన్ శ్రీకాకుళం**



సింహాచలం, ప్రభాతవార్త

మహాత్మాజ్యోతి బాపులే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల రాష్ట్రస్థాయి క్రీడాపోటీలు బుధవారం ముగిశాయి. 13 జిల్లాల 800 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. బాలుర ఓవరాల్ ఛాంపియన్ విశాఖపట్నం కైవసం చేసుకోగా, బాలికల ఓవరాల్ ఛాంపియన్ శ్రీకాకుళం కైవసం చేసుకుంది. రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు ఉత్సాహంగా సింహాచలం గురుకుల పాఠశాలలో అట్టహా సంగా ముగిశాయి. ముఖ్యఅతిధులుగా గురుకుల విద్యాలయాల కార్యదర్శి ఎ.కృష్ణమోహన్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సంపూర్ణ వికాసానికి మానసిక వికాసానికి క్రీడలు ఎంతగానో దోహ దపడతాయి అన్నారు. ఈ సందర్భంగా ఈ క్రీడలను విజయవంతం చేసినందుకు, అతిధ్యం ఇచ్చిన సింహాచలం గురుకుల కళాశాల ప్రిన్సిపల్ డి.సత్యారావు సిబ్బంది ప్రశంసించారు. బాలుర వ్యక్తిగత ఛాంపియన్ ట్రోఫీని చిత్తూరు జిల్లా బి.ప్రశాంత్ కైవసం చేసుకోగా, బాలికల వ్యక్తిగత ఛాంపియన్ ట్రోఫీని చిత్తూరు జిల్లా కె.జ్యోతి సాధించింది.

# లక్ష పసుపు కొమ్ములతో దుర్గా అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు





మాకవరపాలెం ఫిబ్రవరి 1ప్రభాతవార్త

భీష్మఏకాదశి సందర్భంగా శ్రీదుర్గామల్లేశ్వరి దేవాలయంలో లక్షపసుపు కొమ్ములతో అష్టోత్తర శత కలశాభిషేకం అమ్మవారికి జరిపించారు. ఈమేరకు బుధవారం మండల కేంద్రం మాకవరపాలెం బి.సి కాలనీలో వేంచేసిన శ్రీశ్రీశ్రీ దుర్గా మల్లేశ్వరి ఆలయ ప్రధాన అర్చకస్వాములు కొమ్ముమంచి మల్లికార్జున నక్షత్ర అర్చకులలో అమ్మవారికి అభిషేకాలు జననందోహం నడుమ ప్రత్యేక పూజలు జరిపించారు. సహస్రపుష్పాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా దేవాలయానికి వచ్చిన భక్తులకు ప్రసాద అర్చకులు గోత్రనామాలతో పూజలు చేసారు. భీష్మ ఏకాదశి సందర్భంగా ఉదయం నుంచే మహిళలు అధిక సంఖ్యలో దుర్గామల్లేశ్వరి దేవాలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేసారు. ఈసందర్భంగా అర్చకస్వాములు అమ్మవారికి లక్ష పసుపు కొమ్ములతో ప్రత్యేక పూజలు చేసారు. ఈప్రత్యేక కార్యక్రమంలో ప్రధాన అర్చకులు మల్లికార్జున శర్మ కుమారులు తిరుపతి,తిరుమల సాంస్కృత కళాశాల విద్యార్థులు దాడిజీగినింహాద్రి వెంకట శర్మ అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు.

# రెండు నెలల గిరిజన మగశిశువు మృతి





రాజవొమ్మంగి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం బడదనాంపల్లి పంచాయితీ అమ్మిరేకుల గ్రామకోడలు కొత్తపీడి గ్రామంలో నివాసముంటున్న వెల్లం దేవి అనే గిరిజన కొండరెడ్డి తెగకు చెందిన మహిళ మొదటి కాన్పుగా జన్మనిచ్చిన రెండు నెలల మగశిశువు బుధవారం మధ్యాహ్నం మృతి చెందటం జరిగింది. రాజవొమ్మంగి పిహెచ్‌సి డా.శ్రీదుర్గ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శిశువుని మధ్యాహ్నం సమయంలో శ్వాససమస్యతో తీసుకుని వచ్చారని ప్రాథమిక చికిత్స చేసి ఐటిడిఏ అంబులెన్స్‌లో మెరుగైన వైద్యానికి తరలిస్తుండగా మండలంలో గల వెదురునగరం సమీపానికి వెళ్ళేసరికి చనిపోవడం జరిగిందని డా.శ్రీదుర్గ అన్నారు.

# ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయించాలని ఎంపిపికి మెమోరాండంను ఇచ్చిన యుటిఎఫ్ నేతలు



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలంలో యంపిపి, యంపియుపి పాఠశాలలో పనిచేస్తు ప్రమోషన్, సర్దుబాటుపై బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులు ఖాళీల ప్రాంతాల్లో భర్తీ చేయించాలని బుధవారం రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయం వద్ద యంపిపి గోము వెంకటలక్ష్మి మండల యుటిఎఫ్ అధ్యక్షులు మిరియాల రమేష్‌బాబు ఆధ్వర్యంలో మెమోరాండంను ఇవ్వడం జరిగింది. యంపియుపి స్కూల్‌లో సబ్జెక్ట్ ఉపాధ్యాయులతో భర్తీ చేయించి గిరిజన విద్యాభివృద్ధికి పాటు పడాలని అర్జీలో పేర్కొన్నారు. ఉన్నతస్థాయి అధికారుల దృష్టికి సమస్యను తీసుకుని వెళ్ళి పరిష్కరించడం జరుగుతుందని యంపిపి అన్నారు. ఈకార్యక్రమంలో పొట్టబోయిన రమణ, ఆగూరి వెంకటరమణ, గుమ్మడి శ్రీరామ్మూర్తి పాల్గొన్నారు.

# గార్డెన్ వద్ద వాహన పార్కింగ్ నిర్వహణకు బహిరంగ టెండర్ నిర్వహించాలి

**పద్మాపురం గ్రామ నిరుద్యోగ యువత వినతి**



అరకులోయ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయితీ పరిధిలోకి వచ్చే ప్రముఖ సందర్శిత ప్రాంతం పద్మాపురం ఉద్యానవన కేంద్రం వద్ద వాహనాల పార్కింగ్ నిర్వహణను సంబంధించి బహిరంగ టెండర్ నిర్వహించాలని ఆ పంచాయితీ గిరి నిరుద్యోగ యువత డిమాండ్ చేసారు. ఈ మేరకు బుధవారం పంచాయితీ యువత ఆనంద , ప్రసాద్, బాబూరావు, జానీబాబు, రాము, భగత్‌రాం, రాంబాబు, కొండ, రామకృష్ణ తదితరులు బృందం పంచాయితీ సర్పంచ్ ను కలుసుకుని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ పద్మాపురం గార్డెన్ వద్ద గత 2013 నుండి పద్మాపురం గార్డెన్ వద్ద పార్కింగ్ ఇతరులు ఎవరికీ ఇవ్వాలను కు టెండర్ నిర్వహించేవారని, దీని వలన నిరుద్యోగ యువత ఉపాధి పొందే వారని తెలిపారు. అయితే ఈ ఏడాది అందుకు భిన్నంగా పార్కింగ్ నిర్వహణ పంచాయితీ నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నారని, దీని వలన యువత ఉపాధి ని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి గిరిజన నిరుద్యోగుల భవిష్యత్ ను దృష్టి లో పెట్టుకుని గతంలో మాదిరిగానే బహిరంగ టెండర్ ద్వారా పద్మాపురం గార్డెన్ వద్ద పార్కింగ్ నిర్వహణ జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# అన్నవరంలో రికార్డుస్థాయిలో వ్రతాలు

**ఒక్కరోజే రూ. 64,94,803 ఆదాయం - ఈఓమూర్తి**





అన్నవరం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీవీరవెంకట సత్యనారాయణస్వామి వాదేవస్థానంలో బుధవారం భీష్మఏకాదశి సందర్భంగా శ్రీసత్యదేవుని సన్నిదికివేలాదిగా తరలివచ్చారు. ముందురోజు రాత్రి నుంచి భక్తులు వేలాదిగా తరలి రావడంతోదేవస్థానం అధికారులు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా భక్తిప్రవచనాలుకూచిపూడి నృత్యప్రదర్శన భక్తిగీతాలు ఏర్పాటుచేసారు. అధికారులు రద్దీ దృషిగమనించి బుధవారం తెల్లవారుజామున శ్రీస్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిఒంటిగంట నుంచి వ్రతములు టికెట్ను ఇవ్వడం ప్రారంభించారు. అనంతరం రెండుగంటల నుంసర్వదర్శనాలు ప్రారంభించారు. భీష్మఏకాదశి సంధర్భంగా ఆలయప్రాంగణమంతా వివిధరకాసుగంధ భరితమైన పుష్పములతో సర్వాగంసుందరంగా అలంకరించారు. దేవస్థానంకార్యనిర్వహణాధికారి సత్యనారాయణమూర్తి అధికారులతో కలసి ఎప్పటికప్పుడు వ్రతిమండపాలనక్యూలైన్లను పర్యవేక్షిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడమని సిబ్బందికి తగుసూచనలు సూచించారు. దర్శనానంతరం భక్తులకు చిన్నపిల్లలకు పులిహోర, దద్దోజనపాలు బిస్కట్లు పంపిణీచేసారు. దర్శనానంతరం భక్తులు మాట్లాడుతూ మహాపర్వదినభీష్మఏకాదశి సౌర్యప్రతాపాల్లో అసమాన ప్రతిభకలిగిన భీష్మాచార్యుడు మాఘమాసశుద్ధఏకాదశి రోజున పరమపదించడంతో భీష్మఏకాదశిగా హిందువులు అందరూ అత్యంతపవిత్రమైనదిగా పూజిస్థారు. కురక్షేత్ర యుద్ధసమయంలో గాయపడిన భీష్ముడు దక్షిణాయణంలోమరణించడం ఇష్టంలేక ఉత్తరాయణం కోసం 58రోజులపాటు అంపశయ్యపై వేచియుండఏకాదశి రోజున నిర్యాణం పొందారని అన్నారు. అంపశయ్యపైన ఉన్న సమయంలో భీష్ముడధర్మరాజుకు విష్ణుసహస్రనామాన్ని భోదించిన పవిత్రమైన రోజు ఏకాదశి అన్నారుఏకాదశి సంధర్భంగా 1500 వ్రత మండపాలు వద్ద అత్యంత సుందరంగా అలంకరించినశ్రీస్వామి అమ్మవారి కటౌట్ ఎంతో ఆకర్షణీయంగా నిలిచింది. అలాగే గోసాల వద్దపచ్చిపూలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన భీష్ముడు అవతారంలో ఉనకటౌట్ చూసి భక్తులు ఫోటోలు దిగేందుకు అధికసంఖ్యలో విచ్చేసారు. భీష్మఏకాదసంధర్భంగా బుధవారం భక్తులు నిర్వహించుకున్న వ్రతములు సుమారు 8018 కాగా వాటిద్వాంస్వామివారికి రూ36,40,200లు ఆదాయం సమకూరిందని అలాగే వివిధ పూజలు గదులద్వారా 64లక్షల94వేల 803రూపాయల ఆదాయంగా దేవస్థానం అధికారులు తెలిపారు.

# వేలాడే విద్యుత్ వైర్లు... రాటే విద్యుత్ స్తంభం

**(గడప గడపలో ఎమ్మెల్యేకు గిరిజనులు మొర)**





రాజవొమ్మంగి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో గల రత్నాలపేట.. మంగంపాడు గ్రామాల మధ్య విద్యుత్ ప్రదాన వైర్లు చేతికందే ఎత్తులో వ్రేలాడుతున్నాయని గత డిసెంబరు 30 తేదీన జరిగిన గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమంలో మారేడుబాక సర్పంచ్ తొంటా ఆదిరాజు రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మికి తెలిపారు. ఇదే రోజు వంచంగి పంచాయతీ రత్నాలపేటలో విద్యుత్ వీధి లైనులో స్థంబం లేక ఇంటిపై కర్రలుతో ఏర్పాటు చేసుకున్న దృశ్యాన్ని ఎమ్మెల్యే స్వయంగా చూసి వెంటనే స్థంబం ఏర్పాటు చేయాలని జూనియర్ ఇంజనీర్ సురేష్‌కుమార్‌ను ఆదేశించారు. జనవరి 20 తేదీన వంచంగి పంచాయతీ జి.కొత్తపల్లి గ్రామంలో జరిగిన గడపగడప కూ మన ప్రభుత్వ కార్యక్రమంలో జి.పి. పాఠశాల ప్రక్కనే చేతికి అందే ఎత్తులో విద్యుత్ ట్రాన్స్‌పార్మర్ ఉందని గ్రామ గిరిజనులు ఎమ్మెల్యేకు తెలిపారు. ఇదే గ్రామంలో విద్యుత్ స్థంబం లేక రాటను విద్యుత్ స్థంబంగా చేసుకుని దానిపై వీధి లైట్లును ఏర్పాటు చేసుకున్నామని గిరిజనులు ఎమ్మెల్యేకు సమస్యను చూపించారు. వంచంగి గ్రామంలో ట్రాన్స్ పార్మర్ తీసుకుని వెళ్ళిపోయారని లోఓల్టేజీ సమస్య ఉందని గ్రామస్థులు ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు. గడప గడపకూ మన ప్రభుత్వంలో వచ్చిన సమస్యలను తక్షణం పరిష్కరించాలని జూనియర్ ఇంజనీర్ సురేష్‌కుమార్‌కు సూచించారు. విద్యుత్ సమస్యలపై రాజవొమ్మంగి ఇంజనీర్ సురేష్‌కుమార్‌ను ఫోన్‌లో వివరణ కోరగా ఏడు రోజులు వ్యవధిలో సమస్యలను పరిష్కరిస్తామని, కాంట్రాక్టరు వస్తున్నాడన్నారు. మండలంలో ఏడు 16 కె.వి. విద్యుత్ ట్రాన్స్‌పార్మర్లు, 45 విద్యుత్ స్థంబాలు వస్తున్నాయని సురేష్‌కుమార్ అన్నారు. అమీనాబాద్, బోర్నగూడెం, ఉర్లాకులపాడు, వాతంగి, జెడ్డంగి, చిన్నయ్యపాలెం, ముంజవరప్పాడు, లబ్బర్తి గ్రామంలో అవసరంగా గుర్తించామన్నారు. తొమ్మిది ట్రాన్స్‌పార్మర్లు మంజూరు అయ్యాయన్నారు. సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరుగుతుందన్నారు. జెడ్డంగి గ్రామంలో ఉండాల్సిన విద్యుత్ లైన్‌మెన్ అందుబాటులో లేకపోవడంపై చర్యలను తీసుకుంటున్నామన్నారు. సచివాలయ గ్రామాల్లో నివాసం ఉండాల్సిన ఎనర్జీ అసిస్టెంట్లు అందుబాటులో లేకపోతే విద్యుత్ వినియోగదారుడు పిర్యాదు చేస్తే వెంటనే ఉన్నత స్థాయి అధికారులకు పిర్యాదును పంపి చర్యలు చేపడతామన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించండి: సీఐ సత్యనారాయణరెడ్డి



గాజువాక, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

ట్రాఫిక్ నిబంధనలు పాటించండి ప్రమాదాల నుండి తమను తాము కాపాడుకోండి అంటూ గాజువాక ట్రాఫిక్ సీఐ ఆర్.సత్యనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం పాత గాజువాక కూడలిలో దృశ్యశ్రావణ పరికరం ద్వారా అమర్చబడిన సుప్రవాహనం సహాయంతో ఇది వరకు నగరంలో జరిగిన రోడ్డు ప్రమాదాలను చిత్రీకరించి వాహనదారులకు అవగాహన కల్గించారు. రోడ్డు ప్రమాదాలలో వాహనదారులు చేసే తప్పిదాలను వాటిని మనం ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవడం వలన అరికట్టవచ్చును వంటి విషయాలను వివరించారు.

# ఆ గ్రామంలో 'పునరాగమనం' అవాస్తవం

**మత'పర'నిందలు సమంజసంకాదు - మండల పాస్టర్ల యూనియన్**



కొయ్యూరు, ఫిబ్రవరి 1, ప్రబాతవార్త

మండలంలోని రేవళ్లపంచాయితీ, ఆర్.కంతా రంలో 39మంది క్రైస్తవులు పునరాగమనంలో భాగంగా హిందూత్వంలోనికి మారిపోయారనటం అంతా అవాస్తవమని మం డలపాస్టర్లయూనియన్ ప్రతినిధులు ఒకప్రకటనలో తెలియ ఎజేసారు. బుధవారం యూనియన్ మండలాధ్యక్షులు డి. గాబ్రియేలు, సెక్రటరీ ఎల్.ప్రమోద్, సభ్యులు జాన్‌వెస్లీ, బి.మోషె, కె.సతీష్, బర్నబాసు తదితరులు ఆర్.కంతారంలో విశ్వాసులతో సమావేశమయ్యారు. గ్రామంలో క్రైస్తవవిశ్వాసులుగా ఉన్నవారెవరూ హిందూమతం పుచ్చుకోలేదని, ఎన్నో ఏళ్లక్రితం క్రైస్తవులుగా ఉండి అటుపై వెంటనే తటస్థంగామారిపోయిన మూడుకుటుంబీకులు మాత్రమే సమరసత సేవాఫౌండేషన్ ప్రతినిధుల సమ క్షంలో హిందూత్వం స్వీకరించినట్టు వివరించారు. ఈ సంధర్భంగా యూనియన్‌నాయకులు మాట్లాడుతూ ఎవరి మతంకోసం వారు ప్రచారం చేసుకోవడంలో తప్పులేదని, పరమతాన్ని కించపర్చేవిధంగా కార్యక్రమాలు చేపట్టడం సమంజసంకాదని హితవుపలికారు

# క్రీడాకారులకు ట్రాక్‌సూట్లు పంపిణీ



గాజువాక, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

గాజువాక వడ్లపూడిలో జాతీయ స్థాయి వెటరన్ అత్లెట్స్ పోటీలకు ఎంపికైన రాష్ట్ర క్రీడాకారులకు ట్రాక్ సూట్లను పంపిణీ చేశారు. కార్యక్రమం వెటరన్ అత్లెట్సు జిల్లా సంఘం కార్యదర్శి మంగా వరప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిధిగా బిజెపి గాజువాక కో–ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు, వార్డు వైసీపీ ఇంచార్జి కోమటి శ్రీనివాస్ పాల్గొని క్రీడాకారులకు ట్రాక్ సూట్లును పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కలకత్తాలో జరగబోయే క్రీడల్లో 30నుండి 100ఏళ్ల వయస్సు వరకు ఉన్న క్రీడాకారులు పాల్గొంటారని రన్నింగ్, లాంగ్ జంప్, షార్ట్ పుట్, త్రోబాల్ వంటి క్రీడలు ఉంటాయని అన్నారు. ఈ పోటీలలో గెలుపొంది రాష్ట్రానికి పేరు తీసుకురావాలని అన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు రామారావు, ఈశ్వరరావు, తాతారావు, రాష్ట్రంలో వివిద జిల్లాల నుండి వచ్చిన 30మంది క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# తాళ్ళపాలెంలో ఆశ్రమ పాఠశాలను కొనసాగించాలి



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలం తాళ్ళపాలెం గ్రామంలో ఉన్న గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను తిరిగి ఆగ్రామంలో కొనసాగించాలని బుధవారం రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయం వద్ద రాజవొమ్మంగి యంపిపి గోము వెంకటలక్ష్మికి సచివాలయ వైసిపి కన్వీనర్లు వినతిపత్రంను ఇచ్చారు. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని సొసైటీ అద్యక్షులు శింగిరెడ్డి రామకృష్ణ హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, సొసైటీ అద్యక్షులు శింగిరెడ్డి రామకృష్ణ, దాట్ల వెంకటేష్‌రాజు, సచివాలయం కన్వీనర్లు తమరపు అనంతలక్ష్మి, లోసుల కృష్ణ, వార్డుమెంబర్లు లోతా సన్యాసిరావు, మాకాడ లక్ష్మి, గృహసారది, రైతుమిత్ర అద్యక్షులు తమరపు రాజుబాబు, విద్యాకమిటీ చైర్మన్ పొత్తూరి రా మలక్ష్మి, పెద్దలు బొడారపు ఆనందరావు, చిర్లం ముసలయ్య, చిట్టుమూరి సూర్యారావు, నాగమణి పాల్గొన్నారు.

# 10 రోజులు సెలవుపై జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, ఫిబ్రవరి1,ప్రభాతవార్త

అల్లూరిసీతారామరాజు జిల్లాకలెక్టర్ సుమిత్‌కుమార్ 10 రోజుల పాటు సెలవుపై వెళ్లారు.బుధవారం నుంచి 1వతేదీ నుంచి 10వ తేదీ వరకూ జిల్లా కలెక్టర్ సెలవుపై వెళ్లడంతో జిల్లాకలెక్టర్ అదనపు బాధ్యతలను జిల్లా జాయింట్ కలెక్టర్ శివశ్రీనువాసుకు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఈనెల 11వ తేదీన తిరిగి విధుల్లోకి జాయిన్ కానున్నారు.

# కేంద్ర బడ్జెట్ మధ్యతరగతి ప్రజలకు మేలు : కెవిఎన్‌ఆర్



గాజువాక, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్ పార్లమెంటులో బుధవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ 2023–24 ప్రజా రంజితంగా మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉందని బిజెపి గాజువాక కో–ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు అన్నారు. ఈ బడ్జెట్ కారణంగా త్వరలో కొన్ని వినియోగ వస్తువుల పై ధరలు కూడా తగ్గను న్నాయన్నారు. ప్రజా శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ ప్రవేశపెట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# వెంపల్‌నగర్‌లో శ్రీసత్యసాయి సామాజిక సేవా భవనం ప్రారంభం



గాజువాక, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

జీవీఎంసీ 74వ వార్డు పరిధి వెంపల్‌నగర్‌లో సామాజిక సేవా కర్త శంకర్ సాయిరాం పర్యవేక్షణలో శ్రీసత్యసాయి పెదగంట్యాడ సేవా సమితి ఆధ్వర్యంలో సామాజిక సేవా భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి సత్యసాయి సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు ఆర్.లక్ష్మణ్‌రావులు పాల్గొని భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలు చేయడంలో సత్యసాయి బాబా ట్రస్ట్ సభ్యులు ఎంతో మందికి ఆదర్శం అని అన్నారు. మానవ సేవే మాధవ సేవ అనే సిద్ధాంతాన్ని ప్రజలలోకి తీసుకెళ్లి కొన్ని కోట్ల మందిని భక్తిభావంలో ముందుకు తీసుకెళ్లి ఆధ్యాత్మిక చింతన వైపు నడిపిస్తూ కొన్ని వేలమందిని సేవా తత్పరులుగా తీర్చిదిద్దిన సత్యసాయి సేవా సమితికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బాబూరావు, లోకేష్, చంద్రశేఖర్, మండల గోవిందా, గొరుసు రామలక్ష్మి, ఓమ్మి ఈశ్వరి, కిషోర్, మహేష్, వియ్యపు కొండబాబు, వేంపాడ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# తుంగ్లాంలో ముగ్గురు అమ్మవార్ల ఆలయాలకు శంకుస్థాపన



గాజువాక, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

జీవీఎంసీ 69వ వార్డు తుంగ్లాం గ్రామంలో గ్రామ దేవతలైన శ్రీ కుంచాలమ్మ, దుర్గాలమ్మచ ముత్యాలమ్మ అమ్మవార్ల ఆలయాలకు బుధవారం వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి సారధ్యంలో భూమి పూజల చేసి శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య పాల్గొన్నారు. వేద పండితుల ప్రత్యేక పూజల నడుమ శంకుస్థాపన కార్యక్రమం గ్రామ పెద్దలు పాల్గొని శంకుస్థాన నిర్వహించారు.

# రైలుప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి



పాయకరావుపేట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

రైలుఢీకొన్న ప్రమాదంలో గుర్తుతెలియని ఒకవ్యక్తి మృతిచెందాడు. పాయకరావుపేట స్థానికనాగరాజుపేట గేటు వద్ద బుధవారం సాయంత్రం సుమారు 7గంటలప్రాంతంలో జరిగిరైలుప్రమాదంలో ఇతనికి రెండుకాళ్ళు కట్‌అయిపోయి మృతిచెందాడు. ఫోన్‌సమాచారం మేరక108 టిఎంటిగౌరి, పైలెట్ టినాగార్జున వెంటనే సంఘటన స్థలం వద్దకు వెళ్ళారురైల్వేపోలీసులకు సమాచారం అందించారు.

# కందమామిడి, బిరిమిశాల అంగన్‌వాడీకేంద్రాల్లోప్రాజెక్టు డైరెక్టర్ సూర్యలక్ష్మి ఆకస్మిక తనిఖీలు

**అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీస్కూల్ వేడుకలు ఖచ్చితంగా నిర్వహించాలి**



పాడేరు, ఫిబ్రవరి 1,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం వనుగుపల్లి పంచాయితీ కందమామిడి,బిరిమిశాల గ్రామాల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యలక్ష్మి బుధవారం ఆకస్మింకగా తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్‌వాడీకేంద్రాలలో ప్రీస్కూల్ వేడుకలు ఖచ్చితంగా నిర్వహించాలని అంగన్‌వాడీల నిర్వాహాకులకు పిఒ సూర్యలక్ష్మి ఆదేశించారు.అంగన్‌వాడీల పరిధిలో ఉన్న గర్భాణీలు,బాలింతలు టిహెచ్‌ఆర్ పంపిణీ చేస్తూ పోషణ అంగన్‌వాడీ సేవలు గురించి పిడి సూర్యలక్ష్మి వివరిం చారు.అంగన్‌వాడీకేంద్రాల నుండి వస్తున్న పౌష్టికాహారం అంతా గర్భిణీలు,బాలాంతలు మాత్రమే తినాలని ఆమె సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న ప్రీస్కూల్ కిట్‌ను ఉపయోగించుకొని ప్రిస్కూల్ ఖచ్చితంగా జరగాలని పిఒ అన్నారు.ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఆదేశాలు మేరకు మెనూ చార్ట్‌ను డిస్‌ప్లే చేయమని పిఒ సూర్యలక్ష్మి సిబ్బందికి ఆదేశించారు.గర్భిణీలు,బాలాంతల టిహెచ్‌ఆర్‌ల పిడి పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి,సర్పంచ్ తదితరలు పాల్గొన్నారు.

# మావోయిస్టుల ప్రభావిత గ్రామాల గిరిజన సంక్షేమ

**ప్రాథమిక పాఠశాలలను సందర్శించిన డిడి కొండలరావు**

**మారుమూల గిరిజన గ్రామాల్లో విద్యార్థుల హాజరు శాతం బేష్**



పాడేరు, ఫిబ్రవరి 1,ప్రభాతవార్త

పాడేరు ఐటిడిఎ చరిత్రలో ఏ గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు పర్యటించిన మారుమూల గిరిజన ప్రాంతాల్లోనే కాకుండా మావోయిస్టు పార్టీ పూర్తి ప్రభావిత గ్రామాల్లో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ ప్రాథమిక పాఠశాలల్లో పాడేరు గిరిజనసంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు పర్యటించి అందరినీ ఆశ్చర్య పరిచారు. వివరాల్లోరి వెళితే బుధవారం పాడేరు గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఐ.కొండలరావు మారుమూల శివారు గ్రామాల్లో మావోయిస్టుల ప్రభావిత గ్రామల్లో పర్యటించి ప్రాథమిక పాఠశాలలో విద్యబోధన ఏవిధంగా గిరిజనపిల్లలకు అందుతున్నాయి పాఠశాలలకు విద్యార్థుల శాతం ఏవిధంగా ఉ ంది. మధ్యాహ్నం భోజనం పథకం ఏవిధంగా అమలు జరుగుతుంది అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక ంగా చేపడతున్న నాడు–నేడు పనులు ఏవిధంగా జరుగుతన్నాయో స్వయంగా వెళ్లి పరిశీలించారు. ఆయాగ్రామాల్లో పాడేరు ఐటిడిఎ చరిత్రలో ఇప్పటి వరకూ ఏ డిడి కూడా పర్యటించలేని గ్రామల్లో పర్యటించి ప్రాథమిక విద్యబోధన పై డిడి కొండలరావు ఆరా తీసారు.డిడి కొండలరావు మావోయిస్టులు ప్రభావిత గ్రామా లైన బూసుపుట్టు, గిన్నెలకోట, లువ్వాసింగి, బంగారు మామిడి, సామ్‌గెడ్డ,చీడిమానుగరువు, ఇంజరి, కె.రూడకోట,ఇనుపతీగల గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలలను డిడి కొండలరావు సందర్శించారు. ఆయా పాఠశాల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు ఏవిధంగా విద్యబోధన చేస్తున్నారో స్వయంగా పరిశీలించారు. పాఠ శాలలకు వచ్చే గిరిజనవిద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పథకం సక్రమంగా అమలు చేస్తున్నారా లేదా అనేదానిపై కూడా స్వయంగా డిడి పరిశీలించారు.ప్రాథమిక పాఠశాలలకు పిల్లలు హాజరుశాతం ఏవిధంగా ఉందో ఆయాపాఠశాలల ఉపాధ్యాయులను అడిగితెలుసుకున్నారు.ప్రతీపాఠశాలలో అటెండెన్స్ రిజిస్టర్‌ను డిడి కొండలరావు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. గిన్నెలకోట తదితర పాఠశాలల్లో జరుగుతన్న నాడు నేడు పనులను కూడా పరిశీలించి డిడి సంతృప్తి వ్యక్తం చేసారు.మారుమూల గిరిజనగ్రామాల్లో ప్రాథమిక విద్యబోధన పిల్ల లకు ఎంతగానో ఉపయోగపడుతుందని పిల్లలు హాజరుశాతం కూడా గణనీయంగా పెరిందని డిడి కొండలరావు పేర్కొన్నారు.

# నిలువునా 'దహనం'.. చూపరులకు 'ఆహ్లాదం'



కొయ్యూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

కొవ్వొత్తు నిలువునా కాలిపోతూ లోకానికి వెలుగునిచ్చినట్టు, ఓ చెట్టు నిలువునా దగ్ధమవుతూనే చూపరులకుమాత్రం ఒకింత వినోదాన్ని, ఒకింత ఆహ్లాదాన్ని, ఒకింత ఆనందాన్ని ఇచ్చిన అరుదైన సంఘటన బుధవారం సాయంత్రం కొయ్యూరు కనకదుర్గఅమ్మవారి ఆలయసమీపంలో జరిగింది. ఎంతో ఎత్తుగా ఉన్న ఎండినచెట్టుకు నిప్పు తగలడంతో నిలువుగా దగ్ధమవుతూ వింతగా కనిపించడంలో చూపరులు వింతగా తిలకించడం తోపాటు తమ ఫోన్‌లలో ఈ దృశ్యాన్ని బంధించారు. అంతేగాక హర్రర్ సినిమాల్లో దృశ్యంలా ఉందంటూ అభివర్ణించుకున్నారు.

# కొయ్యూరు పిఏసిఎస్‌చైర్మన్‌గా సుమర్లసూరిబాబు

**సహకారసంఘ సభ్యులుగా మొట్టడం సన్యాసిదొర, వారాలక్ష్మి**



కొయ్యూరు, ఫిబ్రవరి1, ప్రభాతవార్త

ఎట్టకేలకు ఎన్నోతర్జనభర్జనల నడుమ కొయ్యూరు పిఏసిఎస్ నూతన చైర్మన్‌గా మండలంలోని బూదరాళ్లకు చెందిన వైసిపిసీనియర్‌నేత, మాజీసర్పంచ్ సుమర్లసూరిబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్టు తెలుస్తోంది. గతరెండు దఫాలుగా ఆడాకులకు చెందిన అప్పన గజ్జయదొర పిఏసిఎస్‌చైర్మన్‌గా వ్యవహారించిన విషయం విధితమే. సహకారసంఘ సభ్యులుగా మాత్రం మరలా మొట్టడం సన్యాసిదొర, వారాలక్ష్మి లే కొనసాగనున్నట్టు ఈ ప్రకటనలో తెలిపారు.

# గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించకపోతే రాష్ట్ర హైకోర్టును ఆశ్రయిస్తాం

**గిరిజన సంక్షేమశాఖ ఉపాధ్యాయుల సంఘం**

పాడేరు, ఫిబ్రవరి 1,ప్రభాతవార్త

గిరిజనసంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఎంఈఒ,డిప్యూటీ డిఈఒ పోస్టులు ఇచ్చేందుకు సాధ్యంకాదంటూ పాఠశాల విద్యాశాఖ కమీషనరేట్ నుండి ఆదేశాలు జారీ చేయడాన్ని ఎపిగిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు రేగం సూర్యనారయణ,గేదెల శేషగిరి,కోశాధికారిబావరాజు.అసోషియేట్ అధ్యక్షులు పలాసి కృష్ణారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ జివివి ప్రసాద్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఐటిడిఎల పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులంతా ప్రభుత్వ ఉపాధ్యాయులేనని వారు తెలిపారు.అమలులో ఉన్న నిబంధనలు ప్రకారం ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఎంఈఒ,డిప్యూటీఈఒ పోస్టులు,పదోన్నతులు ఇవ్వవలసి ఉందన్నారు.ప్రభుత్వ ఉపాధ్యాయులు అనగా కేవలం విద్యాశాఖలో పనిచేస్తున్నవారే కాక గిరిజనసంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయులుకూడా ప్రభుత్వ ఉపాధ్యాయులేనని రాష్ట్రపతి ఉత్తర్వులలో పేర్కొన్నారని వారు తెలిపారు.పాఠశాల విద్యాశాఖ కమీషనరేట్ వారు ఉపాధ్యాయులకు ఎంఈఒ,డిప్యూటి డిఈఒలుగా పదోన్నతులు ఇచ్చే క్రమంలో గిరిజనసంక్షేమ శాఖ ఉపాధ్యాయులను కూడా పరిగణలోకి తీసుకోవాలని గిరిజనసంక్షేమ శాఖ ఉపాధ్యాయుల సంఘం డిమాండ్ చేస్తున్నామని వారు తెలిపారు.ఉన్నతధికారులతో చర్చించి మా వద్ద ఉన్న సమాచరంతో మరల రాష్ట్ర హైకోర్టును ఆశ్రయిస్తామని గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు రేగం సూర్యనారయణ,గేదెల శేషగిరి,కోశాధికారి బావరాజు,అసోషియేట్ అధ్యక్షులు పలాసికృష్ణారావు,ఆర్గనైజింగ్ సెక్రటరీ జివివి ప్రసాద్ స్పష్టం చేసారు.

## శ్రీసంపత్ వినాయగర్ దేవాలయంలో హుండీ లెక్కింపు



విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

ఆశీలమెట్ట దరి వేంచేసిన శ్రీ సంపత్ వినాయగర్ దేవాలయంలో బుధవారం హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో 25రోజులకు గాను హుండీ రూ.18,26,186/-, బంగారం 3గ్రాములు 883 మిల్లీగ్రాములు, వెండి 57గ్రాములు 320 మిల్లీగ్రాములు, నగదు రూపంలో వచ్చినవి యుఎస్ఏ డాలర్స్ 149, కెనాడా డాలర్స్ 20, సింగపూర్ 100 డాలర్స్, ఇంగ్లాండ్ పౌండ్స్ 5, కతర్ రియాల్-1, థైలాండ్ భాట్-120, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఓమెన్‌రైల్స్, యూరో-20, ఎస్‌బిఐ చెక్స్ 3000 మరియు 111/-వచ్చినట్లు ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ అయినా టి ఆర్ సోమ్ తెలిపారు. ఈ హుండీ లెక్కింపునకు శివజ్యోతి, శ్రీ వెంకటేశ్వర సేవా సంఘం సభ్యులు దేవాదాయ ధర్మాదాయ శాఖ తనిఖీ దారులుగా వి వసంతకుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం సిబ్బంది, జి గోవిందరెడ్డి, డిఎస్ ప్రసాద్, ఈ అప్పలరావు, భక్తులు, బ్యాంక్ ఆఫ్ ఇండియా తదితరులు పాల్గొన్నారు.

## కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు పెట్టాలి

### డాక్టర్ జెరిపోతుల పరశురామ్



విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

కరెన్సీ నోట్లపై డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఫోటో ముద్రించాలని ఈ పార్లమెంట్ సమావేశాలు బిల్లు ప్రవేశపెట్టాలని కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డా.జెరిపోతుల పరశు రామ్ పార్లమెంట్ సభ్యులను డిమాండ్ చేశారు. బుధవారం ప్రజాపోరు యాత్రను గల్లీ నుంచి ఢిల్లీ వరకు జెరిపోతుల పరశురామ్ ప్రజాపోరు యాత్రను డా.బిఆర్ అంబేద్కర్ భవన్ వద్ద డా.బిఆర్ అంబేద్కర్ రమాబాయి విగ్రహాలకు పూలమాలలు వేసి రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి మిట్ట రామారావు, దళిత ద్రావిడ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్ల జీవన్‌కుమార్ సీపీఎస్ఎస్ జాతీయ సలహాదారులు ఆళ్ల రామకృష్ణ ప్రారంభించారు. దేశంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్బిఐ ఏర్పాటు చేయాలని 1923లో రూపాయి సమస్య పరిష్కార మార్గం అనే పుస్తకాన్ని రాసి హిల్టాన్ యంగ్ కమిషన్ రాయల్ కమిషన్ 1926లో ఏర్పడిన సైమన్ కమిషన్‌కు ఈ పుస్తకం ఇవ్వడం వల్ల ఆర్బీఐ అవసరాన్ని గ్రహించి 1935 ఏప్రిల్ 1న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పడింది. ఈ డిమాండ్ సాధనకై పాదయాత్ర ప్రజాచైతన్య రథయాత్ర జ్ఞాన యుద్ధయాత్ర ఢిల్లీలో మహాధర్నా నిర్వహించడం వల్ల ఇప్పటికి 8మంది ఎంపీలు పార్లమెంట్లో మాట్లాడటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కంఠ వేణు బహుజన కళామండలి రాష్ట్ర కార్యదర్శి అతవ ఉదయ్ భాస్కర్ చింతాడ రత్నం అంబేద్కర్ సంఘం నాయకులు గురుమూర్తి ప్రభాకర్ రథయాత్ర సారధులు పిడుగు ఆశీర్వాదం మిద్దెపాక రాజు షాపురం ఏలియర్ తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యం వల్ల కశింకోట తహశీల్దార్‌ను సస్పెండ్ చేసిన జేసి

కశింకోట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా కశింకోట మండలం తహశీల్దార్ బి.సుధాకర్‌ను జిల్లాజాయింట్ కలెక్టర్ విధుల నుంచి సస్పెండ్ చేశారు. మండలంలో రైతులకు పాస్‌బుక్‌లో మంజూరు చేయడంలో మోటివేషన్ చేయడంలో ఆర్ఓఆర్ చట్టం నిబంధనలు పాటించకుండా పలువురు ఇబ్బంది చేయడం వల్ల, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రీసర్వే నిర్వహణలో పర్యవేక్షణ చేయకపోవడం పట్ల విమర్శలు రావడంతో జాయింట్‌కలెక్టర్ విచారణలో నిజాలు తెలియడంతో ఈ సందర్భంగా ఆయన సస్పెండ్ చేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో అందరు తహశీల్దార్లు సక్రమంగా విధులు నిర్వహించాలని లేనిపక్షంలో ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## రివైజ్డ్ పెన్షన్ బకాయిలు త్వరితగతిన చెల్లించాలని వినతి

జగదాంబ, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త



రివైజ్డ్ పెన్షన్ బకాయిలు త్వరితగతిన చెల్లించాలని ఆంధ్రవిశ్వవిద్యాలయ ఉపాధ్యాయుల సంఘం విజ్ఞప్తిచేసింది. రిటైర్డ్ ఉపాధ్యాయుల సంఘం చర్చ జరిపేందుకు కొన్ని అంశాలను తీసుకురావాలను కుంటుందని ఆంధ్రా యూనివర్శిటీ ఎయిడెడ్ కార్యదర్శి జె.రాములునాయుడు పేర్కొన్నారు. దీనిలో సవరించిన కన్సాలిడేటెడ్ పెన్షన్ /కుటుంబ పెన్షన్ 1.1.2016 నుండి అమల్లోకి వస్తాయని దీనిపై అంశం నెం.15 (బి), ఏకీకరణ ఫలితంగా బకాయిలు చేయాలి 1.1.2016 నుంచి 31.3.2019 వరకు పెన్షన్ ఇప్పటి వరకు పెన్షన్ జారీ చేయబడుతుందని, విడివిడిగా సవరించిన కన్సాలిడేటెడ్ పెన్షన్ చెల్లించబడుతుందన్నారు. అందువల్ల ముందుగానే అవసరమైన వాటిని దయతో చేయమని నేను మిమ్మల్ని అభ్యర్థిస్తున్నానని రాములునాయుడు విజ్ఞప్తిచేశారు. ఇది విడివిడిగా సవరించిన కన్సాలిడేటెడ్ పెన్షన్ చెల్లించబడుతుందన్నారు.

## మానవత్వం చాటుకున్న ఆరిలోవ పోలీసులు

### యాచకుని మృతదేహానికి అంత్యక్రియలు



ఆరిలోవ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

హనుమంతవాక జంక్షన్లో ఓ బ్రాండీ షాపు ఎదుట మృతిచెందిన ఒక యాచకుడికి పోలీసులు అంత్యక్రియలు నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే హనుమంతవాక రోడ్డుపై ఓ యాచకుడు తిరుగుతూ బ్రాండీ షాపు ఎదుట మృతిచెందాడు. దీంతో స్థానికులు సచివాలయం (డబ్ల్యూఎంఎస్‌కె) పోలీసులకు ఫిర్యాదు చేశారు. యాచకుడు మృతిచెందిన విషయాన్ని గుర్తించి సచివాలయం పోలీసులు వీఆర్వోకు తెలియజేసి ఆరిలోవ పోలీసు స్టేషనుకు సమాచారం అందజేశారు. ఆరిలోవ సీఐ సోమశేఖర్ ఆదేశాల మేరకు కానిస్టేబుల్స్ స్వామి, సురేష్ అక్కడకు చేరుకొని మృతుడికి కుటుంబీకులు ఎవరూ లేరని విషయాన్ని తెలుసుకొని వాళ్ళే అంత్యక్రియలు నిర్వహించారు. ఆరిలోవ పోలీసులు చేసిన సేవలను స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలియజేశారు.

## అపోలో హాస్పటల్స్ డా॥ అబ్దుల్ డి ఖాన్‌కు అరుదైన గౌరవం



ఆరిలోవ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

అపోలో హాస్పటల్స్ సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ అండ్ హెచ్ఓడీ డాక్టర్ అబుల్ డి ఖాన్‌కు అరుదైన గౌరవం దక్కింది. ఈ ఏడాది మే నెలలో వియన్నా, ఆస్ట్రియాలో జరగనున్న ప్రతిష్టాత్మక ఎఫెర్ట్ (యూరోపియన్ ఆఫ్ నేషనల్ ఆర్థోపెడిక్ అసోసియేషన్స్ ఇన్ ఆర్థోపెడిక్స్ అండ్ ట్రామటాలజీ) వార్షిక సదస్సులో డాక్టర్ అబుల్ డి ఖాన్‌కు ఆహ్వానం లభించింది. ఆయన సమర్పించిన రెండు శాస్త్రీయ కథనాలు మౌఖిత ప్రదర్శన కోసం ఆమోదించడంతో ఎఫెర్ట్ కాన్ఫరెన్స్ సైంటిఫిక్ కమిటీ లేఖ ద్వారా ఆయనకు ఆహ్వానం అందించినట్లు డాక్టర్ ఖాన్ ఓ ప్రకటనలో తెలిపారు. తాలస్ యొక్క ఆస్టియోకాండ్రల్ గాయం కోసం చీలమండ ఆర్థోస్కోపీ చికిత్సా మరియు ఎటిఎఫ్ఎల్ పునర్నిర్మాణం ఆర్థోస్కోపీ చికిత్సలు ఉన్నాయన్నారు. మన ఆంధ్రరాష్ట్రంలో మొదటి సారిగా తను చేసిన అరుదైన ఈ రెండు శాస్త్ర చికిత్సలు, శాస్త్రీయ కథనాలుగ ప్రచురింపబడ్డాయని, అపోలో యాజమాన్యం అందించిన సహాకారంతోనే ఇంతటి గౌరవం తనకు దక్కినట్లు ఆనందం వ్యక్తం చేశారు.


వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ I, POTLA SURYA SRAVANTHI W/O POTLA SUVARNA SAGAR, R/O 8-44-9, FNO 501 NRR MANSIONS, CHINAWALTAIR, VIZAG changing my name from POTLA SURYA SRAVANTHI to POTLA SURYA SAVANTI W/O POTLA SUVARNA SAGAR henceforth being called as POTLA SURYA SAVANTI for all purposes.

(Ro.No.51353)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.


# వాలంటీర్ల వ్యవస్థ ప్రభుత్వానికి వెన్నెముక : ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు





యలమంచిలి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా యలమంచిలి మున్సిపాలిటీ ఎన్టీఆర్ కాలనీ సచివాలయ పరిధిలో ఎన్టీఆర్ కాలనీలో బుధవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యలమంచిలి శాసనసభ్యులు యువి రమణమూర్తి రాజు, యలమంచిలి మున్సిపల్ వైస్ చైర్మన్ రామకుమారి, ఎంపీపీ బోధపు గోవిందు పాల్గొన్నారు. యలమంచిలి పాత పెట్రోల్ బంకు దగ్గర నుండి ప్రారంభమైన గడపగడప కార్యక్రమంలో ప్రతి ఇంటి వద్దకు వెళ్లి జగనన్న పరిపాలనలో కుటుంబాలకు అందిన సంక్షేమ పథకాలను ద్వారా వారికి చేకూరిన లబ్ధిని గురించి వివరిస్తూ ముందుకు సాగారు. ఈ క్రమంలోనే ఒక కుటుంబంలోని మహిళ ఇద్దరు పిల్లలతో నివసిస్తున్నానని తాను పెన్షన్ మీదే ఆధారపడి బతుకుతున్నానని తనకు ఇల్లు మంజూరు చేయవలసిందిగా ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజును వేడుకొనడంతో వెంటనే అక్కడ ఉన్న అధికారులను ఆదేశిస్తూ అర్హతను బట్టి ఇల్లు మంజూరు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. అనంతరం 3,7 రేషన్ డిపోలకు సంబంధించిన ఎండియు ఆపరేటర్ సకాలంలో రేషన్ అందజేయడం లేదని ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేయడంతో ఎమ్మెల్యే తక్షణం ఆపరేటర్ను తొలగించి వేరొక వారిని నిర్మించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గడపగడపకు కార్యక్రమాన్ని ఎన్టీఆర్ కాలనీలో నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం 24వ వార్డు గడపగడపకు మన ప్రభుత్వం ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు మాట్లాడుతూ చాలామంది ఇళ్ల స్థలాల గురించి అడుగుతున్నారని వీరిలో చాలామందికి కొక్కిరాపల్లి దగ్గర జగనన్న లేఔట్‌లో ఇల్లు స్థలాలు మంజూరయ్యాయని, అక్కడ త్వరలోనే కొకరాపల్లి నుండి జగనన్న లే అవుట్ వరకు తారురోడ్డు నిర్మాణం జరుగుతుందని అక్కడ బ్రహ్మాండమైన ఇల్లు నిర్మించుకోవచ్చునని వాలంటీర్లు అందరూ లబ్ధిదారులు అందరికీ అక్కడ ఇల్లు నిర్మించుకునే విధంగా వారిని ప్రోత్సహించాలని తెలియజేశారు. ప్రస్తుతం యలమంచిలిలో ఇల్లు స్థలాలు లేవని ఇక్కడ ఉన్నవే అందరికీ సర్దుబాటు చేయడం జరిగిందని తెలియజేశారు. వాలంటీర్లు ముఖ్యంగా రోజుకు రెండు గంటలకు కష్టపడితే చాలునని వాలంటీర్లు ప్రభుత్వానికి వెన్నెముకని తెలియజేశారు. వాలంటీర్లకు ఇచ్చిన 50 గృహాలలో ఎప్పటికప్పుడు ప్రభుత్వ పథకాలు గురించి వివరిస్తూ ఉండాలని తెలియజేశారు. 60సం.లు దాటిన వారికి కొత్తగా పెన్షన్ పొందేందుకు అర్హులని అలాంటి వారిని చూసుకుని వారికి పెన్షన్ ఇచ్చే విధంగా ప్రభుత్వానికి నివేదనలు పంపించాలని సూచించారు. వాలంటీర్లు గృహసారథులు కలిసి పనిచేయాలని వాలంటీర్లకు కనీస జీవితం ఉంటుందని గృహ సారధులు పార్టీకి అంకితమై వారు పార్టీకి కష్టపడుతున్నారని వారు మీరు కలిసి కార్యక్రమాలు నిర్వహించుకోవాలని తెలియజేశారు. చాలామంది భర్త చనిపోతే వెంటనే అధికారులకు తెలియజేయాలని అలా తెలియచేయకుండా రేషన్ తీసుకోవడం వల్ల పెన్షన్ రాకుండా పోతుందని భర్త చనిపోయిన వెంటనే రేషన్ కార్డు బ్లాక్ చేసుకోవాలని ఆ వెంటనే పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వం వెంటనే మంజూరు చేస్తుందని తెలియజేశారు. ఒక్క ఎన్టీఆర్ కాలనీ 24వ వార్డు సచివాలయంలోనే 34 కోట్ల రూ.50లక్షలు సంక్షేమ పథకాలు ద్వారా లబ్ధిదారులకు చేకూర్చాయని యలమంచిలి నియోజకవర్గంలో సుమారు 83 సచివాలయాలు ఉన్నాయని, సంవత్సరానికి సుమారు 2400 కోట్లు నుండి 2500 కోట్లు ఖర్చు అవుతుందని తెలియజేశారు. అనంతరం వాలంటీర్లు పనితీరును అభినందిస్తూ ఎమ్మెల్యే సొంత నిధులతో కొనుగోలు చేసిన వాటర్ ప్రూఫ్ బాక్సును వాలంటీర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు నాగేశ్వరరావు, గుప్త, తహశీల్దార్ రాణి అమ్మాజీ, ఏపీవో శ్రీలక్ష్మి, సానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు యలమంచిలి టౌన్ ఎస్సై పాపి నాయుడు, 24వ వార్డు వైఎస్ఆర్సిపి ఇన్‌చార్జ్ గొల్ల గాని నాగేష్ (నాగు), కో-ఆప్షన్ నెంబర్ దూది నరసింహమూర్తి, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల కమిటీ చైర్మన్ గంధం శివ నాలుగో వార్డ్ కౌన్సిలర్ మరణేశ్వరరావు, మరియు వార్డ్ కౌన్సిలర్లు ప్రభుత్వ ఉన్నత అధికారులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కన్నబాబురాజు అచ్యుతాపురం జిఎఫ్ఎంఎస్ ఫార్మా కంపెనీ పర్యవేక్షణ

### -తక్షణం నష్టపరిహారం చెల్లించాలని ఆదేశాలు

### -చికిత్స పొందుతున్నవారికి మెరుగైన వైద్యసేవలు



విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

అచ్యుతాపురం ఏపిసెజ్‌లో గల జీఎఫ్ఎంఎస్ ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదం గురించి కంపెనీ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. చనిపోయిన వ్యక్తి కుటుంబానికి తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని ఆదేశించారు. ప్రమాదంలో గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్య సేవలు అందించి తిరిగి వారు పూర్తిస్థాయిలో కోలుకునేంతవరకు జాగ్రత్తగా చూసుకోవాలని ఇకపై ఇటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా చూసుకోవాలని అదేశించారు. ఇకపై ఇటువంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాని సూచించారు. ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం రాంబిల్లి మండాలాల ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళలకు చీరల పంపిణీ



అగనంపూడి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

అగనంపూడి నిర్వాసిత గ్రామాల్లో మహిళలకు టిడిపి నాయకులు హర్షవర్ధన్ ప్రసాదు చేతుల మీదుగా బుధవారం చీరల పంపిణి చేశారు. జిల్లా అధికార ప్రతినిధి నెల్లి శ్రీనివాసు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హర్షవర్ధణ ప్రసాద్, దేవి గార్ల షష్టిపూర్తి సందర్భంగా పేద మహిళలకు చీరల పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేయడం అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు అధ్యక్షులు స్మామిడి నర్సింగరావు, మామిడి నాయుడు, గలరాజు, బంధం అప్పలరాజు, వంకరరాము, పైడ్రాజు, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## యు.చీడిపాలెంలో 'కుష్టువ్యాధి'పై అవగాహనా ర్యాలీ

కొయ్యూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



బుధవారం మండలంలోని యు.చీడిపాలెంలో ప్రాధమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డా.జయ ప్రకాష్ నేతృత్వంలో కుష్టువ్యాధి నిర్మూలనపై అవగాహనార్యాలీ నిర్వహించారు. ఈ సంధ ర్భంగా వైద్యాధికారి డా.జయ ప్రకాష్ మాట్లా డుతూ కుష్టువ్యాధినిర్మూలన కావాలంటే ఖచ్చితంగా ప్రతీఒక్కరూ వ్యాధిపై అవగాహన కలిగియుండా లన్నారు. పిహెచ్‌సి పరిధిలోని పలుగ్రామాల్లో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు, వ్యాధిపై గ్రామాల్లో సర్వే నిర్వహించనున్నట్టు వివరించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది ఇఒ గంగరాజు, ఫార్మసిస్ట్ సురేంద్ర, ఇఎంటి విజయ్, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## దళారీ వ్యవస్థను రూపుమాపిన ఘనత సిఎం జగన్‌దే

### 'గడప గడపకు' కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



కొయ్యూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం దగ్గరనుండి రైతులు పండించిన పంటలకు గిట్టుబాటుధర కల్పించి తద్వారా దళారీవ్యవస్థను రూపుమాపిన ఘనత సిఎం జగన్‌దేనని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. బుధవారం మండలంలోని చిట్టింపాడు గ్రామసచివాలయం పరిధిలోని మల్లవరం, కొత్తూరు. గదడపాలెం గ్రామాల్లో గడప గడపకూ మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 340 గడపలను భాగ్యలక్ష్మి సందర్శించారు. ఈ సంధర్భంగా ఆమె ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపథకాలను ప్రజలకు వివరించారు. వారి సమస్యలను అడిగితెలుసుకుని వాటి పరిష్కారానికి కృషిచేస్తానని హామీఇచ్చారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ టిడిపిప్రభుత్వ హయాంలో ప్రజలకు సంక్షేమపథకాలు అందాలన్నా మధ్యలో మధ్యవర్తులు ఉండేవారని, కానినేడు అటువంటి పరిస్తితి లేదన్నారు. జన్మభూమి కమిటీలు వంటి దళారీవ్యవస్థను పూర్తిగా రూపుమాపిన ఘనత జగన్‌దేనన్నారు. ప్రజలను మోసంచేయబట్టే ఆ పార్టీ గత ఎన్నికల్లో 23 స్థానాలకు పరిమితం అయ్యిందన్నారు. నేడు జగన్ బటన్‌నొక్కి లబ్ధిదారులఖాతాలో సొమ్ము జమచేయడంలో ఓ విప్లవంగా ఉందన్నారు. మరలా సిఎంగా జగన్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. కార్యక్రమంలో స్థానికసర్పంచ్ ఉల్లిసర్సమ్మ, మాజీసర్పంచ్ నీలాపుసూరిబాబు, వైసిపినేతలు లక్ష్మణరావు, ఉల్లిరామ్మూర్తి, ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారా నూకరాజు, మండలవైసిపి అధ్యక్షులు జల్లిబాబులు, ఎఎంసిచైర్మన్ రాజులమ్మ, డైరెక్టర్ అచ్చుత్, బిసిడైరెక్టర్ నాగమణి, సర్పంచ్‌ఫోరంఅధ్యక్షులు ముసిలినాయుడు, సర్పంచులు పొట్టికభవాని, రావుల వెంకటలక్ష్మి, రాజకుమారి, రాజుబాబు, సీనియర్‌నేతలు గాడిసత్యనారాయణ, పొట్టికపోతురాజు, సుమర్లసూరిబాబు, సురేష్ పట్నాయక్, బండిసుధాకర్, కాళ్లవ నంబాబు, పాటిశేఖర్, గంగాధర్, నూక రాజు, కీర్తినానాజి, రామరాజు పలువురు మండలాధికారులు, సచివాలయసిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



## వైద్య ఆరోగ్య, స్త్రీ శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేయాలి

### జిల్లాకలెక్టర్ రవి పట్టన్‌శెట్టి



అనకాపల్లి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

ఆశా, ఎఎన్ఎం, అంగన్వాడీలు సమన్వయంతో పనిచేసినప్పుడే గ్రామాలలో స్త్రీ శిశు సంక్షేమం సాకారం అవుతుందని జిల్లాకలెక్టర్ రవిపట్టన్‌శెట్టి చెప్పారు. బుధవారం గుండాలవద్ద గల సచివాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిహెచ్‌సి డాక్టర్లు, సిడిపిఒలు పూర్తి సమన్వయంతో తల్లి పిల్లల ఆరోగ్య పరిస్థితులపై దృష్టి పెట్టాలన్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న విషయాల ప్ల అవగాహన ఉండాన్నారు. ముఖ్యంగా గర్భిణుల ఆరోగ్యం, కాన్పుల పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలన్నారు. రక్తహీనత గుర్తించడం దానికి తగిన చికిత్సతో పాటు పౌష్టికాహారం ముఖ్యమని చెప్పారు. కౌమార దశలో రక్తహీనత ఉన్నవారిని, గర్భిణులను పరిశీలించి తగిన పౌష్టికాహారం అందచేయాల్సి ఉందన్నారు. ప్రతి కుటుంబం యొక్క ఆరోగ్య పరిస్థితుల పట్ల ఆశ ఎఎన్ఎం అంగన్వాడీ కార్యకర్తలకు పూర్తిగా తెలిసి ఉండాలన్నారు. ఆయా ప్రాంతాలలో ఉన్న పరిస్థితులపైతమ సిబ్బంది నితీరుపైన అధికారులకు పట్టు ఉండాలని వారికి తగిన సలహాలు ఇవ్వడం, అవసరమైతే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్టును ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని చెప్పారు. నిబంధనలు పాటిస్తూ ఆయా సమయంలో అవసరమైన చికిత్స, పౌష్టికాహారం అందచేయాలన్నారు. ముఖ్యంగా గర్భిణులకు తలెత్తే ఆరోగ్య సమస్యలు గురించి వారికి తెలియచేయాలని అవసరమైతే దగ్గరలో ఉన్న పిహెచ్‌సి లేదా ఆసుపత్రికి తీసుకువెళ్ళాలని చెప్పారు. అధికారులు క్షేత్రపర్యటనలు చేసి అందరికి దిశా-నిర్దేశం చేయాలని ఆదేశించారు. అనంతరం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో సంభవించిన ప్రసవ సమయం ఓ మరణాలను గురించి సంబంధిత వైద్యులు, కెజిహెచ్ గైనకాలజిస్టు డాక్టర్ కె.శ్యామలతో జరిగిన టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి మరణాలకుగల అనారోగ్య కారణాలను తెల్సుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ.హేమంత్, డిసిహెచ్ఎస్ శ్రావణ్‌కుమార్, స్త్రీ, శిశు సంక్షేమశాఖ పిడి,జిల్లాలోని పిహెచ్‌సిల వైద్యులు ఎఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు విధులలో నిర్లక్ష్యం వల్ల రైతులు నష్టపోరాదు

అనకాపల్లి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా, కశింకోట మండల తహశీల్దార్ పట్టాదార్‌పాస్ బుక్స్, మ్యుటేషన్ చేయు విషయంలో ఆర్ఓఆర్ చట్టనిబంధనలు పాటించనందున, విధి నిర్వహణలో నిర్లక్ష్యవైఖరి వహించడం వలన, అర్హులు అయిన రైతులు ఇబ్బందులకు గురై నష్టపోవడం జరిగింది. రీసర్వే విషయంలో ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా సక్రమంగా సూపర్వైజ్ చేయలేదని, జిల్లా జాయింట్ కలెక్టర్ వారి విచారణలో రూఢి అయ్యింది. జిల్లాలోని అందరు తహశీల్దారులు, వారి సిబ్బంది వారి వారి నిధుల పట్ల మరింత అప్రమత్తంగా, బాధ్యతగా వ్యవహరించవలసిందిగా అనకాపల్లి జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.


**IN THE COURT OF THE PRINCIPLE DISTRICT JUDGIE, RANGA REDDY DIST: AT: L B NAGAR**

**O.S. NO. 116 OF 2019**

**Between:**

M/s. Shri Shri Plastic, **...Plaintiff**

**AND**

M/s. Tejasri Polymers Pvt.Ltd **...Defendant**

To, M/s. Tejasri Polymers Pvt. Ltd rep by its Managing Director. Plot No.98. Industrial Park. Parwada. Vishakapatnam. Andhra Pradesh

**NOTICE**

The above named Plaintiff has filed the above suit O.S.No. 116 of 2019 for recovery of an amount of **Rs. 16.82.091/-** with costs together with interest against you before the Hon'ble Court referred supra. which is posted on 13.02.2023 for your appearance. Please take notice that you shall appear either in person or through Advocate on **13.02.2023 at 10.30 AM** before the said Hon'ble Court, failing which the matter will be decided in your absence.

**(By Order of the Hon'ble Court)**

**Sd/-M.HAMSA RAJ.**
**M. TARUN**
Advocates for the plaintiff
H.No.3-5-780/11B.
Beside Old MLA Quarters.
HYDERABAD 500 029.
**Cell- 9701585746 & 9700848881**



Union Bank of India — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

**అసెట్ రికవరీ బ్రాంచి**

డోర్ నెం. 26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం - 530001, ఫోన్ : 0891-2537792/82, మొబైల్ : 9441409063 / 9324517291, ఇ-మెయిల్ : ubin0817295@unionbankofindia.bank

**స్థిరాస్థి అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8 (6) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్థి/ చరాస్థి అమ్మకం కొరకు ఇ-వేలం ప్రకటన. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం ఆంధ్రాబ్యాంక్)కు తనఖాపెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం ఆంధ్రాబ్యాంక్) అధీకృత అధికారిచే భౌతికంగ స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు **ఋణగ్రహీత (లు)/ కొ-అప్లికెంట్స్(లు)/ తనఖాదారు (లు) / హామీదారు (లు) / కొ-ఆబ్లిగెంట్స్ : (1) శ్రీమతి సింగవరపు సావిత్రి,** డి.నెం. 53-16-61/3(3), జ్యోతి నర్సింగ్ హోమ్ దగ్గర, మద్దిలపాలెం, విశాఖపట్నం-530013. **(2) శ్రీ సింగవరపు శ్రీనివాసరావు,** డి.నెం. 53-16-61/3(3), జ్యోతి నర్సింగ్ హోమ్ దగ్గర, మద్దిలపాలెం, విశాఖపట్నం-530013. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం ఆంధ్రాబ్యాంక్)కు **తేది.31-12-2022 నాటికి చెల్లించ వలసిన బకాయి రూ॥ 60,91,128.18/- పై॥ (అక్షరములా అరవై లక్షల తొంబై ఒక్క వెయ్యి నూట ఇరవై ఎనిమిది రూపాయల పద్దెనిమిది పైసలు మాత్రమే)** దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో రాబట్టుకొనుటకు **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతిలో **తేది.23-02-2023న** ఆన్‌లైన్ ద్వారా విక్రయించబడుతుందని ముఖ్యంగా ఋణగ్రహీత (లు) మరియు హామీదారు (లు)కు మరియు సాధారణ ప్రజానికానికి ఇందుమూలంగా నోటీసు జారీచేయడమైనది.

**దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర కంటె తక్కువకు ఆస్తి విక్రయించరు. బయానాగా చెల్లించవలసిన ప్రథమ ధరావత్తు సొమ్ము మరియు అమ్మకం సమయంలో బిడ్ పెంపుదల మొత్తం కూడా క్రింద సూచించడమైనది.**

**స్థిరాస్థి వివరములు :** జీవియమ్‌సి లిమిట్స్, యల్లపువారితోట గ్రామం, భానునగర్, మద్దిలపాలెం, సర్వే నెం. 46/3, డోర్ నెం. 55-18-82/1, కొత్త డోర్ నెం. 54-12-34/2 కలిగిన 85 చ॥గ॥లు లేదా 71.20 చ॥మీ॥ల స్థలంలో గ్రౌండ్, మొదటి మరియు రెండు అంతస్తుల ఆర్‌సిసి భవనం

**రిజర్వుధర : రూ॥ 85,00,000/- (అక్షరములా ఎనభై ఐదు లక్షలు మాత్రమే) ధరావత్తు : రూ॥ 8,50,000/- (అక్షరములా ఎనిమిది లక్షల యాభై వేలు మాత్రమే) బిడ్ ఇంక్రిమెంట్ : రూ॥ 85,000/- (అక్షరములా ఎనభై ఐదు వేలు మాత్రమే)**

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు.
1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ : www.mstcecommerce.com
2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp క్లిక్ చేయండి.
3) ఇ-వేలం అమ్మకం నియమ నిబంధనలు బ్యాంకు వారి వెబ్‌సైట్ : www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1) రూల్ 6(2) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన**
పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించడం గురించి సదరు లోన్ యొక్క ఋణగ్రహీత /లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) /రూల్ 9(1)/ రూల్ 6(2) క్రింద ప్రకటనగా కూడా ఇది పరిశీలించబడును.

తేది. 31-01-2023 — అధీకృత అధికారి & అసిస్టెంట్ జనరల్ మేనేజర్
ప్రదేశం : విశాఖపట్నం — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి

## ఉత్తరవాహినిని సందర్శించిన చైర్‌పర్సన్



నర్సీపట్నం ఫిబ్రవరి 1ప్రభాతవార్త

ఈ నెల 18వ తేదీన మహాశివరాత్రి పురస్కరించుకొని నర్సీపట్నం మున్సిపాలిటీ బలిఘట్టంలోని ఉత్తరవాహిని వద్ద పుణ్యస్నానాల కోసం వచ్చే భక్తులకు చేస్తున్న ఏర్పాట్లను బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ గుడబండి ఆదిలక్ష్మీ సందర్శించారు. చైర్‌పర్సన్ మాట్లాడుతూ నదిలో పూడికలు తీసి భక్తులకు స్నానాలకు వీలుగా ఉండే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. షవర్‌బాత్, శానిటేషన్ తదితర అంశాలపై అధికారులకు సూచనలు, సలహాలు అందజేశామన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. వైస్ చైర్మన్ గొలుసు నరసింహమూర్తి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ చిట్టిబాబు, వైసిపి నాయకులు గుడబండి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ అభయాంజనేయస్వామి తీర్థ మహోత్సవం



నర్సీపట్నం ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీలోని బలిఘట్టం ఫైర్ స్టేషన్ వద్ద శ్రీ అభయాంజనేయ స్వామి వారి 38వ వార్షికోత్సవ తీర్థ మహోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి స్వామివారికి పాలాభిషేకం, తమలపాకులతో అష్టోత్తర పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమం పాల్గన్నారు. వైసీపీ నాయకులు బోళెం నరసింహమూర్తి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అమృత కాలంలో నిరాశ పరిచిన నిర్మలమ్మ బడ్జెట్

**ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు అధిక మొత్తంలో కేటాయింపులు -ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ మూల వెంకట్రావు**



మాధవధార, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

అమృత కాలంలో ప్రవేశంపెట్టి నిరాశ పరిచిన నిర్మలమ్మ బడ్జెట్ అని ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ మూల వెంకట్రావు అన్నారు. పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో బీజేపీ ప్రభుత్వం వారి పార్టీకీ ఉన్న బనియా పార్టీ అన్న పేరును నిలబెట్టుకుందని మూల వెంకట్రావు అన్నారు. వ్యాపారుల కోసం మాత్రమే ఈ బడ్జెట్ ప్రవేశపెట్టినట్టు ఉందని, దేశానికి వెన్నుముక అయినా రైతు పై బడ్జెట్లో దృష్టి పెట్టలేదని అన్నారు. విద్య, వైద్యం, ఉద్యోగంపై బిజెపి ప్రభుత్వం కనీసం దృష్టి సారించలేదని, గ్రామీణ, పట్టణ పేదలకు ఉపాధిపై గ్యారెంటీ లేదని, ప్రజా రవాణా వ్యవస్థ కోసం కనీసం ఈ బడ్జెట్‌లో ప్రస్తావన చేయలేదని, ఈ సంవత్సరంలో రాబోయే 9 రాష్ట్రాల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం ఆ రాష్ట్రాలకు మాత్రమే అధిక కేటాయింపులు చేయడం జరిగిందని ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ మూల వెంకట్రావు అన్నారు.

## సీతంలో హైపర్‌వర్జ్ అకాడమీ అవగాహన సదస్సు



మాధవధార, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు విశ్లేషణా జ్ఞానం తగినంత ఉన్నను, సాంకేతికతపై అవగాహన, కొత్త పోకడలపై పట్టు లేకపోవడం వల్లనే వెనక పడుతున్నారని కుమారి మేక గాయత్రి అన్నారు. ఐఐటీ మద్రాసులో పట్టభద్రురాలై హైపర్ వర్జ్ అకాడమీ సంస్థాపకురాలైన కుమారి మేక గాయత్రి స్థానిక సీతమ్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ రంగంలో కొత్త నైపుణ్యతలపై విద్యార్థులతో చర్చా సదస్సు నిర్వహించారు. నైపుణ్యాభివృద్ధి, రాబోవు కాలంలో సాంకేతిక రంగం చూడబోయే మార్పులు, మౌఖిక పరీక్షలలో ఇంటర్వ్యూలలో నెగ్గుకు రావడం ఎలా అనే అంశాలను క్షుణ్ణంగా వివరించారు. హైపర్ వర్జ్ అకాడమీ తనదైన శైలిలో శిక్షణ, ఉద్యోగ అవకాశాలను సీతమ్ విద్యార్థులకు అందించగలదని ఆమె తెలిపారు. ఇటువంటి అవకాశాలను అందిపుచ్చుకొని విజయానికి మెట్లుగా మలుచుకోవాలని సీతమ్ కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ చర్చా సదస్సులో సీతమ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.డివి.రామమూర్తి వైస్ ప్రిన్సిపాల్స్ వెంకటలక్ష్మి, దామోదర్ నాయుడు, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా.వేణుమాధవ్ రావు, కంప్యూటర్ సైన్స్ విభాగ అధ్యాపకులు పాల్గొన్నారు. ఇటువంటి ఆసక్తికరమైన ప్రయోజనకరమైన సదస్సులను నిర్వహిస్తున్నందుకుగాను సీతమ్ సిబ్బందిని సత్యా సంస్థల అధినేత బొత్స సత్యనారాయణ, సత్య సంస్థల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డా.బొత్స ఝాన్సీలక్ష్మీ అభినందిస్తూ సందేశాలు పంపారు.

## రోబో ప్రాజెక్టును రూపొందించిన విద్యార్థులు... ప్రశంసించిన జిల్లా కలెక్టర్



పీఎం పాలెం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

డా.బిఆర్ అంబేద్కర్ గురుకులం, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, మధురవాడ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ చెందిన విద్యార్థులు డా.రోబో ప్రాజెక్ట్‌ను రూపొందించారు. వై. జెస్సికా, కె.వర్షిణి ప్రియాంక, కె.రేష్మా బిందు, ఎటిఎల్ ఇన్‌చార్జ్, గైడ్‌టీచర్ టి.రాంబాబు ఆధ్వర్యంలో ఎన్ఐటిఐ ఆయోగ్ యొక్క అటల్ ఇన్నోవేషన్ మిషన్, అటల్ టింకరింగ్ ల్యాబ్స్ నిర్వహించిన ఎటిఎల్ మారథాన్ 2021-2022లో 29 రాష్ట్రాలు 7 కేంద్ర పాలితప్రాంతాల నుండి 16000 మంది విద్యార్థులు ప్రదర్శించిన 7000 ప్రాజెక్ట్‌లలో టాప్ 10 స్థానాల్లో నిలిచారని ప్రిన్సిపాల్ పి.నిర్మల తెలిపారు. కలెక్టర్ మల్లికార్జున, జాయింట్ కలెక్టర్ కెఎస్ విశ్వనాధన్ ప్రిన్సిపాల్, గైడ్ టీచర్ టి.రాంబాబును ప్రిన్సిపాల్ పి.నిర్మలను, జిల్లా సమన్వయకర్త ఎస్.రూపావతిను అభినందించారు. సోషల్ వెల్ఫేర్ సెక్రటరీ పావనమూర్తి, ప్రిన్సిపాల్ సెక్రటరీ జయలక్ష్మికి అభినందనలు తెలిపారు. నవంబర్ 2021నుండి జనవరి 2023 వరకు నిర్వహించిన వివిధ బూట్ క్యాంప్ ద్వారా సెలెక్ట్ చేయడం జరిగిందని మొదటి దశలో 7000 ప్రాజెక్ట్‌లలో 350 ప్రాజెక్ట్‌లను, రెండవ దశలో 350 ప్రాజెక్ట్‌లలో 100ప్రాజెక్ట్‌లు, మూడవ దశలో 100 ప్రాజెక్ట్‌లలు 30 ప్రాజెక్ట్‌లను ఎంపిక చేసి ఈ 30 ప్రాజెక్ట్‌లను అటల్ ల్యాబ్స్, ఎఐఎం, ఎన్ఐటిఐ, ఆయోగ్ వారు బెంగళూరులోని డెల్ టెక్నాలజీస్, లెర్నింగ్ లింక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చివరి దశ 9 నుండి 14 జనవరి వరకు నిర్వహించిన బూట్ క్యాంప్‌లో టాప్ 30 ప్రాజెక్ట్‌ల నుండి టాప్ 10 ప్రాజెక్ట్‌లను ఎంపిక చేశారని తెలిపారు. విద్యార్థుల ఐడియా, ప్రోటోటైప్‌ను నిజజీవితంలో అందుబాటులోకి తేవడం, కాపీరైట్, పేటెంట్స్‌కు అప్లై చేయడం కోసం ఎటిఎల్, ఎఐఎం, ఎన్ఐటిఐ ఆయోగ్ వారు విద్యార్థినిలకు తర్ఫీదు ఇస్తారని డాక్టర్లు అందుబాటులో లేని ప్రాంతాల్లో ఉపయోగపడుతుందని తెలిపారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



ఎస్.రాయవరం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

మండల కేంద్రమైన రాయవరం గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన వైసీపీ కార్యకర్త కర్రి రాజీవ్ గాంధీ కుటుంబాన్ని బుధవారం ఎమ్మెల్యే గొల్ల బాబూరావు పరామర్శించారు. పార్టీ ఒక మంచి కార్యకర్తను కోల్పోయిందని కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందని ఆయన భరోసాను ఇచ్చారు. ఎప్పుడు ఏ అవసరం వచ్చినా నాకు తెలియజేయాలని, అలాగే ప్రభుత్వ తరఫున వచ్చేటువంటి సహాయాన్ని వెంటనే ఇప్పిస్తానని, గాంధీ భార్యకు ఉపాధి కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈయన వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కమనీయంగా శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీ మాధవ స్వామి కళ్యాణం



ఎస్.రాయవరం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

మండలంలోని తీరప్రాంత గ్రామమైన రేవుపోలవరం హిమగిరిపై వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీలక్ష్మీమాధవస్వామి వారి వార్షిక లీలా కళ్యాణం కమనీయంగా జరిగింది. బుధవారం ఆలయ ధర్మకర్తలు గ్రామస్తుల భక్తుల సమక్షంలో స్వామి వారి కళ్యాణాన్ని కన్నుల పండువగా రుత్విక్కులు నిర్వహించారు. స్వామి వారి కళ్యాణాన్ని పురస్కరించుకుని ఐదురోజులపాటు నిత్యహోమాలు, ఐదవరోజు మాఘపౌర్ణమి రోజున భక్తుల పుణ్య స్నానాలు ఆచరించి స్వామిని దర్శించడంతో ఉత్సవాలు ముగుస్తాయని పురోహితులు వాసు తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవాలకు పేరిచర్ల సీతారామరాజు సోదరులు, శ్రీనివాసరావు, పేరిచర్ల వెంకటేశ్వర రాజు సోదరులు, పత్సమట్ల బాపిరాజు సోదరులు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీ పనితీరును పరిశీలించిన ఎంపిడివో



ఎస్.రాయవరం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న పెన్షన్ పథకం పనితీరును స్థానిక ఎంపిడివో శ్రీరామచంద్రమూర్తి పరిశీలించారు. బుధవారం కొరుప్రోలు గ్రామంలో పెన్షన్ పంపిణీ చేస్తున్న వాలంటీర్ల పనితీరుపై ఆరా తీశారు. లబ్ధిదారులకు పెన్షన్ సకాలంలో ఇస్తున్నారా, లేదా అని అడిగి తెలుసుకున్నారు. వృద్ధులకు వికలాంగులకు, మంచంమీద నుండి లేవలేని రోగులకు సకాలంలో పెన్షన్లు పంపిణీ చేయాలని సూచించారు. ఏ గ్రామం నుండి ఫిర్యాదు వచ్చిన సదరు వాలంటీర్లపై కఠినచర్యలు తప్పవన్నారు. ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమపథకాలు అమలులో వాలంటీర్ల కీలక బాధ్యత వహించాలన్నారు. ఈయన వెంట వాలంటీర్లు రజని, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యదర్శుల మండల సంఘం అధ్యక్షునిగా కె.వి.ఎ.ఎస్.నారాయణరావు ఎన్నిక



చోడవరం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం మండలంలోని ఉన్న పంచాయితీ కార్యదర్శులతో సమావేశం జరిగింది. జిల్లా పంచాయితీ కార్యదర్శుల సంఘం వారి సూచనల మేరకు నూతన మండల కార్యవర్గాన్ని ఎన్నుకొనుటకు చేసుకున్న తీర్మానంలో మండల కార్యదర్శుల సంఘం అధ్యక్షునిగా కె.వి.ఎ.ఎస్.నారాయణ రావు (చోడవరం పంచాయితీ కార్యదర్శి), ఉపాధ్యక్షులుగా కె.ఎస్వంత్, జనరల్ కార్యదర్శి పి.విజయ, కోశాధికారి టి.ఏ.ఈ.ఎస్.ఎస్. సూర్యనారాయణ, అధికార ప్రతినిధి డి.సత్యనారాయణ, జాయింట్ కార్యదర్శి 1, జె.వి.వి.గంగాధర్, జాయింట్ కార్యదర్శి కె.వైకుంఠరావు, గౌరవ సభ్యులు జి.విష్ణు, బి.గాయత్రి, టి.భాగ్య, పి.గెన్ను ప్రకాష్, నూతన కార్యవర్గాన్ని ఎంపిక ఏక తీర్మానంతో పూర్తి చేశారు.

## గృహ సారధుల నేతృత్వంలో పింఛన్ల పంపిణీ



గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలం పూజారి పాకల సంస్థ కాలనీ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా గృహ సారధులుగా నియమింపబడ్డ సమి రెడ్డి పుష్ప నేతృత్వంలో గ్రామ వాలంటీర్ పూజరి శంకర్‌రావు అవ్వ తాతలకు పెన్షన్లు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి అభివృద్ధిని ప్రజలకు తెలియజేయడం బాధ్యతగా భావించి గృహసారధులను నియమించడం చాలా సంతోషకర అంశమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నటువంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.

## అష్టలక్ష్మి గుడిలో మాఘ శుద్ధ ఏకాదశి పూజలు



మధురవాడ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

మహా విశాఖ నగరపాలక సంస్థ జోన్ 2 ఫరిది ఆరవ వార్డు కొమ్మాదిలో కొలువై ఉన్న శ్రీ అష్టలక్ష్మీ అమ్మవారి దేవాలయంలో మాఘ శుద్ధ భీష్మ ఏకాదశి మహా పర్వ దినము సందర్భంగా బుధవారం శ్రీ లక్ష్మీ నారాయణులకు తులసి మాలలతో ప్రత్యేక అలంకరణ చేసి విశేష తులసి దళములతో, కలువపూలతో అర్చనలు జరిపించారు. శ్రీ విష్ణు సహస్ర నామ స్తోత్రం ఆవర్భవించిన రోజు కనక శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర ములతో భక్తులు పారాయణలు చేసి, సాయంత్రం చామంతిపూలతో సహస్ర నామార్చనలు జరిపారు. భక్తులు అమ్మవారి దర్శనం చేసుకున్నారు.

## డిప్యూటీ సీఎం కలిసిన ఆత్మకూరు నాయకులు



మాడుగుల ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి మంత్రి బూడి ముత్యాలనాయుడుని బుధవారం దేవరాపల్లి మండలం తారువా క్యాంప్ కార్యాలయంలో ఆత్మకూరు నియోజక వర్గ ప్రజాప్రతినిధులు వైఎస్సార్సీపీ నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆత్మకూరు నియోజకవర్గంలో అవసరమైన పలుచోట్ల సీసీ రోడ్ల నిర్మాణాలు, జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం ద్వారా నిర్మిస్తున్న రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని, సంగం మండలంలో సీసీ డ్రెయిన్స్ నిర్మాణం కోసం రూ.40 కోట్లు, అదే విధంగా గ్రామీణ నీటి సరఫరా పనుల నిమిత్తం అవసరమైన రూ.4 కోట్లు నిధులు మంజూరు చేసే విధంగా చూడాలని కోరారు. ఆత్మకూరు మున్సిపాలిటికి సమీప గ్రామాలు, పంచాయితీల నుంచి అనుసంధానం చేసేందు కు, అంతర్గత రోడ్ల నిర్మాణాల కోసం రూ.37.60 కోట్లు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.

## ఎం.కోడూరులో ఫ్యామిలీ ఫిజీషియన్ సేవలు



మాడుగుల ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

మాడుగుల మండలం కేజే.పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల ఎం.కోడూరు గ్రామంలో బుధవారం ఫ్యామిలీ ఫిజీషి యన్ కాన్సెప్ట్ సేవలు అందించారు. గ్రామ పాఠశాల లోనూ, ఇతర ప్రాంతంలోనూ చిన్న పిల్లలకు పెద్దలకు విడివిడిగా వైద్య సేవలు అందించారు. అలాగే శిబిరానికి రాలేని రోగులను ఇంటింటికి వెళ్లి వైద్య సేవలు అందించారు. కేజేపురం వైద్యాధికారులు డా.ప్రసాద్ పాత్రుడు, సురేష్‌కుమార్ ఎంపీ హెచ్ఈవో రవికుమార్ తదితరులు సుమారు 150 మందికి చికిత్సలు నిర్వహించి ముందులు అందజేశారు. అవసరమైన వారికి చక్కెర వ్యాధి రక్తపోటు పరీక్షలు నిర్వహించారు.

## ఘనంగా భీష్మ ఏకాదశి ఉత్సవాలు



మాడుగుల ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

భీష్మ ఏకాదశి పర్వదిన పురస్కరించుకొని మాడుగుల నియోజవర్గంలో వివిధ చోట్ల ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాడుగులలో గల వెంకటేశ్వర స్వామి పార్థసార స్వామి సీతారామ స్వామి వేణుగోపాల స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్థసారథ స్వామి వారికి తిరువీధి ఉత్సవం నిర్వహించారు. అలాగే మాడుగుల మండలం కేజే పురం జంక్షన్‌లో గల శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కూడా భీష్మ ఏకాదశి ఉత్సవాలు నిర్వహించారు. దేవరపల్లి శ్రీ వెంకటేశ్వర ఆలయంలో కూడా భీష్మ ఏకాదశి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అలయ కమిటీ ప్రతినిధులు స్థానిక భక్తులు పాల్గొన్నారు.

## చింతపాకలో కలెక్టర్ పర్యటన



చోడవరం ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

చోడవరం నియోజవర్గ పరిధిలో గల బుచ్చయ్యపేట మండలం చింతపాక గ్రామంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి సుభాష్ పటాన్ శెట్టి బుధవారం ఆకస్మిక పర్యటన చేసి వివిధ తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా ఎన్ఆర్ ఈజిఎస్ ద్వారా చేపడుతున్న పనుల్లో నమ్మి వారి చెరువులో పనిచేస్తున్నటువంటి ఉపాధి హామీ పనులను పరిశీలించి తదుపరి కూలిలతో ముచ్చటించారు. అలాగే సచివాలయ భవనాలు, ఆర్‌బికే, హెల్త్ సెంటర్, భవన నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూజ చేయాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రం, డబుల్ యుపిసి షెడ్, సమగ్ర భూ సర్వే పైన విచారణ చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. ప్రభుత్వ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు తీరని కూడా అధికారులతో సమక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొలజాన శ్రీను, తహశీల్దార్ అంబేద్కర్, ఎంపీడీవో సువర్ణ రాజు, పంచాయితీ కార్యదర్శి కృష్ణవేణి సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీ చైర్‌పర్సన్ క్యాంప్ కార్యాలయం ప్రారంభం

**పాల్గొన్న పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర, స్వాతి రాణి**

**-పరిపాలన సౌలభ్యంలో భాగమే : పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి**



పాడేరు, ఫిబ్రవరి1,ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలకనుగుణంగా తామంతా నడుచుకుంటున్నామని ప్రజలకు పాలన మరింత చేరువు చేయాలనే ఉద్దేశంతో పరిపాలన సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన జిల్లాల్లో భాగంగానే అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ క్యాంప్ కార్యాలయం ప్రారంభోత్సవం జరిగిందని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. పాడేరు జెడ్పీ అతిథి గృహం ఆవరణలో జిల్లా పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.10లక్షలతో నిర్మించిన జెడ్పీ చైర్పర్సన్ క్యాంప్ కార్యాలయాన్ని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, పాడేరు శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, జీసీసీ చైర్‌పర్సన్ శోభా స్వాతి రాణి సంయుక్తంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గతంలో జిల్లా పరిషత్‌కు సంబంధించిన పనులు చేసుకోవాలంటే విశాఖపట్నం వెళ్లాల్సి వచ్చేదని ఇప్పుడు అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు జిల్లా కేంద్రంలోనే జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ శుభద్ర ఇకనుంచి అందుబాటులో ఉంటారని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అన్నారు. గిరిజనులకు మరింత చేరువుగా జిల్లా పరిషత్ సేవలు ఇకనుంచి అందనున్నాయని ఆమె పేర్కొన్నారు. భవిష్యత్తులో గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ఇప్పటికి మించిన అత్యుత్తమ పాలన అందుతుందని చెప్పేందుకు తాను ఎంతో గర్వపడుతున్నానని ఆమె అన్నారు. విశాఖ ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ అల్లూరి జిల్లా ప్రజలకు ఈ ప్రాంత గిరిజన ప్రజలకు ప్రజా ప్రతినిధులకు అందుబాటులో ఉండటానికే ఈ క్యాంప్ అతిథి గృహాన్ని ప్రారంభించినట్టు చైర్‌పర్సన్ సుభద్ర అన్నారు. ఇకనుంచి అందరికి అందుబాటులో ఉంటానని ఆమె అన్నారు. జిసిసి చైర్‌పర్సన్ శోభ స్వాతిరాణి, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ తమర్బ నర్సింగరావు, జెడ్పీ సీఈవో శ్రీరామమూర్తి, పాడేరు ఎంపీపీ సొనారి రత్నకుమారి, వైస్ ఎంపీపీ కనకాలమ్మ, మాజీ ఎమ్‌పిపిఎస్ వివి రమణమూర్తి, వైసిపి మండల అధ్యక్షులు, సర్పంచ్ సీదరి రాంబాబు, సర్పంచులు లకే పార్వతమ్మ, వంతల సీతమ్మ, గొల్లోరి నీలకంఠం, వంతల రాంబాబు, బసవన్న దొర, బొంజుబాబు, ఎంపిటిసిలు లకే రామకృష్ణ పాత్రుడు, చిట్టెమ్మ హుకుంపేట జెడ్పిటిసి రేగం మత్స్యలింగం, మార్కెట్ కమిటీ చైర్మన్ తుటంగి సూరిబాబు, పీఆర్‌డిఈ నరేన్ కుమార్, జెఈ బాబు ప్రసాద్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జల్లిపల్లి మూర్తి, అరబీరు జగబంధు, మినుముల కన్నాపాత్రుడు, సత్యనారాయణ, దశమూర్తి, రామారావు, పాస్టర్ బాబు రావు కన్వీనర్లు, సత్యవతి, ఊర్వశీరాణి, ఏఎంసీ డైరెక్టర్ గబ్బాడ రాజారావు, అల్లాడ నాగేష్, బోనంగి రమణ, సుశీల, సచివాలయం సిబ్బంది, వైసిపి నాయకులు, కార్యకర్తలు, కన్వీనర్లు పాల్గొన్నారు.

## రేవుపోలవరం జాతరకు భారీ బందోబస్తు: సిఐ.నారాయణరావు



ఎస్.రాయవరం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

ఈ నెల 5న మండలంలోని రేవుపోలవరం గ్రామంలో జరగ నున్న మాఘపౌర్ణమి జాతరకు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తు న్నట్టు సిఐ నారాయణరావు తెలిపారు. బుధవారం ఉదయం స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ అడ్డురోడ్డు జంక్షన్ నుండి రేవుపోలవరం తీరం వరకు చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తున్నా మని, ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపడుతున్నామని, జాతర కు వచ్చే పర్యాటకుల వాహనాల పార్కింగ్ కోసం స్థలం గుర్తించామని, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేపడుతున్నామని ఆయన తెలిపారు.

## నిర్భంధాలతో, అణిచివేతతో ఉద్యమాన్ని ఆపలేరు : ప్రజా సంఘాల ఐక్యవేదిక



పాడేరు,ఫిబ్రవరి1,ప్రభాతవార్త

నిర్బంధాలు, అక్రమ అరెస్టులు అణిచివేతతో విద్యాసంస్థల బంద్ విజయవంతం జరిగిందని, ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ కూడ రాధాకృష్ణ, కో-కన్వీనర్ ప్రభుదాసు తెలిపారు. వారు మాట్లాడుతూ బుధవారం నిర్వహించిన విద్యాసంస్థల బంద్‌లో భాగంగా ఇంటర్, డిగ్రీ, హైస్కూల్ విద్యార్థులకు ఎగ్జామ్స్ ప్రాక్టికల్స్ ఉన్నటువంటి విద్యార్థులకు మినహాయింపు ఇస్తూ విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయడం జరిగిందని, అక్రమ అరెస్టులు, అణిచివేతతో నిర్బంధాల మధ్య ఉద్యమాన్ని ఆపలేరని, విద్యార్థుల వరస మరణాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, గిరిజన వ్యతిరేకైనా పాడేరు ఐటీడీఏ పీవో రోనంకి గోపాలకృష్ణను ఈ ప్రాంతం నుండి సాగనంపేంతవరకు ఉద్యమాన్ని ఆపే ప్రసక్తే లేదని ఉద్యమం మరింత ఉద్రిక్తం చేస్తామని వారన్నారు. ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు బత్తిరి నరేష్, చిన్నారావు, కర్ల వై కుమార్, కంబిడి లతకుమారి, స్వరూప మువ్వల లక్ష్మణరావు, చంటి, చిన్ని, రాణి, విమల తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటేశ్వర కళ్యాణం



కోటవురట్ల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

భీష్మ ఏకాదశి పర్వదిన సందర్భంగా మండలంలోని తంగేడు సాయినగర్ కాలనీ వద్ద వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణమహోత్సవం కార్యక్రమాన్ని పురోహితులు బుధవారం ఘనంగా నిర్వహించారు. నక్కపల్లి ఎండిఓ దెందుకూరి సీతారామరాజు దంపతులు ఈ కళ్యాణ ఘట్టంలో కూర్చుని వెంకటేశ్వరునికి పూజలు అభిషేకాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున కాలనీవాసులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చదునుపట్టు పునర్నిర్మాణానికి శంకుస్థాపన



భీమునిపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

భీమునిపట్నం గ్రామదేవత శ్రీ నూకాలమ్మ అమ్మవారి చదునుపట్టు పునర్నిర్మాణం నిమిత్తం చదునుపట్టు అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నియోజకవర్గ వై.ఎస్సార్ సి.పి ఇన్‌చార్జ్ ముత్తంశెట్టి మహేష్ శంకుస్థాపన చేశారు. మహేష్ మాట్లాడుతూ ఈ చదునుపట్టు నిర్మాణం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు సహకారంతో కలిసి కట్టుగా పనిచేసి దసరా నాటికి చదుకుపట్టు నిర్మాణ పనులు పూర్తి చేసి భక్తులకు అందుబాటులోనికి తీసుకురావడం జరుగుతుందని అన్నారు. ఇందుకోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. శ్రీ నూకాలమ్మ ట్రస్ట్ బోర్డు చైర్మన్ వాసుపల్లి కొండబాబు, ఆలయ పూజారి చౌదరి సత్యరాజు, చదునుపట్టు అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## డిఆర్‌ఓగా పి.అంబేద్కర్ బాధ్యతలు స్వీకరణ



పాడేరు జనవరి 31,ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ కార్యాలయం డిఆర్‌ఓగా పి.అంబేద్కర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. డిఆర్‌ఓ బి.దయానిధి సెలవుపై వెళ్లడంతో అంబేద్కర్‌కు బాధ్యతలు ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆయన బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన గతంలో చింతపల్లి తహశీల్దారుగా పనిచేశారు. కలెక్టరేట్ అధికారులు సిబ్బంది తెలియజేశారు.

## కేంద్ర బడ్జెట్‌ని స్వాగతించిన కేంద్ర ఫిలిం సెన్సర్ బోర్డు సభ్యులు సల్లారామకృష్ణ

పాడేరు, ఫిబ్రవరి1,ప్రభాతవార్త

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్‌ని సల్లారామకృష్ణ స్వాగతించారు. ఈ బడ్జెట్ పేద, మధ్య తరగతి, వ్యవసాయ దారులు, మహిళలకి వారి జీవన విధానం మెరుగు పరిచే విధంగా ఉందని ఆయన అన్నారు. కాలుష్య రహితంగా భారత దేశం కోసమే వెహికిల్ స్క్రాప్ పాలసీని తీసుకువచ్చిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ధన్యవాదాలు తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ అభివృద్ధి మరిన్ని కార్యక్రమాలు చేపడుతున్నందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## విశాఖ రాజధాని ప్రకటనపై నియోజకవర్గంలో పాలాభిషేకం చేసిన అవంతి



భీమునిపట్నం, ఫిబ్రవరి1, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం -పద్మనాభం, జీవిఎంసి 2వ వార్డులలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విశాఖను పరిపాలనా రాజధానిగా ప్రకటిస్తూ ఉగాది నుంచి పరిపాలనా ఇక్కడి నుంచే ప్రారంభం చేయబడుతుందన్న నేపథ్యంలో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్యమంత్రి చిత్రపటానికి మహిళలు నాయకులు కార్యకర్తలు అభిమానులు మధ్య పాలాభిషేకం చేశారు. ఆయన మాట్లాడుతూ అన్ని వనరులు కలిగిన విశాఖకు పరిపాలనా రాజధాని అయ్యేందుకు అన్ని అర్హతలు మెండుగా ఉన్నా యని మరల దీనిని ప్రత్యేకంగా నిర్మించాల్సిన అవసరం లేదని పరిపాలనా రాజదాని రావడం వలన ఉత్తరాంధ్రలో వెనుకబడిన జిల్లాలు అభివృద్ధి చెందుతాయని నిరుద్యోగులకు ఉపాధి కల్పన జరుగు తుందని విశాఖకు రాజధాని కావాలన్న విశాఖ వాసులు కల సాకారం అయినందుకు సంతోషంగా ఉందని ఇదే ఉమ్మడి విశాఖకు ఎంపిగా, ఎంఎల్ఏగా మంత్రిగా సేవలు అందించడం అదృష్టంగా భావిస్తున్నానని విశాఖ రాజధాని కావాలని నాడు విశాఖ గర్జనకు తరలివచ్చిన పార్టీలకు ప్రాంతాలకు అతీతంగా అందరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. భీమిలి నియోజకవర్గం వైసిపి నాయకులు కె.రాంబాబు, అప్పలనాయుడు, యలమంచిలి సూర్యనారాయణ, కొప్పల ప్రభావతి, ఎస్.కరుణాకర్‌రెడ్డి, భాస్కరరెడ్డి, శిల్లా వంశీ పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న శాసనసభ్యులు ముత్తంశెట్టి



భీమునిపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

పద్మనాభం మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీని వాసరావు పద్మనాభం మండలం పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం భీమిలి శాసన సభ్యులు, పద్మనాభం మండలంలో గల నాయకులు విశాఖపట్నం పరిపాలనా రాజధానిగా అయినందుకు రాష్ట్ర సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మత్స్యకారులకు ఐస్‌బాక్స్, వాహనాలు ఎమ్మెల్యే అవంతి చేతుల మీదుగా పంపిణీ చేశారు. మండల అధ్యక్షులు కె.రాంబాబు, జడ్పిటిసి సభ్యులు ఎస్.గిరి బాబు, సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

ఆనందపురం ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

ఆనందపురం విశాఖపట్నం జాతీయ రహదారిపై వేమనవలస సమీపంలో వైఎస్ఆర్ కాలనీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం బుధవారం సాయంత్రం సుమారు 55సం.ల వయసుగల వ్యక్తి కాఫీ కలర్ షర్టు నలుపు నిక్కారు వేసుకున్న వ్యక్తి వైఎస్సార్ కాలనీ వద్ద రోడ్డు దాటుతుండగా ఆనందపురం నుండి విశాఖపట్నం వైపు వెళ్తున్న గుర్తుతెలియని వాహనం ఢీకొని మృతి చెందినట్లు పోలీసులు భావిస్తున్నారు. మృతుడు వద్ద ఎటువంటి ఆధారాలు లేకపోవడంతో గుర్తుతెలియని వ్యక్తిగా కేసు నమోదు చేసి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## మూడవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

**పాల్గొన్న భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అవంతి**



భీమునిపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం - నమ్మివానిపేట బుధవారం 2వ వార్డు నాయకులు ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా అవంతి శ్రీనివాసరావు ప్రజలతో జగన్‌మోహన్ రెడ్డి పేదల కళ్ళల్లో ఆనందమే చూడా లన్నదే ఆయన ధ్యేయం నిరంతరం ప్రజలకి సేవలు అందించాలనే తపనతో ఎక్కువ పని చేసి తక్కువ మాట్లాడే నాయకుడని అన్నారు. సంక్షేమ పథకాలు అమలు రివ్యూలో భాగంగా భీమిలి నియోజకవర్గం శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మూడవరోజు 526 ఇళ్ళు గడప గడపకు తిరిగి జగనన్న 3 ఏళ్ల పరిపాలనా కాలంలో వార్డులో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలు అడిగి తెలుసుకున్నారు. జీవి ఎంసి వార్డు కార్పొరేటర్‌లు వార్డు ఇన్‌చార్జ్‌లు వార్డు ప్రెసిడెంట్‌లు సచివాలయం కన్వీనర్‌లు ఆయా పదవుల్లో ఉన్న వార్డు ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అదికారులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు ఆర్పీలు పాల్గొన్నారు.



**మండలంలోని పెద్దతీనార్ల గ్రామంలో మండల పరిషత్ నిధులు నుంచి మంజూరైన సీసీ రోడ్డుకు ఆ గ్రామం ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావు శంకుస్థాపన చేసిన దృశ్యం (నక్కపల్లి ప్రభాతవార్త)**

## పండుగలా పింఛన్ల పంపిణీ కార్యక్రమం

7వ పేజీ తరువాయి

అనిపించుకున్నారు. నా అనుకున్న వాళ్ళే పట్టించుకోని ఈ రోజుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మమ్మల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారని పెన్షన్ లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ఏపీలో పెట్టుబడులకు ఆసక్తిచూపుతున్న పారిశ్రామికవేత్తలు

7వపేజీ తరువాయి

మంత్రి వివరించారు. జిఎస్డీపీలో రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉందని, గత ఏడాది 19 బిలియన్ డాలర్ల ఎగుమతులు సాధించిందని, నీతి అయోగ్ వంటి సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక విధానాన్ని అభినందిస్తోందన్న విషయాన్నిముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి వివిధ దేశా ప్రతినిధులకు తెలియజేశారన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి అంతా ఒకే ప్రాంతంలో కేంద్రీకృతం కాకుండా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల వనరులను వినియోగించుకోవాలన్నది ప్రభుత్వ విధానమని, సన్నాహక సమావేశానికి హాజరైనప్రజలకు ముఖ్యమంత్రి తెలియచేసారని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో 75 శాతం మంది వర్కింగ గ్రూపు ఉందని, బ్రాండిక్స్, అపాచీ వంటి కంపెనీలలో 70శాతం మంది మహిళలు పనిచేస్తున్నారని, ముఖ్యమంత్రి ఈ సమావేశంలో వెల్లడించినట్టు ఆయన తెలిపారు. రాష్టానికి మరిన్ని పెట్టుబడులు తీసుకువచ్చేందుకు పరిశ్రమల శాఖ ప్రయత్నిస్తుందని చెప్పారు. దేశంమొత్తం మీద 11 ఇండస్ట్రియల్ కారిడార్లు ఉండగా, ఇందులో మూడు కారిడార్లు ఆంధ్రప్రదేశ్‌లో ఉండటం, ఎపికి కలిసి వచ్చే అంశమని, ఇందులో 49 వేల ఎకరాల భూమిపరిశ్రమల ఏర్పాటుకు సిద్ధం చేసామని, పరిశ్రమలు ఏర్పాటుకు ఎవరు ముందుకు వచ్చినా, మౌలిక సదుపాయాలతోపాటు, అనుమతుల మంజూరులో ప్రభుత్వం సరళంగా వ్యవహరిస్తుందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో 13 రంగాలలో పెట్టుబడులు పెట్టడానికి ఉన్న అవకాశాలను వివిధ దేశాల ప్రతినిధులకు వివరించామని, పిసిపిఐఆర్, ఫార్మా, టూరిజం రంగాలలో పెట్టుబడులు పెట్టడానికి మంచి అవకాశం ఉన్నట్టు అంబాసిడర్లు తెలియచేసామని చెప్పారు. 97.4 కిలోమీటర్ల పరిధిలో పోర్టులు, ఫిసింగ్ హార్బర్‌ల నిర్మాణానికి తీసుకుంటున్న చర్యల గురించి పారిశ్రామిక వేత్తలకు తెలియచేసామని చెప్పారు. తిరుపతిలో ఇప్పటికప్పుడు వ్యాపార కార్యకలాపాలు ప్రారంభించడానికి ఉన్న అవకాశాలు కూడా చెప్పగా వారు అందుకు ఆకర్షితులయ్యారని అమర్నాథ్ వివరించారు. రెన్యువల్ ఎనర్జీలో భారీ పెట్టుబడులకు అవకాశం ఉందని అన్నారు. మార్చ్ 3,4 తేదీల్లో జరిగే గ్లోబల్ సమ్మిట్, 28, 29 తేదీల్లో జరిగే జి-20 సదస్సులు విశాఖ, రాష్ట్ర భవిష్యత్‌ను మార్చే వేదికలు కాబోతున్నాయని మంత్రి అమర్నాథ్ చెప్పారు.

మార్చి మూడు నాలుగు తేదీల్లో జరిగే టి 20 సదస్సులు విశాఖ రాష్ట్ర భవిష్యత్తును మార్చే వేదికలు కాబోతున్నాయని ఆయన చెప్పారు. ఇదిలా ఉండగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విశాఖే రాజధాని అని త్వరలోనే విశాఖకు వస్తానని ప్రకటించిన అంశంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు మంత్రి అమర్నాథ్ సమాధానం చెబుతూ ముఖ్యమంత్రి అంటే రాష్టానికి రాజు, రాజు రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా పాలన సాగించవచ్చు తాను త్వరలోనే విశాఖపట్నం ముఖ్యమంత్రి స్వయంగా చెప్పినప్పుడు దీనిపై చర్చ అవసరం లేదని చెప్పారు. గత అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు వెనక్కి తీసుకున్న తర్వాత, రాజధాని విషయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేసిన ప్రకటన ఏ విధంగా కోర్టు ధిక్కరణ అవుతుందని అమర్నాథ్ ప్రశ్నించారు. గతంలో రాజ్యసభలో కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రకటనను మంత్రి అమర్నాథ్ ఉటంకిస్తూ రాజధాని ఏర్పాటు అధికారం రాష్ట్రాలకే ఉంటుందన్న విషయాన్ని విలేకరులకు వివరించారు. ముఖ్యమంత్రి ఎక్కడ ఉంటే అక్కడే సెక్రటేరియట్, హెచ్ఓడీలు కార్యాలయాలు ఉంటాయని అన్నారు. ప్రొసీజర్ ప్రకారమే ముఖ్యమంత్రి విశాఖకు వస్తారని అన్నారు. వివిధ శాఖలకు సంబందించిన కార్యాలయాలు ఏర్పాటు చేసుకునేందుకు ఐటీ, టూరిజం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ లకు సంబందించిన భవనాలు అందుబాటులో ఉన్నాయని ఆయన చెప్పారు. రాష్ట్రంలో చర్చనీయాంసమైన ఫోన్ టాపింగ్ వ్యవహారంపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు అమర్నాథ్ సమాధానం చెబుతూ, అది ఫోన్ టాపింగో, రికార్డింగో తేలాల్సి ఉందని అన్నారు. ఏ ఆధారం లేకుండా ఇటువంటి ఆరోపణలు చేయడం మంచిది కాదని హితవు పలికారు.

**లోకేష్‌ని చూస్తే జాలేస్తోంది:**

లోకేష్‌ను చూస్తే తనకు జాలేస్తోందని మంత్రి అమర్నాథ్ అన్నారు. చంద్రబాబునాయుడు కుటుంబ సభ్యులంతా లోకేష్‌ను నాయకునిగా చూడాలనుకుంటున్నారని, కానీ చంద్రబాబు నాయుడుకి అటువంటి ఆలోచనలేదని ఆయన అన్నారు. కొడుకును నాయకుడిగా తీర్చిదిద్దాలనుకున్న ఆలోచన చంద్రబాబుకు ఉంటే లోకేష్ చేపట్టిన పాదయాత్ర తొలి సభకైనా హాజరయ్యే వారిని అధికారం విషయంలో చంద్రబాబుకు కొడుకైనా మామైనా ఒకటేనని అందుకే లోకేష్‌ని చూస్తే జాలేస్తోందని అమర్నాథ్ అన్నారు.

**పవన్‌కళ్యాణ్‌కు నాయకత్వ లక్షణాలు లేవు:**

పవన్‌కళ్యాణ్‌కు నాయకత్వ లక్షణాలు లేవని మంత్రి అమర్నాథ్ వ్యాఖ్యానించారు. ఏ రాజకీయ పార్టీ అధినాయకుడైనా పార్టీ జెండా ప్రతి గ్రామంలో ఇంటింటా ఎగరాలని భావిస్తాడని, అలాగే రాష్ట్రంలోని అన్ని సీట్లకు పోటీ చేసి ముఖ్యమంత్రిని కావాలని కోరుకుంటాడని కానీ పవన్ కళ్యాణ్ 25 నుంచి 30 సీట్లకు బేరం ఆడుకుంటున్నాడని ఈయన సీఎం ఎలా అవుతాడని మంత్రి అమర్నాథ్ ప్రశ్నించారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

7వపేజీ తరువాయి

మార్చి 3,4తేదీలలో విశాఖ పరిపాలన రాజధానిగా అక్కడ నుంచే ప్రజాపాలన అందించడానికి ప్రకటన చేయడం విశాఖ ఉత్తరాంధ్ర ప్రజలు అందరి తరుపున ధన్యవాదాలు తెలుపుతూ ఏదైతే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మూడు రాజధానులు చేస్తారని ప్రకటించారో మాట తప్పకుండా విశాఖపట్నం క్యాపిటల్ రాజధానిగా చేయడం ఉత్తరాంధ్ర ప్రజలందరూ కూడా వెనుకబడిన వర్గాలను గుర్తించి మేలు జరుగుతాయని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని సంతోషాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు పల్లా చినతల్లి, మార్టుపూడి పరదేశి, రాజన్ వెంకటరావు, గండ్రెడ్డి రామునాయుడు, వెంపాడ అప్పారావు, ధర్మాల శ్రీనివాసరెడ్డి, కొయ్య భారతి, గొందేశి శ్రీనివాస్‌రెడ్డి, సిరట్ల వాసు, సంపంగి ఈశ్వరరావు, రావాడ శివ, గొందేశి రమణారెడ్డి, పిట్టారెడ్డి, గంగా భాయి, ఏకుల వెంకటేశ్, అండిబోయిన లక్ష్మీ, వెంకటేశ్, ప్రమీల, సాపయ్య, బ్రహ్మయ్య, వెంకటరమణ, వేణుబాబు, ప్రసాద్, బొడ్డ గోవింద్, పూర్ణశర్మ, గణేష్, పెంటారావు, ప్రభాకర్‌రెడ్డి, అప్పారావు, జోసఫ్, పల్లా పెంటారావు, సోమేష్, లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 23, 24, 25లలో ఎర్రగొండమ్మ జాతర తీర్మానం చేసిన ఉత్సవ కమిటీ సభ్యులు

కొయ్యూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



మండలంలోని నడింపాలెం పంచాయతీ, నడింపాలెంలో వేంచేసియున్న శ్రీశ్రీ ఎర్రగొండమ్మ అమ్మవారి జాతరమహోత్సవాలను ఏప్రిల్ 23, 24,25 తేదీల్లో నిర్వహించుటకు ఆలయకమిటి నిర్ణయించింది. ఆలయ, ఉత్సవ కమిటి సభ్యులు ఆలయవద్ద సమావేశమై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటి గౌడ్డిమాధవి భర్త నేలనెపెతం ఫౌండెషన్ వ్యవస్థాపకులు కె.శివప్రసాద్, వెలగలపాలెం, బట్టపనుకులు, శరభన్నపాలెం, నడింపాలెం సర్పంచులు, పెద్దలు వసల రామకృష్ణ, రామారావు, చిన్నబ్బాయి, సత్యనారాయణ, రమణ, లవకుశ, శ్రీధర్, రాధాకృష్ణ, ప్రసాద్, బాబ్జీ, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఈకామర్స్‌లో కొత్త వారికి 50 శాతం రెఫరల్ ఫీజు రాయితీ

విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

నూతన విక్రేతలకు 2023లో వారి ఇ-కామర్స్ ప్రయాణాన్ని మరింత సులభం చేసేందుకు అమెజాన్ ఇన్ తన అమెజాన్ ఇన్‌లో జనవరి 15నుంచి ఏప్రిల్ 14 మధ్యలో రిజిస్టర్ అయ్యే కొత్త విక్రేతలు అందరికీ 60రోజుల వరకు రెఫరల్ ఫీజులలో 50శాతం మేర రాయితీ పొందుతారని ప్రకటించింది. ఆన్‌లైన్ మార్కెట్ లో విక్రయాలు చేసుకునేందుకు అనుకూలత కల్పించేందుకు చెల్లించవలసిన శుల్కమని అమెజాన్ ఇండియా సెల్లింగ్ పార్టనర్‌సర్వీసెస్ డైరెక్టర్ అమిత్ నందా చెప్పారు. రెఫరల్ ఫీజు 50శాతం రాయితీతో అమెజాన్ కొత్త విక్రేతలకు ఇ కామర్స్ వినియోగించుకునేందుకు మద్దతు ఇచ్చే లక్ష్యాన్ని కలిగి ఉందన్నారు. మద్దతు ఇచ్చే లక్ష్యాన్ని కలిగి ఉందన్నారు. ఇకామర్స్‌కు కొత్త వ్యాపారాలు 50 శాతం రెఫరల్ ఫీజు రాయితీతో పలు ప్రయోజనాలను పొందవచ్చన్నారు. ఇది వ్యాపారాలు పోటీ తో కూడి ఇ కామర్స్ లో సర్దుబడమైన ముద్ద వేసేందుకు వారి ఖర్చును ఆదా చేసే వారికి వారి వ్యాపారంలో ప్రగతికి క్రమంగా అవకాశం కల్పించడం ద్వారా మద్దతు ఇస్తుందని చెప్పారు.

## ఏబీఎఫ్ఆర్ఎల్ డైరెక్టర్లుగా అనన్య బిర్లా, ఆర్యమన విక్రమ్ బిర్లా

విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

ఆదిత్య బిర్లా ఫ్యాషన్ అండ్ రిటైల్ లిమిటెడ్ డైరెక్టర్లుగా అనన్య బిర్లా ఆర్యమన విక్రమ్ బిర్లా నియమితులయ్యారు. ఈమేరకు జనవరి 30న జరిగిన ఏబీఎఫ్ఆర్ఎల్ బోర్డ్ మీటింగ్‌లో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపధ్యంలో ఛైర్మన్ కుమారమంగళం మాట్లాడుతూ భారతీయ అప్పెరల్ మార్కెట్‌లో అన్ని ప్రధాన విభాగాలు ఫార్మాట్లు వ్యాప్తంగా మహోన్నతమైన ఫ్యాషన్ బ్రాండ్ పోర్ట్ పోలియోతో ఆదిత్య బిర్లా ఫ్యాషన్ అండ్ రిటైల్ నిర్మించబడిందన్నారు. గత కొద్ది సంవత్సరాలుగా ఈ కంపెనీ పలు నూతన అభివృద్ధి చెందుతున్న రంగాల్లోనికుమించి ఎక్సికిటింగ్ వంటి వాటిలో ప్రవేశించిందన్నారు. ఏబీఎఫ్ఆర్ఎల్ వేదిక ఇప్పుడు నూతన వృద్ధి దిశగా దూసుకుపోతుందని అనన్య ఆర్యమన్‌లు అనుభవజ్ఞులని, వారిరువురూ వ్యక్తిగత రంగాలలో ఎన్నో మైలురాళ్ళను సాధించడంతో పాటుగా తమ సొంత వ్యాపార వెంచర్ల ద్వారా వ్యక్తిగత స్థాయిలో విజయవంతమయ్యారని చెప్పారు.

## ఇండియాలో అగ్రగామి వెల్‌నెస్ బ్రాండ్ హిమాలయ వెల్‌నెస్ కంపెనీ

విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

ఈ తైలాన్ని పలు జాగ్రతలతో ఎంపిక చేసిన వనమూలికలు ఇతర ఉత్పత్తులను వినియోగించి తయారు చేయగా ఇది బిడ్డ చర్మానికి పోషణ అందించేందుకు సహకరిస్తుంది. జిడ్డు రహిత సూత్రాన్ని కలిగి ఉంది కాబట్టి జిడ్డు లేకుండా ఇది బిడ్డ చర్మంపై తేమను కోల్పోకుండా మాస్టర్ దాన్ని మృదువుగా, కోమలంగా ఉండేలా చూస్తుంది. హిమాలయ కొత్త బేబీ మసాజ్ తైలాన్ని సంప్రదాయ జ్ఞానం, ఆధునిక విజ్ఞానపు అత్యుత్తమమైనా వ్యాఖ్యానాన్ని కలిగిన సంయోజనాను కలిగి ఉంది దీనో ప్యారాబెన్స్ మినరల్ తైలాలు ,సింథటిక సువాసనలు లేకుండా చర్మానికి సురక్షితంగా సంరక్షణను అందిస్తుంది. హిమాలయ వెల్‌నెస్ కంపెనీ బేబీ కేర్ బిజినెస్ హెడ్ ఎన్ వి చక్రవర్తి మాట్లాడుతూ హిమాలయ ఇండియన్ హెరిటేజ్ సిరీస్‌లో ఆయుర్వేద అలవాట్ల నుంచి స్ఫూర్తి పొందిన అది దేహంపై మసాజ నుచిన్నారికి వైవిధంగా అవసరంగా ప్రాముఖ్యత అవసరానికి ప్రాధాన్యత ఇస్తుంది. మా కొత్త బేబీ మసాజ్ ఆయల్ కోర్సలో నేటి తల్లిదండ్రులను ఆకట్టుకుంటుందని మేము విశ్వసిస్తున్నాము.

## ఆడారి తులసీరావు జయంతి సందర్భంగా కార్మికులకు వస్త్రదానం

యలమంచిలి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

ఆడారి తులసీరావ్ జయంతి సందర్భంగా యలమంచిలి పట్టణంలో విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్, ఎమ్మెల్యే యువి రమణమూర్తిరాజు కార్మికులకు వస్త్రదానం చేశారు. కొన్ని రోజుల క్రితమే అనారోగ్య కారణంతో మృతి చెందిన ఆడారి తులసిరావు మృతి పాల ఉత్పత్తిదారులకు, ఉత్తరాంధ్ర ప్రజలకు తీరని లోటని ఆయన స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరని ఎమ్మెల్యే యువి రమణ రాజు అన్నారు. అనంతరం విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ప్రత్యేక ఘాటును నిర్మాణం చేపడుతున్నామని తెలియజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి, ఎంపీపీ బోధపు గోవింద్, వైస్ చైర్మన్లు నాగేశ్వరరావు గుప్త, వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు దొర మాజీ జడ్పిటిసి మెంబర్ ఆడారి శ్రీధర్, మున్సిపల్ కౌన్సిలర్లు, ఆడారి వెంకట్, బొడ్డేటి సురేష్ పాల్గొన్నారు.

## మత్తు ఇంజక్షన్స్ రాకెట్‌పై ఎస్ఈబి దాడులు

(విశాఖ క్రైం - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో అక్రమ మత్తు ఇంజక్షన్ల విక్రయాలపై సెబ్ అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. నగర పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు ఎస్.ఈ.బి జాయింట్ డైరెక్టర్ బమ్మిడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వరుసగా దాడులు నిర్వహిస్తూ కేసులు నమోదు చేస్తున్నారు. తాజాగా విశాఖ పట్నం మహారాణి పేట ఎస్.ఈ.బి స్టేషన్ పరిధిలో మత్తు ఇంజెక్షన్లు విక్రయిస్తున్న ఒక వ్యక్తిని పోలీసులు అదుపులో తీసుకొని భారీ ఎత్తున మత్తు ఇంజెక్షన్లు స్వాధీనం చేసుకొన్నారు. అల్లిపురం మార్కెట్ ప్రాంతంలో మత్తు పదార్థాల సరఫరా జరుగుతుండగా విశాఖపట్నం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో, టాస్క్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా దాడి నిర్వహించారు. అల్లిపురం కు చెందిన బోద శ్రీను అనే వ్యక్తిని అదుపుయిలోకి తీసుకొని అనుమతులు లేకుండా కొనుగోలు పెంటాజోసిన్ లైసిన్ లాక్టట్ ఇంజక్షన్ 380 అంపిల్స్, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఖరగపూర్‌కు చెందిన దుర్గా ప్రసాద్ అనే వ్యక్తి నిందితుడికి మత్తు ఇంజక్షన్లను సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. మత్తు ఇంజక్షన్ ఒక్కొకటి రూ.70లకు కొనుగోలు చేసిన శ్రీను రూ.200కు యువతకు సరఫరా చేస్తూ విక్రయిస్తున్నారని కూడా సెబ్ అధికారులు తమ విచారణలో కనుగొన్నారు. ముందస్తు సమాచారంతో పక్కా వ్యూహంతో సెబ్ అధికారులు నిఘా వేసి భారీ స్థాయిలో ఇంజక్షన్‌లను స్వాధీనం చేసుకున్నారు. యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న మత్తు పదార్థాల అక్రమ విక్రేతల విషయంలో ఎస్ఈబి అధికారులు మరింత కఠినంగా వ్యవహరిస్తారని విశాఖపట్నం ఎస్ఈబి జాయింట్ డైరెక్టర్ బమ్మిడి శ్రీనివాసరావు తెలిపారు. మత్తు ఇంజక్షన్ ముఠా విషయంలో మరింత కఠినంగా వ్యవహరించబోతున్నామని కూడా తెలిపారు. కేసు ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ శ్రీనాధుడు, సెబ్ సిటీ టాస్క్ ఫోర్స్ సీఐలు కళ్యాణి, చౌదరి, కరణం సురేష్, ఇతర అధికారులను ఆయన అభినందించారు.

## కోర్టులో కన్విక్షన్ రేటు పెంచండి

(విశాఖ క్రైం- ప్రభాతవార్త)

నిష్పక్షపాత నేర పరిశోధన, కేసుల దర్యాప్తు, సమగ్ర విచారణ, నిందితుల అరెస్టు, ఛార్జ్ షీట్ సమర్పించే వరకు ఖచ్చితమైన ప్రమాణాలు పాటిస్తూ బాధితులకు భరోసా కల్పించడం ద్వారా ప్రజలకు పోలీసులపై మరింత నమ్మకం పెరుగుతుందని విశాఖ నగర పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ అన్నారు. బుధవారం అన్ని సదుపాయాలతో సి.ఎం.ఎస్ (కోర్టు మానిటరింగ్ సిస్టమ్)ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సి.ఎం.ఎస్ సిబ్బందితో మాట్లాడుతూ కోర్టులో కన్విక్షన్ రేటు పెంచాలనీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించేందుకు వీలుగా ఆధునిక వసతులతో కూడిన కార్యాలయ వాతావరణం ఉపయోగపడుతుందన్నారు. ఎప్పటికప్పుడు కొత్త సాంకేతిక ఉపయోగించే నైపుణ్యం పెంచుకోవాలనీ, తద్వారా విధుల విషయంలో వెనుకబడకుండా ఉంచుతుందని తెలిపారు. ప్రతీ కేసు పూర్తి సమాచారం కంప్యూటర్ నందు నిక్షిప్తమై ఉండి ఒక్క క్లిక్‌తో బయటకు తీసే విధంగా ఉండాలని తెలిపారు. ప్రతీ నెలా కన్విక్షన్ పడుతున్న వివరాలు తర్వాత నెలతో పోల్చినప్పుడు పెరుగుదల కనిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపి-1 సుమిత్ సునీల్ గరుడ్, క్రైమ్ డిసిపి జి.నాగన్న, డిసిపి-2 కె.ఆనంద రెడ్డి, కార్ ఏడీసీపీ సుబ్రహ్మణ్యం, క్రైమ్ ఎడిసిపి డి.గంగాధరం, అడ్మిన్ ఎడిసిపి ఎం.ఆర్.కె.రాజు, అడ్మిన్ ఆర్.ఐ బి.సీతారాము, ఏ.సి.పిలు, సీఐలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రసాభసాగా జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం

విశాఖపట్నం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

మహా విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ) కౌన్సిల్ సమావేశం రసాభసాగా మారింది. బుధవారం మేయర్ గొలగాని హరివెంకట కుమారి అధ్యక్షతన నిర్వహించిన కౌన్సిల్‌లో అడుగడుగునా అధికార పార్టీ ఆగడాల్ని ప్రతిపక్ష టీడీపీ, సీపీఐ, సీపీఎం జనసేన, బీజేపీ పార్టీల కార్పొరేటర్లు నిలదీశారు. జోన్-2 సహా వివిధ ప్రాంతాల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులపై ప్రతిపాదనల్ని అధికారులు కౌన్సిల్ దృష్టికి తీసుకురావడంతో సభ్యులు అడ్డుకున్నారు. పనులన్నీ అధికార పార్టీ కార్పొరేటర్లు ఉన్న ప్రాంతాలకు పరిమితమై పోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. యాదవ వెల్ఫేర్ భవన నిర్మాణంతో పాటు రిక్రియేషన్ క్లబ్ కోసం అప్పట్లో కేటాయించిన స్థలాన్ని ఇప్పుడు మరో పని కోసం కేటాయించడం కళ్యాణ మండపాలు, కల్వర్టుల నిర్మాణాలు, రెవెన్యూ ఆధ్వర్యంలో సాగాల్సిన జగనన్న భూ హక్కు భూ సర్వే కోసం రూ.2.7కోట్ల నిధులతో డ్రోన్ల కొనుగోలు వంటి అంశాలపై చర్చ జరుగుతున్నప్పుడు ఏకపక్షంగా ఆమోదం తెలపడాన్ని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబుతో పాటు టీడీపీ సభ్యులు పీలా శ్రీనివాసరావు, గంథం శ్రీనివాసరావు, పల్లా శ్రీను సహా ప్రతిపక్షాల సభ్యులు ప్రశ్నించారు. అయితే అభివృద్ధి అన్ని చోట్లా జరుగుతోందని, ఒక్క ప్రాంతానికే పరిమితి కాలేదని, ఆరిలోవ వంటి ప్రాంతాలు ఇంకా వెనుకబడి ఉండాలా అని మేయర్ ప్రతిపక్ష సభ్యుల్ని అడిగారు. దీంతో సభలో కొద్దిసేపు గందరగోళం జరిగింది. తమకు సమస్యలపై ప్రశ్నించే అవకాశం ఇవ్వాలని ఇతర సభ్యులు అధికారులు కమిషనర్ రాజబాబు సహా వివిధ విభాగాల అధికారులు విచారణ ఇవ్వాల్సి వచ్చింది. కేవలం శాశ్వత ఉద్యోగులకే కొబ్బరి నూనె, గ్లవుజులు కేటాయించడాన్ని కూడా తప్పుబట్టారు. అంతకు ముందు పార్టీలకతీతంగా ఇటీవల మృతి చెందిన పీవీ చలపతిరావు, ఆడారి తులసీరావు, మరో మాజీ కార్పొరేటర్ మృతి చెందడంపై రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అభివృద్ధి అంటే కేవలం అధికార పార్టీ కార్పొరేటర్లు ఉన్న ప్రాంతాలకే కాదని, గాజువాక వంటి మహానగరాన్ని విస్మరించారని టీడీపీ సభ్యులు గుర్తు చేశారు. ఈ రెండేళ్లలో తమ ప్రాంతానికి ఒక్క లైట్ కూడా వేయలేదని, శ్మశానాల్ని పట్టించుకోలేదని, స్థలం ఉన్నా... ప్రతిపాదనల్లో ఉన్నా కనీసం స్పోర్ట్ స్టేడియాన్ని నిర్మించలేకపోయారని, రైతుబజార్ల వద్ద అనధికారికంగా పార్కింగ్ ఛార్జీలు వసూలు చేస్తున్నారని గంగవరం పోర్టు నుంచి కాలుష్యం విడుదల అవుతున్నా పట్టించుకోవడం లేదని సభ్యులు చర్చకు తెర తీశారు. గాజువాక అభివృద్ధిపై అధికార పార్టీ సభ్యులు కూడా మాట్లాడాలని పట్టుపట్టడంతో కార్పొరేటర్ ఇమ్రాన్ వంటి వారు మాట్లాడారు. అదే విధంగా విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వ రంగంలోనే కొనసాగడానికి జరుగుతున్న పోరాటానికి సంఘీభావం ప్రకటించాలని 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం (జగన్) వినతిపత్రం అందజేశారు. అదే విధంగా జీ-20 సదస్సుకు సంబంధించి అభివృద్ధి పనులపైనా వివిధ విభాగాల అధికారులు మాట్లాడారు. ఈసారి మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తన గొంతు పెంచారు. సమస్యల్ని ప్రస్తావించేందుకు ప్రతిపక్షాల కార్పొరేటర్లు పదే పదే పోడియం వద్దకు వస్తుండడంతో ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన అనుమతి లేకుండా పోడియం వద్దకు వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అదే విధంగా భీమిలి అభివృద్ధి నిల్ అంటూ కో -ఆప్షన్ మెంబర్ కొవ్వుల ప్రభావతి కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు. ఇదిఆ ఉండటే పూర్ణామార్కెట్ అభివృద్ధి పనులు పీపీపీ పద్ధతిలో ప్రైవేటుకు అప్పగించే ప్రతిపాదనను జీవీఎంసీ వెనక్కు తీసుకుంది. ప్రతిపక్ష కార్పొరేటర్లు సహా అధికార పార్టీకి చెందిన సభ్యులు కూడా ఈ ప్రతిపాదనను వ్యతిరేకించడంతో ఇకపై జీవీఎంసీ నిధులతోనే పూర్ణా మార్కెట్ అభివృద్ధి జరుగుతుందని అనుబంధ అజెండాలో ప్రకటించడంతో కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు సహా అందరూ కృతజ్ఞతలు తెలిపారు. తొలివిడతగా 15 అంశాల్లో 14వ అంశాన్ని, వాయిదా వేయడంతో మిగతా 14 అంశాలు ఆమోదం పొందినట్టయ్యింది.

## తారకరత్న, అర్జునుడు ఆరోగ్య పరిస్థితి మెరుగు కావాలి : కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్

ఆనందపురం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరుతో చేస్తున్న పాదయాత్రలో అనూహ్యంగా సొమ్మసిల్లి పడిపోయిన నందమూరి తారక రత్న ఆరోగ్యం మెరుగుకావాలని కోరుతూ టిడిపి యువ నాయకుడు, వేములవలస పంచాయతీ ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ ప్రత్యేక పూజలు జరిపారు. నందమూరి తారకరత్న ఆరోగ్య పరిస్థితి విషమంగానే ఉన్నట్లు నారాయణ హృదయాలయ వైద్యులు సోమవారం సాయంత్రం తెలిపారు. ఈ మేరకు ఆస్పత్రి యాజమాన్యం హెల్త్ బులిటెన్ విడుదల చేసింది. ఆయనకు వెంటిలేటర్‌పైనే చికిత్స అందిస్తున్నట్లు పేర్కొంది. తారకరత్న ఆరోగ్య పరిస్థితిపై కుటుంబసభ్యులకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తున్నట్లు ఆస్పత్రి వైద్యులు తెలిపారు. చికిత్స కొనసాగుతోందని చెప్పారు. తారకరత్నకు ఎక్మో సపోర్ట్ ఇవ్వలేదని తెలిపారు. కార్డియాలజిస్టులు, ప్రత్యేక వైద్య బృందం పర్యవేక్షణలో తారకరత్నకు వైద్యం అందుతోందని తెలిపారు. అలాగే గన్నవరం ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు ఆరోగ్యం కూడా బాగుండాలని కోరుతూ భీష్మ ఏకాదశి సందర్భంగా వివిధ దేవాలయాల్లో పాలాభిషేకం చేశారు. పార్టీ శ్రేణులంతా కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్‌కు అభినందనలు తెలిపారు.



జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయంలో బుధవారం శిక్షణా సమావేశ కార్యాలయంలో నిర్వహించిన పట్టణ ఆరోగ్య కేంద్రంలో పనిచేయుచున్న ఆశా కార్యకర్తలకు 6,7 మాడ్యుల్స్‌పై శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు

## ప్రారంభమైన కేశవ స్వామి కళ్యాణోత్సవాలు

చోడవరం ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

చోడవరంలో అతి పురాతనమైన శ్రీ కేశవ స్వామి వారి 750వ పాంచాహనిక ధ్వజారోహణ తిరుకళ్యాణ మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 6వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహిస్తారు. దీనిలో భాగంగా ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పి.జయదేవ్ స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. మధ్యాహ్నం స్వామివారి తిరువీధి మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ముఖ్యఅతిథిగా స్వామివారి పల్లకి సేవలో పాల్గొన్నారు. అంతకు ముందు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా ఆలయం వద్ద కోలాటాలు భజనలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు అలమండ బంగారయ్య, కార్యనిర్వహణ అధికారి ఎస్‌వివి సత్యనారాయణమూర్తి పర్యవేక్షణలో, ప్రధాన అర్చకులు సుదర్శన్ సీతారామాచార్యులు అర్చక బృందం నేతృత్వంలో స్వామివారి కళ్యాణోత్సవాలు నిర్వహిస్తున్నారు. బుధవారం రాత్రి స్వామివారి తీరు కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు, అనేక మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

చోడవరం ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

చోడవరంలో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ 46వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి యూత్ క్లబ్ వారు అమ్మవారికి పట్టు వస్త్రాలు పసుపు కుంకుమ గాజులు మిఠాయిలు సమర్పించారు. అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు పారాయణం, నగరేశ్వర స్వామి వారికి కళ్యాణ మహోత్సవము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు కొల్లూరు మణికుమార్, కార్యదర్శి కేతవరపు రామకృష్ణ, కోశాధికారి పూసర్ల కిరణ్ తోపాటు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు ముత్యమాంబ అమ్మ వారి తీర్థం

చోడవరం ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

చోడవరంలో గల అన్నవరం వెంకయ్య పేటలో వేంచేసి యున్న శ్రీ ముత్యమాంబ అమ్మవారి తీర్థ మహోత్సవం గురువారం నిర్వహించినట్లు ఉత్సవ కమిటీ బుధవారం తెలిపింది. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఉత్సవాల సందర్భంగా జిల్లా స్థాయి ఎడ్ల బండ్లు పోటీలు, జిల్లా గుర్రం పందెం పోటీలు నిర్వహించనున్నట్టు కమిటీ తెలిపింది. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఉత్సవాన్ని జయప్రదం చేయాలని కమిటీ కోరింది.

## సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆడిన మాట తప్పరు

7వపేజీ తరువాయి

పరిపాలన రాజధాని అమరావతిలో శాసన రాజధాని, కర్నూలులో న్యాయరాజధాని ఏర్పాట్లు చేస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట తప్పరని అన్నారు. విశాఖ రాజధాని అయితే విశాఖ రాష్ట్ర భవిష్యత్తు మార్చబోతుందని అన్నారు. దేశంలోనే విశాఖపట్నం అత్యంత శక్తివంతమైన నగరంగా నిలవబోతుందని అమర్నాథ్ చెప్పారు. ఇటీవల నిర్వహించిన ఒక సర్వేలో మహిళలు ప్రశాంతంగా నివసించే నగరాలలో విశాఖ కూడా ఉండడం ముదావహమని అన్నారు. మహిళలకు రాజకీయ సాధికారత కల్పించినది జగన్మోహన్‌రెడ్డి మాత్రమేనని మంత్రి అమర్నాథ్ చెప్పారు.పార్టీ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబు మాట్లాడుతూఈ ఉత్సవాలను మరింత కాలం కొనసాగించాలని కోరారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. కార్యాలయం ఆవరణలో బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, వీఎంఆర్‌డిఏ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల, విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు, కోలా గురువులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్ 2023-24

7వపేజీ తరువాయి

లేదా పనితీరు భద్రతకు సంబంధించి జప్తు చేయబడిన మొత్తంలో 95శాతం ప్రభుత్వం, ప్రభుత్వ సంస్థలు ఎమ్ఎస్ఎమీలకు తిరిగి ఇవ్వబడతాయి కాబట్టి బడ్జెట్ ఎంఎస్ఎమీ లకు చాలా ఉపశమనం కలిగించింది. కార్పస్‌లో 9,000 కోట్ల ఇనూ ్యషన్ ద్వారా ఎంఎస్ఎమీల కోసం 1 ఏప్రిల్ 2023 నుంచి పునరుద్ధరించబడిన క్రెడిట్ గ్యారెంటీ పథకం ఎంఎస్ఎమీలకు అందించబడిన మరొక ఉపశమనం అని అన్నారు. యుపిఐ లావాదేవీలలో వృద్ధి అసాధారణంగా ఉందని పైడా కృష్ణ ప్రసాద్ అన్నారు. విశాఖపట్నం జోన్ ఉపాధ్యక్షులు ములగాడ సుధీర్ మాట్లాడుతూ ఈ బడ్జెట్‌లో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, స్కిల్ డెవలప్‌మెంట్, ఎంఎస్ఎంఈ లకు ఖర్చు పెంపు జీడీపీలో 3.3 శాతానికి క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్‌ను పెంచడం అపూర్వమని అన్నారు. జోనల్ చైర్మన్ కె ఆర్ బి ప్రకాష్ ఈ నేపధ్యంలో మాట్లాడుతూ ఈ బడ్జెట్‌లో తయారీని ప్రోత్సహించడానికి కస్టమర్ డ్యూటీస్ హేతుబద్ధీకరించడం జరిగింది. ఇది సమగ్ర అభివృద్ధి మౌలిక సదుపాయాలపై దృష్టి సారించడం, ఆత్మనిర్భర్ భారత్‌ను సాధించడంపై ఎక్కువ దృష్టి పన్నుల సబ్‌కమిటీకి చెందిన సిఏ రామకృష్ణ సంఘు మాట్లాడుతూ బడ్జెట్‌లో 7 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపుల ద్వారా వేతన తరగతికి అవకాశం కల్పించారని తెలిపారు.

## రివైజ్డ్ పెన్షన్ బకాయిలు త్వరితగతిన చెల్లించాలని వినతి

7వపేజీ తరువాయి

యూనివర్శిటి ఎయుఆర్‌టి కార్యదర్శి జె.రాములునాయుడు పేర్కొన్నారు. దీనిలో సవరించిన కన్సాలిడేటెడ్ పెన్షన్ /కుటుంబ పెన్షన్ 1.1.2016 నుంచి అమల్లోకి వస్తాయని దీనిపై అంశం నెం.15 (జిఐ), ఏకీకరణ ఫలితంగా బకాయిలపై ఆదేశాలు 1.1.2016 నుంచి 31.3.2019 వరకు పెన్షన్ ఇప్పటి వరకు పెన్షన్ జారీ చేయబడుతుందని, విడివిడిగా సవరించిన కన్సాలిడేటెడ్ పెన్షన్ చెల్లించబడుతుందన్నారు. అందువల్ల ముందుగానే అవసరమైన వాటిని దయతో చేయమని నేను మిమ్మల్ని అభ్యర్థిస్తున్నానని రాములునాయుడు విజ్ఞప్తి చేశారు. ఇది విడివిడిగా సవరించిన కన్సాలిడేటెడ్ పెన్షన్ చెల్లించబడుతుందన్నారు.

## అగ్ని ప్రమాదం సంభవిస్తే అంతే సంగతులు

7వ పేజీ తరువాయి

టౌన్‌ప్లానింగ్ సిబ్బంది తొలగించారు. అయితే తొలగింపులను తూతూ మంత్రంగా చేపట్టడంతో తాజాగా తిరిగి అదే అదనపు అంతస్తును నిర్మించేశారు.

**అంగుళం సెట్‌బ్యాక్ కానరాని వైనం:**

భవన నిర్మాణం చుట్టూరా వదలాల్సిన సెట్‌బ్యాక్‌ల విషయంలో కూడా అవకతవకలు చోటుచేసుకున్నాయి. కనీసం అంగుళం కూడా వదలకుండా నిర్మాణం చేపట్టడం, అదీ ఇరుకు సందులో నిర్మించేయడంతో భవిష్యత్తులో ఏదైనా ప్రమాదం చోటుచేసుకుంటే సదరు బిల్డింగ్‌లో నివాసముంటున్న ఒక్కరు కూడా బ్రతికే అవకాశం లేని పరిస్థితి. ఇంతగా బరితెగిస్తున్నా టౌన్‌ప్లానింగ్ సిబ్బంది నిమ్మకునీరెత్తినట్టు వుండడం వెనుక ముడుపుల బాగోతం దాగివుందన్న విమర్శలు వినవస్తున్నాయి.

**గత సిబ్బందిపై తీవ్ర విమర్శలు**

ఇటీవల జివిఎంసి జోన్ 8 పరిది టౌన్‌ప్లానింగ్ సిబ్బంది దగ్గర వుండి మరీ ఈ అనధికార నిర్మాణానికి చేయూత నిచ్చారన్న వాదనలు వినవస్తున్నాయి. వారే దండిగా దొడ్డి దారిన సొమ్ములు తీసుకుని నిబంధనలు నీరుగార్చేసారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తొలగింపుల పేరిట నామమాత్రపు చర్యలు చేపట్టిన సదరు సిబ్బంది ఆనక లక్షల రూపాయలు ముడుపులుగా తీసుకుని సహకరించారని వినికిడి. తాము త్వరలో బదిలీ అవుతున్నామన్న ధీమాతో ఈ వసూళ్ళకు పాల్పడినట్టు సమాచారం.

**వైసిపి నేతలకు నిబంధనలు వర్తించవా?**

సదరు బిల్డింగ్‌ను వార్డు వైఎస్సార్సీపి నాయకుడు ఒకరు నిర్మిస్తున్నట్టు తెలుస్తుంది. పార్టీ అగ్రనేత పేరుతో స్థానికులను బెదిరిస్తూ అధికారులను లొంగదీసుకుంటూ యధేచ్ఛగా అక్రమ నిర్మాణాన్ని చేపడుతున్నాడన్న ఆరోపణలు వినవస్తున్నాయి. ఇంతటి ధిక్కారణ ధోరణికి పాల్పడుతూ వైఎస్సార్సీపి పార్టీ పరువు తీస్తున్న సదరు నాయకుడిపై పార్టీ పెద్దలు దృష్టి సారించి చర్యలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. అలాగే జివిఎంసి కమీషనరు ఈ నిర్మాణంపై దృష్టి సారించి సిబ్బందికి ఆదేశాలు జారీచేసి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**ఎసిపి వివరణ:**

ఈ వ్యవహారంపై టౌన్‌ప్లానింగ్ ఎసిపి షబ్నమ్ శాస్త్రిని వివరణ కోరగా క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి అవసరమైన చర్యలు చేపడతామని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని హెచ్చరించారు.

**ప్లానింగ్ సెక్రటరీ వివరణ**

స్థానిక సచివాలయం ప్లానింగ్ కార్యదర్శి ప్రవీణ్‌ను వివరణ కోరగా గతంలో అదనపు అంతస్తును తొలగించామని, తాజాగా కట్టేసిన విషయాన్ని పరిశీలిస్తామన్నారు. అసలు ఎందుకు నిర్మాణాన్ని ఆదిలోనే అడ్డుకోలేదని ప్రశ్నిస్తే నీళ్ళు నమిలారు. దీంతో అధికారులు, సిబ్బందిపై సదరు బిల్డరు ఎంతమేరకు ఒత్తిడి చేస్తున్నారన్నది స్పష్టమవుతుంది.

## స్వర్గీయ ద్రోణంరాజు శ్రీనివాసరావు జయంతి కార్యక్రమాలు

7వపేజీ తరువాయి

నాయకులు, ద్రోణంరాజు అభిమానులు, పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ద్రోణంరాజు శ్రీవత్సవ మాట్లాడుతూ నాన్న ఎల్లవేళలా ప్రజలలో మమేకమై ఉండేవారని ఆయన భౌతికంగా లేకపోయిన ఆయన చేసిన సేవలను ప్రజలు గుర్తించుకున్నారని, ప్రతి సంవత్సరం ఆయన జయంతి రోజున ఇలాంటి సేవా కార్యరకమాలు చేస్తూ ఆయనను స్మరించుకుంటున్నామని ఈ జయంతి కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## జీవీఎంసీ స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాదిగా మళ్ళ తులసీరాం

7వపేజీ తరువాయి

జోన్ల పరిధిలో 8 మంది న్యాయ సలహాదారుల్ని ఎంపిక చేసేందుకు స్టాండింగ్ కౌన్సిల్ ప్రతిపాదించింది. న్యాయ పోరాటం చేయడం.. కేసుల్లో విజయం సాధించేలా వాదించడం వీరి పని అని కౌన్సిల్‌లో తేల్చారు. వీరంతా ఏడాది పాటు జీవీఎంసీకి సేవలందిస్తారు జీవీఎంసీ జాబితాలో తొలిపేరు మళ్ల తులసీరాందే ఇదిలా ఉంటే 15ఏళ్ల పాటు న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న తులసీ విశాఖ పట్నం బార్ కౌన్సిల్‌లో సభ్యత్వం కూడా పొందారు. అనేక పదవులు నిర్వహించారు. సివిల్, క్రిమినల్ కేసుల్లో ఆయనకు ప్రావీణ్యం ఉంది. మల్ల తులసీరాంకి పదవి రావడం పట్ల అనేక వర్గాలు ఆయనకు అభినందనలు తెలిపారు.

# పేదల ఇంటి కల త్వరగా సాకారం కావాలి

**– కలెక్టర్ నిశాంత్ కుమార్**



**జియ్యమ్మవలస, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇళ్లను త్వరితగతిన పనులు పూర్తి చేసి పేదల ఇంటి కల సాకారం చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. జియ్యమ్మ వలస మండలం కొత్తవలస ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ ఇళ్ల నిర్మాణాలను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం ఏదశలో నిర్మాణాలు జరుగుతున్నవి పరిశీలించారు. ఇంటి సామాగ్రి సకాలంలో అందుతున్నది లేనిది లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఎంత మేరకు బిల్లులు చెల్లింపు జరిగినవి విషయాలపై ఆరా తీశారు. ఇళ్ల నిర్మాణాలు వేగవంతం అయ్యేందుకు సమీపంలో సిమెంట్ గొడౌన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం బొమ్మిక జగన్నాధపురం గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. సిబ్బంది బయో మెట్రిక్ హాజరు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారుల జాబితాను పరిశీలించారు. సచివాలయం పరిధిలో ఎంత మంది దర్జీలు వున్నాది, జగనన్న చేదోడు లబ్ధిదారుల వివరాలను వెల్ఫేర్ అసిస్టెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. పౌష్టికాహారం, రక్తహీనత లోపం ఉన్న చిన్నారుల వివరాలను సచివాలయంలో తప్పకుండా ఉండాలని ఆదేశించారు. అక్కడ నుండి అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఎంతమందికి పౌష్టికాహారం అందిస్తున్నది రికార్డులను పరిశీలించారు. చిన్నారుల బరువు ఎంత ఉన్నది వేయింగ్ స్కేల్‌తో స్వయంగా తనిఖీ చేశారు. వై.ఎస్. అర్ సంపూర్ణ పోషణ , తదితర పథకాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు బలవర్ధకమైన పౌష్టికాహారం అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రం నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పి.జ్యోతి. ఇంచార్జి ఐ సి డి ఎస్ పి. డి కె. విజయ గౌరీ, తహశీల్దార్ డీవీ సీతారామయ్య, ఎంపీడీవో ఎస్.రమేష్, గృహ నిర్మాణశాఖ వర్క్ ఇన్‌స్పెక్టర్ ధనుంజయ, గ్రామ సచివాలయం సిబ్బంది తదితరులు, పాల్గొన్నారు.

# ఆర్టీసీ డిపో మేనేజర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**సాలూరు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** స్వచ్ఛతపక్వాడ్ 2023 రహదారి భద్రత వారోత్సవాల సందర్భంగా సాలూరు ఆర్టీసీ డిపో మేనేజర్ ఎ.భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎపివివిపి బ్లడ్ స్టోరేజ్ యూనిట్ ఆసుపత్రి సిబ్బంది రక్తదాన శిబిరం నిర్వహించారు. బుధవారం ఉదయం ఆర్టీసీ కాంప్లెక్స్ భవనంపై ఏర్పాటు చే సిన రక్తదాన శిబిరంలో సుమారు 18 మంది రక్తదానం చేసినట్టు డిపో మేనేజర్ తెలిపారు.ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ భద్రత వారోత్సవాల భాగంగా ఆరో రోజు ఉచిత రక్తదానం శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో రక్తదానం చేసిన డోనర్ కు ఎపి వివిపి యూనిట్ వారు బ్లడ్‌డోనర్ సర్టిఫికేట్ డాక్టర్ కిషోర్ చేతుల మీదుగా అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.టీ.ఐ. గంగమ్మ, ట్రాఫిక్ సూపర్‌వైజర్ జి.ఎం.రావ్, ఆర్టీసీ యూనియన్ నాయకులు సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బాలపేరంటాలు తీర్ధమహోత్సవం



**శృంగవరపుకోట (ఎల్.కోట), ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** లక్కవరపుకోట మండలంలో ఖాసా పేట గ్రామంలో బుధవారం కృష్ణవేణితల్లి బాలపేరంటాలు తీర్ధమహోత్సవంలో ఎస్.కోట నియోజకవర్గ టీడీపీ మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, టీడీపీపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ, అప్పలరాంప్రసాద్‌లు ముఖ్య అతిథిలుగా పాల్గొని ఈసందర్భంగా బాలపేరంటాల అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే కొట్యాడ గ్రామంలో భీష్మ ఏకాదశి సందర్భంగా గ్రామపెద్దలు నాగుబిల్లి రమణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బారీ అన్నదాన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోళ్ల, రాష్ట్ర కార్యదర్శి అప్పలరాంప్రసాద్‌లు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా కోళ్ల లలితకుమారి మాట్లాడుతూ బీష్మ ఏకాదశి రోజున నాగుబిల్లి రమణ కుటుంబం గత 48సంవత్సరాలలుగా గ్రామంలో ప్రతీయేటా బారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం విశేషమన్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి సుమారు వెయ్యి మంది భక్తులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఖాసాపేట గ్రామ సర్పంచ్ కోళ్ల భూపాల్ నాయుడు, జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు,మాజీ ఎంపీటీసీ కొట్యాడ రాము,మాజీ సర్పంచ్ గుమ్మడి జ్యోతి, పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అపరాల సాగు విధానాల ద్వారా అధిక దిగుబడులు



**పాచిపెంట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** మేలైన సాగు విధానాలను అను సరించి అపరాలలో అధిక దిగుబడులు సాధించడానికె డాక్టర్ వైయస్సార్ పొలంబడి ఎంతో దోహదపడుతుందని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు. విశ్వనాధపురం రైతు భరోసా కేంద్రం పరిధిలోని బుధవారం మంచాడవలస గ్రామంలో నిర్వహించిన అపరాల పొలంబడి కార్యక్రమంలో మాట్లాడుతూ రైతులు తాము అనుసరిస్తున్న సాగు పద్ధతులలోనే చిన్న చిన్న మార్పుల ద్వారా అధిక దిగుబడును సాధించవచ్చని అన్నారు. జిల్లాలలో వరిమాగానులలో వేస్తున్న అపరాలలో మొక్కల సాంద్రత తక్కువగా ఉందని దీనికి కారణం రైతులు తక్కువ విత్తన మోతాదును అనుసరించడమే అని శాస్త్రవేత్తలు గుర్తించారు. ఎట్టి పరిస్థితులలో వరిమాగానులలో ఎకరానికి 12 కిలోల కు తక్కువ కాకుండా విత్తనాన్ని చల్లుకోవాలని అలాగే పూత దశలో మల్టీకే ఒక కేజీ బోరాన్ 500 గ్రాములు కలిపి పిచికారి చేసుకుంటే పది నుంచి పదిహేను శాతం దిగుబడి పెరుగుతుందని తెలిపారు .ముఖ్యంగా పూత దశలో వచ్చేటటువంటి చీడపీడల నివారణ చాలా ముఖ్యమని ఫిప్రో నిల్ ఒక లీటర్ నీటికి 2.యం యల్ ఈమిడా క్లోప్రిడ్ 0.4 ఎంఎల్ పిచికారీ ద్వారా రసం పీల్చు పురుగులు మరియు ఆకు తినే పురుగులను నివారించుకోవచ్చని తెలిపారు.సాఫ్ ఒక లీటర్ నీటికి ఒక గ్రాము కలిపి పిచికారి చేయడం ద్వారా అపరాలలో అధికంగా వచ్చే బూడిద తెగులును నివారించుకోవడం ద్వారా అధిక దిగుబడులు పొందవచ్చని తెలిపారు. అనంతరం పొలంబడి కార్యక్రమంలో రైతులకు 50% రాయితీపై నీం ఆయిల్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో విఎఎ మోహన్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

# ఏపీ టిడ్కో ఛైర్మన్ జమ్మాన పర్యటన



**పార్వతీపురం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** ఏ.పి.టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ బుధవారం పర్యటనలో భాగంగా పార్వతీపురం పట్టణంలోగల, 22వ వార్డ్‌లో పర్యటించారు. అంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాలు పథకం అమలులో భాగంగా, ప్రజలకు అందుతున్నటువంటి అనేక సంక్షేమ పథకాలపై నేరుగా ప్రజలను అడిగి తెలుసుకుని వారికి జగన్మోమోహన్‌రెడ్డి ప్రభుత్వం విధానంపై అవగాహన కల్పించారు. అలాగే మహిళా సాధికారిత మరియు విభిన్న వర్గాల ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురుంచి వివరించారు. అన్ని ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై,ప్రజలకు తమ వంతు బాధ్యతగా అవగాహన కల్పించాలని ప్రజలకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందరి సంక్షేమమే లక్ష్యంగా అన్ని విధాలుగా మంచి చేయాలనే ఆలోచనతో ముందుకు సాగుతుందని దీనిని అందరు అర్ధం చేసుకోవాలని కోరారు.తదుపరి శాలివాహన కుమ్మరి కులస్థుల అందరూ కలిసి, ఛైర్మన్‌కి వారి జీవన స్థితగతులను వివరించి, వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు తయారు చేసిన మట్టి పాత్రలను,గ్లాసులను, ఇతర గృహ వినియోగ వస్తువులను పరిశీలించడం జరిగింది. ప్రస్తుత ఆధునిక పద్ధతులవలన జీవనోపాధి మనుగడ కష్టతరంగా మారిందని, ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుంటూ మెరుగైన పద్దతులలో మట్టిపాత్రలు తయారు చేయాలని, తద్వారా ప్రజలలో అవగాహనశక్తి కలిగి వాటి వినియోగము కూడా పెరుగుతుందని, దీని కోసం అవసరమైన సహయ సహకారాలను తన వంతు అందిస్తానని హామీ ఇచ్చారు. తదుపరి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన. పేదలకు నిర్మిస్తున్న పట్టణ గృహ నిర్మాణంలో భాగంగా, నిరుపేదలకు ఇచ్చే ఇళ్ళ స్థలాల్లో ఇళ్లు నిర్మాణం, టిడ్కో హౌసింగ్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ప్రతీ పేదవాడు కల అయిన సొంత ఇంటిని సాధ్యం చేసేందుకు ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు.పేదల ప్రభుత్వమైన జగనన్న ప్రభుత్వమే రాబోయే రోజులలో వచ్చే విధముగా ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ సదర్భంగా స్థానికులు ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ పర్యటనలో, సీనియర్ అడ్వకేట్ కాళీ, సీనియర్ నాయకులు ఆకుల శ్రీనివాసరావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వైభవంగా వెంకటేశ్వరస్వామి కళ్యాణం

**– భక్తులతో కిటకిటలాడిన తోటపల్లి**



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** ఉత్తరాంధ్రలో చిన తిరుపతిగా ప్రసిద్ధి చెందిన తోటపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. శుభకృత నామ సంవత్సరం మాఘ శుద్ధ ఏకాదశిని పురస్కరించుకుని భక్తుల నడుమ శ్రీ వెంకటేశ్వర స్వామి పద్మావతి అమ్మవారి కళ్యాణము అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం సుప్రభాత సేవ ఆరాధన, ధ్వజారోహణము,మంగళ శాసనములు,విశేష హోమములు,వాస్తుయోగిశ్వర హోమములు తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి.అలాగే ఉదయం తొమ్మిది గంటలకు ఎదురు సన్నాహోత్సవము, శ్రీ స్వామివారి తిరువీధి మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం సాయంత్రం ఐదు గంటలకు కళ్యాణ మహోత్సవమును వీరఘట్టాంకు చెందిన ప్రముఖ యజ్ఞ యాగ కర్త బ్రహ్మశ్రీ ఎస్.వి.ఎల్.ఎన్ శర్మ యాజి సంపూర్ణ పర్యవేక్షణలో సంఖ్యాశాస్త్ర జ్యోతిష్యవేత్త బ్రహ్మశ్రీ ఆరవెలి రామాచార్యులు ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు వివి అప్పలాచార్యులు తదితర రుత్వీకుల సహకారంతో కళ్యాణమును కమనీయంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారి కల్యాణంలో పాల్గొనే దంపతులకు ప్రత్యేకంగా కంకణా ధారణ చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా స్వామి వారి కళ్యాణ %శీ%ను ఆలయ కార్య నిర్వహణ అధికారి బుద్ధ మహాలక్ష్మి నగేష్ సిబ్బంది నిర్వహించారు. విశాలమైన ప్రాంగణంలో భక్తులు అసౌకర్యం కలగకుండా ఉండేలా చర్యలు చేపట్టారు. ఆలయ పరిసర ప్రాంతాల లో ప్రత్యేక విద్యుత్ అలంకరణ తో తోటపల్లి ఆకర్షణగా నిలిచింది. ప్రతి ఏట ఆలయంలో నిర్వహించే స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి సంబంధించి పద్మావతి అమ్మవారికి మంగళసూత్రములను రాజాంకు చెందిన కాల్దారి వెంకట శివప్రసాద్ దంపతులు అందజేశారు.స్వామివారికి రుత్వికులకు పట్టు వస్త్రాలను దీక్ష వస్త్రాలను పార్వతీపురం చెందిన ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, జ్యోతి దంపతులు అందజేశారు. మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమాన్ని ఖడ్గవలసకు చెందిన కిమిడి.శ్రీరామమూర్తి దంపతులు ఏర్పాటు చేశారు. వానపల్లి. శ్రీనివాస రావు దంపతులు, మార్కొండ. సీతము నాయుడు దంపతులు ఉచిత ప్రసాదమును కళ్యాణంలో పాల్గొనే దాతలకు అందజేశారు. పుష్పాలంకరణ మరియు గజమాలను పొడుగు సంజీవరావు దంపతులు సమకూర్చారు. అలాగే స్వామివారి కల్యాణంలో పాల్గొనే భక్తులకు తోటపల్లి జట్టు సంస్థ సిబ్బంది శ్రీవారి సేవకులు సహకారం అందించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఉండేలా గరుగుబిల్లి ఎస్సై ఎం.రాజేష్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.కళ్యాణం సందర్భంగా తోటపల్లి జనసంద్రంతో కిటకిటలాడడంతో పాటు వెంకన్న నామస్మరణతో మారుమోగింది. దేవస్థానం సిబ్బంది మార్కొండ.మురళి నాయుడు,మరిశర్ల.బలరాం నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రోక్తంగా సూర్యసదనంలో సమూహిక వ్రతాలు



**గరివిడి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** స్థానిక శ్రీసూర్య సదనంలో బీష్మ ఏకాదశి సందర్భంగా సవితా వేదిక్ పౌండేషన్ ఆధ్వర్యంలో సామూహిక సత్య నారాయణస్వామి వ్రతాలు వైభవంగా జరిగాయి. సూర్యసదనం, సూర్యపీఠం అనువంశిక వేదపండితులు వేమకోటి సూర్యనారాయణశర్మ, ఇతర వేదపండితుల నేతృత్వంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు భక్తి ప్రపత్తులతో ఘనంగా జరిగాయి. వ్రతాల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని వ్రతాలను ఆచరించి భక్తి ప్రపత్తులను ప్రదకర్శించుకున్నారు. సత్యనారాయణ వ్రత విది విధానాలతో పాటు సత్యనారాయణ వ్రతం ఆచరించడం వలన కలిగే ప్రయోజనాలను వేదపండితులు వివరించారు. శాస్త్రోక్తంగా వ్రతాలను పండితులు నిర్వహించారు.

## రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా గోగాడ శ్రీనివాసరావు



**విజయనగరం (ప్రభాత వార్త) :** రాష్ట్ర యువజన కాంగ్రెస్ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగాడ శ్రీనివాసరావు నియామకం అయ్యారు. ఈ మేరకు జాతీయ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి.వి.శ్రీనివాస్ బుధవారం నియామకం ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీనివాసరావు రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్రకు దక్షిణాది రాష్ట్రాలకు యాత్ర ఇన్‌ఛార్జిగా వ్యవహరించారు. శ్రీనివాసరావు 2012లో అసిస్టెంట్ కమాండెంట్‌గా సెలెక్ట్ అయ్యారు. ప్రతిష్టాత్మకమైన జవహర్ లాల్ నెహ్రూ విశ్వ విద్యాలయంలో పి.హెచ్.డి.చేశారు. ఉన్నతమైన కొలు వులు చదువులు వదిలి రాజకీయం ప్రవేశం చేశారు. గోగాడ శ్రీనివాసరావుది విజయనగరం జిల్లా శృంగవరపుకోట మండలం సంత గౌరమ్మపేట గ్రామం. రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా నియామకం పట్ల సోనియా గాంధీకి, రాహుల్ గాంధీకి, జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లి ఖార్జున ఖర్గేకు, జాతీయ యువజన కాంగ్రెస్ అద్యక్షులు బి.వి.శ్రీనివాస్‌కు అభినందనలు తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై కేంద్రానికి చిన్నచూపే

**– లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి**



**విజయనగరం (ప్రభాత వార్త) :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2023, 24 సంవత్సర బడ్జెట్‌లో ఈసారైనా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక సాయం చేస్తారేమోనని ఆశించినప్పటికి కనీసం కేంద్రం కరుణించలేదని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు. కేంద్ర బడ్జెట్‌పై ఆయన స్పందిస్తూ ఏపీ పునర్విభజన చట్టంలో పేర్కొన్న మేరకు ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల్లోని వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక అభివృద్ధి కోసం కేంద్ర విడుదల చెయ్యవలసిన నిధులు కోసం ప్రస్తావన లేదని, పోలవరం, విశాఖ రైల్వే జోన్, విశాఖ మెట్రోరైలు, 13 జిల్లాలకు కొత్తగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ వైద్య కళాశాలకు నిధులు, 2014,15 ఆర్థిక ఏడాదిలో ఏర్పడ్డ రెవెన్యూ లోటు నిధులు, పోలవరం ప్రాజెక్టుకి కేంద్రం బకాయి పడిన 2,745.82 కోట్లతో పాటు సవరించిన అంచనాల మేరకు నిధులకు కూడా ఆమోదం లేకుండా పోయిందని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో వ్యవసాయరంగానికి ప్రత్యేక సహకారం లేదని దేశంలో ఒక్క వ్యవసాయ రంగంలో మాత్రమే 65 నుండి 75 శాతం ఉపాధి అవకాశాలు ఉంటాయనే అంశం కేంద్ర పాలకులు మరచిపోయారని, రైల్వే శాఖని, దాని ఆస్తులని ఎక్కడికక్కడే విచ్చలవిడిగా ప్రైవేటు పరం చేస్తూ ప్రభుత్వం మరో వైపు రైల్వేకి 2.40 లక్షల కోట్లు అంటే 9 రెట్లు ఎందుకు కేటాయించారో అర్ధం కాలేదని, వృద్ధులకి రైల్వేలో ఎందుకు రాయితీలు అందించలేదో చెప్పలేదని భీశెట్టి ఎద్దేవా చేశారు. కేటాయింపులపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**రామభద్రపురం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఎ.సూర్యకుమారి సందర్శించారు. 2022 రబీ పంటకు సంబంధించి మండలంలో వివిధ రైతుభోరోసా కేంద్రాల్లో జరిగిన ఈ పంట వివరాలు పరిశీలించి, రికార్డులు తనిఖీ చేశారు. కొండకెంగువ, జన్నివలస రైతులను ఈ పంట నమోదు వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# హెల్మెట్ ధరించండి.. ప్రాణాలు నిలుపుకోండి : ఎస్ఐ



**శృంగవరపుకోట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** వాహనదారులు ప్రతీ ఒక్కరూ హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలని ఎస్.ఐ లోవరాజు తెలిపారు.బుధవారం ఎస్ కోటలోని సిఐ సింహాద్రినాయుడు ఆధ్వర్యంలో పోలీస్టేషన్ నుంచి సాయి బాబా ఆలయం వరకు మొటారుసైకిల్‌పై వెళుతూ హెల్మెట్‌పై అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ లోవరాజు మాట్లాడుతూ మొటారుసైకిల్ పై వెలుతూ జరుగుతున్న వాహన ప్రమాదాలలో హెల్మెట్ ధరించకపోవడం వలన చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని అందువలన ప్రతీ ఒక్కరూ హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త
గురువారం, 02 ఫిబ్రవరి 2023

# కన్నుల పండువుగా సీతారాముల కళ్యాణోత్సం

**– తిలకించి పులకించిన భక్తజనం**



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** ప్రసిద్ద పుణ్యక్షేత్రం రామతీర్ధం రామస్వామి వారి దేవస్థానంలో వారం రాత్రి సీతారాముల తిరుక్కళ్యాణ మహోత్సవం కన్నులపండుగగా జరిగింది. దేవస్థానం ఆవరణలో పూలు, విద్యుత్ కాంతుల మద్య అందంగా అలంకరించిన కళ్యాణ వేదికపై సీతారామ లక్ష్మణులను వేంచేపు చేసి అర్చక స్వాములు సీతారాముల కళ్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. విశ్వక్షేణ పూజతో ఈ కళ్యాణోత్సవం ప్రారంభమయింది. కళ్యాణోత్సవం తిలకించేందుకు విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన వందలాది మందిభక్తులు దేవస్థానానికి చేరుకున్నారు. కళ్యాణోత్సవం శనివారం అర్ధరాత్రి రెండున్నర గంటల వరకు సాగింది. కళ్యాణోత్సవానికి ముందు నవ వధూ వరులను వేర్వేరుగా ఊరేగింపు చేసే ఎదురు సన్నాహకార్యక్రమం ఘనంగా జరిగింది. అనాదిగా వస్తున్న ఆనవాయితీ ప్రకారం సీతారామలక్ష్మణులను అశ్వ,గరుడ, హంస వాహనాలపై రామతీర్ధం ప్రధాన వీధుల్లో ఊరేగింపు సాంప్రదాయాలను పాటించారు. ఈ కార్యక్రమంలో భక్తులుకూడా ఊరేగింపు లో పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందించారు.ఊరేగింపు అనంతరం సీతారామలక్ష్మణులను సుందరంగా తీర్చిదిద్దిన కళ్యాణమండపంపై వేంచేపు చేసి కళ్యాణోత్సవ ఘట్టాలను ప్రారంభించారు. కళ్యాణోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చక స్వాములు ఖండవిల్లి సాయి రామాచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు కిరణ్‌కుమార్, గొడవర్తి నరసింహాచార్యులు, పాణంగిపల్లి ప్రసాద్, పవన్‌కుమార్ శాస్త్రోక్తంగా నిర్వహించారు. కళ్యాణోత్సవాన్ని ఆద్యంతం దేవస్తానం కార్యనిర్వహణాధికారి డివివి ప్రసాదరావు పర్యవేక్షించారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లుచేశారు. వరుడు శ్రీరామచంద్రుడి ప్రతినిదులుగా ఆలయ దర్మకర్త పూసపాటి అశోక్‌గజపతిరాజు తరపున దేవస్థానం అధికారులు పాల్గొని శ్రీరామచంద్రునికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అలాగే వధువు సీతమ్మ తరపున అనాదిగా వస్తున్న ఆచారంప్రకారం పూసపాటిరేగ కు చెందిన ఏకుల అప్పలస్వామి కుటుంబీకులు హాజరై వివాహ సామగ్రిని సమకూర్చారు. సమారు మూడు గంటల పాటు జరిగిన సీతారాముల కళ్యాణోత్సవాన్ని భక్తులు కనులార్పకుండా చూసి ఆనందించారు. కళ్యాణోత్సవానికి వచ్చిన భక్తులతో దేవస్థానం ఆవరణ కళ కళలాడింది. భక్తుల కోసం దేవస్థానం అధికారులు ఏర్పాటుచేసిన టెంట్లు నిండాయి. మొత్తం ఘట్టాలలో సీతమ్మ తలపై శ్రీరామ చంద్రుడు జీలకర్ర బెల్లంపెట్టిన సన్నివేశం, తలంబ్రాలు చల్లుకున్న సన్నివేశం చూసి భక్తులు తరించారు. కళ్యాణోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగుకుండా భోగాపురం సిఐ కెకెవి విజయానాద్ పర్యవేక్షణలో నెల్లిమర్ల ఎస్ఐ పి.నారాయణరావు ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేశారు.

# ముమ్మరంగా వాహన తనిఖీలు



**మక్కువ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో చర్చ్ సెంటర్లో బుధవారం సాయంత్రం ఎస్.ఐ పైడిరాజు వాహన తనిఖీలు నిర్వహించారు. సరైన పత్రాలు లేని వాహనాలకు, హెల్మెట్ లేని వాహనదారులకు అపరాధ రుసుము విధించారు. వాహనదారులు పత్రాలన్నీ సరిగా ఉండేలా చూసుకోవాలని లేదంటే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు.

# సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ పాలన : డిప్యూటీ సీఎం



**సాలూరు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజల కోసం పని చేసే ప్రభుత్వమని ఏ కులమైన ఏ మతమైనా ఏ పార్టీ అయినా అందరికీ సంక్షేమ ఫలాలు అందించేలా అజెండా ఉన్న వై.ఎస్.ఆర్ పార్టీ అని డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర స్పష్టం చేశారు. బుధవారం ఉదయం పట్టణ ఏడో వార్డులో వైస్.చైర్మన్ వంగపండు అప్పలనాయుడు ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించడం డిప్యూటీ సీఎం పాల్గొన్నారు. ముందుగా వైకాపా శ్రేణులు, వార్డు ప్రజలు, మహిళలు రాజన్న దొరకు పూలదండలు వేసి హారతి పట్టి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వార్డులో ఉన్న ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయో లేవో డిప్యూటీ సీఎం ఆరా తీసీ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రజలకు ఏ పథకాలు ద్వారా ఎంత మొత్తం అందుతుందో వార్డు వాలంటీర్ లబ్ధిదారులకు వివరించారు. సీఎం జగన్ పాలనలో పేదల సంక్షేమమే పరమావదిగా ప్రభుత్వం పని చేస్తుందని మల్లి ముఖ్యమంత్రిగా ఆశీర్వదిం చాలని రాజన్నదొర కోరారు.మున్సిపల్ కమీషనర్ శంకర్రావు, వైస్.చైర్మన్ జరజాపు దీప్తి, సూరిబాబు, రాపా క.మాధవ రావు, గిరి రఘు, గొర్లె వెంకటరమణ, చొక్కాపు గోపి పాల్గోన్నారు.

# వైఎస్ఆర్ భీమా సహాయం అందజేత



**కురుపాం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** నీలకంఠపురం గ్రామం బిడ్డిక వీరయ్య మృతి చెందగా వైస్సార్ భీమా తక్షణ సహాయం కింద మంజూరు అయిన లక్ష రూపాయలను తన భార్య దమయంతికి బుధవారం అందించారు. పార్వతీపురం మన్యం జిల్లా, కురుపాం మండలం, నీలకంఠపురం పంచాయతీలో వైఎస్సార్ భీమా తక్షణ సహాయం రూ.1,00,000లు బిడ్డిక వీరయ్యకు నామిని అయిన తన భార్య బిద్దిక మయంతికు ఎఎంసి చైర్మన్ వెంకటరావు, పంచాయతీ సర్పంచు మన్మదరావు, ఎంపీటీసీ రాజేశ్వరి చేతుల మీదగా వైఎస్సార్ భీమా తక్షణ సహాయం రూ.1,00,000లు అందజేశారు.

# రహదారి భద్రత మన అందిరీ బాధ్యత




**బొబ్బిలి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** రహాదారిభద్రత మనందరి భాద్యత అని సిఐ నాగేశ్వరరావు తెలియజేశారు. రహదారి భద్రత మనందరి భాద్యత అని బొబ్బిలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర రావు ఆధ్వర్యంలో ప్రతీ ద్విచక్ర వాహన దారుడు హెల్మెట్ ధరించాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా పోలీసులు బైక్‌ర్యాలీ నిర్వహించారు. హెల్మెట్లు ధరించి మన వ్యక్తితగ భద్రత కాపాడుకోవాలని అన్నారు. మనకు మన కుటుంబాలకు రక్షణగా ఉండాలంటే ప్రతీ వ్యక్తి రోడ్డుభద్రత పాటించాలని అన్నారు. అనంతరం బైకు ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు.

# ఈ బడ్జెట్ దేశ అభ్యున్నతికి అద్వితీయమైనది



**విజయనగరం కలెక్టరేట్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :**

విజయనగరం పట్టణంలో భారతీయ జనతాపార్టీ అసెంబ్లీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి వర్యులు నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అత్యంత ప్రతిష్టాత్మకమైనదనీ, అత్యంత పారదర్శకంగా భారతదేశ అభ్యున్నతికి, వివిధ రాష్ట్రాల అభివృద్ధికి, యువతకు, పేద బడుగు బలహీన వర్గాలకు మాత్రమే కాకుండా ఉన్నత వర్గాలకు, మహిళలకు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు పెద్ద పీఠ వేశారని, రాష్ట్ర స్వచ్ఛభారత్ కోకన్వీనర్ కుసుమంచి సుబ్బారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బడ్జెట్లో ఇన్‌కం ట్యాక్స్ పరిధిని 5 లక్షలు నుండి 7 లక్షలకు పరిమితి పెంచారనీ, యువతకు స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా క్రింద ఎంఎస్ఎంఇ, పిఎంఇజిపి కింద అత్యధిక ప్రోత్సాహాలు ప్రకటించిందనీ, మత్స్య కారుల కోసం 6 వేల కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని అన్నారు. బిజెపి నార్త్ జోన్ అధ్యక్షులు ఇమంది సుధీర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం పిఎం కౌశల్ యోజన పథకం కింద సుమారు 4 లక్షలు మందికి ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వడం కొరకు, ఎలాక్ట్రానిక్ వాహనాల తయారు దారులకు, బ్యాటరీ కంపెనీలకు అత్యధిక నిధులు కేటాయించారని, దేశంలో సరికొత్త 50 ఎయిర్ పోర్ట్‌లు, హెలిప్యాడ్‌లు రూపకల్పన, ప్రకృతి వ్యవసాయ దారులకు, కేవలం మత్స్య సంపద కొరకు 6 వేల కోట్లు కేటాయించారనీ, మన భారత దేశాన్ని ప్రపంచ దేశాలలో అత్యున్నత స్థాయికి తీసుకువెళ్ళడమే భారతీయ జనతాపార్టీ లక్ష్యమనీ ఆ దిశగా ఈరోజు మన ఆర్థిక మంత్రి నిర్మళా సీతారామన్ గారు ప్రవేశపెట్టారనీ సుధీర్ అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ నాయకులు సోము మహేష్, మోహన్ ఆచారి, వాసు, రాంబాబు పాల్గొన్నారు.

# ఈపంట నమోదుపై ఆరా తీసిన కలెక్టర్



**బొబ్బిలి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :**

పంట నమోదు ఎంతవరకు వచ్చింది, అంతా సక్రమేనా అని జిల్లా కలెక్టర్ సూర్యకుమారి అడిగి తెలుసుకున్నారు. బుధవారం మండలంలో తహశీల్దార్ కార్యాలయంలో కలెక్టర్ రైతులతో మాట్లాడారు. పంట నమోదు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి డివిజనల్ వ్యవసాయాధికారి మజ్జిశ్యామ్ సుందర్, తహశీల్దార్ రాజారావు వివిధ సచివాలయ ఉద్యోగులు రప్పించి కలెక్టర్ పంటనమోదు వివరాలు పరిశీలించారు. ఈమెతో పాటు ఆర్‌డిఓ పి. శేషశైలజ పాల్గొన్నారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో డిజన్‌స్థాయిలో సమావేశం ఏర్పాటు చేశారు. తహశీల్దార్లు సర్వేయర్లు రీసర్వే డీటీలతో సమీక్ష చేశారు. వీరితోపాటు కెఆర్‌సి డెప్యూటీ కలెక్టర్ ఎడిలతో రీసర్వే వివరాలు తెలుసుకున్నారు.

# పేదింటి మహిళకు కుట్టుమిషన్ పంపిణీ



**గరివిడి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :**

పేదింటి మహిళకు గరివిడి శిష్టకరణ సేవా సమితి కుట్టుమిషన్‌ని బహూకరించి ఆ మహిళకు చేయూత నందించారు. గరివిడి రామేశ్వరి కాలనీకి చెందిన బోగిల శ్రీదేవికి బలివాడ రమేష్ వితరణగా ఇచ్చిన కుట్టుమిషన్‌ని గరివిడి శిష్టకరణ సేవా సమితి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. రమేష్‌తో పాటు శిష్టకరణ సేవాసమితి సభ్యులకు లబ్దిదారుణి బోగిల శ్రీదేవి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శిష్టకరణ సేవా సమితి ముఖ్య సలహాదారులు పి.వి.రమణ, సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.ఉమామహేశ్వరావు, ఎల్.వి. జగన్నాథరావు, అసోసియేట్ అధ్యక్షుడు పి.రవిశంకర్, జ్యోతి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్క కూలీకి వంద రోజులు పని



**సంతకవిటి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలో బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఏపీఓ ఈసీలకు, టెక్నికల్ అసిస్టెంట్లకు, ఫీల్డ్ ఆఫీసర్లకు సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఘునాథచారి ప్రతి ఒక్క కూలీకి వంద రోజులు పని కల్పించాలని చెప్పారు. అందరూ టైం ప్రకారము పనికి రావాలని చెప్పారు. కొలతల ప్రకారం పని ఇప్పించాలని చెప్పారు. ఒకరి పేరును ఒకరు రాకుండా ఉండాలని చెప్పారు. ఎక్కడెక్కడ వర్కులు ఉన్నాయో వాటికి వర్క్ ఎక్విడేషన్ ఇవ్వాలని చెప్పారు. డిమాండ్ ఇచ్చిన ప్రతికూలికి పని అయ్యేటట్టు చూడాలన్నారు. ఎంఎంఎస్ యాప్ గురించి చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ఎపిఓ త్రినాథ్ గారు ఈసీలు టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి



**సంతకవిటి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :**

మండలంలో జిఎంఆర్ఐ గేటు వద్ద ఎస్ఐ జనార్ధనరావు బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్క వాహనదారుడుకి తప్పనిసరిగా హెల్మెట్ అనేది ఉండాలని చెప్పారు. మనకి ప్రమాదం జరిగేటప్పుడు తలకు గాయం అవ్వకుండా హెల్మెట్ రక్షణగా ఉంటుందని చెప్పారు ఎవరైనా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా డ్రైవ్ చేసిన హెల్మెట్ లేకుండా డ్రైవ్ చేసిన చట్టరీత్యా నేరమని చెప్పారు. 18 సంవత్సరాల లోపు పిల్లలకి బైక్ ఇచ్చి కాలేజీకి పంప కూడదని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ కూడా హెల్మెట్ ధరించాలని ఆయన కోరారు.

# వంగర పాఠశాలలో లైబ్రరీ బుక్స్ పరిశీలిస్తున్న ఎంఇఓ



**వంగర, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :**

వంగర ఎంపీపీఎస్ పాఠశాలను ఎంఈఓ వై.దుర్గారావు బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పాఠశాలలో లైబ్రరీ పుస్తకాలను పరిశీలించారు. లైబ్రరీ పుస్తకాల వల్ల విద్యార్థులకు ఉపయోగకరమైన అంశాల పట్ల ఎప్పటి కప్పుడు తెలియజేసి నేర్పాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించి, విద్యార్థులు చదువులు పట్ల ఆరా తీశారు. వెనుకబడిన విద్యార్థులను మరింత ఉన్నత శిఖరాలకు తేవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లేబర్‌కోడ్‌లను అన్ని వర్గాలు తిప్పికొట్టాలి

## – ఇఫ్టూ రాష్ట్ర అధ్యక్షుడు ప్రసాదు




**నెల్లిమర్ల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన లేబర్ కోడ్‌లను ప్రజలు తిప్పికొట్టాలని ఇఫ్టూ రాష్ట్ర అధ్యక్షుడు పి.ప్రసాదు పిలుపునిచ్చారు. నెల్లిమర్లలోని అమర వీరుల స్మారక భవనంలో బుధవారం నిర్వహించిన ఇఫ్టూ జిల్లా మహాసభల్లో పి.ప్రసాదు ప్రసంగించారు. కార్పొరేట్ సంస్థలకు లాభాలు తెప్పించేందుకే ఈ కోడ్‌లను కేంద్రం ప్రవేశపెట్టిందని ఆయన ఆరోపించారు. ఇఫ్టూ జాతీయ మహాసభలు తిరుపతిలో ఏప్రిల్ 16 నుంచి మూడు రోజుల పాటు జరుగుతాయని అన్నారు. అలాగే రాష్ట్ర మహాసభలు ఫిబ్రవరి 25,26 తేదీల్లో శ్రీకాకుళంలో జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వెంకటేశ్వర్లుతో పాటు పిఓడబ్ల్యు, అరుణోదయ, దళిత విముక్తి, పిడిఎస్‌యు లకు చెందిన నాయకులు ప్రసంగించారు. కాగా ఈ సందర్భంగా జరిగిన జిల్లా కమిటి ఎన్నికల్లో రొంగలి అప్పలరాజు నూతన అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా బి.గీత, ఉపాధ్యక్షుడుగా కాళ్ల అప్పలసూరి, కార్యదర్శిగా ఎస్.సూర్యనారాయణరాజు, కమిటి సభ్యులు ఎన్నికయ్యారు.

# పింఛన్లు పంపిణీపై ఎంపీడీవో ఆరా



**వేపాడ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:**

మండలంలో జరుగుతున్న పింఛన్లు పంపిణీ సక్రమంగా జరుగుతున్నదా లేదా అన్న విషయాలపై ఎంపీడీవో సాయి కూర్మనాద్ పట్నాయక్ ఆరా తీశారు. బుధవారం పలు గ్రామాల్లో పింఛన్లు పంపిణీని పరిశీలించిన ఎంపీడీవో లబ్ధి దారులతో మాట్లాడారు పంపిణీ లో ఏ విధమైన అక్రమాలు జరుగుతున్నాయా అని వాకబు చేశారు. పింఛన్లను సక్రమంగానే పంపిణీ చేస్తున్నట్టు పలువురు లబ్ధిదారులు చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. పీఎంజేవై కి సంబంధించి ఈ కేవైసీ గూర్చి ఆరా తీశారు. అలాగే చెత్తకు సంపద కేంద్రం నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి ముంగిటికే వైద్యం



**మెరకముడిదాం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :**

ప్రతీ ఒక్కరికీ వైద్యసేవలు అందించాలన్న సదుద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌ను అమలు చేస్తోందని బొండపల్లి ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి అనిల్‌కుమార్ తెలిపారు. బుధవారం బొండపల్లి పిహెచ్‌సి పరిధిలో గ్రామమైన గరుగుబిల్లిలో వైద్య పరీక్షలు నిర్వహిచంఆరు. ఒపికి 56 మంది హాజరవ్వగా వారికి చికిత్సలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 104 వైద్యు ఎం.పి.హెచ్. ఎస్‌లు పి.జగదీష్, జనార్ధనరావు, భూలోక, పారామెడికల్ సిబ్బంది, సర్పంచ్ ఆవాల అప్పల నాయుడు, ఎంపిటిసి చిరంజీవినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ గడప సంతోషంగా ఉండాలి : ఎమ్మెల్యే కడుబండి



**శృంగవరపుకోట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :**

ప్రతీ గడప సంతోషంగా ఉండాలిని ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ ఆశయమని ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాసరావు తెలిపారు. బుధవారం మండలంలోని ధర్మవరం గ్రామంలో గడపగడపకు కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి పాల్గొని మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ రాష్ట్రంలో పరిపాలన అందిస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శోభ హైమావతి, వైస్ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, పలువురు వైసీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత



**మక్కువ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:**

అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని బుధవారం శంబర గ్రామ సమీపం లో ఎస్సై పైడిరాజు అరెస్ట్ చేశారు. వ్యక్తి 42మద్యం సీసాలు శంబర నుండి పురగాయన వలస తరలిస్తుండగా పట్టుకు న్నారు. వ్యక్తి నుండి మద్యం సీసాలను స్వాధీన పరుచుకున్నారు.

# ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలి



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :**

ద్విచక్రవాహన చోదకులు విధిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని ఎస్ఐ పి.నారాయణరావు సూచించారు. హెల్మెట్ వినియోగం – ఆవశ్యకత పై ఆయన బుధవారం ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా మొయిద జంక్షన్ నుంచి రామతీర్థం జంక్షన్ వరకు హెల్మెట్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నారాయణరావు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్న వారిలో కేవలం హెల్మెట్ ధరించని వారి సంఖ్య అధికంగా ఉంటున్నదని అన్నారు. వాహనచోదకులు తమ ప్రాణాలను కాపాడుకోవడంతో పాటు తనపై ఆధారపడి ఉన్న కుటుంబీకుల జీవితాలను కూడా పరిశీలనలోనికి తీసుకుని జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది యువకులు పాల్గొన్నారు.

# సామాన్యుల భవిష్యత్‌కు భరోసా కల్పించని కేంద్ర బడ్జెట్

## – డిబిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు



**విజయనగరం కార్పొరేషన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :**

కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్య, మధ్యతరగతి ప్రజానీకానికి ఏ మాత్రం భరోసా కల్పించలేని విధంగా ఉందని దళిత బహుజన శ్రామిక యూనియన్ (డిబిఎస్‌యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.చిట్టిబాబు అన్నారు. ఇది అంకెల గారడీ బడ్జెట్‌గా ఆయన అభివర్ణించారు. సామాన్యులకు, పేద, మధ్యతరగతి వర్గాల వారికీ, రైతాంగానికి తీవ్ర నిరాశే మిగిల్చిందని చెప్పారు. వ్యవసాయ పరపతి సంఘాలకు డిజిటలైజేషన్ కోసం రెండు వేల కోట్ల రూపాయలు కేటాయించినా, గిట్టుబాటు ధర కల్పించడం కోసం గాని, ప్రత్యేక యంత్రాంగం కోసం గాని, రైతులకు పవర్ సబ్సిడీపై గాని, బడ్జెట్‌లో కేటాయింపుల్లేవన్నారు. ఉపాధిహామీ పథకం చట్టంలో గతంలో కంటే నిధులను భారీగా తగ్గించి వ్యవసాయ కూలీలకు ఇబ్బందులు కల్పించే పరిస్థితిని కల్పించారన్నారు. ముఖ్యంగా కేంద్ర బడ్జెట్ తెలుగరాష్ట్రాలకు తీవ్ర నిరాశను మిగిల్చిందని ఉత్తరాంధ్ర ప్రత్యేక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించలేదని చెప్పారు. మౌళిక సదుపాయాలను కల్పించేందుకు, జీవనభద్రత, సామాజిక భద్రత కోసం నిర్ధిష్టమైన చర్యలు ఈ బడ్జెట్ ప్రతిపాదనల్లో కనిపించలేదన్నారు. ఆదివాసీ అభివృద్ధికి కూడా ఒరిగిందేమీ లేదన్నారు. ఆదాయపన్ను పరిమితి తగ్గించడంతో వేతన జీవులకు మాత్రమే ఊరట చిట్టిబాబు అన్నారు.

# సచివాలయ సిబ్బంది పనితీరుపై డిఎల్‌డిఓ అసంతృప్తి



**పాలకొండ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :**

పాలకొండ మండలం వాటపాగు గ్రామ సచివాలయ సిబ్బంది పనితీరుపై డివిజనల్ లెవెల్ డెవలప్‌మెంట్ అధికారి వివి గోపాలక్రిష్ణ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బుధవారం ఆయన సచివా లయాన్ని సందర్శించి అక్కడ సిబ్బంది పనితీరు, రికార్డుల నిర్వహణపై ఆరా తీశారు. సిబ్బంది హాజరుపట్టికలో హాజరుశాతం తక్కువగా వుండడం చూసి అసహనం వ్యక్తం చేశారు. సిబ్బంది యూనిఫారాలు ధరించకపోవడం, క్రమశిక్షణా రాహిత్యం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయ సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నట్టు తెలిపారు. అలాగే మరోమారు తాను సందర్శించే సమయంలో పనితీరు మెరుగుపర్చుకోవాలని, సచివాలయ సేవలు సక్రమంగా నిర్వహించకుంటే శాఖాపరమైన చర్యలు తప్పవని డిఎల్‌డిఓ హెచ్చరించారు.

# ఎఐటియుసి జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ



**విజయనగరం, కార్పొరేషన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :**

ఎఐటియుసి జిల్లా క్యాలెండర్‌ను విజయనగరం డిప్యూటీ లేబర్ కమీషనర్ ఎన్.సుబ్రహ్మణ్యం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల ఆలోచనల నుంచి, కార్మికుల త్యాగాల నుంచి పుట్టుకొచ్చిన కేంద్ర కార్మిక సంఘం ఎఐటియుసి ఎన్నో పోరాటాలకు ప్రత్యక్ష సాక్షిగా నిలిచిందన్నారు. 130 ఏళ్లగా కార్మిక చట్టాల సాధన కోసం సమరశీల పోరాటాలు నడిపిన ఘనత ఎఐటియుసికే ఉందన్నారు. ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ నేతృత్వంలో జరిగిన క్యాలెండర్ ఆవిష్కరణలో జిల్లా అధ్యక్షుడు ఎస్.రంగరాజు, జిల్లా కార్యదర్శి పురం అప్పారావు, విశాలాంధ్ర బుక్ హౌస్ మేనేజర్ సయ్యద్ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# బడ్డుకొండవారి ఇంట పసుపు ముహూర్తం కార్యక్రమం





**డెంకాడ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :**

నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు పద్మావతి ద్వితీయ కుమారుడు బడ్డుకొండ ప్రదీప్ బాబుకు బుధవారం పసుపు ముహూర్తం (పసుపు దంచడం) కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముత్తైదువులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ అన్ని వర్గాల వారికి ఉపయోగం

## – డిప్యూటీ స్పీకర్ కోలగట్ల



**విజయనగరం, కార్పొరేషన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :**

కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ బుధవారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలకు ఉపయోగపడే బడ్జెట్‌గా ఉందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. మరోవైపు ఎన్నికల బడ్జెట్‌గా కూడా కనిపిస్తోందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. కేవలం ఏడు లక్షల వరకు ఆదాయం ఉన్న వారికి ఊరట కల్పించే విధంగా ఈ బడ్జెట్ ఉందని ఆయన పేర్కొన్నారు. ఏపి సెంట్రల్ యూనివర్సిటీకి 47 కోట్లు, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు 653 రూపాయలు కేటాయించడం శుభపరిణామమని అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం రూపుదిద్దుకున్న బడ్జెట్‌గా కనిపిస్తుందని ఆయన అభివర్ణించారు. రాష్ట్ర ప్రయోజనాలకు అంతగా కేటాయింపులు జరగకపోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగానికి మౌళిక సదుపాయాలకు పెద్దపీఠ వేసినప్పటికీ, రాష్ట్రానికి సంబంధించిన విభజన చట్టాల హామీ ప్రత్యేక హోదా, రైల్వే కారిడార్‌పై ఎలాంటి హామీ ప్రస్తావించకపోవడం సరికాదన్నారు. ఏపికి సంబంధించి బడ్జెట్‌లో కేటాయింపులు అరకొరగా ఉన్నాయని వీరభద్రస్వామి విమర్శించారు.

# ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ సూర్యకుమారి



**విజయనగరం, కార్పొరేషన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :**

ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి కోరారు. నగరంలో కరూర్ వైశ్యబ్యాంకు ఫోర్ట్‌బ్రాంచిను బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అందించడంలో బ్యాంకులు ప్రజలకు చేరువ కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లీడ్‌బ్యాంకు జిల్లా మేనేజర్ శ్రీనివాసరావు, కరూర్‌వైశ్యబ్యాంకు ఎజిఎం రమేష్, ఛీఫ్ మేనేజర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ సుధాకుమారి బ్యాంకు వినియోగదారులు పాల్గొన్నారు.

# ప్రజల అవసరాలను తీర్చడమే ప్రభుత్వ ధ్యేయం!

## – నగరమేయర్ వెంపడాపు విజయలక్ష్మి



**విజయనగరం కార్పొరేషన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :**

ప్రజల అవసరాలు తీర్చడం ప్రభుత్వ ధ్యేయమని నగరమేయర్ వెంపడాపు విజయలక్ష్మి అన్నారు. 11వ డివిజన్‌లో బుధవారం జరిగిన గోధమపిండి పంపిణీ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతీ కార్డుకు రెండు కేజీల చొప్పున గోధమపిండిని పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. ప్రస్తుతం రెండు కేజీల గోధుమ పిండిని ప్రతీ కార్డుదారునికి 11 రూపాయలకే అందించడం జరుగుతుందన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబీకులకు లబ్ది చేకూర్చేలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గోధమపిండి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. నగరంలో 89 రేషన్‌షాపులు ఉండగా, 59,052 కార్డుదారులు ఉన్నారని చెప్పారు. వీరందరికీ 112.30 మెట్రిక్‌టన్నుల గోధమ పిండిని పంపిణీ చేసేందుకు అధికారులు సిద్దం చేశారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ కేటాయింపుల్లో రాష్ట్రానికి తీరని ద్రోహం

## – సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు బుగత అశోక్




**విజయనగరం కార్పొరేషన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :**

కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ కేటాయింపుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీరని ద్రోహం జరిగిందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు బుగత అశోక్ అన్నారు. బడ్జెట్ కేటాయింపుల్లో జరిగిన ద్రోహాన్ని ప్రశ్నించని చేతగాని ఆంధ్ర ఎంపిలు తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్రబడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జరిగిన ద్రోహంపై అశోక్ మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వస్తున్న నాటి నుంచి ఆంధ్రప్రదేశ్‌పై సవతి తల్లి ప్రేమ చూపుతోందని విమర్శించారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం అన్ని పార్టీలు కలిసి ఐక్యంగా పోరాడితేనే మోడీ ప్రభుత్వం దారిలోకి వస్తోందని సిపిఐ ఎన్నిసార్లు చెప్పినా రాష్ట్ర ప్రభుత్వం బేఖాతరు చేస్తూనే వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి స్వార్ధ ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని మోడీ కాళ్లవద్ద తాకట్టు పెట్టారని ఆయన ఎద్దేవా చేశారు. కనీసం ఈ బడ్జెట్‌లో అయినా ప్రత్యేక హోదా, ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ, విశాఖ రైల్వేజోన్, పోలవరం నిర్మాణం, గిరిజన యూనివర్సిటీ, వ్యవసాయరంగం, పారిశ్రామిక రంగం, విద్య,వైద్యం, ఉపాధి, యువజన అభివృద్ధి, మహిళా సాధికారత, గిరిజన అభివృద్ధి, కార్మిక సంక్షేమం తదితర వాటి కోసం కేటాయింపులు లేకపోవడంపై ఆయన విరుచుకుపడ్డారు.

# ఆర్టీసీ ఉద్యోగులు రక్తదానం



**పాలకొండ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :**

పాలకొండ ఎపిఎస్ఆర్‌టిసి డిపో ఉద్యోగులు రక్తదానమందించారు. పాలకొండ డిపోలో బుధవారం 34వ రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. డిపో మేనేజర్ పి.వెంకటేశ్వరరరావు ఆధ్వరంలో బస్ డిపోలో పనిచేస్తున్న సుమారు పది మంది ఉద్యోగులు రక్తదానం చేశారు. ఆసుపత్రి సూపరింటిండెంట్ జి.నాగభూషణరావు, చిన్నపిల్లల వైద్యులు రవీంద్రకుమార్‌ల పర్యవేక్షణలో ఈ రక్తదాన శిబిరం జరిగింది. డిపోకి చెందిన కె.సందీప్‌రాజు, కె.రామరాజు, బివి.రమణ, ఆర్.తిరుపతిరావు, కె.సంతోష్‌కుమార్, ఎస్.శ్రీనివాసరావు, యువిఎస్ఎస్ ప్రసాదరావు, తదితరులు రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. డిపో అసిస్టెంట్ మేనేజర్ లక్ష్మణరావు, అసిస్టెంట్ ఇంజనీర్ మెకానికల్ ఎంకెఎం రాజు, సేఫ్టీ డ్రైవింగ్ ఇన్‌స్పెక్టర్ ఎస్ఎంరాజు, అకౌంటెంట్ నాగేశ్వరరావు, యూనియన్ నాయకులు భాసూరు క్రిష్ణమూర్తి తదితరులు వున్నారు.

# జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన గిరిజన విద్యార్థి

**సీతంపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :**

సీతంపేట పరిధిలోని దోనుబాయి ఆశ్రమపాఠశాల పదోతరగతి గిరిజన విద్యార్థి ఆరిక సింహాద్రి వాలీబాల్‌లో జాతీయ స్థాయిలో ఎంపకయ్యాడు. జనవరి 23 నుండి 25 తేదీల్లో కర్నూలు జిల్లాలో స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కాబడ్డాడు. జాతీయ స్థాయికి ఎంపికైన సింహాద్రిని బుధవారం ఐటిడిఎ పిఒ బి.నవ్య అభినందనలు తెలిపారు.

# మైఖేల్ జస్ట్ బిగినింగ్ మాత్రమే: సందీప్ కిషన్

హీరో సందీప్ కిషన్ రొమాంటిక్ యాక్షన్ ప్యాక్డ్ పాన్ఇండియా ఎంటర్‌టైనర్ మైఖేల్.. రంజిత్‌జయకోడి దర్శకత్వం వహిస్తున్నారు. విజయ్ సేతుతి, వరలక్ష్మీశరత్‌కుమార్, దివ్యంశ కౌశిక్, వరుణ్ సందేశ్, గౌతమ్ మీనన్ నటిస్తున్నారు.. కరణ్‌సి ప్రొడక్షన్స్ ఎల్ఎల్‌పి, శ్రీవెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి ఈచిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నాయి..ఈనెల 3న ఈచిత్రం విడుదల కానుంది..



ఈసందర్భంగా ప్రీపిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర వ్వహించారు.. కార్యక్రమంలో నాచురల్‌స్టార్ నాని మట్లాడుతూ, మైఖేల్ టీజర్ ,ట్రైలర్‌కుమంచి స్పందన వస్తోందన్నారు. కొత్తఒరవడి వసో్తందని పిస్తోందనా్రను. ఈచిత్రం విజయవంతం కావాలని కోరుకుంటున్నానని అన్నారు. సందీప్ కిషన్‌లో కష్టం, ప్రతిభ నిరంతరం కన్పించిందన్నారు. అదృష్టం కన్పించలేదన్నారు. మైఖేల్‌తో అది మొదలవు తుందని అన్పిస్తోందన్నారు. సందీప్ కిషన్ మాట్లాడుతూ, నాని నేను కెరీర్ బిగెనింగ్ మంచి స్నేహితులమని పేర్కొన్నారు. ట్రైలర్‌కు టీజర్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు. ఇది చాలా ఆనం దంగా ఉందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు రంజిత్ జయకోడి, రుణ్ సందేశ్, దివ్యాంక కౌశిక్, నిర్మాత భరత్‌చౌదరి, నిర్మాత పుస్కూర్ రామ్మోహన్‌రావు, అభిషేక్ అగర్వాల్, అనిల్ సుంకర, టీజీ విశ్వప్రసాద్, వివేక్ చోటాకెనాయుడు, నందిని రెడ్డి తదితరులు మాట్లాడారు.

# ఘనంగా 'ప్రేమదేశం' ప్రీరిలీజ్ ఈవెంట్

1996 లో టుబ, వినీత్ అబ్బాస్ నటించిన చిత్రం ప్రేమదేశం.. అందరికీ గుర్తుండే ఉంటుంది. చాలా కాలం తర్వాత అదే టైటిల్‌తో వస్తున్న ప్రేమదేశం సినిమాకు మణిశర్మ సంగీతం అందిస్తున ఆరను.. అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకని ఈచిత్రం ఫిబ్రవరి 3న విడుదల విడుదల



చేయను న్నారు. ఈచిత్రాన్ని సిరి క్రియేటివ్ వర్క్స్ పతాకంపై శ్రీకాంత్ సిద్ధమ్ దర్శకత్వం వహిస్తున్నారు.. యువ ప్యాషనేట్ ప్రొడ్యూసర్ శిరీష సిద్ధమ్ నిర్మిస్తున్నారు.రఘు కల్యాణ్ రెడ్డి, రాము అసోసియేట్ ప్రొడ్యూసర్లుగా ఉన్నారు.. కమల్, కిరణ్, రూపా , ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్‌గా వ్యవహరిస్తు న్నారు.. ఈచిత్రంలో అలనాటి తార మధుబాల ప్రత్యేకపాత్రలో నటిస్తున్నారు. తాజా ఇచత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు.. ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, హిట్ 2 దర్శకుడు శైలేష్ కొలను, బ్యూటిఫుల్ యాక్టెస్ మదుబాల తదితరులు పాల్గొన్నారు. చిత్ర దర్శకుడు శ్రీకాంత్ సిద్ధం మాట్లాడుతూ, ఈచిత్రం కోసం అందరూ కష్టపడి పనిచేశారన్నారు. ఈచిత్రంలో మధుబాల నటిం చటం ఒకఎతని అన్నారు. ప్రొడ్యూసర్ శిరీష, అసోసియేట్ ప్రొడ్యూసర్స్ రఘు కళ్యాణ్‌రెడ్డి, హీరో త్రిగుణ్, మరో నటుడు శివ, నటుడు అజయ్, హీరోయిన్ మాయ తదితరులు ప్రసంగించారు.

# 'దళపతి 67' స్టార్టయ్యింది..

ప్రస్తుతం కోలీవుడ్ సినిమా వద్ద మాత్రమే కాకుండా సౌత్ఇండియ సినిమా వద్ద కూడ భారీ అంచనాలు ఉన్న సెన్సే షనల్ కాంబో ఏదన్నా ఉంది అంటే ఆ చిత్రం ఇళయ దళపతి మరియు దర్శకుడు లోకేష్ కనగరాజ్ కాంబినేషన్‌లో చేసిన సినిమా కాగా ఈచిత్రం విజయ్ కెరీర్‌లో 67వ



సినిమాగా రాబోతోంది.. అయితే ఈసినిమా నుంచి తాజాగా మేకర్స్ వరుసగా క్యాస్టింగ్‌కు సంబంధించి అప్‌డేట్స్ రవీల్ చేయటం ఆసక్తిగా మారింది. మరి ఇదిలా ఉండగా ఈసినిమా నుంచి ఇంకో అనౌన్స మెంట్ అయితే చాలా మంది ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. ప్రముఖ హీరోయిన్ త్రిష కృష్ణన్. దాదాపు 14 ఏళ్ల తర్వాత విజయ్‌తో ఆమె కన్పించనుంది.. దీంతో ఈసినిమాపై మరింత హైప్ స్టార్టయ్యింది.

# మరో భారీ సినిమా రిలీజ్‌కు ప్లాన్

ప్రస్తుతం మన బాలీవుడ్ యూత్ స్టార్ నితిన్ హీరోగా ఇపుడు పలు సినిమాల్లో బిజీగా ఉండగా ఈ చిత్రాలతో పాటుగా తాను తెలుగు స్టేట్స్‌లో పలుచిత్రాలు డిస్ట్రిబ్యూషన్ కూడ చేస్తాడన్న సంగతి తెలిసిందే.. మరి అలా గత ఏడాది నితిన్ చేసిన విక్రమ్. .చిత్రం సెన్సే షనల్ హిట్ అయ్యి భారీ లాభాలు కూడ తెచ్చిపెట్టింది. మరి ఇదిలా ఉండగా, ఇపుడు నితిన్ మరో భారీ సినిమాను తెలుగులో రిలీజ్ చేస్తున్నట్టుగా అనౌన్స చేశారు.. మరి ఈచిత్రం కన్నడ నుంచి భారీ అంచనాలు నడుమ వస్తున్న కబ్జా కాగా ఈ చిత్రంలో ఉపేంద్ర హీరోగా నటించారు. సుదీప్ కీలకపాత్రలో నటించారు. ఈచిత్రాన్ని తాను తమనబ్యానర్ రుచిత ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఎన్ సినిమాస్‌తో రిలీజ్ చేసు_న్నట్టుగా తెలిపారు. ఈ భారీ చిత్రం ఈ మార్చి 17న రిలీజ్ కానుంది.. ఈచిత్రాన్ని దర్శకుడు ఆర్.చంద్రు తెరకెక్కించగా రవి బస్సర్ సంగీతం అందించారు.

# 'ఇండియన్ 2' సెట్స్ నుంచి స్టైలిష్ కమల్



లోకనాయకుడు కమల్‌హాసన్ హీరోగా నటించిన చిత్రం విక్రమ్.. సెన్సే షనల్ హిట్ కావటంతో నెక్స్ రాబోయే భారీ చిత్రం ఇండియన్ 2 పై మరిన్ని అంచనాలు నెలకొన్నాయి.. మావెరిక్ దర్శకుడు శంకర్ తెరకెక్కిస్తున్న ఈ భారీ సినిమా షూటింగ్ ఇపుడు ఫుల్‌స్వింగ్‌లో జరుగుతోంది.. ప్రస్తుతం తిరుపతి పరిసర ప్రాంతాల్లో ఈచిత్రం షూటింగ్ జరుగుతోంది.. మరి లేటెస్ట్‌గా ఈసినిమా సెట్స్ నుంచి కమల్ లేటెస్ట్ లుక్ బయటకు వచ్చి వైరల్ అవుతోంది.. మరితన సె ్పషల్ చాపర్ నుంచి బయట కన్పిస్తున్న కమల్ మంచి స్టైలిష్ అంధ్ డైనమిక్‌గా కన్పిస్తున్నారు. దీంతో ఈ ఫొటోలు ఇపుడు వైరల్ అవుతున్నాయి.. ఈచిత్రానికి అనిరుధ్ సంగీతం అందిస్తున ఆనరు. లైకా ప్రొడక్షన్స్ భారీ బడ్జెట్‌తోనిర్మాణం వహిస్తోంది.

# 'మహేష్‌బాబు 28' భారీ ఓటిటి డీల్



సూపర్‌స్టార్ మహేష్‌బాబు హీరోగా, మాటల మాంత్రి కుడు త్రివిక్రమ్ తెరకెక్కిస్నుత్న భారీ యాక్షన్ చిత్రం చేయనున్న సంగతి తెలిసిందే. మహేష్ కెరీర్‌లో ఈసినిమా 28వ సినిమాగా రూపొందుతోంది.. దీనిపై భారీ హైప్ కూడ ఉంది.. అయితే ఈసినిమా సినిమా నుంచి ఓ హాట్ టాపిక్‌గా నిలిచింది.. ఈచిత్రానికి భారీ ఓటిటి డీల్ అయితే దిగ్గజ ఓటిటి సంస్థ నెట్‌ఫ్లిక్స్ నంఉచి వచ్చినట్టుగా తెలుస్తోంది. దీపిపై అసలు క్లారిటీని ఇపుడు మేకర్స్ నుంచి వచ్చింది. ఈచిత్రం నెట్‌ఫ్లిక్స్ నుంచి అన్ని భాషల్లో 80 కట్లో ఆఫర్ వచ్చిన మాట నిజమేనని అన్నారు.. ఈచిత్రానికి నెట్‌ఫ్లిక్స్ తో మేకర్స్ భారీ డీల్ క్రేజ్ అయ్యింది. ఈచిత్రం థియేట్రికల్‌గా రిలీజ్ అయిన 50 రోజల తర్వాత అందుబాటులోని వస్తుందని కన్ఫర్మ్ చేశారు.

# సార్వతీశం, జశ్విక జంటగా... తెలుసా మనసా ఫస్ట్‌లుక్ విడుదల

కేరింత ఫేం పార్వతీశం హీరోగా, అశ్విక్ హీరోయిన్‌గా శ్రీ బాలాజీ పిక్చర్స్, బ్యానర్‌పై వైభవ్ దర్శకత్వంలో వర్షా ముందాడ మాధవి నిర్మిస్తున్న చిత్రం తెలుసా మనసా.. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే చిత్రమిది.. ఓ గ్రామంలో బెలూన్స్ అమ్ముకునే యువకుడు ఆ ఊళ్లో పనిచేసే అసిస్టెంట్ సుజాతను ప్రేమిస్తాడు.. ఇద్దరికీ ఒకరిపై ఒకరికి ప్రేమ ఉంటుంంది కానీ ఎపుడూ వారిద్దరూ ఆ



ప్రేమను వ్యక్తం చేసుకోరు.. మల్లిబాబు పలు సందర్భాల్లో తన ప్రేమను సుజాతతో చెప్పటానికి ప్రయత్నిస్తాడు.. కానీ చెప్పలేకపోతతాడు.. అయితే ఉన్నట్టుండి మల్లి బాబు కలలు కూలిపోతాయి.. సుజాతకు దూరం కావాల్సి వస్తుంది.. మరి వారిద్దరూ కలుసుకున్నారనా అనేదే తెలుసా మనసా.. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది.. బుధవారం ఈసినిమా ఫస్ట్‌లుక్‌ను ప్రముఖ నిర్మాత దిల్‌రాజు విడుదల చేశారు.. అనంతరం అభినందనలు తెలిపారు. ఫస్ట్‌లుక్‌ను గమనిస్తే అందులో రోహిణి హట్టంగణి మంచంపై కూర్చొని ఉంటే. ఆమె పక్కనే హీరోయిన్ ఓ చిన్నబాబు కూర్చుని ఉన్నారు.. మంచం పక్కనే దానికిఆనుకుని పార్వతీశం కూర్చుని ఆలోచిస్తూ కన్పిస్తున్నారు. గోపీసుందర్ సంగీతం అందిస్తున్నారు. త్వరలోనే ఈసినిమాకు సంబంధించిన వివరాలను తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# 100 కోట్ల బడ్జెట్ సినిమాలో సాయిపల్లవి!

స్కిన్ షో చేయకుండా నటనతో పాటు డాన్స్ విషయంలో తన ప్రత్యేకతను చాటుకుంది సాయిపల్లవి. అలాంటి సాయిపల్లవి 'విరాటపర్వం' సినిమా తరువాత తెలుగులో కొత్త ప్రాజెక్టులేవీ ఒప్పుకోలేదు. దాంతో ఆమె పెళ్లి ఆఓలచనలో ఉందనే ప్రచారం జరిగింది. అయితే సరైన కథలు రాకపోవడం వల్లనే ఆమె సినిమాలు చేయలేదని తాజా సమాచారం. తమిళంలో తాజాగా సాయి పల్లవి రెండు ప్రాజెక్టులను ఒప్పుకున్నట్టు సమాచారం. ధనుశ్ 50వ సినిమాలో కథానా యికగా ఆమెను తీసుకున్నారనే టాక్ వినిపిస్తోంది. 100 కోట్ల బడ్జెట్‌తో ఈ సినిమాను సన్ పిక్చర్స్ వారు నిర్మిస్తున్నారు. ఇక అజిత్, విఘ్నేష్ శివన్ సినిమాలోనూ ఒక కీలకమైన రోల్ చేయడానికి సాయిపల్లవి అంగీకరించినట్టు సమాచారం.



# మార్చి 17న ఉపేంద్ర మూవీ 'కబ్జా' విడుదల

ఇండియన్ రియల్ స్టార్ ఉపేంద్ర హీరోగా నటిస్తున్న ప్రెస్టీజియస్ మూవీ కబ్జా. పాన్ఇండియా రేంజ్‌లో కన్నడ, తెలుగు, హిందీ, మలయాళ, తమిళ భాషల్లో ఈచిత్రం మార్చి 17న వరల్డ్‌వైడ్‌గా రిలీజ్ అవుతోంది.. ఆర్‌చంద్రు ద్రర్శక నిర్మాణంలో రూపొందిన ఈచిత్రం తెలుగులో ప్రమ్ఖు నిర్మాత




ఎన్ సుధాకర్‌రెడ్డి సమర్పకుడిగా హీరో నితిన్ సొంత బ్యానర్స్ రుచిరా ఎంటర్‌టైన్‌మెంట్స్ , ఎస్ సినిమాస్ పతాకాపై తెలుగులోరిలీజ్ అవుతోంది.. ఈసందర్భంగా చిత్ర సమర్పకుడు ఎన్.సుధాకర్‌రెడ్డి మాట్లాడారు. కన్నడ చిత్రాలు కేజీఎఫ్, 777 చార్లి, విక్రాంత్ రోణ, కాంతార చిత్రాలు పాన్ఇండియా రేంజ్‌లో సెన్సేషన్ క్రియేట్ చేసిన సంగతి తెలిసిందే.. ఇపుడు అయితే ఎగ్జయిట్‌మెంట్‌ను క్రియేట్ చేసిన మరో కన్నడ చిత్రం కబ్జా... తెలుగు ప్రేక్షకులు ఎంతగానో అభిమానించే ఇండియర్ రియల్‌స్టార్ ఉపేంద్ర , ఈచిత్రంలో హీరోగా నటిస్తున్నారు. 1947 నుంచి 1984 కాలంలోనడిచే కథ ఇది. స్వాతంత్ర్య సమరయోధుడు కొడుకు మాఫియా వరల్డ్‌లో ఎలా చిక్కుకున్నాడు .తర్వాత ఏ రేంజ్‌కు చేరుకున్నాడనేది కథాంశంగా ఉంటుంది.

# 'బుట్టబొమ్మ' కచ్చితంగా విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది: దర్శకుడు శౌరి చంద్రశేఖర్ టి.రమేష్



ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నుంచి వస్తున్న మరో ఆసక్తికరమైన చిత్రం బుట్టబొమ్మ. పార్చ్యూన్స్ ఫోర్ సినిమాస్ భాగస్వామ్యంతో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించిన ఈ ఫీల్‌గుడ్ డ్రామాకి సూర్యదేవర నాగవంశీ సాయిసౌజన్య నిర్మాతలు. అనిఖా సురేంద్రన్, సూర్య వశిష్ట ఆర్జున్ దాస్ ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఈచిత్రంతో శౌరి చంద్రశేఖర్ రమేష్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. బుట్టబొమ్మ ప్రచార చిత్రాలకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన వస్తోంది. యువత ఈ సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. ఈ చిత్రం ఫిబ్రవరి 4న ప్రేక్షకుల ముందుకు రానుంది.. ఈ నేపథ్యంలో దర్శకుడు శౌరి చంద్రశేఖర్ మీడియాతో మాట్లాడారు.

**మీ నేపథ్యం ఏంటి; మీ సినీ ప్రయాణం ఎలా మొదలైంది.?**

మాది గుంటూరు.. కానీ పుట్టి పెరిగింది అంతా హైదరాబాద్‌లోనే.. మాది సినిమా నేపథ్యమున్న కుటుంబం కాదు.. కానీ నాకు ముందు నుంచి సినిమాలంటే చాలా ఇష్టం.. కుటుంబ సభ్యుల సూచన మేరకు ముందు పీజీపూర్తిచేసి ఆ తర్వాత సినిమాల్లో వచ్చాను.

**సినిమాల్లోకి రావలని ఎందుకు అన్పించింది?**

చిన్నప్పటి నుంచి సినిమాలంటే చాలా ఇష్టం. అది మా నాన్న నుంచి వచ్చింది. ఆయన ప్రతివారం ఏదో ఒక సినిమాకు తీసుకెళ్లేవారు.. అలా చిన్నతనం నుంచి సినిమాల మీద ఇష్టం మైదలైంది. ఆయన పేరు చంద్రవేఖర్‌ను నా పేరులోపెట్టుకున్నాను.

**బుట్టబొమ్మ ప్రయాణం ఎలా మొదలైంది?**

లాక్‌డౌన్ సమయంలోకప్పి చిత్రాన్ని చూశాను. కథనం పరంగా చాలా నచ్చింది.. కొన్ని చిత్రాలను రీమేక్ చేయగలం కొన్ని చిత్రాలు చేయలేం.. ఇది పూర్తిగా స్క్రిప్టు మీద ఆధారపడిన సినిమా దీన్ని మన అభిరుచికి తగ్గట్టుగా మార్పులు చేసి రీమేక్ చేస్తే బాగుంటుందనే నమ్మకం కలిగింది..

**నటీనటుల ఎంపిక ఎలా జరిగింది?**

హీరోయిన్ సపాత్ర చాలా అమాయకంగా ఉంటుంది. పల్లెటూరి అమ్మాయిలా ఉండాలి. గౌతమ్ మీనన్ గారి క్వీన్ వెబ్‌సిరీస్‌లో అనిఖా సురేంద్రన్‌ను చూసినపుడు ఈ పాత్రకు సరిగ్గా సరిపోతుంది అన్పించింది. అర్జున్‌దాస్ ఎంపిక మాత్రం వంశీగారి సూచన మేరకు జరిగింది.

**ఈ మధ్య రొమాంటిక్ సినిమాలకు ప్రేక్షకుల నుంచి అంతగా ఆదరణ లభించటం లేదు. రిస్క్ అన్పించటం లేదా?**

లేదండీ.. దాన్ని నేను నమ్మను. ఏ సినిమా అయినా జోనర్‌తో సంబంధం లేకుండా ప్రేక్షకులను పూర్తిస్థాయిలో మెప్పించగలిగేలా తీస్తే కచ్చితంగా ఆదరణ పొందుతుందనే నమ్మకంగా ఉంది. చిన్న పెద్ద సినిమా అనే తేడా లేదు. ఫైనల్‌గా ప్రేక్షకులకు నచ్చేలా ఉంటే విజయం సాధిస్తుంది. ఈ విషయం చాలాసార్లు రుజువైంది.

**భవిష్యత్తులో ఎలాంటి సినిమాలు చేయాలనుకుంటున్నారు?**

కొన్ని కథలు సిద్ధంగా ఉన్నాయి. తదుపరి సినిమా యాక్షన్ జోనర్‌లోచేయాలని ఉంది.

# సూపర్ స్టైలిష్‌గా సమంత కొత్త సిరీస్‌లో లుక్..

సమంత మెయిన్ లీడ్‌లో నటించిన లేటెస్ట్ అవైటెడ్ చిత్రం శాకుంతలం.. రిలీజ్‌కు రెడీగా ఉంది.. ఈసినిమాలతో పాటుగా తనకి ఎంతో క్రేజ్ తెచ్చిపెట్టిన ఓటిటిలో కూడ ఆమె పలు సిరీస్‌లను చేస్తున్నారు.. మరి అలా చేసిన తాజా సరీస్‌ల్లో సిటాడెల్.. కూడ ఒకటి మరి తన మొదటి సిరీస్ ఫ్యామిటీ మ్యాన్ 2 దర్శకులు రాజ్ అండ్ డీకేలు దర్శకత్వం వహించిన ఈసిరీస్‌లో వరుణ్ ధావన్ నటిస్తున్నారు.. ఇందులో సమంత కీలకపాత్రలో నటిస్తున్నారు. మేకర్స్ తాజాగా సామ్ నుంచి ఆమె లుక్‌ను రిలీజ్ చేశారు.. మరి ందులోమాత్రం సామ్ కంప్లీట్ డిఫరెంట్ చాలా స్టైలిష్‌గా ఉందని అంటున్నారు. దీంతో ఈరోజవు తన ఫ్యాన్స్ ఈ సూపర్‌స్టైలిష్ క్లిక్ చూసి అయితే మెస్మరైజ్ అవు తున్నారు.. మరి ఈసిరీస్‌ను అమెజాన్ ప్రైమ్ వీడియో వారు రిలీజ్ అతిత్వరలోనే స్ట్రీమింగ్‌కు తీసుకురా వనుండగా, ఈ సిరీస్ మంచి స్పై థ్రిల్లర్‌గా రాబోతోంది,.



శ్రీకాకుళం వార్త 25 Glorious years





# పనులు మందకొడిగా సాగడం సబబు కాదు

ఆమదాలవలస, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో టిడ్కో ఇల్లు నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం కోరారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో టిడ్కో ఇండ్ల నిర్మాణం, మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన భారీ త్రాగునీటి ప్రాజెక్టు పనులపై సంబంధిత శాఖ అధికారులతో స్పీకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు జరిగిన పనులు పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏ గ్రేడ్ ఇండ్లకు సంబంధించి 300 చదరపు గజాల పరిధిలో 288 ఇళ్లు మంజూరయ్యాయన్నారు. బి గ్రేడ్‌లో 365 చదరపు గజాల పరిమితిలో సింగిల్ బెడ్‌రూం ఇళ్లు 144 మంజూరయ్యాయన్నారు. సి గ్రేడ్‌లో 430 చదరపు గజాల పరిమితిలో 96 ఇళ్లు మంజూరయ్యాయన్నారు. ఇప్పటి వరకు వీటిలో ఎన్ని పూర్తయ్యాయని అధికారులను ప్రశ్నించారు. మూడు రకాల టిడ్కో ఇళ్ల నిర్మాణాల పరిధిలో త్రాగునీటి కల్పన, అంతర్గత కాలువల నిర్మాణం, సిసిరోడ్లు వంటి నిర్మాణ పనులు దక్కించుకున్న సింగన్ కనస్ట్రక్షన్ ఇప్పటి వరకు చేపట్టిన పనులు పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు పనులు ప్రారంభించకపోయిన విషయాన్ని అధికారులు స్పీకర్‌కు నివేదించారు. ఏప్రిల్ నాటికి వీటిని పూర్తి చేయాలని స్పీకర్ కనస్ట్రక్షన్స్ కంపెనీ గుత్తేదారును ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశిత లక్ష్యంతో పేదలకు గృహనిర్మాణం కల్పించేందుకు చర్యలు చేపట్టిందన్నారు. వీటి నిర్మాణాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్తశుద్ధితో పారదర్శకంగా ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా పనుల నిర్మాణాలు వేగవంతం చేయాలని కోరారు. మే నెలాఖరు నాటికి పనులు పూర్తి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. అనంతరం ఇటీవల ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన త్రాగునీటి ప్రాజెక్టు పనులుపై స్పీకర్ సమీక్షించారు. ఇప్పటి వరకు వాటర్ లిఫ్ట్ జరిగేందుకు ప్రఖ్యాత కనస్ట్రక్షన్ కంపెనీ ఎన్‌సిసి ఆధ్వర్యంలో నాలుగు నీటి సంగ్రహణ ట్యాంకులు నిర్మాణాలు జరగాల్సి ఉంది. ఇప్పటి వరకు ఎన్ని ట్యాంకులు నిర్మాణాలు పూర్తి చేశారని కంపెనీ గుత్తేదారును ప్రశ్నించారు. ఇప్పటి వరకు పనులు ప్రారంభించడం పట్ల స్పీకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్యాంకుల నిర్మాణం మినహా మున్సిపాలిటీ పరిధిలో అన్ని వార్డుల్లో పైపులైన్లు వేసే పనులను దక్కించుకున్న వెల్కో కనస్ట్రక్షన్ ఇప్పటి వరకు చేపట్టిన పనులను అడిగి తెలుసుకున్నారు. వీటన్నింటినీ వీలున్నంత వేగవంతం చేసి పుష్కలంగా ప్రజానీకానికి త్రాగునీరు అందించాలని సూచించారు. రానున్న వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని స్పీకర్ కోరారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఎస్ఇ, టిడ్కో ఎస్ఈ నరసింహమూర్తి, ఈఈ సీతారాం, ఈఈ సుగుణాకర్, కమిషనర్ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# భీష్మ ఏకాదశి పర్వదినాన పోటెత్తిన భక్తజనం

కొత్తూరు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



భీష్మ ఏకాదశి పర్వదినాన మండలంలోని పలు ఆలయాల్లో భక్తులు ఘనంగా ప్రత్యేక పూజలు చేపట్టారు. మాఘమాసంలో శుక్లపక్ష ఏకాదశి విష్ణు ప్రీతికరమైన పహాపర్వం. భీష్మ ఏకాదశి రోజున నారాయణార్చన శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ జప ఉపవాసాదుల విశిష్ట ఫలాలను ఇస్తాయన్న నానుడి ఉండనే ఉంది. కావున బుధవారం భీష్మ ఏకాదశి పర్వదినాన మండలంలోని పలు ఆలయాలకు ప్రత్యేక పూజలు కోసం భక్తులు పోటీ పడి పోటెత్తడం విశేషం. ప్రధానంగా వంశధార నదీతీర గ్రామం నివగాం, మాకవరం, కొత్తూరు, పారాపురం, మెట్టూరు తదితర గ్రామాల్లో విశేష స్పందన కనిపించింది.

# ప్రచార రథం ప్రారంభంతో ఎన్నికల సమరానికి సై అంటున్న 'సిరిపురం'

కొత్తూరు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



ఉత్కళాంధ్ర ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ నీలమణి దుర్గమ్మ సన్నిధిలో ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యావేత్త, పాత పట్నం నియోజకవర్గ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు బుధవారం తన ప్రచార చైతన్య రథాన్ని ప్రారంభించారు. రానున్న ఎన్నికలకు ముందుగానే 'సిరిపురం' ప్రచార రథం ప్రారంభంతో సమర శంఖం పూనించారు. రానున్న ఎన్నికల్లో నేనుసైతం అంటూ సమరానికి సిద్ధమంటున్న సిరిపురం. ముందుగా పాతపట్నం నీలమణి దుర్గమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారి ఆలయం నుంచి అంతరాబ రోడ్డు వరకు తన అనుచరులతో కలిసి ప్రచారం చేశారు. అక్కడి నుంచి తన స్వగ్రామం సరాళి చేరుకుని గ్రామంలో వున్న దేవాలయాలను దర్శించుకున్నారు. అలాగే గ్రామంలో వున్న తన తల్లిదండ్రుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం స్వగ్రామమైన సరాళిలో ఇంటింటికి సిరిపురం ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాతపట్నం నియోజకవర్గ నాయకులు 'సిరిపురం' వెంట స్థానిక సర్పంచ్ పడాల షన్ముఖరావు, దారపు గోవిందరావు, లింగాల వెంకటకృష్ణారావు, పైల భాస్కరరావు, గద్దాం తారకేశ్వరరావు, పడాల రాజారావు, సిరిపురం భాస్కరరావు, పడాల ధర్మారావు, నాగలపెల్లి రమేష్, అనప కాళిదాసు, తాడేల శ్రీరామ్, పడాల వెంకటరావు, జలమాన లక్ష్మణరావులతో పాటు సిరిపురం సైనం మరియు సిరిపురం మిత్ర బృందం సభ్యులు పాల్గొన్నారు.

# చెట్ల తాండ్రలో ఘనంగా భీష్మ ఏకాదశి పండగ





సంతబొమ్మాళి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

భీష్మ ఏకాదశి పర్వదినం సందర్భంగా మండలంలోని చెట్ల తాండ్ర గ్రామంలో అరటిగెలలు పండగ బుధవారం ఘనంగా జరిగింది. శ్రీపరవస్తు అయ్యావారు ఆలయం లక్ష్మి నరసింహస్వామి వద్ద అరటి గెలలు పండగ మూడు రోజుల పాటు జరుగుతుంది. ఏటా భక్తులు అయ్యావారికి అరటిగెలలు కట్టి వారి మొక్కులు తీర్చుకోవడం ఇక్కడ ఆనవాయితీగా వస్తుంది. స్థానిక ఆలయ కమిటీ సభ్యులు ఆలయం చుట్టూ కర్రలతో పందిరి వేసి భక్తులు తెచ్చే అరటి గెలలు ఆ పందిరికి వేలాడదీస్తారు. ఈ ఉత్సవాలకు మండలం నలుమూలల నుండి కాకుండా టెక్కలి, కోటబొమ్మాళి, నందిగాం, పలాస, పాతపట్నం, నరసన్నపేట, శ్రీకాకుళం తదితర మండలాలకు చెందిన లక్షలాది మంది భక్తులు తరలి వచ్చి వారి మొక్కులు తీర్చుకుంటారు. అలాగే ఒడిశా రాష్ట్రం నుంచి కూడా భక్తులు ఈ ఉత్సవాలకు తరలి రావడం విశేషం. ఈ పండగలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, టెక్కలి శాసనసభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు వచ్చి పరవస్తు అయ్యవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే టెక్కలి ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఆయన సతీమణి టెక్కలి జెడ్పీటీసీ దువ్వాడ వాణి పరవస్తు అయ్యవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే టెక్కలి డీఎస్పీ శివరామిరెడ్డి పరవస్తు అయ్యవారిని దర్శించుకున్నారు. ఈ ఉత్సవాలకు తరలి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు, ఆలయ కమిటీ సభ్యులు క్యూలైన్‌లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. టెక్కలి సిఐ సూర్యచంద్ర మౌళి, నౌపడ ఎస్సైలు మధుసూదనరావు, షేక్ మహమ్మద్ అలీ పర్యవేక్షణలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ ఉత్సవాలు సందర్భంగా రాత్రి వేళ పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

# బలదలో ఆధార్ సేవలు ప్రారంభించిన వైకాపా మండల కన్వీనర్ 'సారిపల్లి'

కొత్తూరు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



కొత్తూరు మండలం బలద గ్రామంలో బుధవారం నాడు వైకాపా మండల అధ్యక్షులు మరియు బలద సర్పంచ్ సారిపల్లి ప్రసాదరావు, సారిపల్లి భారతిలు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భారతి బలద ఎంపీటీసీ మరియు పార్టీ మండల కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావులు మాట్లాడుతూ గ్రామంలో నూతనంగా ప్రారంభించిన ఆధార్ కేంద్రం సేవలను గ్రామస్తులు చుట్టుపక్కల ప్రాంత ప్రజలు విద్యార్థులతో పాటు ప్రతి ఒక్కరూ సద్వినియోగపర్చుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఇదివరకు ఆధార్ సేవల కోసం మండల కేంద్రమైన కొత్తూరు, నివగాం తదితర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితులు ఉండేవని నేటితో ఆ సమస్య తీరిందన్నారు. సమస్య తీరడం ద్వారా ప్రజలకు వ్యయ ప్రయాసలు తీరాయని వీరిరువురు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రజాక్షేమం దృష్ట్యా గ్రామ పంచాయతీ మండలాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఈ సందర్భంగా గ్రామస్తులకు, బలద ఎంపీటీసీ, మండల పార్టీ అధ్యక్షులు సారిపల్లి భారతి, సారిపల్లి ప్రసాదరావులు సంయుక్తంగా స్థానిక విలేకర్లకు వెల్లడించారు. ఇదిలా ఉండగా బలద సచివాలయంలో ఆధార్ సేవలు ప్రజలకు అందుబాటులోకి రావడంలో ముఖ్య భూమిక పోషించిన పలువురికి బలద గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల ప్రాంత ప్రజలు పెద్దఎత్తున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామప్రజలు, పెద్దలు, యువతీ, యువకులు, సచివాలయ నూతన కన్వీనర్లు, గృహసారథులు, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాహడపల్లిలో ఆధార్ సెంటర్ ప్రారంభం

మందస, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



మండలంలో బహడపల్లి గ్రామంలో సచివాలయం వద్ద ఆధార్ సెంటర్‌ను మండల పరిషత్ అధ్యక్షుడు డొక్కర దానయ్య ప్రారంభించారు. ఈ ఆధార్ సెంటర్‌ను పంచాయతీ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దానయ్యతో పాటు సర్పంచ్ బొడ్డు శాంతిప్రియ, మాజీ ఎంపీటీసీ కృష్ణారావు, వెంకటరమణ, సెక్రటరీ మోహన్ పాటు సచివాలయం సిబ్బంది మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఆధార్ సెంటర్ రావడం వల్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఎంపీపీ దానయ్యకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# హెల్మెట్ ప్రతి ఒక్కరు ధరించాలి

కంచిలి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

వాహన చోదకులు హెల్మెట్ ప్రతి ఒక్కరు ధరించాలని కంచిలి ఎస్సై చిరంజీవి పేర్కొన్నారు. బుధవారం రైల్వేస్టేషన్ వద్ద హెల్మెట్ వాడకంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ హెల్మెట్ వాడకం వలన ప్రమాదాల నుంచి తప్పించుకోవచ్చని చెప్పారు. రోడ్డుప్రమాదాల్లో ఎక్కువగా తలకు గాయాలవుతున్నాయని, దీని వల్ల వాహన చోదకులు మరణిస్తున్నారని హెల్మెట్ ధరిస్తే ప్రాణభయం ఉండదని అన్నారు. కార్యక్రమంలో వాహన చోదకులు, ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# 'కొత్త బడ్జెట్‌లో ఉద్యోగులకు ఊరట అని వచ్చే వార్తలో నిజం లేదు'

శ్రీకాకుళం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



ప్రస్తుతం ఉన్న టాక్స్ విధానంలో ఎలాంటి మార్పులు లేవు. కానీ కొత్త బడ్జెట్‌లో ప్రకటించిన టాక్స్ విధానం (2023-24)లో 7 లక్షల లోపు ఎలాంటి టాక్స్ లేదని తెలిపారు. అయితే పాత విధానంలో ఉన్న హెచ్‌ఆర్‌ఎ, సిపిఎస్, 80సి, 80డి, హోంలోన్ డిడక్షన్ మినహాయింపులు ఉండవు. ఉద్యోగులకు ఎప్పటిలాగే నిరాశ మిగిల్చిన బడ్జెట్‌లో ఇది ఒకటి. కానీ మీడియాలో ఉద్యోగులకు ఏదో వరాలు ఇచ్చినట్టు ప్రచారానికి మాత్రం కొదవ లేదు.



# అర్హత ఉంటే పెన్షన్ తప్పనిసరి

మందస, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

ప్రపంచ చరిత్రలో ఏ దేశం ఏ రాష్ట్రంలో లేని విధంగా ఒక్క రూపాయి అవినీతికి త్రోవ లేకుండా పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన వారికి నేరుగా సీఎం జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనలో పని చేస్తున్నందుకు మాలాంటి యువనాయకత్వంకి చాలా గర్వంగా ఉందని వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్శిటీ సభ్యులు బత్తిని లక్ష్మణ్ తెలిపారు. మందస మండలం బేతాళపురం పంచాయతీలో ఉన్నటువంటి 514 మందికి ప్రభుత్వం అందిస్తున్న వైఎస్సార్ పెన్షన్లని దిగ్విజయంగా ఉదయం 6 గంటల నుంచి సచివాలయం కన్వీనర్లు, వాలంటీర్లు, వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు ద్వారా రూ.14,49,750లు పేరు పేరున అందించడం జరిగింది. పంచాయతీ ప్రజలకి మరొక్కసారి విజ్ఞప్తి చేస్తున్నాము. ఇంకా ఎవరైనా అర్హులై ఉండి పెన్షన్లు రాకపోతే తప్పకుండా మమ్మల్ని సంప్రదించండి. మీకు ఎలాంటి వివక్షకు త్రోవ లేకుండా నేరుగా న్యాయం చేసే బాధ్యత మా వైఎస్సార్‌సీపీ ముఖ్య కార్యకర్తలు అండగా ఉంటామని ఛాలెంజ్ చేశారు.



# ఎలుగుబంటి హల్‌చల్

సోంపేట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

అడవుల్లో ఉండాల్సిన జంతువులు జనావాసాల్లోకి దూసుకు వస్తున్నాయి. నానా భీభత్సం సృష్టిస్తున్నాయి. ఎప్పుడొస్తుందో తెలీదు. ఎటు నుంచి వస్తుందో తెలీదు. తాజాగా సిక్కోలు జిల్లా సోంపేట మండల ఎర్రముక్కాం గ్రామం సమీప జీడి తోటల్లో నుంచి ఊర్లోకొచ్చి మీరే నా టార్గెట్ అంటూ ఎలుగుబంటి భీభత్సం సృష్టిస్తుంది. తెల్లవారుజామున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనంలోకి ప్రవేశించి స్కూల్ బిల్డింగ్ కిటీ ఊసలను వంచి వంటగదిలోకి ప్రవేశించి అక్కడ ఉన్న నూనె ప్యాకెట్లు, బెల్లం, వేరుశనగలు తిని వంట సామాగ్రిని ధ్వంసం చేసి నానా హంగామా సృష్టించిందని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్‌కుమార్ తెలిపారు. ఇలా స్కూలు వంటగదిపై నాలుగు సార్లు దాడి చేసి సుమారుగా 10వేల రూపాయల వరకు నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు.

# కబడ్డీ పోటీలలో విజేత యమాలపేట

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



మండలంలోని హెచ్‌ఎన్‌పేటలో రెండు రోజులుగా జరిగిన కబడ్డీ పోటీల్లో యమాలపేట జట్టు విజేతగా నిలిచింది. శ్రీఅభయాంజనేయస్వామి వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కబడ్డీ పోటీలలో రెండో స్థానంలో ఆకాశలక్కవరం జట్టు, మూడో స్థానంలో సుగ్గువానిపేట జట్టు, నాలుగో స్థానంలో పోతునాయుడుపేట జట్లు నిలిచాయి. విజేతలకు జెడ్పీటీసి పాల వసంతరెడ్డి చేతుల మీదుగా మెమెంటోతో పాటు నగదు బహుమతి అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ పాల మహేష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కోళ్ల భాస్కరరావు, రెడ్డిక కార్పోరేషన్ డైరెక్టర్ సుగ్గు శ్రీనివాస్‌రెడ్డి, వైస్‌సర్పంచ్ ధనుంజయరెడ్డి, సీరపు నర్సింహమూర్తి, గిన్ని ప్రకాష్, భద్రాచలం లోకేష్, పరపటి రాజు, రమణ, కొయ్య ప్రసాద్, పరపటి శ్రీను, గిన్ని ధర్మారావు, దల్లి రాజన్నరెడ్డి, పలికల రాము, నీలాపు రవి, బుడ్డెపు రామారావు, వార్డు సభ్యులు, క్రీడాకారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రైతుల కోసం మహాధర్నా

కంచిలి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

రైతుల కోసం మహాధర్నా చేపడుతున్నట్లు నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు జన్నెల ప్రసాదరావు పేర్కొన్నారు. బుధవారం స్థానిక రాధాకృష్ణ మందిరంలో విలేకర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఈక్రాప్ విధానం ప్రవేశపెట్టారని ఈ విధానం వల్ల కొంత మంది రైతులకు మాత్రమే మేలు జరిగిందని చెప్పారు. అంతే గాకుండా కొంత మంది దళారులుగా ఏర్పడి ఈ ప్రాంతంలో గల రైతుల వద్ద నుంచి మోసం చేసి తమకు తోచిన విధంగా రేట్లు కట్టి ధాన్యం తీసుకుపోతున్నారని చెప్పారు. దళారులు నుంచి రైతులకు కాపాడాలనే ఉద్దేశ్యంతో ఈ ధర్నా కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద ఈ ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. నియోజకవర్గంలో గల రైతులందరూ ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో ఇప్పిలి కృష్ణారావు, అర్తత్రాన పాత్రో, దాలిబందు, తదితరులు పాల్గొన్నారు.

# నీలమణి దుర్గమ్మ సన్నిధిలో ప్రచార చైతన్య రథాన్ని ప్రారంభించిన సిరిపురం

మెళియాపుట్టి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

ఉత్కళాంధ్ర ఆరాధ్య దైవం శ్రీశ్రీ నీలమణి దుర్గమ్మ సన్నిధిలో విద్యావేత్త, పాతపట్నం నియోజకవర్గ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు బుధవారం తన ప్రచార రథాన్ని ప్రారంభించారు. ముందుగా నీలమణి దుర్గమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారి ఆలయం నుంచి అంతరాబ రోడ్డు వరకు తన అనుచరులతో కలిసి ప్రచారం చేశారు. అక్కడి నుంచి తన స్వగ్రామం సరాళి చేరుకుని గ్రామంలో వున్న దేవాలయాలను దర్శించుకున్నారు. గ్రామంలో వున్న తన తల్లిదండ్రుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో సరాళి సర్పంచ్ పడాల షన్ముఖరావు, దారపు గోవిందరావు, లింగాల వెంకట కృష్ణారావు, పైల భాస్కరరావు, గద్దాం తారకేశ్వరరావు, పడాల రాజారావు, సిరిపురం భాస్కరరావు, పడాల ధర్మారావు, నాగలపెల్లి రమేష్, అనప కాళిదాసు, తాడేల శ్రీరామ్, పడాల వెంకటరావు, జలమాన లక్ష్మణరావు, తదితర సిరిపురం మిత్రబృంద సభ్యులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతాల తోటబడి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఉద్యానవన శాఖాధికారి

కొత్తూరు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



రైతు ఉత్పత్తిదారు సంఘాల ఆధ్వర్యంలో నిర్మాణమవుతున్న పండ్ల నిల్వల సేకరణ కేంద్రాల నిర్మాణ పనులను జిల్లా ఉద్యానశాఖాధికారి ఆర్.వి.వి.ప్రసాద్ పరిశీలించినట్లు కొత్తూరు హార్టికల్చర్ అధికారిణి ఎన్.మంగమ్మ మరియు వెలుగు అసోసియేషన్ కార్యదర్శి బి.సంజీవరావులు స్థానిక విలేకర్లకు వెల్లడించారు. బుధవారం మండలంలోని ఎత్తయిన మారుమూల గిరిజన ప్రాంతం గొట్టిపల్లి ఏరియాలోని అడ్డంగి పుల్లగూడ గ్రామాల్లో జరుగుతున్న సేకరణ కేంద్రాల నిర్మాణ పనులను ఆయన ఆకస్మిక సందర్శన చేసినట్లు తెలిసింది. ఈ మేరకు జిల్లా ఉద్యాన శాఖాధికారి ఆర్.వి.వి.ప్రసాద్ స్థానిక వెలుగు అసోసియేషన్ నేతృత్వంలో పని చేస్తున్న పలు రైతు ఉత్పత్తిదారు సంఘాల బోర్డు ఆఫ్ డైరెక్టర్లు సభ్యులతో కలిసి నిర్మాణ పనుల తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే లక్షలాది రూపాయలతో నిర్మిస్తున్న పండ్ల నిల్వల సేకరణ కేంద్రాలను ప్రతిఒక్కరూ సద్వినియోగపర్చుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. అనంతరం గిరిజన ప్రాంతంలోని ఎఫ్‌పిఓ సభ్యుల జీడిమామిడి తోటలను క్షేత్ర సందర్శన చేపట్టి పరిశీలించారు. దీంతో పాటు పుల్లగూడ గ్రామంలో తోటబడి కార్యక్రమంలో ఆయన పాల్గొని జీడిమామిడి పంటలు పండించే గిరిజనరైతులకు జీడిమామిడి తోటల యాజమాన్య పద్ధతులు గురించి ఆయన మరింత లోతైన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వెలుగు అసోసియేషన్ కార్యదర్శి బాణాల సంజీవరావు, గొట్టిపల్లి సర్పంచ్ ఎన్.కళావతి, సర్పంచ్ ప్రతినిధి ఎన్.రామకృష్ణ, మండల ఉద్యానశాఖ అధికారిణిలు ఎన్.మంగమ్మ, అయంతి గ్రామ వ్యవసాయ సహాయకులు వి.శ్రీలక్ష్మి, కుంటిభద్ర ఎంపీఈఓ ఎన్.నిహారిక, కేబీఎస్ దివాకర్, విఎఎలతో పాటు ప్రగతి ఆదివాసీ ఎఫ్‌పిఓల బోర్డు ఆఫ్ డైరెక్టర్లు, సభ్యులు వెలుగు అసోసియేషన్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు

# తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



ద్విచక్ర వాహనాలపై ప్రయాణించువారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్సై షేక్ ఖాదర్ భాషా కోరారు. బుధవారం సాయంకాలం కొత్తపేట కూడలిలో హెల్మెట్‌పై ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించకపోవడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగి మృత్యు వాత పడుతున్నారని, కుటుంబాల ఆర్థికపరిస్థితి బాగోలేక రోడ్డున పడే అవకాశముందని ఆయన అన్నారు. జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఇక నుంచి హెల్మెట్ ధరించకపోతే రుసుం విధించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసులుకూడా పాల్గొన్నారు.

# సంకల్ప దీక్ష గోడపత్రిక ఆవిష్కరణ

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



పాత పింఛను సాధనకై ధర్మస్థలిలో యుటిఎఫ్ చేపట్టనున్న సంకల్పదీక్ష పోస్టర్‌ను ఆవిష్కరణ స్థానిక ఎంఇఒ కార్యాలయ ఆవరణలో బుధవారం పలువుర యుటిఎఫ్ ప్రతినిధులు ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి ప్రజాసంకల్ప యాత్రలో ఇచ్చిన సిపిఎస్ రద్దు హామీని వెంటనే అమలు చేయాలని సిపిఎస్‌కు జిపిఎస్ ప్రత్యామ్నాయం కాదని ఓపిఎస్ మాత్రమేనని సిపిఎస్ జిల్లా కన్వీనర్ జి.నారాయణరావుడిమాండ్ చేశారు. ఈ నెల 3న ధర్మస్థలిలో జరగనున్న సంకల్ప దీక్ష కార్యక్రమంలో జిల్లా నుంచి ఎక్కువ మంది ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వై.వాసుదేవరావు, మండల అధ్యక్ష, కార్యదర్శులు ఆనందరావు, సింహాచలం, చంద్రమోహన్, హరిహరరావు, తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# తాగునీటి కొళాయిలు ఏర్పాటు

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

మేజర్ పంచాయతీ కోటబొమ్మాళిలోని పెద్దపొందరవీధిలో ఏడు కుటుంబాలు తాగునీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ కాళ్ల సంజీవరావు, పంచాయతీ ఈఓ రఘుపాత్రుని యోగేశ్వరరావులు స్పందించి మంగళవారం వారికి కొళాయిలు ఏర్పాటు చేసి తాగునీటి సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్త ఇర్రి చిరంజీవి, 2వ వార్డు ఇన్‌చార్జ్ బి.కృష్ణారావు, తదితరులు ఉన్నారు.

# సవరణలతో కూడిన బడ్జెట్ ఆమోదం

ప్రభాతవార్త-ఇచ్ఛాపురం



మున్సిపాలిటీలో పలు సవరణలు చేస్తూ బడ్జెట్‌ను కౌన్సిల్ ఆమోదించింది. 2022-23 సవరణ బడ్జెట్, 2023-24 అంచనా బడ్జెట్‌ను కమిషనర్ ఎన్.రమేష్ కౌన్సిల్ ముందు ఉంచారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అధ్యక్షతన బడ్జెట్ సమావేశం జరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రూ.1795.83 లక్షలుగా ప్రారంభ నిల్వతో మూలధనం రాబడి అంచనా వేసి రూ.3654.33 లక్షలుగా రాబడిగా రూ. రూ.1781 లక్షలు అంచనాగా ఖర్చు చూపి రూ.1862.43 మిగులు బడ్జెట్‌గా చూపించారు. 22-23 మూలధనం అంచనా నిల్వ 1862.43 లక్షలు. ముగిసిన మొత్తం 2023-24 ప్రారంభ నిల్వ బడ్జెట్‌గా చూపి రూ.1685.62లక్షలు రాబడిగా రూ.1615.10 లక్షలు ఖర్చుగా చూపి ముగింపు నిల్వ రూ.1922.95లక్షలుగా అంచనా వేశారు. చర్చలో పాల్గొన్న వైస్‌చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి మాట్లాడుతూ మున్సిపాలిటీనకు జిఎస్‌టి రిజిస్ట్రేషన్ నెంబరు ఉందా లేదా అని ప్రశ్నించారు. 1.40కోట్ల రూపాయల ఆదాయానికి గాను 23.46 లక్షలు జిఎస్‌టి రూపంలో వసూలు చేస్తున్నారని ఈ నిధులు ఏమవుతున్నాయని విజిలెన్స్ దృష్టికి వెళితే పదిశాతం అపరాధ రుసుం విధించే అవకాశం ఉందని, మున్సిపల్ ఆదాయానికి గండి పడే అవకాశం ఉందని, జిఎస్‌టి లేకుండా షాపు రూంల అద్దె నుంచి ఎందుకు వసూలు చేస్తున్నారని ప్రశ్నించారు. జిఎస్‌టి బిల్లులను బడ్జెట్‌లో ఎలా చూపుతారని, ఆదాయం ఎటువైపు వెళ్తుందని ప్రశ్నించారు. తాము అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా ప్రతి బెడ్జెట్‌లో కోతులు, కుక్కలు, పందుల కోసం బడ్జెట్ కేటాయించినప్పటికి కనీస చర్యలు తీసుకోవడం లేదని కమిషనర్‌ను ప్రశ్నించారు. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లు అధ్వాన్న స్థితిలో ఉన్నాయని, వాటిని మరమ్మతులు చేయాలని కోరారు. 16వ వార్డులో ఫాగింగ్ మిషన్‌నుకనీసం వినియోగించడం లేదని వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య చెప్పారు. మున్సిపాలిటీలో అక్రమ లేఅవుట్‌లు అధికంగా ఉన్నాయని, లేఅవుట్‌లలో స్థలాలు కొన్నవారికి ప్లాన్ అప్రూవల్ జరగడం లేదని అక్రమ లేఅవుట్‌లపై దృష్టిసారించాలని కౌన్సిలర్ సుగ్గు ప్రేమ్‌కుమార్ కోరారు. అక్రమ లేఅవుట్‌లలో ప్లాన్ తీసుకుంటే 14శాతం పన్ను విధిస్తారని కమిషనర్ రమేష్ చెప్పారు. అక్రమ లేఅవుట్‌లపై దృష్టి సారించాలని కోఆప్షన్ సభ్యులు సాలిన ఢిల్లీ కోరారు. కుక్కలు, పందులు, కోతులు బెడద నుంచి రక్షించాలని కౌన్సిలర్ పరపటి మంజులత కోరారు. స్మశాన వాటికలో బోర్‌వెల్స్ నిర్మాణం చేపట్టాలని 8వ వార్డు కౌన్సిలర్ పల్లంటి మధుమూర్తి కోరారు. బడ్జెట్‌లో బోర్‌వెల్ నిర్మాణం కోసం కేటాయించిన నిధులు సరిపోవని వీటిని పెంచాలని 23వ వార్డు కౌన్సిలర్ గువ్వాడ ప్రదీప్‌కుమార్ కౌన్సిల్ దృష్టికి తీసుకు వచ్చారు.

# కేంద్ర బడ్జెట్‌పై బీజేపీ నాయకులు హర్షం

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన దేశ వార్షిక బడ్జెట్‌పై భారతీయ జనతాపార్టీనాయకులు హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ఆర్థికశాఖామంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అందరికీ ఆమోదయోగ్యంగా ఉందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వల్లంపాటి కృష్ణప్రసాద్, జిల్లా కిసాన్‌మోర్చ ఉపాధ్యక్షులు జి.సాయికామేష్‌లు వేర్వేరు ప్రకటనల్లో హర్షం వ్యక్తం చేశారు. సప్తఋషి పేరుతో చేపట్టిన ఏడు ప్రాధాన్యత అంశాలు ఆమోదయోగ్యంగా ఉన్నాయని అభివృద్ధి, మౌళిక వసతులు, పెట్టుబడి, చివరివ్యక్తికి సాయం, పర్యావరణం అభివృద్ధి, ఇంధన ఉత్పత్తి, ఆర్థికాభివృద్ధి తదితర అంశాలతో పాటు దేశ రక్షణకు పెద్దపీట వేశారని అన్నారు. వ్యవసాయ రంగానికి ప్రయోజనం కల్పించారని, ఉచిత గ్యాస్‌కనెక్షన్లు పెంచారని, తలసరి ఆదాయం రెట్టింపు చేసేలా ప్రణాళిక రూపొందించారని, ఏడు లక్షల వరకు ఆదాయపన్ను చెల్లించకుండా మినహాయింపు ఇవ్వడం వేతన జీవులకు ఊరట కలిగించిందని అన్నారు. ఆర్గానిక్ వ్యవసాయం, ఎరువుల వాడకంలో మార్పులు, 50 సంవత్సరాల కాలపరిమితికి రాష్ట్రాలకు రుణాల మంజూరు, పారిశ్రామిక అభివృద్ధి, తదితర అంశాల పట్ల కేంద్ర మంత్రి సీతారామన్‌తో పాటు ప్రధాన మంత్రి నరేంద్రమోడీలకు కృతజ్ఞతలు తెలిపిన వారిలో సాలిన ఢిల్లీ, రవి, ప్రహ్లాద్, ఆనంద్, తదితరులు ఉన్నారు.

# యువగళం పాదయాత్రలో పాల్గొని సంఘీభావం తెలిపిన సాగర్

కొత్తూరు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఇటీవల రాష్ట్ర యువత కోసం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన యువగళం కార్యక్రమం గురించి పాఠకులకు తెల్సిందే. ఇదిలా ఉండగా శ్రీకాకుళం జిల్లా కొత్తూరు మండలం మాతల గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి కుమారుడు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కలమట సాగర్ బుధవారం రాష్ట్రం కోసం రాష్ట్ర యువత కోసం నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో మర్యాదపూర్వకంగా కలిసి కార్యక్రమంలో పాల్గొంటూ నారా లోకేష్‌కు తన సంఘీభావాన్ని తెలిపినట్లు మాతల తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయ వర్గాలు తెలిపాయి.

# రేపు రహదారుల శంకుస్థాపనలో స్పీకర్ తమ్మినేని

ఆమదాలవలస, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



ఆమదాలవలస మండలంలో హనుమంతుపురం గ్రామంలో గురువారం సాయంత్రం 4.30 గంటలకు శాసనసభాపతి తమ్మినేని సీతారాం సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారని ఆమదాలవలస మండలం వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి బుధవారం ప్రకటనలో తెలిపారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు ఆమదాలవలస మండలంలో ఇసకలపేట గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని ఈ శంకుస్థాపన కార్యక్రమానికి స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు తదితరులు హాజరు కావాలని ఆయన కోరారు.

# మధ్యతరగతి లక్ష్యం మరియు మౌళిక సదుపాయాల కల్పన

ఆమదాలవలస, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



ఈ బడ్జెట్ సప్తఋషులు అనే పేరిట ఏడు ప్రాధాన్యత అంశాలను గుర్తించి వాటిని లక్ష్యాలుగా చేసుకుని వృద్ధి చెందాలని నిర్ణయించిందని శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల కళాశాల అర్థశాస్త్ర విభాగాధిపతి చుక్కల రామ్మూర్తి అన్నారు. ఈ మేరకు ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ సమ్మేళిత వృద్ధి, లక్ష్యాన్ని చేరుకోవడం, యూత్‌పవర్, ద్రవ్య రంగం, గ్రీన్‌గ్రోత్ మౌళిక సదుపాయాల వృద్ధి మరియు పెట్టుబడి అభివృద్ధి అనేవాటిని కీలక అభివృద్ధి అంశాలుగా గుర్తించింది. ఈ బడ్జెట్‌లో మౌళిక సదుపాయాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇచ్చింది. రైల్వే శాఖ అభివృద్ధికి రూ.2.4లక్షల కోట్లు, వ్యవసాయ రుణాల లక్ష్యం రూ.20లక్షల కోట్లుకు చేరాలని నిర్ణయించారు. రోడ్లు, హైవేల అభివృద్ధికి రూ.2.7 లక్షల కోట్లు, గ్రామీణ అభివృద్ధికి రూ.1.6 లక్షల కోట్లు కేటాయించారు. ముఖ్యంగా మధ్యతరగతి ప్రజల మద్దతు కోసం ఆదాయ పన్ను పరిమితి 7 లక్షలకు పెంచారు. అదే విధంగా ఆదాయం పన్ను స్లాబ్ రేట్లు తగ్గించారు. దిగుమతి సుంకాలను తగ్గించడం ద్వారా మొబైల్ లాప్‌టాప్‌లు, కెమెరా లెన్స్, ఎలక్ట్రానిక్ వాహనాలు యొక్క రేట్లు తగ్గనున్నాయి. దిగుమతి సుంకాలను పెంచడం ద్వారా బంగారం ప్లాటినం వెండి వస్తువుల రేట్లు పెరగనున్నాయి. ముఖ్యంగా సిగరెట్లపై 16శాతం పైగా పన్ను విధించడం వలన వాటి వినియోగం తగ్గుతుందని భావించారు. ఈ బడ్జెట్‌లో సేంద్రీయ వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారు. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అభివృద్ధికి ఎక్కువ నిధులను కేటాయించడం శుభ పరిణామం. గ్రీన్ ఎనర్జీ గ్రీన్ గ్రోత్ గ్రీన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గ్రీన్ జోన్లను ప్రోత్సహించడం ద్వారా స్థిరమైన భవిష్యత్తును పొందగలమని ఆశించారు.

# చీడపీడలపై రైతులకు అవగాహన

బూర్జ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



మండల కేంద్రమైన బూర్జ గ్రామాన్ని దత్తత తీసుకున్న డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.వి.కె.భగవాన్ బుధవారం బూర్జ గ్రామాన్ని సందర్శించారు. మన గ్రామం మన విశ్వవిద్యాలయం కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో పర్యటించి టమాట, వంగ, మిరప, బెండ, అరటి వంటి పంటలపై ఆశించిన చీడపీడలపై ఉద్యానవన రైతులకు అవగాహన కల్పించారు. అలాగే అరటి తోటలపై అధిక లాభాలు పొందేందుకు, విత్తన పిలక ఎంపిక, నాటే విధానం, ఎరువులు వాడకం, యాజమాన్య పద్ధతులకు అవసరమైన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సదస్సులో ఎఓ రాజేశ్వరరావు, ఉద్యానవన శాఖ అధికారిణి అయంతి,విఎఎ వసంత, మనోహర్, ఆర్‌బికె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# అఖండ నామ సంకీర్తన

బూర్జ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



మండలంలోని లక్కుపురం గ్రామంలో శ్రీరామాలయం వద్ద భీష్మ ఏకాదశి, మేల్కొలుపు విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆలయ అర్చకులు రంప రామశర్మ అధ్యక్షతన శ్రీవిఘ్నేశ్వర భజన భక్త బృందం, గ్రామస్తుల ఆధ్వర్యంలో అఖండ నామసంకీర్తన భక్తిశ్రద్ధలతో బుధవారం నిర్వహించారు. దీనిలో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ సభ్యుల ద్వారా అన్న సమారాధన చేపట్టడం జరిగింది. ఈకార్యక్రమంలో సాయిరాం మహిళ భజన భక్తులు పాల్గొన్నారు.

# భక్తులతో కళకళలాడిన విష్ణు ఆలయాలు

సారవకోట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

భీష్మ ఏకాదశి పురస్కరించుకుని సారవకోట మండలంలో గల విష్ణు ఆలయాలు భక్తులతో కళకళలాడాయి. కీడిపూడి శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం, అలాగే ఒదినవలస త్రినాథస్వామి ఆలయం చిన్న కిట్టాలపాడు త్రినాథస్వామి ఆలయం, సారవకోట శివరాంపాత్రుని కోనేరు గట్టుపై గల లక్ష్మి నరసింహస్వామి ఆలయం, కూర్మనాజపురం శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం భక్తులతో కళకళలాడాయి. వేకువజాము నుంచే భక్తులు బారులు తీరి స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ అర్చకులు భక్తులచే పూజలు జరిపించారు.

2-1Pg10:Layout 1 2/2/23 12:42 AM Page 1



# టీమిండియాదే టి-20 సిరీస్





## 166 పరుగుల తేడాతో కివీస్ భారీ ఓటమి

## ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా శుభ్‌మన్‌గిల్

**అహ్మదాబాద్:** భారత్‌న్యూజిలాండ్ జట్లమధ్య ప్రతిష్టాత్మకంగాను నిర్ణయాత్మకంగా జరిగిన మూడో టి20లో భారత్ 166 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. శుభ్‌మన్‌గిల్ అజేయశతకం బాదడంతో టీమిండియా 20 ఓవర్లలో నాలుగు వికెట్లనష్టానికి 234 పరుగులుచేసింది. హార్దిక్ పాండ్య కెరీర్‌లో బెస్ట్‌బౌలింగ్ గణాంకాలు నమోదుచేసాడు. పేసర్లు విజృంభించడంతో కివీస్ 12.1 ఓవర్లలో 66 పరుగులకే ఆలౌట్ అయింది. దీనితో పరుగుల అంతరం పరంగా భారీ విజయాన్ని కూడా నమోదుచేసింది భారత్. 2:1 తేడాతో టి20 సిరీస్‌ను సొంతంచేసుకుంది. ఈ ఏడాది ఇప్పటివరకూ సొంతగడ్డమీద రెండు టి20, రెండు వన్డేసిరీస్‌లు ఆడినభారత్ నాలుగింటినీ సొంతం చేసుకుంది. ముందుగా బ్యాటింగ్‌చేసిన భారత్ ఆరంభంలోనే ఇషాన్‌కిషన్ వికెట్‌ను నష్టపోయింది. మూడోస్థానంలో బ్యాటింగ్‌కు దిగిన రాహుల్‌త్రిపాఠి ధనాధన్‌బ్యాటింగ్‌తో చెలరేగిపోయాడు. నాలుగు ఫోర్లు మూడు సిక్సులు బాదిన త్రిపాఠి 22 బంతుల్లో 44పరుగులుచేసాడు. త్రిపాఠి ఔట్ అయ్యాక సూర్య 13 బంతుల్లో 24 పరుగులు చేసాడు. హార్దిక్ పాండ్య 17 బంతుల్లో 30 పరుగులు వేగంపెంచాడు.

ఓవైపు వికెట్లుపడుతున్నామరో ఎండ్‌లో శుభ్‌మన్ గిల్ 12ఫోర్లు ఏడు సిక్సులతో 63 బంతుల్లో 126 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. టి20ల్లో భారత్ తరపున ఇదే అత్యధిక వ్యక్తిగత స్కోరుకావడం విశేషం. 35 బంతుల్లో 50 పరుగులుచేసిన గిల్ ఆ తర్వాత జోరు పెంచాడు. ఫోర్గుసన్ బౌలింగ్‌లో బౌండరీబాది 54 బంతుల్లో సెంచరీ పూర్తిచేసుకున్నాడు. టి20ల్లో తొలి అర్ధసెంచరీనే గిల్‌శతకంగా మలిచాడు. అంతర్జాతీయ టి20ల్లో శతకం బాదిన పిన్న వయస్కుడైన భారత క్రికెటర్‌గా గిల్ రికార్డు నమోదుచేసాడు. ఈ ఏడాది గిల్‌కు ఇది మూడో సెంచరీ కావడం గమనార్హం. శుభ్‌మన్ అజేయ శతకంతో భారత్ 20 ఓవర్లలో నాలుగు వికెట్లనష్టానికి 234 పరుగులుచేసింది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన కివీస్ హార్దిక్ పాండ్య అర్షదీప్‌సింగ్ చెలరేగడంతో 2.4 ఓవర్లలోనే ఏడుపరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయింది. బ్రాస్‌వెల్‌ను ఉమ్రాన్‌మాలిక్ బౌల్డ్‌చేయడంతో న్యూజిలాండ్ 21 పరుగులవద్ద ఐదో వికెట్‌నష్టపోయింది. వరుసగా వికెట్లు పడుతున్నా మరో ఎండ్‌లో డారెల్‌మిచెల్ క్రీజులో పాతుకుపోయాడు. కెప్టెన్ శాంట్నర్ 13తోకలిసి ఆరో వికెట్‌కు 32 పరుగులుజోడించాడు.

మావి బౌలింగ్‌లోసిక్స్ కొట్టేందుకు యత్నించిన శాంట్నర్ సూర్య బౌండరీ లైన్‌వద్ద అద్భుతంగా క్యాచ్‌పట్టడంతో వెనుదిరిగాడు. అదే ఓవర్‌లో ఇష్‌సోధీని పరుగులుచేయకుండా మావి ఔట్ చేసాడు. హార్థిక్ పాండ్య వరుస ఓవర్లలో ఫెర్గుసన్, టిక్నర్‌లను పెవిలియన్‌కుచేరిస్తే మిచెల్ 25 బంతుల్లో 35ను ఔట్‌చేసిన ఉమ్రాన్‌మాలిక్ లాంఛనంగా మ్యాచ్‌నుముగించాడు. దీనితో న్యూజిలాండ్ 12.1 ఓవర్లలో 66 పరుగులకే ఆలౌట్ అయింది.



## తీరుమారని ఇషాన్..వేటు ఖాయం!

**అహ్మదాబాద్:** బంగ్లాదేశ్‌పై వన్డేల్లో డబుల్‌సెంచరీచేశాక వరుస అవకాశాలు ఇస్తున్నా టీమిండియా యంగ్ వికెట్‌కీపర్ ఇషాన్‌కిషన్ తన తీరును మాత్రం మార్చుకోవడంలేదు. న్యూజిలాండ్ సిరీస్‌లో వరుస వైఫల్యాల బాటపట్టిన ఇషాన్ బుధవారం జరుగుతున్న నిర్ణయాత్మక మూడో టి20లోనూ తక్కువ స్కోరుకే ఔట్ అయ్యాడు. మూడు బంతుల్లో ఒకే ఒక్కపరుగుచేసాడు. క్లియర్‌గా ఔట్ అయ్యాడని తెలిసినా పోతూపోతూ రివ్యూని వేస్ట్‌చేసి మరీ జట్టును దెబ్బతీసాడు. ఈసిరీస్‌లో తొలి వన్డేలో ఐదు, రెండోమ్యాచ్‌లో ఎనిమిది నాటౌట్, మూడో వన్డేలో 17 పరుగులుచేసి ఇషాన్ ఆతర్వాత టి20 సిరీస్‌లో వరుసగా 4,19,1 స్కోర్లకే ఔట్ అయి అందివచ్చిన అవకాశాలను చేజేతులా నాశనంచేసుకుని భవిష్యత్తులో జట్టులోచోటును ప్రశ్నార్థకంగా మార్చుకున్నాడు.

న్యూజిలాండ్‌తో సిరీస్‌కుముందు శ్రీలంకతోజరిగిన టి20 సిరీస్‌లోనూ 37,2,1 స్కోర్లు అదే తరహా దారుణప్రదర్శన కనబరిచిన ఇషాన్ సెలక్టర్ల ఆగ్రహానికి గురవుతాడని ఫ్యాన్స్ చెపుతున్నారు. టీమిండియాకు ప్రాతినిధ్యం వహించిన గత తొమ్మిది ఆమ్యాచ్‌ల్లో ప్రదర్శనచూస్తే ఈపట్నా కుర్రాడు కేవలం 9 పరుగులు మాత్రమే చేసి కెరీర్‌నే ఇరకాటంలో పడేసుకున్నాడు. పంత్ పూర్తిగా కోలుకునేలోపు ఇషాన్‌కుప్రత్యామ్నాయం వెతకాలని అభిమానులు సెలక్టర్లకు సూచిస్తున్నారు. డబుల్ సెంచరీచేసాడు కాదా అని మరిన్ని అవకాశాలు ఇస్తే మాత్రం ఇతను టీమిండియా కొంప ముంచుతాడని హెచ్చరిస్తున్నారు.

## రిషీకేశ్‌లో కోహ్లీకపుల్ ట్రెక్కింగ్



**న్యూఢిల్లీ:** టి20 క్రికెట్‌నుంచి దూరంగా ఉన్న విరాట్ కోహ్లీ తన భార్య అనుష్కశర్మతోకలిసి ట్రెక్కింగ్‌చేస్తూ ఎంజాయ్‌చేస్తున్నాడు. భారత యువజట్టు న్యూజిలాండ్‌తో తలపడుతున్న సమయంలో ఆతడు రిషీకేష్ వెళ్లినసంగతి తెలిసిందే. అక్కడ స్వామి దయానంద్ ఆశ్రమాన్ని సందర్శించాడు. అక్కడ స్వామీజీ సమాధిని దర్శించుకున్న ఈ జంట ఆ తర్వాత రిషికేశ్‌లోనే ట్రెక్కింగ్‌కువెళ్లింది. దీనికి సంబంధించిన ఫోటోలను వీళ్లిద్దరూ తమ ఇన్‌స్టాగ్రాం ఖాతాల్లోషేర్‌చేసుకున్నారు. ఈ బ్రేక్‌ను చక్కగాయూజ్‌చేసుకున్న కోహ్లీ దంపతులు ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ ఎంజాయ్‌చేసారు. వీళ్లతోపాటు కోహ్లీకుమార్తె వామిక కూడా తల్లి తండ్రులతో పాటు నేచర్‌ను ఎంజాయ్‌చేస్తోంది. ఈబ్రేక్‌కచ్చితంగా కోహ్లీకి మేలుచేస్తుందని ఫ్యాన్స్ పోస్టులు వెల్లువెత్తించారు. అంతకుముందు నీమ్‌కరోలి బాబా ఆశ్రమా నికి వెళ్లిన కోహ్లీ అద్భుతమైన ఫామ్ అందుకున్నాడు. ఇపుడు ఆతడు మరో ఆశ్రమాన్ని దర్శించడంతో టెస్టుల్లోకూడా మంచి ఫామ్‌లోకి వసాడని ఫ్యాన్స్ అభిప్రాయం.

## ఫస్ట్‌ప్లేస్‌లో ఉన్నా రెండు పాయింట్లు తగ్గిన సూర్య!

**ముంబయి:** టి20ల్లో బెస్ట్ బ్యాటర్‌గా కొనసాగిన టీమిండియా స్టార్ బ్యాటర్ సూర్యకుమార్‌యాదవ్‌మరో కీలక రికార్డుకు అడుగు దూరంలో ఉన్నాడు. భారత్ కివీస్‌జట్లమధ్య జరిగిన రెండో టి20లో అద్భుతంగా ఆడి ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ కూడా అందుకున్నాడు. కానీ ఆతని రేటింగ్ పాయింట్లు మాత్రం తగ్గాయి. ఈ మ్యాచ్‌ముందు సూర్య 910 రేటింగ్‌తో నంబర్‌వన్ టి20 బ్యాటర్‌గా ఉన్నాడు. కానీ ఈమ్యాచ్‌లో నెమ్మదిగా ఆడటంతో ఆతడు రెండు రేటింగ్‌పాయింట్లు కోల్పోయాడు. దీనితోప్రస్తుతం సూర్య 908 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలోనే కొనసాగుతున్నాడు. రెండోస్థానంలోఉన్న మహ్మద్ రిజ్వాన్‌కన్నాకూడా 70 పాయింట్లు ఎక్కువలో ఉన్నాడు. రిజ్వాన్‌వద్ద ప్రస్తుతం 838 రేటింగ్ పాయింట్లున్నాయి. సూర్య మంచి ఫామ్‌లో ఉన్న తరుణంలో కివీస్‌లో చివరి టి20లో మంచి ఇన్నింగ్స్ సాధిస్తే రేటింగ్ పాయింట్లు పెరుగుతాయని ఫ్యాన్స్ ధీమా వ్యక్తంచేస్తున్నారు. ప్రస్తుతం టి20 క్రికెట్‌లో ఆల్‌టైమ్ బెస్ట్ రేటింగ్ పాయింట్లు సాధించిన ఇంగ్లండ్ ప్లేయర్ డేవిడ్‌మలన్‌పేరిట ఉంది. 2020లో దక్షిణాఫ్రికా మ్యాచ్‌లో సూపర్‌ఫామ్‌లో ఉన్నాడు. ఈ క్రమంలోనే 915 రేటింగ్ పాయింట్లు సాధించాడు.

## ప్రీమియర్‌లీగ్ వేలానికి హోటళ్ల సమస్య



**న్యూఢిల్లీ:** బిసిసిఐ క్రికెట్‌ప్రపంచంలోనే అత్యంత ధనిక క్రికెట్‌బోర్డు అన్నది తెలిసిందే. ప్రపంచ క్రికెట్‌ను ఒంటిచేత్తో శాసిస్తోంది. ఐపిఎల్‌జరుగుతున్న సమయంలో ప్రపంచ క్రికెట్ ఆగిపోతుందంటే బిసిసిఐ పవర్‌ఏంటో అర్థం అవుతుంది. అత్యంత సంపన్నమైన బిసిసిఐతో ప్రతిక్రికెట్‌బోర్డు మంచి సంబంధాలే కోరుకుంటున్నది. భారత్‌తో మ్యాచ్‌లు ఆడేందుకు అన్నిదేశాల బోర్డులు ఆసక్తినిచూపుతాయి. ఐసిసి కూడా బిసిసిఐ ఆదేశాలు పట్టించుకుంటుంది. బిసిసిఐ వద్ద ఉన్న డబ్బుతో భారత్‌లో ఒక రాష్ట్రాన్నే పాలించేయవచ్చు. ఇపుడు ధనిక క్రికెట్‌బోర్డుకు హోటళ్లు దొరకడం లేదు. పెళ్లిళ్ల సీజన్‌తో హోటల్స్ అన్నీ బుక్ అవడం బిసిసిఐకి సమస్యగా మారింది. మహిళల క్రికెట్‌ను మరోస్థాయికి తీసుకెళ్లేందుకు నిర్ణయించిన బిసిసిఐ ఐపిఎల్ తరహాలో వుమెన్స్‌ప్రీమియర్లఈగ్‌ను నిర్వహించేందుకు కసరత్తులుచేస్తోంది. ఇప్పటికే ఐదు జట్లు మీడియా రైట్స్ అమ్మకాలద్వారా ఐదువేలకోట్లు ఆర్జించిన బిసిసిఐ ప్లేయర్స్ వేలం నిర్వహించడానికి ఫోకస్‌పెట్టింది. ప్లేయర్ల వేలంకోసం బిసిసిఐకి హోటళ్లు దొరకడంలేదని వాపోతోంది. ఈనెల రెండోవారంలో వుమన్‌ప్రీమియర్ వేలం నిర్వహించాలని నిర్ణయించిన బిసిసిఐ హోటల్ వెతికేపనిలో ఉంది. హోటల్ దొరకడాన్నిబట్టి వేలం తేదీ ఖరారుచేయాలనుకుంటున్నది. ఫిబ్రవరి 8నుంచి 16 వరకూ పెళ్ళిళ్లు. ఫంక్షన్లసీజన్‌కావడంతో హోటల్స్‌కు మంచి డిమాండ్ ఉంది. గడచిన ఆరునెలలుగా ముహూర్తాలులేకపోవడంతో చాలామంది ఇపుడు చేసుకుంటున్నారు. ఈసమస్యతో బిసిసిఐ దేశవ్యాప్తంగా హోటల్స్ కోసం అన్వేషణముమ్మరంచేసింది.

## వాణిజ్యం

## జీవితకాల గరిష్టానికి పసిడి..

**ముంబై, ఫిబ్రవరి 1:** భారతీయులకు బంగారం, వెండి, వజ్రాలు వంటి విలువైన వస్తువులంటే ఎంత ప్రేమో తెలిసిందే. అయితే బుధవారం కేంద్ర వార్షిక బడ్జెట్ సమావేశంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బంగారం, వెండిపై దిగుమతి సుంకం పెంచనున్నట్లు ప్రకటించారు. మల్టీ కమోడిటీ ఎక్చేంజీలో బుధవారం బంగారం ధర 10గ్రాములకు రూ.58,060 స్థాయికి చేరుకుంది. పార్లమెంటులో ఆర్థిక మంత్రి తన ప్రసంగాన్ని ముగించే సమయానికి రికార్డుస్థాయికి చేరుకుంది. బంగారం, ప్లాటినం వంటి విలువైన లోహాలతో వెండి డోర్, వెండి కడ్డీలు, వెండి వస్తువుల ధరను సమానం చేసేందుకు దిగుమతి సుంకాన్ని పెంచాలని నిర్ణయించినట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. దీంతో గోల్డ్, వెండి ధరలు రికార్డు గరిష్టాలకు చేరుకున్నాయి. కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని పెంచాలని తీసుకున్న నిర్ణయం వల్ల బంగారం, వెండి వినియోగం కొంత తగ్గుతుందని స్వస్తిక్ ఇన్వెస్ట్‌మార్ట్ సీనియర్



కమోడిటీ రీసెర్చ్ అనలిస్ట్ నిర్వేంద్ర యాదవ్ అన్నారు. ఇది రూపాయి బలోపేతం కావడానికి దోహదపడడంతో పాటు విలువైన విదేశీ మారక నిల్వలకు మెరుగ్గా నిర్వహించేందుకు సహాయపడుతుందని ఆయన అన్నారు. బడ్జెట్ తాజా నిర్ణయం వల్ల బులియన్ మార్కెట్లో పాల్గొనే వారి సంఖ్య తగ్గుతుందని ఐఐఎఫ్‌ఎల్ సెక్యూరిటీస్ రీసెర్చ్ వైస్ ప్రెసిడెంట్ అనూజ్ గుప్తా అభిప్రాయపడ్డారు. బంగారం ధర సమీప కాలంలో రూ.60వేల స్థాయికి చేరుకుంటుందని ఆయన తెలి పారు. బుధవారం 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర హైదరాబాద్‌లో రూ.59,105గా ఉంది. విశాఖలో రూ.59,190, ముంబైలో రూ.59,040, చెన్నైలో 59,260, దేశ రాజధాని ఢిల్లీలో రూ.59,270గా ఉంది. ఇక 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర హైదరాబాద్‌లో రూ. 52,750, విశాఖలో రూ. 52,750, చెన్నైలో రూ.54,150, ఢిల్లీలో రూ. 52,900గా ఉన్నాయి.

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఎన్నికల వేళ వేతన జీవులకు భారీ ఊరటనిచ్చారు. ముఖ్యంగా ఆదాయపు పన్ను మదింపుకు సంబంధించి ఐదు ముఖ్యమైన మార్పుల్ని బుధవారం ప్రకటించారు. ఇందులో ప్రస్తుతం ఉన్న 5 లక్షల రూపాయల పన్ను మినహాయింపు పరిమితిని 7 లక్షల రూపాయలకు పెంచేశారు. దీంతో ఉద్యోగులు, పెన్షనర్లకు యేడాదికి 2

## వేతన జీవులకు

### 7 లక్షల వరకూ నో టాక్స్..

లక్షల రూపాయల వరకూ పన్ను ప్రయోజనం లభించబోతోంది. అలాగే మధ్యతరగతి వేతన జీవులకు మరో ఊరటనిస్తూ 7 లక్షలు దాటితే వివిధ శ్లాబ్‌ల్లో పన్ను లెక్కింపు చేపట్టాలని నిర్ణయించారు. వ్యక్తిగత పన్ను 7 లక్షలు




దాటిన తర్వాత 3 లక్షల వరకే పన్ను మినహాయింపు ఉంటుందని, ఆ తర్వాత రూ.3 లక్షల నుంచి రూ.6 లక్షల వరకు వేతనం ఉంటే 5 శాతం, రూ.6 నుంచి రూ.9 లక్షలు ఉంటే 10శాతం, అలాగే రూ.9 లక్షల నుంచి రూ.12 లక్షల వేతనం ఉంటే 15శాతం పన్ను విధిస్తామని నిర్మల బడ్జెట్లో ప్రకటించారు. అటే రూ.12 లక్షల నుంచి రూ.15 లక్షల వరకూ 20శాతం పన్ను విధిస్తామని ప్రకటించారు. అలాగే రూ.15 లక్షలు దాటితే మాత్రం 30శాతం పన్ను విధించనున్నారు. ఎన్నికల బడ్జెట్‌గా చెబుతున్న ఈసారి పద్దులో నిర్మలా సీతారామన్ చేసినప్రకటన దేశవ్యాప్తంగా కోట్లాది మంది ఉద్యోగులకుపై భారీ ప్రభావం చూపబోతోంది. వేతన జీవుల్ని తన గత బడ్జెట్లో పెద్దగా ఆకట్టుకోని నిర్మలా సీతారామన్, ఈ సారి మాత్రం వారికి భారీ ప్రయోజనం అందించారు. ముఖ్యంగా వచ్చే యేడాది సార్వత్రిక ఎన్నికలతో పాటు ఈ యేడాది జరిగే 7 రాష్ట్రాల అసెంబ్లీల ఎన్నికల్లో ఉద్యోగుల ఓట్లను కొల్లగొట్టేందుకు కేంద్రం ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## 15 ఏళ్లకుపైబడిన వాహనాలకు చెక్!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** దేశ ప్రజలు కోటి ఆశలతో ఎదురుచూసిన కేంద్ర బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్ ప్రసంగంలో ఆమె స్క్రాపేజ్ వెహికల్ పాలసీపై నొక్కి చెప్పారు. పాత వాహనాల రద్దుకు కేంద్ర ప్రభుత్వం మరిన్ని నిధులు కేటాయిస్తుందని తెలిపారు. కేంద్రం క్లీన్ ఎనర్జీ వాహనాలు అమ్మకాలను పెంచే ప్రయత్నంలో భాగంగా 15 సంవత్సరాల కంటే పాత వాహనాలను దశలవారీగా తొలగించాలని లక్ష్యం పెట్టుకున్న విషయం విదితమే.



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, రవాణా సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థల యాజమాన్యంలోని తొమ్మిది లక్షల వాహనాలను రద్దు చేసే ప్రణాళికలను ప్రభుత్వం ప్రకటించింది. ఈ క్రమంలో వాహనాల తుక్కు కోసం ఈ బడ్జెట్‌లో మరిన్ని నిధులు కేటాయించారు. గతంలో భారత ప్రభుత్వం 'వెహికల్ స్క్రాప్ పాలసీ'ని ప్రవేశపెట్టిన విషయం విదితమే. ఈ విధానంలో దేశంలోని 15 యేళ్ల నాటి వాహనాలను చెత్తకుప్పలకు పంపనుంది. ఈ పాలసీ ఏప్రిల్ 1 2023 నుంచి అమల్లోకి రానుంది. వీటితో పాటు ప్రస్తుతం ఏ వాహనాలను స్క్రాప్ పాలసీ కిందకి వస్తుందనేది ప్రభుత్వం తన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. ఇక స్క్రాప్ కోసం పంపిన వాహనాలు రీసైకిల్ చేస్తారు. దీనినుంచి మెటల్,రబ్బరు, గాజు మొదలైన అనేక వస్తువులు లభిస్తాయి. వీటిని వాహనాల తయారీలో మళ్లీ వాడుకలోకి వస్తుంది.

## బడ్జెట్‌లో మూలధన వ్యయం భారీ పెంపు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** దేశంలో రెవెన్యూ వ్యయం అంతకంతకూ పెరుగుతున్న నేపథ్యంలో మూలధన వ్యయంపై ఖర్చుపెట్టేందుకు ప్రభుత్వాలు వెనుకాడుతున్నాయి. దీంతో ఈ ప్రభావం అన్ని రంగాలపైనా పడుతోంది. దీనికి చెక్ పెట్టేలా మూలధన వ్యయాన్ని భారీగా పెంచుతూ కేంద్రం ఈ బడ్జెట్‌లో నిర్ణయం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వం దేశంలో మౌలిక సౌకర్యాల కల్పన కోసం ఖర్చుపెట్టే మూలధన వ్యయాన్ని భారీగా పెంచుతూ బుధవారం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక ప్రకటన చేశారు. మూలధ వ్యయాన్ని ఏకంగా 33శాతం పెంచుతూ నిర్మల ప్రకటన చేశారు. దీని ప్రకారం కేంద్రం వచ్చే ఆర్థిక సంవత్సరంలో పెట్టే మూధన వ్యయం రూ.10 లక్షల కోట్లకు పెరిగినట్లయింది. ప్రస్తుత ఆర్థిక



సంవత్సరంతో పోలిస్తే వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఏకంగా 7.5లక్షల కోట్ల మూలధన వ్యయాన్ని కేంద్రం అదనంగా ఖర్చు పెట్టబోతోంది. అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 35శాతం మూలధన వ్యయాన్ని పెంచినకేంద్రం, ఈసారి మాత్రం కేవలం 33శాతానికి సరిపెట్టడంపై విమర్శలు వస్తున్నాయి. మరోవైపు దీర్ఘకాలిక పెట్టుబడుల కోసం రాష్ట్రాలకు 1.3 లక్షల కోట్ల దీర్ఘకాలిక రుణాన్ని కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తుందని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.

## ఇండియన్ బిలియనీర్ ముఖేష్ అంబానీయే

**ముంబై, ఫిబ్రవరి 1:** అదానీ గ్రూప్ షేర్లు బుధవారం కూడా బిక్క మొహం వేశాయి. 2-10 శాతం మధ్యగ్రూపు కంపెనీల షేర్లు నష్టాలతో ట్రేడవుతున్నాయి. అదానీ విల్మార్ 5శాతం, అదానీ ఎంటర్ ప్రైజెస్ 5శాతం, అదానీ టోటల్ గ్యాస్ 10శాతం వరకు నష్టాలతో కొనసాగుతున్నాయి. దీంతో ఫోర్బ్స్ రియల్ టైమ్ బిలియనీర్ల జాబితాలో గౌతమ్ అదానీని రిలయన్స్ సామ్రాజ్యాధినేత ముఖేష్ అంబానీ వెనక్కి నెట్టేశారు. దేశీయ అత్యంత సంపన్నుడిగా ముఖేష్ అంబానీ అవతరించారు. ఇది రియల్ టైమ్ జాబితా ఏ రోజుకారోజు మారిపోతుంటుంది. అదానీ కంపెనీల షేర్లు గత కొన్ని రోజులుగా హిండెన్ బర్గ్ నివేదిక కారణంగా నష్టపోతుండడం తెలిసిందే. నెల క్రితం గౌతమ్ అదానీ ప్రపంచంలోనే మూడో అత్యంత సంపన్నుడిగా ఉన్నారు. హిండెన్ బర్గ్ చేసిన ఆరోపణలు అదానీ షేర్లను పడవేశాయి. ఫలితంగా అదానీ నికర సంపద విలువ తగ్గిపోయింది. దీంతో బిలియనీర్ల జాబితాలో స్థానాలు తారుమారయ్యాయి. ఫోర్బ్స్ రియల్ టైమ్ బిలియనీర్ల తాజా జాబితాలో ముఖేష్ అంబానీ 84.5 బిలియన్ డాలర్ల సంపదతో ప్రపంచంలో 9వ స్థానంలో ఉన్నారు. గౌతమ్ అదానీ 84.3 బిలియన్ డాలర్లతో 10వ స్థానంలో ఉన్నారు. బెర్నార్డ్ ఆర్నాల్ట్, ఎలాన్ మస్క్, జెఫ్ బెజోస్, లారీ ఎల్లిసన్, వారెన్ బఫెట్, బిల్ గేట్స్, కార్లోస్ స్లిమ్, లారీ పేజ్ వీరి కంటే ముందు స్థానాల్లో ఉన్నారు.

## ఆరంభంలోని లాభాలు చివర్లో ఆవిరి!

**ముంబై, ఫిబ్రవరి 1:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం మిశ్రమంగా ముగిసాయి. బడ్జెట్‌పై ఆశలతో ఉదయం ఉత్సాహంగా ప్రారంభమైన మార్కెట్లు బడ్జెట్ ప్రసంగం ఆసాంతం ఆ జోరును కొనసాగించాయి. ఓ దశలో సెన్సెక్స్ 1,200పాయింట్లకు పైగా లాభపడింది. ఆదాయ పన్ను విధానంలో మార్పులు, మూలధన పెట్టుబడులకు కేటాయింపులు పెంచడం ఇన్వెస్టర్లను ఉత్సాహపరించింది. కానీ ఆజోరు చివరి వరకు నిలవ లేదు. గరిష్టాల వద్ద ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు దిగడంతో సూచీలు కిందకు దిగొచ్చాయి.



ఉదయం సెన్సెక్స్ 60,001.17 పాయింట్ల వద్ద ప్రారంభం కాగా, ఇంట్రాడేలో 60,773.44- 58,816.84 పాయింట్ల మధ్యనిలిచింది. చివరికి 158.18 పాయింట్లు పుంజుకొని 59,708.08 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 17,811.60పాయింట్ల వద్ద ప్రారంభించి, ఇంట్రాడేలో 17,972.20-17,353.40 పాయింట్ల మధ్య ట్రేడయింది. చివరికి 45.85 పాయింట్లు క్షీణించి 17,616.30 పాయింట్ల వద్ద నిలిచింది. ఐటిసి, టాటా స్టీల్, ఐసిఐసిఐ బ్యాంకు, టిసిఎస్, హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, ఇన్ఫోసిస్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, విప్రో వంటి షేర్లు అధికంగా లాభపడ్డాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, ఎస్‌బిఐ, ఇండస్ ఇండ్ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, సన్‌ఫార్మా, యాక్సిస్‌బ్యాంకు, మారుతి సుజుకి, టైటాన్, టాటా మోటార్స్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ 81.88 రూపాయల వద్ద స్థిరపడింది.

## సిగరెట్లు, బంగారానికి బడ్జెట్ ఎఫెక్ట్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. వేతన జీవులకు ఊరట కల్పించడం హైలైట్‌గా చెప్పుకోవచ్చు. బుధవారం ఉదయం 11 గంటలకు ఆమె పార్లమెంట్‌లో తన బడ్జెట్ ప్రసంగాన్ని మొదలు పెట్టారు. సుమారు గంటన్నర పాటు ఏకధాటిగా కొనసాగించారు. అయితే సిగరెట్ల ధరలు పెంచడంతో పొగతాగే వారికి చుక్కలు చూపించినట్లయింది. సిగరెట్ల తయారీపై అమలుచేస్తోన్న పన్నును 16శాతం మేర పెంచారు. ఈ పెంపుదలను ప్రకటించిన కొద్దిసేపటికే సిగరెట్ తయారీ కంపెనీలు గాడ్‌ఫ్రే ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్, ఐటిసిలిమిటెడ్, ఎన్టీసి ఇండస్ట్రీస్, విఎస్‌టి ఇండస్ట్రీస్, గోల్డెన్ టుబాకో షేర్ల ధరలు క్షీణించాయి. అయిదు శాతం మేర పడిపోయాయి. అత్యధికంగా గాడ్‌ఫ్రే ఫిలిప్స్ షేర్ల ధరలు 4.92 శాతం మేర తగ్గాయి. మిగిలిన కంపెనీల షేర్లు కూడా రెండు శాతం మేర పడిపోయాయి. సిగరెట్లతో పాటు బంగారు ఆభరణాల రేట్లు కూడా పెరగనున్నాయి. వాటిపైనా బేసిక్ కస్టమ్స్ డ్యూటీని పెంచారు నిర్మలా సీతారామన్. గోల్డ్ బార్స్ నుంచి తయారు చేసిన బంగారం ఆభరణాలపై కస్టమ్స్ డ్యూటీని పెంచాలని ప్రతిపాదించినట్లు తెలిపారు. అదే సమయంలో వజ్రాల రేట్లపై విధించిన బేసిక్ కస్టమ్స్ డ్యూటీని తగ్గించారు. టివిల తయారీ రంగాన్ని ప్రోత్సహించడానికి చర్యలు తీసుకున్నారు. టివి ప్యానెళ్లు, విడి భాగాలపై బేసిక్ కస్టమ్స్ డ్యూటీని 2.5శాతానికి తగ్గించారు. ఫలితంగా టివి సంబంధిత ఎలక్ట్రానిక్ వస్తువుల రేట్లు తగ్గుతాయి. వీటితో పాటు బొమ్మలు, సైకిళ్లు, ఆటోమొబైల్స్ రేట్లు కూడా తగ్గేలా ప్రతిపాదనలు చేశారు. వాటిపై ప్రస్తుతం వసూలు చేస్తోన్న బేసిక్ కస్టమ్స్ డ్యూటీని తగ్గించారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.